
కీర్తనలు

# కృష్ణ తాండవము గోపికా లాస్యము



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో భాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో భాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!


మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# శ్రీకృష్ణ తాండవము

[illegible]



మైనంపాటి వేంకట సుబ్రహ్మణ్యము

శ్రీ

# కృష్ణతాండవము

## గోపికాలాస్యము

★


రచన.

లలితకళానిధి

మైనంపాటి వేంకట సుబ్రహ్మణ్యము

# నమస్సుమము

అర్ణవశాయియై త్రిజగ దభ్యుదయమ్మును గూర్చి లీలలన్
నిర్ణయరీతిఁ గర్మగతి నిర్వృతిలోఁ బలియించు జీవ త
త్త్వార్ణములెల్ల గర్భమున దాఁచిన యీశ్వరుఁ డెల్లవేళలన్
బూర్ణశుభమ్ములిచ్చి మము బ్రోచుత! తాండవ బాలకృష్ణుఁడై!

భాగవతార్థముల్ మధురభావములందుఁ దరంగ తాండవో
ద్వేగముగూర్పఁగా మహిత విష్ణుకథాశ్రయలీలఁ జొక్కు (శ్రీ)
భాగవతోత్తముండు గవి బమ్మెరపోతన కావ్యగానమి
ట్లీగతి సత్కృతిన్ వెలసె నియ్యది తాండవ కృష్ణరూపమై!

మెండగు భక్తి నాయెడద మేల్కొనఁగా హరివంశకావ్యమున్
నిండగు నిచ్ఛతోఁ జదువు నీమము దీరఁగ శంభుదాసు న
ద్దండ ప్రబంధరీతిఁ గనుదమ్ములఁ గట్టెను; దేవదేవుఁడౌ
తాండవ బాలకృష్ణుని కథాగమనమ్ముమనమ్ము నిండుగన్!

ఆ త్రిపురాంతకోద్ధర మహానటనా కృతిలో 'సరస్వతీ
పుత్రవిచిత్రరీతుల నపూర్వముగాఁ గృతిఁ దీర్చుటన్న నే'
మాత్రమొ పూర్వపుణ్యఫల మాధురిగాక; మఱొండుగల్గునే?
మిత్రుల ప్రేమలనుంచితి; క్షమించుచుఁ గావ్యరసమ్ము గ్రోలుఁడీ!

శ్రీః

శ్రీ శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరి పీఠాధీశ్వరులు,-
శ్రీ మదభినవోద్దండ విద్యానృసింహ భారతీ స్వాములవారు
శ్రీ జగద్గురు పుష్పగిరి మహాసంస్థానము
పుష్పగిరి—కడప మండలము.

## 'మహదాశీస్సు'

'శ్రీకృష్ణతాండవము' అను గేయ కావ్యమును గ్రంథకర్తల ముఖముగ ఆమూలాగ్రము విని ఆనందించితిమి. నానాటికి ఆస్తికత ణించుచున్న ఈ దినములలో నిట్టి ఆస్తికతా ప్రేరకములగు ంథములు వెలువడుట హర్షింపదగిన అంశము.

ముఖ్యముగ ఈ గ్రంథమునందలి రచన పండిత పామర జకమగుచు, పలుమారు స్మరింప వీలైన పద కవితా రీతులతో డియుండుట గమనార్హము.

ఆధ్యాత్మిక సౌందర్యము - అద్వైత ప్రతిపాదక భావ సహిత గుట మిక్కిలి హితము.

పీతద్గ్రంథకర్త యిటువంటి ఆస్తికతా ప్రోద్బలకములగు ంథములను మరి కొన్ని రచించి ప్రజాహృదయమున భక్తి వము పెంపొందింప తోడ్పడగలరనీ-ఆ మహాశక్తిని శ్రీ శారదా ద్రమౌళీశ్వరులు వారికి ప్రసాదింపగలరనీ - మా మహదాశీస్సు.

ఇతి నారాయణస్మరణమ్

గిరి
-వైశాఖ శుక్ల పంచమి —శ్రీ విద్యానృసింహ భారతీస్వామినః
రము.-శ్రీ శంకరజయన్తి శ్రీః
16—5—1975

సాహిత్యమహర్షి - శ్రీ తుమ్మలపల్లి రామలింగేశ్వరరావు

## 'తొలువినికి'[1]

శ్రీ వేంకట సుబ్రహ్మణ్యముగారు సంస్కృతాంధ్రములందు విద్వాంసులు. సంగీత, సాహిత్య, నాట్య, చిత్రకళా విద్యలందు పారమును ముట్టినవారు. ఈ తాండవ,[2] లాస్యరచన వారి లలితకళా చతుష్టయ పరిణతికి గ్రంథరూపము.

మన కున్న సంగీత కృతులలో సాహిత్యవంతములై నాట్యానుకూలములైనవి స్వల్పసంఖ్యలో నున్నవి. ఆ కోవకు చెందిన దీ రచన.

తాండవ మనగా కొంత శబ్దాడంబరము తప్పకు నిశ్చితము కదా! అరభటిని ఆశ్రయించుట తప్పదు. రావణకృత శివభుజంగ ప్రయాతస్తోత్రము మిశ్రశబ్దాడంబర తాండవ రచనలకు మార్గదర్శకముగా నున్నది. ప్రతి శబ్దమునకు అర్థముండును. గాంభీర్య – శబ్దాలంకార కావ్యములందు కూడా అర్థప్రతీతి ఉండును. భావనానుకూల్యము వ్యక్తపరచుట తాత్పర్యము. ఈ రచన అట్లు కాదు. ఇది భావనా

1. తొలువినికి — అరంగేట్రం, అరంగేట్రమ్. అది తమిళమున వ్యవహారము. నాట్యమభ్యసించిన నర్తకి ప్రథమమున నాట్యరంగ ప్రవేశ మహోత్సవము చేయుట - ఇందు గణపూజ, రంగపూజ, సభావందనము, పుష్పాంజలి అను కార్యక్రమము లుండును, 'తొలువినికి' అను పదప్రయోగము ప్రాచీనాంధ్ర గ్రంథములందున్నది

2. తాండవ నిరూపణప్రసంగాదుచ్యతే: అథాత్రియాం తాండవం నటనం నాట్యం లాస్యం నృత్యంచ నర్తనం। ఏషాంపర్యాయపదత్వేపి నాట్యశాస్త్రే ప్రత్యేకంభేదోస్తి। తత్రతద్ధతకరణాంగహార నిర్వర్త్యమాన మారభటీవృత్తి ప్రధానం గీతప్రసారితం॥ ఉద్ధతాగీతం తాండవం। లలితాంగహారాదినయుక్తైః కైశికీవృత్తి ప్రధానం వాసకసజ్జాద్యాయికాచరితం చందోవిశారాది విబద్ధం। స్త్రీణ్యాలాస్యం। నృత్యంత్వంగ విక్షేపమాత్రం వివాహోత్సవ యాదౌ। నాట్యంతుసర్వాంగం పంచసంధి చతుర్వృత్తిః శరూపకాశ్రయం నటనకర్మతథాహ। తౌర్యత్రికం। నృత్తగీతవాద్యం నాట్యమిదంత్రయం। సముచితతాళ్యస్యేదం త్రి ప్రమాణం తౌర్యత్రికం। నాట్యంత అన్యత్ర నటనమాత్రం తిత్యాట్టెలోపః నటుతీతినటః। సమాతప్రత్యయః॥

సౌకుమార్య సంపన్నమై, మధుర ఉద్ధతస్ఫురితమై, తాళలయాత్మకమై, గాన సుధామయమై, సాహిత్య స్ఫురన్మాధుర్యరూపమును తాల్చినది.

గోపికాలాస్యఖండము-మధుర శృంగార విలాసముగ ఆంధ్ర సాహిత్యరంగమున ఆయతము చేసినది.

"ముఖ్యారసేషు పురా యః సంశ్లేషోదితో రహస్యత్వాత్, పృథగేవ భక్తిరసరాట్ స నిస్తరేణోచ్యతే మధురః"—అనియు, "వ్యస్తేష్వప్యేషు శైథిల్యం విభావాద్యైః స్వావ్యక్తాం మధురా రతిః నీతా భక్తిరసః ప్రోక్తో మధురాఖ్యో మనీషిభిః" అనియు, "అస్మిన్నాలంబనాః ప్రోక్తాః కృష్ణస్తస్య చ వల్లభాః" అనియు, చెప్పిన ఉజ్జ్వలనీలమణి అలంకార శేఖరుడు రూపగోస్వామి లాస్యఖండమున స్మృతికి వచ్చుచున్నాడు.

సిద్ధాంతపరముగ నీ కవి మిక్కిలి గడుసరి. అనుబంధ చతుష్టయమును, ఏ కొరత మహాప్రయోజనముండి రచనకు పూనుకొనులను, బహు చమత్కారముగ ధ్వనించినారు. కావ్యాదియందు ఇంతి భక్తిమయకావ్యమును అద్వైత మకరందముగా జగన్మంగళముగా నెలయించి 'భక్తిరేవ గరీయసి' యన్న వివేక చూడామణి వాక్యమునకు నిదర్శనముగా నిలచినారు. ఈ గ్రంథమును సాహిత్య భావుకులను ప్రీతితో పఠించి ఆలోచించుడని అభ్యర్థించుచున్నాను.

సాహిత్యస్వరూపమైన శ్రీదేవి ఈయనకు సకలాభీష్టసిద్ధిని సమకూర్చి నిశ్శ్రేయ సుఖానందముల నందిచ్చుగాక!

మద్రాసు-33

రాక్షస వైశాఖపౌర్ణమి, భానువాసరము   తుమ్మలపల్లి రామలింగేశ్వరరావు.

26-6-1976

# శుభాకాంక్షలు - దివ్య దీవనలు

జ్ఞానపీఠ బహుమాకృతి గ్రహీత
ఆంధ్రప్రదేశ ప్రభుత్వ ఆస్థానకవి-కవిసామ్రాట్
కళాప్రపూర్ణ - పద్మభూషణ.
డాక్టర్ శ్రీవిశ్వనాథ సత్యనారాయణ, M A.

శ్రీ నైనంపాటి వేంకట సుబ్రహ్మణ్యముగారు రచించిన 'శ్రీ కృష్ణతాండవము' అను మహాగ్రంథమును నేనందందుఁ జూచితిని. ఈ గ్రంథమును సంపూర్ణముగ జూచుటకు వయస్సునందు నా కోపిక లేదు. కాని, సంపూర్ణముగఁ జూడఁదగిన గ్రంథము.

వీరు సంస్కృతాంధ్రములందు మంచి పండితులు - నాట్య శాస్త్రముయొక్క పరిభాష చక్కఁగఁ దెలిసినవారు. ఈ గ్రంథమునం దా పరిభాష సమృద్ధిగ వాడఁబడినది. అందఱకుఁ దెలియదు కావున వ్యాఖ్యానము కూడా చేయఁబడినది. యక్షగానములు, హరికథలు కొన్ని కొన్ని విచిత్రములైన సంగీత నాట్యప్రాధాన్యము గలిగిన కృతులు ఒంగోలు చుట్టుపట్ల గల గ్రామములయందు జన్మించినవి. మహానుభావు లెందఱో గలరు.

తిరుపతిలో అన్నమయ్య వారి కుటుంబమువారు శ్రీ వేంకటేశ్వర వైభవమును గుఱించి యెంత వ్రాసిరో ఒంగోలు ప్రాంతముల యందలి కొందఱు మహానుభావులీ దేశీయ గాన రీతులను వివరించిన గ్రంథము లన్నియున్నవి. ఒక పరదేశ సంస్కారము వచ్చి పలు దేశి విద్యలను నాశనము చేసినది.

ఒంగోలు చుట్టుపట్ల ఏ దేశిగాన ప్రబంధములు పెక్కుండెడివి. తిరుపతి స్వామి దగ్గఱ డబ్బున్నది. ఈ చుట్టుపట్లగల సారస్వతము దాని దారిన నది యడుగారిపోయినది. ఇప్పటికిని తత్ర తత్ర ఆ కీర్తనలు గలవు. ఈ రీతిగా నున్న పలు దేశికీర్తనలు పాడెడి భిక్షుకుల సంఖ్యకూడా తగ్గిపోయినది.

పూర్వము ఒంగోలు ప్రాశస్త్యము మన యాంధ్ర చరిత్ర యందు చాలా కలదు. పెక్కు తెలుగు రాజ్యాలలో రాజుల దేవిడీలకు

తములపాకులు ఒంగోలు చుట్టుపట్లనుండి వచ్చెడివి. ఒంగోలొక విచిత్రమైన నగరం ఆనాడు ఒంగోలు దేశిసంగీత రచనలకు బొడ్డు. శారదా రామాయణము కీర్తనముల ఒంగోలు ప్రాంతమునందు పుట్టినది.

ఈ గ్రంథకర్త ఆ సాంప్రదాయమునకు చెందిన వంశములో పుట్టినవాడు. 'కృష్ణతాండవ'మన్న కావ్యము వ్రాయుటకు కావలసిన సర్వలక్షణములు సరిపోయినవి. ఈ గ్రంథము పాడబడు ముఖ్యముగా నాడబడుచుండగా చూచినవాడను. అది యిప్పుడు జరుగదు

సంగీతము, శాస్త్ర సంగీతము, హరికథల సంగీతము, భజన సంగీతము, వీధి నాటకముల సంగీతము – నాటకముల సంగీతముగా విభజింపబడుటకు వీలుండెడిది. ఎందుకనగా నవియే రాగములు ఆ రాగములే యీ భిన్న భిన్న సంస్థలయందు భిన్న భిన్నములుగా పాడబడుచుండెడివి 'బిలహరి', 'ఝంఝూటి', 'యదుకుల కాంభోజి' మొదలయిన కొన్ని రాగములు వీధినాటకములలో వాని స్వరూపము వేరు. హరికథలలో వాని స్వరూపము వేరు. శాస్త్రీయముగా సభలలో పాడబడెడు వాని పద్ధతి వేరు.

ఈ రీతిగా పాటలు మారిపోయి యంతర్హితములై పోయినవి. 'సినిమా' సంగీతము వచ్చినది. తెలుగు దేశపు దేశి సంగీతమును నాశనము చేసినది.

ఆ సంప్రదాయములో పుట్టిన యీయన గీతప్రబంధ మీ కావ్యము. వీరి వంశమునందలి గీతకావ్యములు వ్రాసినవారు గాగ వీరు వారి వంశములో చివరివారేమో! తెలియదు. వీరి కావ్యము లక్షణములైన పాటల మాట యెట్లున్నను భాషా దృష్టిచేత నైనను జనులచే యాదరింపబడును గాక!

వీరికి పరమేశ్వరుడు చిరాయుస్సంపదల నొసంగుగాక!

ఆనంద-అధికభాద్రపద
పూర్ణిమా భానువారం
1-9-1974

విశ్వనాథ సత్యనారాయణ.

సంగీత సాహిత్యమూర్తి

శ్రీమాన్ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ

విశ్వాసముతో మీరు పంపిన పుస్తకము, జాబును చేరినవి. ధన్యవాదములు, నేను 5, 6 సంవత్సరాలకు మీకుగా చదువు, వ్రాత మొదలైన పనులన్నిటిని క్రమముగా వదలుకొనుచు - ఇక్కడ నా చి॥ క్షేమపుత్రునింట సభార్యముగా నిర్లిప్తస్థితిలో కాలము సాగించుచున్నాను. వయోధర్మముచేత నరములు, కన్ను, బుద్ధి సత్యాగ్రహము చేయుచున్నవి. కనుకనే ఇంత విలంబముగా మీ విశ్వాస లేఖకు ప్రతి సూక్ష్మముగా వ్రాయుచున్నాను.

నెమ్మదిగా కొంచెము కొంచెముగా మీ రచనను పూర్తిగా చదువుకొన్నాను. సంతసించినాను. శ్రీకృష్ణుడు నాకును ఇంటి దైవము, ఆత్మదైవము, కనుక మీరు వర్ణించిన ఆయన లీలలు నాకెంతో హృద్యములుగా నున్నవి. మీ రచనాధార మీరు గాఢదించి జీర్ణించుకొన్న ప్రాచీనాంధ్ర మహాకవులను తలపించుచున్నది. విన్యాస కూడముగా అధోజ్ఞాపికలలో ఉదాహరించిన విషయాలు నృత్య నృత్తకళలతోడి మీ గాఢ పరిచయాభినివేశములకు సాక్షులుగా నున్నవి. సంస్కృత సాహిత్యమందలి మీ పాండిత్య ప్రశస్తులను గోబృందనాంది', 'శ్రీ స్తుతులు' విశదీకరించుచున్నవి

పుట్టపర్తి నారాయణాచార్యుల 'శివతాండవము' మీకు ప్రోత్సాహమిచ్చినదని తోచును. కాని క్రొత్తమార్గము తెన్ను మీరు త్రొక్కినారు. మీ చిత్రాలు ఆ కళయందును మీరు సంపాదించుకొన్న నిశిత రేఖా విచక్షణతను ప్రకటించుచున్నవి. ఇందుకై మీరభినందనీయులు.

శ్రీకృష్ణుని బాల్యతారుణ్య లీలాలాస్యాలు చర్వణార్హములే. ఏరి చర్విత చర్వణముగా ఎందరో వాటిని వర్ణించి రచించినారు. గానకేళి — కాని, మహాభారతాదులందు వన్నెకెక్కిన అతని 'ప్రౌఢ స్ఫురద్వయః పరిపాక' లాస్యతాండవాలను మీరు వదలినారు. నా

మొక్కవ కమనీయములైన లోకానుగ్రహ
ాలు.

ారి యనుకరణముచేత మీ రచన అర్థముకంటె
భావావేగమును ప్రధానముగా సాగినవనిపించిన
ున్నాను. 42 వ పుటలో 29 వ ఖండిక చాలా
ుగా తీర్పొందినది. అట్టివి కొన్ని మాత్రమే
నృత్యముకంటె నృత్తమే మీ రెక్కువ
ుడి. కమకనే రచన కూడా అర్థభావాలను గాక
అధికారము క్రింద సాగినదని తోచుచున్నది.
ాగా ఐదుమాత్రల 'ఖండ' నడకలో నున్నది. ఇ
మైన రుచి. కాని, అందందు గణము దూకి గ
ుతిన్నదని చెప్పక తప్పదు. అర్థభావములలో
ండు కానవచ్చి వాని కమనీయత బలచపరు-
ను. మొత్తముమీద రచన కమ్మగానున్న
స్యమైన రచన చేయగలవా రనిపించుచున్నది.
ప యోగాలు పునర్విమర్శింపదగినవి. 'పుల్కు
మ' అను అర్థములో నా దృష్టి కింతవరకు రాని
ల పరిశీలింతురని గుర్తుచేసి వదలినాను. ర
డు రెండు కొరతలు కానవచ్చినవి.

ులను మీరు మన్నింతురు. మీ ప్రాచీనుల రీ
చినారు. వానిని సస్వరముగా మీరు సంపాది
ాట్యకళ' వంటి పత్రికలోనైనను సరే-గా
రాయలసీమలో నిట్టి రచన లెన్నో వెల
ములై పోవుచున్నవి. అట్లా రానీయరాదు.

I

రాళ్ళపల్లి అనంతకృష్ణశ

విద్యావాచస్పతి - మహోపాధ్యాయ - సాహిత్యాచార్య - సాహిత్యసమ్రాట్ - సాహిత్యదర్శనకర్ణధార - కవిసార్వభౌమ - కవీంద్ర - మహాకవిమార్తాండ - వేదాంతపారీణ

శ్రీ శ్రీ తల్లావఝ్ఝల శివశంకరస్వామి

1

ఆధునిక ఆంధ్రభాషలో గేయకావ్యములు కొలదిగ నున్నవి. ఈ 'కృష్ణతాండవము' ఉత్తమ గేయ కావ్యశ్రేణిలో చేరినది. ఈ కవికి సంగీత, నాట్యశాస్త్రజ్ఞానము, సంస్కృతాంధ్రములలో పాండిత్యమున్నట్లు గోచరించును.

ఏతత్కావ్య రచనకు పూర్వము ఈ కవి 'శివతాండవము' అను ప్రసిద్ధ గీతి కావ్యమును బాగుగా పఠించినట్లు ప్రస్ఫుటము. అంతమాత్రమున నీయది అనుకరణమని భావింపరాదు. ప్రతి కవికిని తత్పూర్వులలో ఇష్టులగు ప్రసిద్ధ కవుల రచనా ప్రభావము కొద్దిగనో గొప్పగనో సోకక తప్పదు.

ఈయన భాగవతమును మథించి, కృష్ణ తత్త్వమును అవగతము చేసికొని ఆనందోత్సాహముతో యీ గీతి కావ్యమును పలికినట్లు తోచును.

నామకరణమున పూర్వ గ్రంథమున కుండు పేరు తర్వాత కవి గ్రహించినను దూష్యము కాదు. సంస్కృతమున 'శ్రవణానంద' మను కావ్యము గలదు. సుప్రసిద్ధులగు తిరుపతి వేంకటేశ్వర కవులు తాము ఆంధ్రభాషలో రచించిన ఒకానొక కావ్యమునకు 'శ్రవణానందము' అను పేరు పెట్టినారు. ఇది దూష్యమా? వారు సంస్కృత మాతృక పేరైనను చూచి యుండరు.

ఒకానొక శిష్యుడు రచించిన 'వకుళమాల' అను కావ్యము ప్రకటితమైన తరువాతనే నేను రచించిన కావ్యమునకు 'వకుళమాలిక' అను పేరు పెట్టినాను. నాకు పేరు దొరక లేదందురా? గేయకృతికి 'వకుళమాలిక' అను నామమే సర్వదా తగియుండుటచేత ఇట్లే పేరుంచితిని.

ప్రసిద్ధ కథకు పూర్వులు పెట్టిన పేరే పెట్టవచ్చును, కాదా - నామాంతర మీయవచ్చును. త్రివిక్రమభట్టు తన చంపూ కావ్యమును (నలచరిత్ర) 'దమయంతీ కథ' అని అన్నాడు. ఒకానొక కవి తన నలచరిత్రకు 'సహృదయానందము' అని పేరిడినాడు. రంగాచార్యులు అళ్వార్లుంగారు తమ సంస్కృత నాటకమునకు 'నలాభ్యుదయము' అని నామకరణము చేసినారు.

"పేరులో నేమున్నది?" అని సుప్రసిద్ధ ఆంగ్లకవి ప్రశ్నించినాడు.

## 2

సాధారణ విషయములు వచనములో వర్ణింపవచ్చును. కొన్ని భావములు పద్యములో పలికినప్పుడే పసందు — ఆర్ద్రహృదయములో — భావోద్రేకముతో నున్నపుడు గేయములు పలుకుటయే న్యాయము. అట్టి తరుణముననే గేయకావ్య ప్రాదుర్భావము!

పల్లవి, అనుపల్లవి, చరణములు అను విధానము కృతికిగాని, కీర్తనకుగాని వర్తించును. కథ నడచుచు, సంభాషణము సాగుచూ, పాత్రోన్మీలనమగుచూ నిర్వహణము కావలసి వచ్చినపుడు — ఆ విధానము వృథాయగును. కావుననే గేయకావ్యాలు గతిమీద నాధారపడియుండును.

పద్యకావ్యములు కూడా పాడుట కనువై శ్రవణసౌఖ్యమును సంతరించుచుండును. పూర్వకవులు - ఇంచుమించుగా నందరును - సంగీతజ్ఞానము కలవారని తెలిసికొనవచ్చును. కావుననే ఆంధ్రకావ్యములు పరిషత్తులలో పాడుచుండుదురు. బ్రహ్మశ్రీ బంకుపల్లె మల్లయ్యశాస్త్రిగారు ఆంధ్ర భాగవత తదితర కావ్యములలోని పద్యములు పాడెడివారు. శ్రీ సత్యవోలు రాధామాధవరావుగారు వసుచరిత్రలోని పద్యములను వీణామీద వినిపించినప్పుడు ఆహ్లాదము చెందినాను. ఒక పర్యాయము ఆయననే వసుచరిత్రములోని వచనములను వీణమీద పలికించినపుడు విని ఆశ్చర్యచకితుడనైనాను.

సర్వశ్రీ శ్రీపాద గోపాలకృష్ణమూర్తిగారు–శ్రీ భమిడిపాటి కామేశ్వరరావుగారు – శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు ఇత్యాదులు పద్యము పాడకూడదనెడి వారు. పాడవలసినదే అని నా వాదము.

గేయ కావ్యములు మన కవులు విరివిగా రచించుట ఉత్తమము. మా చిన్నతనములోకన్న ఇప్పుడు ఆంధ్ర దేశమున సంగీత ప్రీతి సమృద్ధమైనది. సుగమ సంగీత – లలిత సంగీతములు విస్తరించినవి.

మానవకోటి సంగీతములో పర్యవసన్న మగునని గొప్ప విమర్శకుల ఆశయము. అందులకు గీతికావ్యములు సహకరించును, కటుత్వములు లేక ప్రసన్నత, లాలిత్యము, సౌకుమార్యము, మాధుర్యము పరిపూర్ణమైనపుడు మానవకోటి దానవత్వమును విడిచి దేవత్వము నందుకొనును.

ఈ కవి సంగీత – నాట్యశాస్త్ర జ్ఞానము కలవాడు. ఉత్తమ గీతి కావ్యమును రచించినాడు. శివానుగ్రహమువలన ఈ కావ్యము నలుగడల వ్యాపించి రసికజన సమ్మత మగునుగాక!

సాహితీ సమితి
ఒంగోలు
6-6-1976

శ్రీ శివశంకరస్వామి.

---

మహాకవి - సరస్వతీపుత్ర
పద్మశ్రీ డాక్టర్ శ్రీపుట్టపర్తి నారాయణాచార్యులు

శ్రీ మైలంపాటి వేంకట సుబ్రహ్మణ్యముగారు పంపిన 'కృష్ణతాండవము' చూచినాను.

కథావస్తువు కృష్ణకథ – దానిని గూర్చి చెప్పవలసినది యేమున్నది?

నిబంధనము బాగున్నది.

సంతోషము!

కడప
11-6-1975

పుట్టపర్తి నారాయణాచార్య.

శ్రీ నేలనూతల శ్రీ కృష్ణమూర్తి
ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమీ - హైదరాబాద్.

మీ గ్రంథంలో రమ్యతమమైన విషయాలున్నాయి. చాలా ఆనందిస్తున్నాను.

మీ గ్రంథంలో 73 ఘుటికలలో విస్మయాన్ని ఆనందాన్ని కలిగించే విద్యుత్ ప్రసారితమైన తళ తళ లున్నాయి. ఎంత పని చేశారు మా మిత్రులని మనస్సున సంతోషం పొంగి వస్తున్నది.

నృత్యం అనే భావం సృష్టి స్పందన ప్రతీకం - ఈ చలన లహరులు అనంతమైనవి. ఎల్లకాలాలు వుండేవి. ఈ కదలికరూపం నటరాజమూర్తి. ఈ అనంతసృష్టి మూడు కాలాలలో జరుగుతుంది. తాత్వికంగా చూచి ఆనందం పొందుతారు సభాసదులు. జ్ఞానులు తురీయావస్థలో బ్రహ్మానందాన్ని అనుభవిస్తారు. ఇదే కదా అపరోక్షానుభూతి. ఇంద్రియముల ద్వారా తెలిసికొనేది ప్రత్యక్ష దర్శనము. కాని దీని కతీతమైన తురీయావస్థానుభవమే అపరోక్షానుభూతి. నృత్యంలో ఇంత అంతరార్థం ఇమిడియున్నది. ఇది శైవపరం అనుకోవచ్చు.

వైష్ణవ పరంగా మనవాళ్లు రంగనాయక శయన రూపాన్ని వర్ణించారు. ప్రపంచం అంతా రంగస్థలం - రంగడే ప్రయోక్త. సృష్టిని (శక్తిని) సంగలిత కార్యరూపంలో విడిచి - యోగ నిద్రను పాలిస్తాడు - రంగనాయకులు. శక్తి - దేవి ఈ సృష్టి స్పందనంలో వుంటుంది. ఈ తత్వాన్నే తాళ్ళపాకవారు 'అలరులు కురియగ' అనే కీర్తనలో సొగసుగా వర్ణించారు. రాగ - తాళ - సాహిత్య కావ్య యుక్తంగా మరికొందరు - భాగవత దశమ స్కంధంలోని రాసలీలను ఆదరువు చేసికొని - జయదేవ - నారాయణతీర్థ - లీలాశుకులు - దివ్య కీర్తనం చేశారు.

ఈ నాటికీ మీరు ఈ నృత్యంలో ఇమిడియున్న పరతత్వాన్ని "శ్రీకృష్ణతాండవము - గోపికాలాస్యము" అను మీ కావ్యంలో లోకానికి అందిస్తున్నారు. ధన్యవాదాలు. అసలు శ్రీకృష్ణుడే జగద్భర్త. మిగత సృష్టి అంతా వారియొడ స్త్రైణరూపం. దాని

భాగం పార్వతీ సంబంధిగాను భావించవచ్చు. అంటే శ్రోతల హృదయంలో ఉద్ధతము, ప్రౌఢము, జటిలమునైన భావాలను తాండవింప చేసేగుణం ప్రధానంగా సంస్కృత పదాలలోను, లలితము, మనోహరము, సుకుమారమునైన గుణం దేశిపదాలలోను ఉంది. తెలుగు భాషా పదజాలంలో ఉన్న ఈ గుణాలను గుర్తించి తెలుగు కవిత్వంలో రీతి వృత్తి పాక శయ్యాది వివిధ లక్షణాల్ని సునాయాసంగా సాధించి, అక్షరరమ్యతా, శ్రావ్యతా, భావానుగుణ పదప్రయోగాది రచనా శిల్పాన్ని ప్రదర్శించే తెలుగు కావ్యాలెన్నో ఉన్నాయి. కాని, అవి ప్రధానంగా కథాశ్రయాలు, కథనాత్మకాలు. వాటిలోని వర్ణనలు – ముఖ్యంగా ప్రబంధాల్లో – నిశ్చల వస్తువర్ణనలు, చలితరూప వర్ణనలు కొన్ని ఉన్నా, అవి పాఠకుల్ని చలింప చేసేవి కావు. చిత్రలేఖనంలో స్థిరరూప చిత్రణకన్నా, చరరూప చిత్రణ కష్టతరం, శ్రేష్ఠమైంది కూడాను. అట్లే కవిత్వంలో చరరూప వర్ణన, కవి ప్రతిభకు, భావనాశక్తికి ఒక గీటురాయి. చరరూప వర్ణన చేసి, అంగుళి ప్రదర్శనము, త్వరితగతిని శాబ్దికమైన రచన ద్వారా చిత్రించి, పాఠకుని కన్నులకు సాక్షాత్కరింప చేయడం కవి ప్రతిభకు ఒక కార్యాణం

కథావస్తువు లేకుండా కావ్యమంతా అనుక్షణ చలనజనిత విభిన్న దృశ్య ప్రత్యక్షీకరణంగా, అందులోను దైవసంబంధియైన నాట్యాన్ని ఊహించి, భావించి, లక్షణ సమ్మతంగా సహృదయానందదాయకంగా కవిత్వంలో వర్ణించడం సామాన్యం కాదు. అసమాన ప్రతిభావంతులకే అది సాధ్యం. అట్టి రచనల్లో తెలుగు సాహిత్యంలో అపూర్వంగా మన కాలంలో వెలసిన కృతి 'శివ తాండవం'. మహాకవి శ్రీమాన్ పుట్టపర్తి నారాయణాచార్యుల వారి రచన. మన ప్రబంధ వాఙ్మయంలో కళాపూర్ణోదయం అపూర్వమైనట్లు ఈనాటి సాహిత్యంలో శివతాండవం' ఒక అసదృశమైన రచన. కళాపూర్ణోదయానికి అనుకరణప్రాయమైన ప్రబంధ రచన అసాధ్యమైనట్లే, శివతాండవానికి అనుసరణమైన కావ్యరచన

సుసాధ్యం కాదు. అయినా మహాకవుల అడుగుజాడల్లో నడచి అపూర్వంగా వెలసిన విశిష్టకృతుల్ని స్మరింపజేసే రచనలు తర్వాతి కవులు వ్రాయడం సాహిత్య చరిత్రలో సహజంగా కనిపించే ఒక లక్షణం. అట్టి లక్షణానికి ఒక దృష్టాంతంగా వెలసిన కృతి ఈ '(శ్రీ)కృష్ణతాండవం' – ఇది శివతాండవ కావ్యాన్ని స్మరింపజేస్తుంది.

శ్రీకృష్ణతాండవకర్త శ్రీ మైనంపాటి వేంకటసుబ్రహ్మణ్యం గారు, ఉపాధ్యాయులు, కవితోపాసకులు ప్రచారాన్ని ఆశించే ప్రవృత్తి వీరికి నాస్తి. అందువల్లనే వీరి రచనల్లో ముద్రితాలకన్నా అముద్రితాలు ఎక్కువ. శ్రీకృష్ణతాండవాన్ని మాత్రం అముద్రితంగా మూలపడవేయకుండా, వ్యయప్రయాసలకోర్చి తెలుగు లోకానికి అందజేస్తున్నందుకు మొదట సుబ్రహ్మణ్య కవిగారిని సాహితీ ప్రియులు అభినందించాలి.

శివుడు తాండవం చేసిన ఐతిహ్యం లోకప్రసిద్ధమైంది. శ్రీకృష్ణుడు రాసక్రీడ లాడినట్లు భక్తులందరికీ తెలుసు, కాని, తాండవం చేసినట్లు తెలియదు. అయినా తెలుగు బాలగేయాల్లో 'తారంగం తారంగం తాండవకృష్ణా! తారంగం' అని తాండవకృష్ణ ప్రశంస ఉంది. తాండవకృష్ణ నామసార్థక్యం ఈ కావ్యంలో అపూర్వంగా వర్ణితమైంది కాళీయమర్దన సన్నివేశాన్ని ఆలంబనంగా చేసికొని కవి శ్రీకృష్ణతాండవ కావ్యాన్ని సృష్టించాడు. సంగీత నాట్యాలంకారాది శాస్త్రపాండిత్యమే గాక, సంస్కృతాంధ్ర భాషాధికారమే గాక, చిత్రలేఖనాది కళల్లో నేర్పు వీరి కుండడంవల్లను, అమితమైన భావనా శక్తి ఉండడంవల్లను, ఇట్టి రచన వీరికి సుసాధ్యమైంది. ఇట్టి కావ్య రచన అందరూ చేయలేరు.

'నాట్యే గేయేచ మధురం' అయిన ఈ రచనలో మొదటి భాగం శ్రీకృష్ణతాండవం. రెండవ భాగం 'రంగేళి' శీర్షికతో నున్న గోపికాలాస్యం.

ప్రతిఖండికలోను రచయితకు సంస్కృతాంధ్ర భాషలమీద సంపూర్ణాధికారం బహుశాస్త్రవిషయ సంబంధమైన పరిభాషా పరి

జ్ఞానం సువ్యక్తమౌతూంది. రచనలోని లయ, అభినయభావ భంగిమలను ఆశ్రయించి భావానుగుణమైన విరుపులు, అనుప్రాసలు, అర్థస్ఫూర్తి, ప్రతి చరణంలోను అభివ్యక్తమౌతుంది. ఉదాహరణకు ప్రతిఖండిక ఒక ఉదాహరణమే. ఆపాతమధురమైన ఈ కృతిని సమగ్రంగా ఆస్వాదించి ఆనందించడానికి పాఠకునికి కొంత శాస్త్ర ప్రవేశం, పరిభాషాప్రవేశం అవసరం. ఇట్టి వ్యుత్పత్తి పాఠకులందరికీ ఉండదు. అందుకనే రచయిత అధో జ్ఞాపికల్లో కావ్యరసాస్వాదనకు ఉపకరించే విశేషా లెన్నింటినో వివరించి ఉన్నారు. ఆ కారణంగా ఈ కావ్యపఠనంవల్ల కేవల రసానందమేగాక, నాట్యాలంకార కావ్యశాస్త్రాది విశేషాలు కూడా పాఠకులు గ్రహించే అవకాశం ఉంటు. అన్నివిధాలా విశిష్టమైన ఈ కావ్యాన్ని ఆంధ్రలోకం ఆదరిస్తుందని, అట్టి ఆదరణే ఈ రచయితకు స్వాంతసుఖాన్ని కలుగ చేస్తుందని ఆశిస్తున్నాను.

ఈ కావ్యకర్తకు అభినందనపూర్వక నమస్కృతులు.

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయము
తిరుపతి,
15-6-1976

జి. యన్. రెడ్డి.

---

నాట్యాచార్య
పద్మశ్రీ వేదాంతం సత్యనారాయణశర్మ
అధ్యక్షులు
శ్రీ వేంకటరామ నాట్యమండలి (కళాక్షేత్రము)
కూచిపూడి - కృష్ణామండలము

## 'మధుర కింకిణి'

''ఉత్ఫుల్ల పద్మపత్రాక్షం, నీల జీమూత సన్నిభమ్,
యాదవానాం శిరోరత్నం, కృష్ణం వందే జగద్గురుమ్॥''

''సంగీత మథ సాహిత్యం, సరస్వత్యాః స్తనద్వయమ్,
ఏకమాపాతమధురం, అన్యదాలోచనామృతమ్॥''

సాహిత్యపదము వినబడగానే సంగీతపదము, సంగీతపదము వినబడగానే సాహిత్యపదము గుర్తుకు రావడం సహజము. సంగీత సాహిత్యాలకు నాగరికతా సంస్కృతులకువలె విడదీయ వీలులేని కలయిక జగత్ప్రసిద్ధము. సంగీతంలేని సాహిత్యంగానీ సాహిత్యం లేని సంగీతంగానీ రాణింపజేరవని విద్వాంసులకు తెలియని విషయం కాదు. నృత్త, గీత, వాద్యాల కలయికయే సంగీతం. ఈ సంగీతం తొట్టెలో దొర్లాడే బిడ్డ దగ్గరనుండి పాప పాన్పుపై పవళించే పరమాత్మవరకు హాయిని కలిగిస్తుంది, రాళ్ళను కూడా కరిగిస్తుంది, విషాన్ని వెడలగ్రక్కు ఆశీవిషాలమీద కూడా తన ప్రభావాన్ని ప్రసరింపజేస్తుంది. పేయేల! పశువులు కూడా సహజమైన మొరటుతనాన్ని విడిచి సంగీతంలోని సహజ మాధుర్యాన్ని అనుభవిస్తాయి.

సంగీతమంటే సరసము, లలితము, మధురము అయిన ఒక కళ. రస సహితములు, గుణాలంకార పరిష్కృతములు, దోషరహితములు నగు శబ్దార్థముల కలయిక సాహిత్యమని అభియుక్తోక్తి. సాహిత్యము – అనశ్వరమగు యశమును, అమితమగు ధనమును, వ్యవహారదక్షతను పరమానందమును పురుషార్థ చతుష్టయమును సంతరించును. ఇట్టి సంగీత సాహిత్యములు సరస్వతీదేవికి సహజ భూషణములగు స్తనద్వయమని సహృదయులు నుడువుచున్నారు. మొదటిది ఆస్వాదన కాలమందే ఆస్వాదయితకు మాధుర్యమును కలిగించును, రెండవది కొంత తడవునకు ఆలోచనలో మునిగిన ఆస్వాదయితకు ఆనందము నొదవించును. ఈ సంగీత సాహిత్యముల మేలు కలయికయే 'శ్రీకృష్ణతాండవము – గోపికా లాస్యము' అను కావ్యము.

ఈ కమనీయ గేయకావ్యమును రచించినవారు శ్రీ సైనంపాటి వేంకటసుబ్రహ్మణ్యంగారు వీరు నా కపరిచితులే, అయినను, కావ్యమునుబట్టి వంశ మర్యాదలనుబట్టి చిరపరిచితులుగా వీరిని భావించుచున్నాను. మా కూచిపూడి వారి నాట్యమువలెనే సైనంపాటి వారి నాట్యము కూడా చరిత్ర ప్రసిద్ధము. వేణుగోపాలదేవుని

సన్నిధిలో వివాహపూర్వం నాట్యంచేసే సంప్రదాయం వీరికి కలదు. తరంగములు అష్టపదులు స్వయంగా రచించిన కీర్తనలు, శారదా రామాయణ కీర్తనలు, అధ్యాత్మ రామాయణ కీర్తనలు శ్రావ్య కంఠములో వీనుల విందుగా పాడుచూ, స్వయం కల్పితములైన నాట్యభంగిమలతో భరత శాస్త్రాధారంగా వీరి పూర్వులు నాట్యం చేసేవారు. హరికథా కేసరి, మైసంపాటి నరసింహారావుగారు, హాను మంత రావుగారు వీరి పూర్వులలో గణనకెక్కినవారు. అట్టి సుప్రసిద్ధ సంప్రదాయంగల వంశంలో జన్మించినవారు గనుకనే శ్రీ సుబ్రహ్మణ్యంగారు అప్రయత్నంగా అతి మనోహరంగా సంప్రదాయ శుద్ధంగా సరసమైన శైలిలో తమ కావ్యమును తీర్చిదిద్దగలిగి నారు. వీరు ప్రతిభావంతులగు కవీశ్వరులు. సంగీత సాహిత్యములలో అగ్రస్థానము నలంకరించినవారు. ఇంతియేగాక వీరిలో మఱియొక విశేషము గలదు వీరు చిత్రకళలో మిక్కిలి నిపుణులు. భావానుకూల ముగా భావనచేసి రూపొందించిన యీ కావ్యములోని విచిత్రములగు చిత్రములు సహృదయులకు హృదయాహ్లాదమును కలిగింపగలవు.

మా క్షేత్రయ్య పదములవలెనే సుబ్రహ్మణ్య పదములుకూడా సురుచిరములై సుందరవచోనిర్ఝరములై రసభరితములై భావ బంధురములై గుణ గుంఫితములై, సాలంకారములై రమణీయార్థ ప్రతిపాదకములై మనోవినోదము నొనరించుచున్నవి.

శ్రీకృష్ణున కంకిత మొనర్పబడిన యీ కావ్యములో నాయ కుడు శ్రీకృష్ణుడు. నాయికలు గోపికలు. ప్రతిపాద్యాంశము కృష్ణ భక్తి. శ్రీరామభక్తికంటెను కూడా లోకములో శ్రీకృష్ణభక్తి ప్రాధాన్య మధికము. పీయూష వర్షాపరనామధేయుడగు జయదేవుడు లిఖిత గీత గోవిందకావ్యములో శ్రీకృష్ణభక్తిని నిపుణతతో నిరూ పించియున్నాడు. మఱియు నెందరో మహానుభావులు, యీ మార్గం లోనే నడచి యున్నారు. శ్రీ సుబ్రహ్మణ్యముగారు కూడా ఇహపర సాధకమగు శ్రీకృష్ణభక్తిని ప్రకటించి తమ జన్మకు సాఫల్యమును సాధించియున్నారు.

వీరి భావనాబల మద్వితీయము. ప్రతి పదములో వీరి భావనా శక్తి స్ఫుటముగా గోచరించుచున్నది కాళీయాహిమర్దన మొనరించు శ్రీకృష్ణుని వర్ణించుచు, నెన్ని యూహాలు చేసినారో చెప్పుట ఊహాతీతము.

'రవణ భూభవనమ్ము రంగస్థలముగాగ
నవ మేఘ మాలికలు యవనికావళిగాగ'–42 కృ. శా.

అను పదములోని రూపణములు వీరి ప్రతిభకు తార్కాణములు.

శ్రీకృష్ణుని బాలలీలలను వర్ణించుచూ, వీరు చేసిన భావన భావనాతీతము.

'జలజ కర్ణిక చుట్టుఁ జెలువొందు రేకులై,
అల మిత్రగణ్యుని కట్ల లలపద్మమాస్తులై –22 కృ. శా.

అను పదములో కృష్ణుడు గోప బాలకులతో కూడి చల్దుల భుజించుట చక్కగా వర్ణింపబడినది. మద్దులను విరుగగొట్టుట యెంతయో ముద్దుగా నున్నది. వీరి రచనలోని విశేషము నొకదానిని ఇచ్చుట ముచ్చటింపక తప్పదు.

'ఆకారమై త్రిగుణ సాకారమై కన ని
రాకారమై నిలిచి శ్రీకారమై విన ని – 47 కృ. శా.

ఈ పదములో ఆకారము, సాకారము, హుంకారము, ఝంకారము, టంకారము, డంకారము, అహంకారము, ఘీంకారము, ఝుంకారము, క్రేంకారము, ప్రాకారము, హ్రీంకారము, గాకారము, క్లీంకారము, అంకారము, అలంకారము, శంకారము, ఓంకారము అను పదునెనిమిది కారములను నిర్వికారముగా కవిగారు రెట్లూహించి నాగో సనూహింప జేసినారు. ఇందులో కొన్ని కారము లందఱకు పరిచితములే. అయినను, డంకారము, గాకారము, క్లీంకారము, అంకారము, శంకారము అను నైదు స్వకపోల కల్పితములై కవిగారి శక్తిని ఉగ్గడించుచున్నవి. శ్రీ కృష్ణలీలలను వర్ణించుచూ,

'ఆగర్వ గక్రీడ నలరించు నొకచోట
వకపాదికలాడ నెక్కించు నొకచోట' – 25 కృ. శా.

ఈ పదములో ఆకర్షక క్రీడ, ఏకపాదిక, ముష్టికాద్యూతము, అష్టబంధకము, అరద్ధిక అను ఐదు ఆటలను గూర్చి అర్థమును టిప్పణిలో ఇచ్చినారు గనుక పఠితల కర్థమైనదిగానీ, లేనిచో పఠితలు సత్రకులు కూడా చాలా యాతనల ననుభవించెడివారు.

ఈ కావ్యములో భరత నాట్యశాస్త్ర ప్రసిద్ధములైన పారిభాషిక పదములు ప్రతి పదములోను పెక్కులు వాడబడినవి. వాని యర్థములు టిప్పణములో వివరింపబడినవి. ఈ వివరణములవలన రచయితకు నాట్యశాస్త్రములోని అనితర సాధారణమైన పరిశ్రమ ప్రస్ఫుటమగుచున్నది. నిజం చెప్పాలంటే కావ్యరచనకు ఉపయోగించిన కాలముకంటె టిప్పణి రచనకే ఎక్కువ కాలము వీరుపయోగించి యుందురు. కావ్య టిప్పణములు రెండును 'మణినా వలయం వలయేన మణిః' అన్నట్లు పరస్పర భూషణభూష్యభావము నొందుచున్నవి. అర్థాలంకారములు శబ్దాలంకారములు సమముగా నుపయోగింపబడినవి. తేట తెనుఁగు పదములు కొన్నిచోట్ల – సమాసభూయిష్ఠ సంస్కృత పదములు కొన్నిచోట్ల రసానుకూలముగా భావానుగుణముగా వాడబడినవి. భక్తపోతనగారు కొన్నిచోట్ల ప్రతిబింబించిన ట్లనిపించును. ఈ కావ్యములోని పదములు మా క్షేత్రయ్యగారి పదములను స్మరింపించుచున్నవి. మమ్ములను మురిపించుచున్నవి.

'లిబ్బీకవతి యొకతే గొబ్బునన్ గడవగొని
ప్రబ్బుకొను మూకాలన్ బయనించు వలపుగొని'–90 కృ. కాం.

38 గీ. లా – ఈ పదములోని భావమున కనుగుణముగా చిత్రింపబడిన గోపికా కృష్ణుల చిత్రము మా 'మధురానగరిలో'ని మా నాట్యభంగిమను పోలియుండుట కడుంగడు ముదావహము.

'కుటిల కుంతల ఫాల భృకుటిత సీమంతమ్ము
నటిత రత్నప్రభా చటుల తరళాంతమ్ము'–6 గీ. లా,

అను పదములో భావము ననుసరించి చిత్రించిన సత్యభామాచిత్రము పూజ్యపాదులు, మా కులగురువులు, జగదభ్యుదయకాంక్షులునగు

శ్రీ సిద్ధేంద్ర యోగీంద్రులచే రచింపబడిన భామాకలాపములోని యొక ఘట్టమును స్ఫురింప జేయుచున్నది.

సర్వాంగ సుందరములగు నీ కావ్యములోని పదములు మా కూచిపూడివారి నాట్యరీతులకు మిక్కిలి యనుకూలములుగా నున్నవని తెలుపుచు నీ కావ్యమధురకింకిణీ నాదమున ప్రమోదము నొందు చున్నాను.

శ్రీ శ్రీనివాసస్వామి మీకు మీ కుటుంబమునకు చిరాయురారోగ్య భోగభాగ్యములను కలిగించుగాక!

'కళాక్షేత్రము'
కూచిపూడి
15-6-1976

పద్మశ్రీ, వేదాంతం సత్యనారాయణశర్మ.

డా॥ శ్రీదివాకర్ల వేంకటావధాని, (ఎం. ఏ. ఆనర్సు) పి. హెచ్. డి.

పూర్వాంధ్ర శాఖాధ్యక్షులు,
ఉస్మానియా విశ్వవిద్యాలయము,
హైదరాబాదు.

పూజ్యులు శ్రీ మైనంపాటి వేంకటసుబ్రహ్మణ్యంగారు దయారసములొలికింపిన 'శ్రీకృష్ణతాండవము - గోపికాలాస్యము' అను గేయకావ్యము నాద్యంతము చదివితి. విగళితవేద్యాంతరమైన రసానందస్థితి ననుభవించితిని. "ఆ త్రిపురాంతకోద్ధత మహానటనాకృతిలో సరస్వతీపుత్ర విరచితముల నపూర్వముగా గ్రుచ్చియున్న" అని యారంభమున నుడివినట్లే కావ్యమున సరస్వతీపుత్రుల శివతాండవమునందలి ఛాయలు పెక్కుగోచరించుచున్నవి. కవిగారు సంస్కృతాంధ్రములంగాక నాట్య సంగీత చిత్రకళలందుఁగూడ నిష్ణాతులు. ఇన్ని కళలందు సమగ్రమై కౌశలము కలవారగుటచేతనే కవిగారికావ్యము ఇంత ప్రౌఢసుందరముగా వెలయింజాలినారు. నృత్త, నృత్య నాట్య ప్రక్రియలతో వారికిగల గాఢ పరిచయము ఈ కావ్యమునందు సర్వతోముఖముగా గోచరించుచున్నది

తాండవలాస్యము లందలి భేదమును వారు వాడిన పదములచేతనే ప్రకటించియున్నారు. నాట్యానుకూలములు కావలసిన రచనలతో శబ్దచిత్రముల యాధిక్యము గలిగించుచు, వాని ఉత్కర్షనే యాపాదించునుగాని అపకర్షలను కలిగింపదు. అట్టి శబ్ద ప్రయోగపరిణతి యిందన్ని యెడల ప్రత్యక్షమగుచు, శ్రవణానందమ సంతరించుచున్నది

ఆయా శీర్షికల యారంభమునందు కవిగారు రచించిన సంస్కృత శ్లోకములును, పద్యములును వారి ఉభయభాషా పాండితిని చాటుచున్నవి. భక్తిప్రపూర్ణమైన వారి హృదయ మన్ని భాగములందును చక్కగా ప్రత్యక్షమగుచున్నది. అడుగుపీఠికలలో వారొసగిన నాట్యపరిభాషా పదముల వివరణము నాట్యముతో పరిచయము లేని వారికి వారి కెంతో యుపకరించుచున్నది.

నాట్య సంగీత శాస్త్ర మర్యాదలను సాహిత్యముతో మేళవించి రచించి యట్టి ప్రశస్తకృతులు మన వాఙ్మయమున నెన్నో లేవు. ఆ విధముగా ఈ రచనకుఁగల స్థానము చాల గొప్పది. కవిగారు బహుపరిశ్రమ కావించి రచించి యీ కృతి కేవల పఠనమునకేగాక ప్రయోగమునకు పాత్రమై కవిగారికి త్యాగరా క్షేత్రజ్ఞాదులతో సరిగద్దె నమరించుగాక యని యాశించుచున్నాను—

18/4 RT బరకత్పుర
హైదరాబాదు - 27
24-4-1976

దివాకర్ల వేంకటావధాని

కళాప్రపూర్ణ
డా॥ శ్రీ నిడదవోలు వేంకటరావు, ఎం ఎ.,
(పూర్వాంధ్రశాఖాధ్యక్షులు - మద్రాసు విశ్వవిద్యాలయము)
లక్ష్మీకాంత నిలయము
హైదరాబాదు.

మీరు సాదరముగా పంపిన 'శ్రీకృష్ణతాండవము - గోపికాలాస్యము' అను గ్రంథమును సావధానముగా చూచితిని. ఈనాడు నవ్యాంధ్ర సాహిత్య జగత్తులో నవతరించిన గేయకృతులలో మీ గ్రంథము మకుటాయమానముగ నున్నదనుటలో నతిశయోక్తి లేదు

ఇది స్తవనముగాదు. వాస్తవము.

నారాయణాచార్యులుగారు శివతాండవము వ్రాసినపుడు శివుని కుమారుడైన సుబ్రహ్మణ్యము అను పేరుగల మీరు 'శ్రీకృష్ణతాండవము'ను రచించుట సరసమే గాక సార్థకమైయున్నది.

గీత ప్రబంధములు రక్తిని గలిగించునుగాని మీ కృతి రక్తినేగాక భక్తిని గలిగించుచున్నది ఇట్టి విశాలమైన ప్రత్యగ్రము. గద్య పద్య నాటక, గేయ చిత్రకళా, నాట్యకళారూపముల నాలు ముఖములుగా భాసించిన మీ కవిత మీ సుబ్రహ్మణ్య నామమును సన్వర్థమొనర్చినది. సుబ్రహ్మణ్యుడు షణ్ముఖుడు - అందరు మీరు అభివేలవారు.

ఆంధ్ర కవితాసాహితీ సంప్రదాయము లాఋషేంలవారికి అనూచానముగ సంక్రమించిన ఆస్తులు. "ఆంధ్రభారతి మా యింటి ఆడుబిడ్డ" అని ఆర్వేలకవి సూక్తి కాని మైనంపాటి వారింట సంగీత సాహిత్య సరస్వతు లిద్దఱును లాస్యమొనరించిరి. ఇది మీ ప్రత్యేక విశిష్టత. అట్టి మైనంపాటి వారింట బుట్టిన ధీరసోల్లసితకృతిః అస్తు!

మీ గ్రంథమున మైనంపాటి వారి వంశమును గూర్చి కానన ప్రమాణములతో ననేక విషయములను దెలిపి, ఆంధ్రసాహిత్య చరిత్రకారుల కెంతయో యుపకారము గావించినారు నేను 'నియోగి సర్వస్వము' అను గ్రంథమును రచించినాను అందు మైనంపాటి నరసింగ భాగవతులను మాత్రమే పేర్కొంటిని నా మఱియొక గ్రంథమున (దక్షిణదేశీయాంధ్రవాఙ్మయమున) చంద్రకవిని పేర్కొంటినిగాని, మీ గ్రంథ మూలమున నా కెన్నో నూతన విషయములు తెలిసినవి. వానిని కృతజ్ఞతతో నా గ్రంథములందు చేర్చుచున్నాను.

## కృతి - లక్ష్య లక్షణ సమన్వయము

తక్కిన గీత ప్రబంధములకంటె మీ కృతియందొక విశిష్టమున్నది. అది లక్ష్య లక్షణ సమన్వయము. గేయ ప్రబంధములు వ్రాసిన కవులు లక్ష్యములను - లక్షణమునిచ్చి వివరించిన అది బంగారమునకు పరిమళ మబ్బినట్లుండి గీతప్రబంధ విశిష్టతను గేయమానము గావించును. ఈ కృతియందలి సమన్వయము గలదు.

ఈ కృతియందు తాండవలాస్య లక్షణములన్నియు నాట్యశాస్త్రానుసారముగా, ప్రామాణికముగా, అందరకు నందుబాటులోనుండు సులభసుందర శైలిలో వివరింపబడినవి. ఇట్టిది మఱియొకచో గానరాదు. "గీత ప్రబంధమునకు - శాస్త్రీయమైన వ్యాఖ్యానమువనే అది చేతోహరమగును" అన్న సూక్తికి మీ కృతి ప్రథమోదాహరణము ప్రథమమేకాదు చివరదియూత యగునేమో!

లాస్యతాండవములనుగూర్చి నాట్యశాస్త్ర గ్రంథములలో నున్నవే - కాని తక్కిన నాట్యవిషయములతో కూడా - సంపుటీకరింపబడినవి. అందువలన వాని నిర్దిష్ట స్వరూపము లేక నిజస్వరూపము సూటిగా మనస్సునకు హత్తదు

ఈ కృతి లాస్యము, తాండవము రెండింటికి మాత్రమే సంబంధించి, ఆ రెంటిని మాత్రమే వివరించుటచేత పాఠకలోకమునకు వాని నైసర్గికస్వరూప స్వభావము తెలియుటకెంతయేని సహాయకారులగుచున్నవి. మనస్సుకు పట్టుచున్నవి. వ్యాఖ్యానమంతయు మీకు నాట్యశాస్త్రమునగల విశేష పరిజ్ఞానమును వ్యక్తముచేయుచున్నది.

లాస్యమున 73 ఖండికలుండుటలో విశేషమున్నది. 73 – 7 + 3 = 10 ఇది దశావతారములను సూచించును. మీ కృతియందు లాస్యము తాండవము రెండును నుండుట అర్ధనారీశ్వరతత్వము ప్రస్ఫుటమగుచున్నది కావ్యము కృష్ణపరమగుటచే హరిహరాద్వైతము సిద్ధించుచున్నది. ఇది సాహిత్యవేత్త కర్తృయగు గ్రంథము సంగీతాభినయవేత్తలకు ఉపాసనాకృతి

ఈ కృతి ఆంధ్ర సంగీత సాహితీలోకమున స్మరణీయ ప్రతిష్ఠనందుగాక!

లక్ష్మీకాంతనిలయం
న్యూ నల్లకుంట
హైదరాబాదు - 44
30-4-1976

మీ
నిడదవోలు వేంకటరావు.

విద్వాన్ షేక్ దావూదు
పూర్వాంధ్రోపన్యాసకులు
ఉస్మానియా కళాశాల, కర్నూలు

లలితకళానిధి పూజ్య శ్రీ మైనంపాటి వేంకటసుబ్రహ్మణ్యము పంతులవారికి నమోవాకములు.

తాము అనుగ్రహపూర్వకముగఁ బంపిన భవద్రచిత "శ్రీకృష్ణతాండవము" అందినది. హృదయపూర్వక కృతజ్ఞతలు.

చదివి పులకితగాత్రుడనై ఆనందించితిని.

మీ వంశపూర్వచరిత్ర ఎట్టిదో నాకుఁ దెలియదు. పెద్దలైన మీరు మీ తాతలనాడు స్వీయ రచిత హరికథా కథనమునందు పేరు మిగిలిన వారు నెల్లూరునందు వారి హరికథా కాలక్షేపమున నేను పాల్గొని హర్షించియున్నాను, వారి వటవాటికమును తిలకించితిని ఈ కవితా రచనా శక్తి మీకు పైతృకమని నేను తలంతును. ఇందు గోపికాలాస్యమున రచన గంభీరముగా వినియోగించినపుడు బద్దలియుఁగాక ఆటపాటగు సాంద్ర పదఘాటి చాక్చక్యం అనుగత పోలె ఆకర్షణీయముగా నున్నది.

మీ వంశీయులు కృష్ణుని రూపమును శిలాశిల్పరూపమున సృజించి హర్షింపగా మీరు ఆ కృష్ణునకు కావ్యరూపమును వేణుగోపాలుని పాటమ శాశ్వత కవితారూపమున సృజించి కృతార్థులైనారు. ఒకటి జడ శిలారూపము. మఱియొకటి నవరసభరిత లలిత సరస్వతీ రూపము.

ఇంతకు మీ కృష్ణతాండవము - గోపికాలాస్యము సరస్వతిదేవియొక్క నాసికాకీలితమగు ముక్కెరవలె రాధికా సుందరీ కర్ణతాటంకమగును. త్రిపురసుందరీ పాదదాంపేయ నూపురముగాను మద్దుల గుల్కురు నాట్యశాస్త్రమునకు లక్ష్యమై మనోజ్ఞజలపాతముగ భాసించుచున్నది. చక్కని శాస్త్రజ్ఞానముతోఁ బరిశ్రమ.

.. పంతులుగారూ! మీ కవిత, గేయసారన ఒకవిధమగు మానసికోత్సాహమును గల్గించినది. ప్రజలు రసికహృదయులు. ఆదరింపగలరు. రచనలో పద లాలిత్యము శయ్యాసౌందర్యము స్పష్టముగా నున్నది. మదికి ఆనందము ప్రసాదించు శృంగార వీర తాండవాలాస్యములు రసిక మానవుని హృదయమున వివిధ రసముల మత్స్పత్తి యొనర్చి రసము రెనకు పరవశతగొల్పుచున్నది భాగవత, హరివంశ పురాణాదులందు సూచనగా తెల్పి వదలిన విషయమును ఇప్పటికి మీరు శ్రీకృష్ణునిగూర్చి యాంధ్రభాషయందు తాండవలాస్యరూపముల వివరించి శాశ్వత్వ

సహితంగా రచించి సాహిత్యమునకున్న ఒకానొక కొఱతను దీర్చితిరి. ఈ కార్యమును ప్రకృత మొనర్చిన వారు మీరే కావున మీ స్థాన మద్వితీయము.

ప్రతిభాసంపాద్యమై అనవద్యమై, ప్రసన్నమై. సుధా ప్రవాహంబును బోలిన యీ గేయకృతిని వీనులొగ్గి విని యానందింపగల కాలము వచ్చునా యని నా సంశయము. తెలుగులు నేడు దర్పి వావని రచనా వ్యామోహమున బడియున్నారు కావున — కాలక్రమము తన క్రమణమున మార్పు తెచ్చుట సహజము.

అయ్యా! సర్వేశ్వరుడు మీ కృతికి దీర్ఘాయువును ప్రసాదించినాడు అట్లే దీర్ఘాయువులగు రసికులను సృష్టించుగాక! —

24-132, గనిగల్లి. మీ
కర్నూలు దాసుడు.
11-8-1976

---

అవధాని
శ్రీ యం. శివరామరాజు
తెలుగు పండితులు
రాగలమ్మర్రి.

"వందనీయార్య భూయాంసి
స్వీక్రియంతాం వచాంసి మే।
అవాపి ఖ్యాతో లేశః
పశ్చాత్కావ్యం స్వస్వకారిత॥
"శ్రీకృష్ణరాండవ మనోహర కావ్యరత్నం,
కృష్ణాత్మమీ ఖల బహూకృతి రూపమాప్తమ్
ఆచార్య చిహ్నాంచిదివే సమలాభ్యోఽమంద
ఆనంద ఆర్యసుమనాః భవతే నమాంసి॥

భవదాశీరాకాంక్షి సుహృత్ ప్రార్థన
రాగలమ్మర్రి మాచిరాజు శివరామరాజు.
22-8-76

మాన్యశ్రీ యం. ఆర్. అప్పారావు, ఎం. ఎ., ఎం. ఎల్. ఎ.
ఉపకులపతి
ఆంధ్ర విశ్వకళాపరిషత్

"తాండవం" అన్న పదం వినగానే పరమశివుడు మనసులో మెదులుతాడు. ఆతనికి తాండవానికిన్నీ పురాణ సంప్రదాయం మలచిన అవినాభావసంబంధం దానికి కారణం కావచ్చు శివుడు లయకర్త కాబట్టి ఉద్ధత ప్రకృతిగల 'శివతాండవం' సహజమనిపిస్తుంది

శివతాండవం మీకు ప్రలోభనను కలిగించి ఉంటుంది అటువంటి తాండవాన్ని మీరు శ్రీకృష్ణునికి కూడా చక్కగా సమన్వయించారు వస్తువు 'కాళీయ సంహారం' గనుక కృష్ణతాండవానికిన్నీ ఔచిత్యం సమకూరింది.

ఇక రసరహస్యమైన మధురభక్తిని ఆధారంగా చేసికొని మీరు తీర్చిదిద్దిన 'గోపికాలాస్యం' చాలా ముచ్చటగా వుంది. భాగవత సంప్రదాయం పూర్తిగా ఇందులో గోచరిస్తున్నది.

నృత్తనృత్యాలు చలనాత్మకాలు వానిని భావించి వర్ణించడం బహుకష్టం. కుటుంబ సంప్రదాయాన్ని, కులవిద్యనూ దృఢంగా ప్రతిష్ఠించుకొన్నందున ఈ పని మీకు సులభం అయింది. సంగీతం - సాహిత్యం - అభినయం ఈ మూడున్నూ మీ గేయాల్లో మంచి పాకాన బడ్డాయి. భగవత్తత్వం కూడా అంతటా అంతర్లీనంగా అమరిఉంది.

సాంప్రదాయికమైన తాత్త్వికమైన ఇటువంటి సరళగేయ సంపుటిని వెలువరించినందుకు మిమ్మల్ని అభినందిస్తున్నాను. మీ కృతి సహృదయరంజకం కావాలని ఆకాంక్షిస్తున్నాను.

ఆంధ్రవిశ్వకళా పరిషత్తు
వాల్తేరు
19-10-1976.

—ఎం. ఆర్. అప్పారావు.

Dr. C. SATYANARAYANA, M.B.B.S, M.S., D.L.O., F.A.C.S., F.I.C.S., F.C.C.P. F.A.M.S.
EMERITUS PROFESSOR, MADRAS MEDICAL COLLEGE
MADRAS

ఆర్యా!

మీ కావ్యము మధురమైనది. విశాలమైనది. కృష్ణభక్తిపరమైనది. ఎంత ఆనందము!

సాధనలో శ్రీకృష్ణుని దర్శించి భావ రాగ తాళ నిబంధనలతో శ్రీవారి తాండవమును సకల జన సమ్మతముగ రచించినారు.

తెలుగు భాషలోని తీయదనము, తెలుగు సంస్కృతి, తెలుగు ఆటలు, తెర మరుగునుంచి తీసి బయటపెట్టినారు.

మీ పాండిత్యము ఎంత పరుగున బడినదో మీ గోపికాలాస్యమున తెలియుచున్నది.

పుస్తకంలోని మీ రేఖాచిత్రాలు భావపూరితాలు

ఒక తత్త్వాన్ని మూలమని నమ్మి ఆ తత్త్వమే నడిపించిన సాధనగా వ్రాసిన మీ కృష్ణ తాండవం, గోపికాలాస్యం, మనస్సును ఎచ్చట స్పందింప చేయవలెనో అచ్చటనే అవి మాటిగా నిశ్చయంగా స్పందింప చేయగలవు

ఇది ఉత్కృష్టమైన విలక్షణమైన కావ్యం. దీన్ని పఠించి తనువు పులకలెత్తేటట్లు ఆనందించడం రసజ్ఞుల విధి. మీ కృషికి ధన్యవాదాలు—

‘చిత్తూరి హౌస్’
105, పూనమల్లి హైరోడ్డు
మద్రాసు - 10
11-5-1977

మీ
సత్యనారాయణ.

---

గమక కళాప్రవీణ - గమక కళానిధి
శ్రీ కె. దొడ్డనగౌడ
కోశదరా
బళ్లారి జిల్లా

శరణు శరణార్థులు అయ్యా! భక్తి కళాహృదయా,

మీ గేయకావ్యమైన ‘శ్రీకృష్ణతాండవము, గోపికాలాస్యము చదివినాను. మీ చిత్రాలను చూచినాను. ఈశ్వర కృపాలబ్ధులుగాక ఇతరులకు ఇలాంటి కళలు

సాధ్యముకాదని తెలిసికొన్నాను. మీ కావ్యము పండితుల సహృదయ కళాకారుల ప్రశంసలందుకొన్నందుకు ఆనందించినాను.

శాస్త్రీయమైన నాట్యకళలను మృదుమధుర పదపుంజాలతో మీ ఆరాధ్యస్వామి బాలకృష్ణుని గోపికలతో తాండవలాస్య నృత్యాలనుంచి మీ భక్తి శక్తితో సొగసుగా ఆడించారు. నయన మనోహర చిత్రాలతో చూపించినారు. శ్రావ్యముకో దృశ్యాన్ని ఇమిడించిన మీ ప్రతిభావిశేషములకు శరణుగులకన్న ఇంకేమున్నది

సంప్రదాయ శాస్త్రీయ వంశపరంపర మీరు తోడైనది దానికి శ్రీకృష్ణుని కృప కలిగినది ఆ కృపావిశేషమే ఈ గేయకావ్యానికి మూలమైనది. భగవంతుడు ప్రసాదించిన కళలను ఆయనకే సమర్పించి కృతార్థులైనారు.

మీ కృతార్థతను కావ్యముఖంగా కళాప్రపంచానికి పంచిపెట్టి ధన్యులైనారు. ఆ ధన్యతను విస్తరించి వివిధ కళాభ్యుదయ సహృదయాలకు ఆనందపంచించినారు. ఈ లోకములో కళాకారుడు పొందగలిగనదేమో అది పొందినారు.

కన్నడములో జగన్నాథదాసులు "మలగి పరమాదరది పాడలు కుళితు కేళువ, కుళితు పాడలు నిలువ, నింతరెనలివ నలిదరె ఒలివ నిమగెంది సులభనోహరి." (భక్తుడు పండుకొని పాడితె కూర్చొని వింటాడు. కూర్చొని పాడితె నిలబడి వింటాడు. నిలబడి పాడితే నర్తనముచేస్తూ వింటాడు. నర్తనము చేస్తూ పాడితె ఆ భక్తులకు తన్నే అర్పించుకొంటాడు — ఆ హరి.) అను భక్తి కళలలోని నమ్మకము మన దక్షిణదేశపువారిది

ఇంకొకటి దేశీయ ఛందమ్ములో ద్విపదకావ్యాలు వ్రాసిన పాల్కురికి సోమనాథునివలె కన్నడములో మహాకవి హరిహరుడు రగడ (రగళె)లో భక్తుల కథా వృత్తాంతాలలో కుమ్మర గుండయ్య కుండలు వాయిస్తు శివానుభవానంద మహా సాగరవశ్యములో నర్తన చేస్తున్నప్పుడు కైలాసములో పార్వతీదేవితో అనేక దేవాను దేవతలతో కొలువులో నుండినప్పుడు గుండయ్య ఆడుతున్న పాదముల తాళగతులకు శివుని ఎడమకాలు మెల్లగ ఆ భక్తుని నాట్యానికనుగుణంగా చలించినది. వింతతో పార్వతి కారణ మడిగినప్పుడు పరవశుడైన శివుడు మేలుకొని గుండయ్యగారి నాట్య విధానాన్ని చెప్పి కొ లాడినది అందుకే అన్నాడు.

'తంతడనుర రోలగమందు దేవుతె
శివపద దందుగె ఘలఘల కెందెనె,
మర్త్యదదవి కైలాసద నృత్యం
సత్యదదవి శివలోకద నృత్యం.'

గుండయ్య నాట్యానికి శివుడు కొలువు మరచినాడు. పాదపు అందెలు ఘ
ల్లన్నాయి. మర్త్యము ధ్వని - కైలాసపు నృత్యము. సత్యము ధ్వని - శివలో
నృత్యము. కవి నృత్య సూత్రాన్ని మర్త్య కైలాసాలకు ముడిపెట్టినాడు. పార్వతి
శివుడు భూలోకాని కొచ్చి కుమ్మర గుండయ్యతోబాటు నృత్యం చేయబూనగా :
లోక గాయకులు, వాదకులు రాగా వారిని వారించి నా గుండని కుండ వాద్య
చాలు అని శివుడు ఆ భక్తునితో ఆడిన తాండవ నృత్యాన్ని చక్కగా కవి వర్ణి
నారు. గుండనికి శాస్త్రము తెలియదు ఆనందపారవశ్యములో నాట్యమాడి
మహానటరాజుకు శాస్త్రమైనదన్నమాట।

మీ కృష్ణతాండవము చదువుతుంటె ఇవన్నీ జ్ఞాపకానికొచ్చినాయి మీ గే
రచనాలు మధురమైన భావాలను రేకెత్తించినాయి. అక్కడక్కడ పుస్తకములో ఈ
ప్రాయములను రాసుకొన్నాను. మీ రచనకు నాట్యశాస్త్రము - సంగీతశాస్త్రము
కామశాస్త్రములలోని ఆధారములు ప్రతిపాదించి పాఠకులకు మీ కావ్యముతోపా
శాస్త్రం పరిచయాన్నిచ్చి తెలియని వారికి సులభతనిచ్చినారు.

ఇంత వ్రాయడంకన్నా ఈ కావ్యాన్ని మీనోటి వింటె చాల విషయా
స్ఫురించి ఆనందము చెందెదరని భావిస్తున్నాను. ఈ కావ్యాన్ని సాదరమేగ
ఎప్పుడైన అభినయింతారా? అలా అభినయానికి బాలకృష్ణుడు ప్రౌఢ తాండ
నృత్యం చేయు విధానమేది?

'బాల తాండవమూర్తి' అన్నారు 90 వ గేయమందు ఐతే బాలుడు తాండ
నృత్యానికి అర్హుడా? ప్రదర్శన విధానాన్నిబట్టి నాకీ సందేహమంతె.

దైవ మనుహాలిస్తె తేరి మాట్లాడుకొందాము.

కోళదారి | మిత్రుడు
బళ్ళారి జిల్లా | కె. దొడ్డనగౌడ
17-12-1977

భరతకళాప్రపూర్ణ నాట్యాచార్య
శ్రీ నటరాజ రామకృష్ణ
పూజ్యులు శ్రీ యం వి. సుబ్రహ్మణ్యంగారికి
కళాదీప్తి—'హృదయార్పణము'

తమ గ్రంథం కొన్ని నెలల క్రిందట మద్రాసులో మిత్రులు సహృదయులు శ్రీ వి. ఎ కె రంగారావుగారు ఒక కాపీ ఇచ్చారు.

తమరు మహాపురుషులు సంపూర్ణ విద్యావేత్తలు. (సంగీత సాహిత్యాల్లో) ఆ పవిత్ర రచనను గూర్చి నా అభిప్రాయం అడుగుట నా అదృష్టంగా భావిస్తాను ఆ కృష్ణదేవుడు నేను ప్రతిదినం ఆరాధించే ఆ దివ్యమంగళ స్వరూపుడు. ఆయనే నాచేత చేయిస్తాడు.

నృత్యం, సంగీతం మోక్షానికి బహుదగ్గర మార్గాలు. కళలద్వారా జన్మ తరించ గలమనే ఉద్దేశం, ఆశయం గల్గిన కళాకారుడ్ని నేను. మీ హృదయాన్ని అర్థంచేసు కోవాలి గదా అభిప్రాయమివ్వమంటే - మీకంటె ఎక్కువగా నా హృదయం ఆ దేవదేవుని గూర్చి మీ భాషలో, భావంలో తపించితేగాని అభిప్రాయం ఇవ్వలేను. ఇక సామాన్యులిచ్చే అభిప్రాయాలు వేరు—

ఇంతటి రచన - ఇంత చక్కగా నాట్యశాస్త్రాన్ని ఆరాధించి వ్రాయబడిన రచనలు మన సాహిత్యంలో అరుదు - తమరు వ్రాసిన శాస్త్రవిషయాలు చాలామంది నాట్యాచార్యులకే తెలియదు

నేను 20 సంవత్సరాలుగా ఆంధ్రుల నాట్యకళను గూర్చి పరిశోధన చేశాను. 15 సంవత్సరాల క్రిందట తూ గో జిల్లా కోనసీమలో ఒక వృద్ధ నర్తకీమణిని కలిసికొనినపుడు "దిల్ తమాషైనదిరా చిన్నది - దాని తలంపు పిచ్చై మున్నది అని అభినయించారు - ఆ పాటనే మీరు వ్రాశారు మీ గ్రంథంలో వుంది. చాలా సంతోషమైంది కావలిలో కొంతరు మిత్రులు శ్రీ మైనంపాటి నరసింహారావుగారి హరికథ గూర్చి (నృత్య అభినయంతో కూడిన) తెల్పారు కాని వారి కథను వినే భాగ్యం నాకు కలుగలేదు

మీరు వేనువుకొండ, కాకర్ల, మైనంపాడి, కూచిపూడి, మేరటూరు, కోటకొండ కవత్రాల వారిని గూర్చి ప్రస్తావించారు. ఒంగోలు దగ్గరగా చదలవాడ గ్రామానికి చెందిన శ్రీమతి నగరాజమ్మగార్ని ఒకసారి కలిశాను ఆమెను వేమవు కొండవారిని గూర్చి ప్రస్తావించాను. కాని ఆ బాణీ వివరాలు పూర్తిగా తెలిసికొనే అవకాశాలు లేకపోయినవి ఆమె వ్రాసి పంపగలమన్నారు - కాని నేటికి పంపలేదు.

కూచిపూడి, మేరటూరు, కోటకొండ వారిది భాగవత మేళము. మిగిలిన వారిది నట్టువమేళము, అని నా అభిప్రాయం. ఆట రీతి వేరు - పాట పద్ధతి వేరు.

ఇది పూర్తిగా కర్ణాటక, భక్తి కనుకనే నట్టువ మేళాన్ని కర్ణాటకమని పెద్దలు పిల్చేవారు

కొన్ని వారిని గూర్చి మీరు పేర్కొన్నారు. అదే ప్రాంతం ఎక్కడ ఆ ఆట బాణీ బహుళ్ళప్రస్థి చెందింది? తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలందు ఒక విశిష్టత వుంది. కర్ణాటక విస్తృత బాణీ లటయోగార భాగవత లీలలు (భామా - లాపం - గొల్ల కలాపం) కూడా ఉం. డడు. కాని వారి కలాప ఆటకు కూచిపూడివారి ఆటకు సంబంధంలేదు. అదన సాంప్రదాయంలో లేదా వుంది ఈ విధంగా మైసంపాటివారి బాణీలో వుండిందా? కమలు మైసంపాటివారి బాణీ పోయిందని విచారించారు. చారిత్రాత్మకంగా అది గొప్ప బాణీయే. కాని విచారించి లాభంలేదు మీరు వివరాలు సేకరించండి గ్రంథంగా నేను వెలుగులోకి తెస్తాను. అంతేగాదు ఆ బాణీ తెలిసిన ఒక్క వృద్ధ స్త్రీమూర్తి వున్నా దొరికినా ఆమెను మా నికేతనానికి ఆహ్వానించి ఆ బాణీ కొందరు పిల్లలకు చెప్పించే ఏర్పాటు చేస్తాను మీరు సహకరించి తెలుసుకోండి ఒక సంప్రదాయం రూపొందుటకు కొన్ని శతాబ్దాలు పడుతుంది ఆదరించి ఆరాధించేవారు లేకపోతే - శతాబ్దాలుగా కొందరు మేధావులు తమ తపః ఫలితంగా రూపొందించిన కళ కాలగర్భంలో కలిసి పోతుంది. ఈ విషయం సత్యం. ఈ సత్యాన్ని గ్రహించే నేను ప్రాచీన కళను ప్రచారం కొరకు కృషిచేస్తున్నాను

“అసలు మీరు ఒక అద్భుత రచన చేశారు అందు ఒక ప్రత్యేక పద్ధతి అనుసరించారు. ఆ రచన ఏ విధంగా ప్రదర్శనమాడవచ్చును? ఇందు స్వరత్వ మెంత కలపుండాలి? ఎంటుంది? నృత్యమేలా వుంటుంది? అభినయానికి ఏ ఏ గీతాలు పనికి వస్తాయి? ఆ అభినయం పదాల రీతియా, క్షేత్రయ్య జావళీ పద్ధతియా? లేక ధ్రువాగాన పద్ధతియా? ఇది ఆలోచించినవారు లేరు. అది ముఖ్యమైనది —

ఆర్యా! నా అభిప్రాయంలో మీ గ్రంథంమీద అభిప్రాయం వ్రాయాలంటే మీరెన్ని పండితులై యుండాలి. అంటే - నా అభిప్రాయం - మీ రచన కేవలం చదివినంతలో లాభంలేదు. అలా చదివితే 30% ఆనందానుభూతి మాత్రం పొంద గలం అది గానంచేసుకోవాలి అప్పుడు 60% అనుభూతి కలుగుతోంది ఆ గానంతో చేర్చి దానిలో పొందుపరచబడి భావాన్ని, అర్థాన్ని అది అభినయించి నప్పుడుగాని 100% ఆనందం అనుభవింపలేరు. అప్పుడుగాని ఆ గ్రంథంపై సంతృప్తికరమైన అభిప్రాయం తెల్పలేము. గ్రంథంపై అభిప్రాయం తెల్పగల్గిన వారు కేవలం భాషాపండితులైనంతలో లాభంలేదు. సంగీతం సాహిత్యం తెలిసి నంతలో లాభంలేదు. సంగీత సాహిత్యమేగాక ముఖ్యంగా శాస్త్రం సంప్రదాయం నృత్యకళ అభ్యసించినవారుగా వుండాలి. ఇన్ని తెలిసినవారే సంపూర్ణంగా ఆ గ్రంథం

యొక్క విశిష్టతను గూర్చి తెల్పగలరు. అన్నీ ఎరిగినవారు ఒక్క వాక్యంలో అభిప్రాయం తెల్పుట నాకు తృప్తి కల్గించలేదు.

ఈ నా యీ అభిప్రాయాంలో ఏకీభవిస్తారా? మన భాషలో ఇట్టి రచనలు వెలువడుట అరుదు. అందువల్ల నేను మీ రచనను అత్యంత జాగ్రతగా చదివినాను.

నేను తరచూ మీ రచన చదువుకొంటున్నాను శ్రీకృష్ణ సదసన్నిధిలో హృదయార్పణంగా —

చిక్కడపల్లి
హైదరాబాదు - 20
1-7-1978

— నటరాజ రామకృష్ణ.

---

నృత్యాచార్య
బ్రహ్మశ్రీ వేదాన్తం పార్వతీశము

కూచిపూడి, కృష్ణాజిల్లా

మహారాజశ్రీ పైసంపాటి వేంకటసుబ్రహ్మణ్యముగారికి-నమస్కారములందీరు తాము పంపిన శ్రీకృష్ణకాంతవము - గోపికాలాస్యము అందినది చదివితిని. సంతసపడితిని.

"రాధామాధవ చరణ చారణ చక్రవర్తి"

అని మిమ్ముల సంబోధింపుచున్నాను. ఈ మకుట వ్యాఖ్యానమే నా హృది ప్రలాపితము.

వదియులా,

కూచిపూడి
23-5-1980

వేదాన్తం పార్వతీశమ్.

ప్రముఖ పత్రికాసంపాదకులు —
సాహితీ మర్మజ్ఞులు - పూజ్యులు
ఆండ్ర శేషగిరిరావు
విశాఖపట్టణము

ఆంధ్ర పుత్రులకు - అభివాదాలు

కృష్ణతాండవం - గోపికాలాస్యం రెండుసార్లు చదివాను.

ఆడుతూ పాడుతూ ఉండగా చూస్తూ వివరలిపిన గ్రంథం. పరన పద్ధతిలో పరిచితి కలిగించుకొన్నాను. అదియే ఒక భాగ్యంగా భావింపదగిన అనుభూతిని పొందాను. శాస్త్రపరిభాషతోపాటు శాస్త్రమర్మాలు కూడా ఎన్నో ఎఱుకకు అందాయి.

కృష్ణతాండవం కౌటుంబ పరిధిలోనిదని, శివతాండవం జగద్ధితమైనదనీ భావన. శివుడు నాట్యకర్త. అతని దేవేరి నాట్యప్రియ.

ఆద్యాత్మిక చింతనతోడి లలిత కళారాధనకు అనువుపడి మీ కృతి ఒప్పుతున్నది. మీ రిచ్చిన ఆలోచనాసికలు పతిరమ భారత సంస్కృతి సంవన్నువిగా చేయగల సత్తాలో వున్నవి. రమకు మేలుకలుగు గాక!

ప్లాటు 83 - లాసన్సుబే
విశాఖపట్టణము - 17
23 - 4 - 1976

— ఆండ్ర శేషగిరిరావు.

---

ఈ కాలంలో శ్రీకృష్ణుని గురించి వెలువడిన గేయకావ్యంలో ఇదే పెద్దదిగా తోస్తున్నది రచయిత సంస్కృతాంధ్రాలలో మంచి పాండిత్యంకలవారు సంగీతంలోనూ, నాట్యశాస్త్రంలోనూ సమర్థులు. మధుర కవులు వంశపారంపర్యంగా వీరి వంశస్థులు సంగీత సాహిత్యాలలో అపారకృషిచేసి ప్రఖ్యాతి గడించారు. తద్వంశీయులైన రచయితకు అవి సహజంగానే అలవడినవి. వీరికి చిత్రకళలో కూడా ప్రావీణ్యమున్నది. ఆయా సందర్భాలననుసరించి, ఇందులో ప్రకటించిన చిత్రాలే ఆ విషయాన్ని వ్యక్తంచేస్తున్నవి.

గేయాలకు అవతారికలలో విపులంగా ఆయా సందర్భాలను గూర్చిన విశేషాలు చేర్చబడియున్నవి నాట్యం విషయంలో వీరి ప్రగాఢ పరిశ్రమకు అవి నిదర్శనాలు. గేయాలలోని కల్పనలు మిక్కిలి రమణీయంగా ఉన్నవి.

... ఈ గ్రంథం సంగీత, సాహిత్య, నాట్యాభినయ కళాభిమానుల ఆదరాన్ని తప్పక పొందగలదని విశ్వసిస్తున్నాను.

28-1-1976

— ఆంధ్రప్రభ వారపత్రిక

“... సాహిత్యవంతమూ నాట్యానుకూలమునైన ఈ గీతికా కావ్యము భావనా సౌకుమార్య సంపన్నమై తాళలయాత్మకమై గానసుధామయమై ఉత్తమ గేయ కావ్యశ్రేణిలో చేరినది

.. నాట్యానికి సంబంధించిన అనేక పర్యాయ పదాలతో, రాగస్వరాలతో గేయాలు సరసంగా సాగాయి. సంస్కృత సమాసాలూ, తెలుగుమాటల కూర్పులు ఎంతో చక్కగా నడిపించారు రచయిత.

శ్రీ పైనంపాటి వేంకటసుబ్రహ్మణ్యంగారి కావ్యకృషి ప్రశంసనీయమైంది. పఠనానికి, ప్రదర్శనానికి యోగ్యమైంది ఈ గీత కావ్యం.”

2-4-1976 — ఆంధ్రజ్యోతి వారపత్రిక

ఒకనాడు ఎంతో వైభవంతో లలిత కళలకు కర్పూరనీరాజనము లిచ్చిన కార్వేటినగరం నేడు గతవైభవాన్ని స్మరించేవారు కూడా లేని దీనావస్థలోనుండగా 30 - 8 - 76 శ్రీజయంతి సందర్భమున శ్రీశ్రీ జగద్గురు కంచికామకోటిపీఠాధిపతుల ఆశీస్సులతో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుల ఆలయ నిర్మాణం, స్కందపుష్కరిణిలో తెప్పోత్సవం. శ్రీ వేణుగోపాలస్వామి సన్నిధిని శ్రీ పైనంపాటి వేంకటసుబ్రహ్మణ్యంగారు తాము రచించిన 'శ్రీకృష్ణతాండవము - గోపికాలాస్యము' అనే మహాకావ్యాన్ని శ్రీ వేణుగోపాలునికి సమర్పించటం, ఆ సందర్భమున శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఆంధ్రశాఖాధ్యక్షులు ఆచార్య జి. ఎన్ రెడ్డిగారు అధ్యక్షత వహించగా కవి కావ్యగానంచేశాడు బ్రహ్మశ్రీ గౌరిపెద్ది రామసుబ్బశర్మ, శ్రీ జానుమద్ది హనుమచ్ఛాస్త్రి, శ్రీ వి సి. శ్రీరాములు, డా॥ పి వి. అరుణాచలం, శ్రీ ఆర్.ఎస్.వి నరసింహరాజు, శ్రీ కె. భాస్కర్ మున్నగువారు కావ్యప్రశంస చేశారు

యువజన సంఘం తరఫున శ్రీ ఆర్ వి సుదర్శనశర్మగారు కవిని సత్కరించగా అభ్యుదయ నాట్యమండలి అధ్యక్షులు, శ్రీ నరసింహరాజుగారు కవికి 'లలితకళానిధి' అను బిరుదమునిచ్చి సన్మానము జరిపినారు —

— 'నవయుగ' వారపత్రిక, తిరుపతి.

# మైనంపాటి వంశము-చరిత్రాంశము

'మైనముపాడు వైరివృషమండలికిన్ ముకుదాడు, రమ్య కాం
చీ నగరీ సముజ్జ్వల విచిత్ర విశేషణ కీరుజోడు, మే
ధానుపమ ప్రసిద్ధ కవితాద్భుత వాక్పటు కావ్యకన్యకిం
పైనటువంటి వీడు, వివిధాగమ సంస్కృతిగూడు, నేటికిన్!'

—మైనంపాటి గోపాలశాస్త్రి,

మైనంపాటివారి వంశము చారిత్రిక-సంగీత-సాహిత్యవిశేషము కలది. అది లోకమునకు దెల్పుట ధర్మము, ఉచితము అని తెల్పుటకు వ్రాసితిని. అన్యథా భావింపకుందురు గాక!

మైనంపాటివారు అర్వేలనియోగి బ్రాహ్మణులు. యజుశ్శాఖాధ్యాయులు - భారద్వాజ గోత్రీయులు. వైదికాచార నిష్ఠా సంపన్నులు. వారిలో ఎందరో మహానుభావులు భగవద్భక్తియే ప్రాధాన్యముగా సంగీత సాహిత్యసేవయే పరమార్థముగా వెలసినారు. ఈ చరిత్ర రచనకు వారి రచితములైన గ్రంథములు - శాసనములు రికార్డులు పెద్దలు తెల్పిన విశేషములే ఆధారము.

ఒంగోలు (72) క్రీ.శ. (1441-42)

మైనంపాడు చెరువుకట్టదగ్గర నున్న శిలాశాసనము.

1. శ్రీశైల శిఖరరత్నం శ్రీమాన్ (శ్రీమతేన) త్రిపురాన్తకో వతాద్ధ్య
2. న్తాన్ యదృక్తో కల్పనల్లి ఫలతి చతుర్వర్గ ఫలముఖాదీనాం॥
(శ్లో ౧) అస్తిప్ర
3. శస్తః పృథివీత లేన్దుః శ్రీదేవరాయో విదయాత్మజ
4. న్మా తస్మిన్మహీం శాసతి పుణ్యకీర్తిః దివం మరుత్యా నేవ దివ్య
5 లక్ష్మీమ్ (శ్లో ౨) వుదయగిరి నాఖ్య నగరీ (ఉదయగిర్యాఖ్య
నగరే) కాన్తే కర్నాట కటక మధ్యస్థే। భార

6. ద్వాలసగోత్రో 'నరహరి నామ ద్వితోరిత ధర్మాత్మా॥
(శ్లో 3) తదా

7. త్సజరి 'తమ్మయ మంత్రి' సంజ్ఞకతత్సూను రాసీత్ భువి 'మ

8. ల్లనార్యః'। సదాశివ శ్యర్చనదశీలయుక్తో ద్విజేన్ద్రై పూజా
నిరతో మ

9. నీషి॥ (శ్లో ౪) సోభ్యేత్య శైవసాంరాజ్య కర్తారం ముక్తిసాధనం
భిక్షావృచ్ఛాయ

10. తిప్రోస్తం (యతిశ్రేష్ఠం)। సార్థయిత్వా (అర్థయిత్వా ను ప్రార్థ్య)
తదాజ్ఞయా॥ (శ్లో ౫) త్రిపురాన్తక దేవస్య 'అలశైల' (శ్రీశైల)

11. శిరోమణేః (శిరోమణేః)। విశ్వం పూజాజ్ఞ నైవేద్యం కరు
ముద్యుక్త మానసః॥ (శ్లో ౬)

12. 'స్మిన్దనపాటి' గ్రామే త్రిపురాంతక దేవ శీర్మి (సమ్మి-స్వమి)
పూర్వాస్మిన్। బ

13. ధ్వా దృఢం తటాకం। లబ్ధ్వా క్షేత్రం చ తను త్తర క్షేత్రం॥
(శ్లో 2) శా శా

14. ట్టే గుణ తర్క రామ శశి భి ర్యుక్తే తదా (తథా) చతుర్మాతో
ప్రాప్తే కార్తీక పర్వ

15. ణేన్దు దివస శ్రీ మల్లనార్య విభుః। ప్రాదా 'నైన్ద

16. న పాటి' నామాని పురే క్షేత్రం పురారాతయేః। పుష్పారామ మ

17. బ్రస మప్యనుదినం నిత్యార్చనా సిద్ధయే॥ (శ్లో ౮) గ్రా మంచ
సుఖ సందో

18. హం నిత్య దీపామృతాయ చ। విమలం కాంస్యపాత్రం చ
నైవేద్యాయ

19. దదాః ప్రసు॥(శ్లో ౯) మల్లయ సమర్పితమనుదిన మామోద్యతా

20. రుణగిరినాథః। (అనుదిన మాస్వాద్యదరుణగిరినాథః) న వేక్ష్య
మిన్దు మాళిః తస్య దద్యా త్తథా ఫలసిద్ధమ్॥ (శ్లో ౧౦) (తస్య
విదద్యాల్ యదష్టఫలానాదు)

21. శ్రీ శ్రీ శ్రీ శేయును.

ఒంగోలు 149 క్రీ. శ. (1310-11) శా. శ. 1232
ఎండ్లూరున శ్రీ శివాలయమునకు ఎదురుగానున్న
తెలుగు శిలాశాసనము మొదటి ప్రక్క

1. స్వస్తి శ్రీ జాతక...
2. శ పురుషంబులు ౧౨౩౨ అగు నేంటి సా
3. ధారణ సంవత్సర మాఘ మా... ..సోమ్య౫
4. హణ పుణ్యకాలమందు శ్రీమన్మహామండలేశ్వర
5 శ్రీ వీరప్రతాప రుద్రదేవ మహారాజులుకు పుణ్యంగాను
6 .. .........మల్లినాథకు పూర్వము
7. ......... .. సమంగాను
8. ..... ......మహాదేవరకు
9. .... ... .. య
10. ......... .. వారు కూం

రెండవ ప్రక్క

1. రకు ౧౯ల మంగమూరికు ౧౦౦ గోనుగుంటను
2. కు ౧౦౦ కాకుటూరకు ౧౦౦ బూదవాడకు ౧౦౦
3. పులకొండకు ౫౦.. ...చం నిం
4. పాడుకు ౧౦౦ మైంబని పాడికు ౧౦౦
5. మూండికు ౧౦౦ మందికలపాడకు ౧౦౦
6. .......... . ...
7. .. . ... .. ..

ఒంగోలు 150 క్రీ. శ. (1356-57)
ఎండ్లూరున శ్రీమాధవస్వామి ఆలయమున నున్న
తెలుగు శిలాశాసనము మొదటి ప్రక్క

1 స్వస్తి సమస్త ప్రశస్తి
2. సహితం శ్రీమన్మ
3 హా మండలేశ్వర అ
4 రి విసమ హయా
5. రూఢ ప్రౌఢ రేఖాశే
6. వంత్ర వరబల క్రీడా
7. వర్తి శరణాగత వజ్రప
8 ంజర మండలీకర పండో్శి

9 శివరక్ష చక్రనారాయణ
10. (శ్రీ) సారంగపాణి దేవరాజా
11. ఉ రమకు ఆయూరారో
12. గైశ్వర్యాభివృద్ధియు
13. వస్తువాహన సంప్రవృద్ధియు రా
14. జ్యాభివృద్ధియు దవశినక స్వమి
15. ద్ధియుంగాను శ్రీమంన్మ
16. హా మండలేశ్వర కాకతి
17 య గణపతి దేవమహారా
18. జులు సుఖ సక్కథా వినో
19 దంబున ప్రిథ్వీరాజ్యము
20 సేయుచుండంగాను స్వస్తి
21. శ్రీ శక వరుషంబులు ౧౧౦
22 ౮౪ అగునేంటి నల వంవ
23. త్సర వైశాఖ శు ౫ బు శమ
24. తంత్రి మాదవ దేవరాజానకు
26 శ్రీవైకుంఠలోక ప్రాప్తక్క
20 త్నగాపై పెట్టి నిత్యభిత్యు
27. శైరి (నా) స్వస్తిశ్రీ మన్మహా
28 ప్రదాని గోవిందనాయ

రెండవప్రక్క

29 ంకులు నిల్పిన ప్రతిష్ఠ శ్రీ
30. మాధవ పెరుమాళ్లకు
31. మ అంగరంగ భోగనైవేద్య
32 దీప ముఖ్యమైన సర్వ
33. ఏమ్త భోగమునకు
34. ఇచ్చిన దం మ్మగాను ; 'ఏంద
35. లూరు' సర్వ భోగ సాం మ్య
36. త గాను ఇచ్చిరి కుంట
37. లు ౧౨౦౦ పూ ౯వతః పే
38 దవ మిట్ట దక్షిణతః మాం
39. తులపాడు పశ్చిమతః
40. మైన్దవపాడు ఉత్తర
41. తః యద్దురు ఇట్ల సర్వ
42. మాన్యముగాను-శ్రీమా
43. దవ పెరుమాళ్లకు ఇ
44 చ్చిరి యీ కృతి కొదయిలు మా
46 దవ నంబిగారి కొడుకుచే
46. ం వ్నయనంబింగారు విరి పు
47. శపౌత్రులకు ఆ చం
48. ద్రార్కము స్వదత్తం పరద
49 త్తం వా యోహరేతి వసు
50 ంధరా షష్టివ్వర్ష యుష స
51. హస్రాణి విష్టాయాం జా
52 తే క్రిమి స్వదత్త ద్విగుణం
53. పుణ్యం పరదత్తాను పా
54 లనం పర ద్త్రాపహారం
55. ఛ్ప న్వదత్తం ద నిష్పలంధ
56 వేరు మల్లనాధ దేవర
57 కు ౧౫౦ గోవిందపెరుమాళ్ళ
58 కు ౧౦౦ అవనంకకు
59 కు ౧౦౦ దేవతకు ౩౦ విరులకు
60. ౫౫ కోవిట్ల ఖంరన వనంకు
61. కు ౫౫

.....

....

మూడవప్రక్క

..

. . .

ఈ శాసనము లాధారంగా తెలిసినంతవరకు మైనంపాటి వంశమునకు మూలపురుషుడు 'నరహరి' తటాకారామాది ప్రతిష్ఠాపన కర్త. అతడు క్రీ. శ. 13 శతాబ్దములోనివాడు. ఉదయగిరికి

చెందినవాడు, శ్రీ మన్మహామండలేశ్వర శ్రీ వీరప్రతాప రుద్ర మహారాజు క్రీ. శ. 1310–11 కాలమునగాని, అంతకుముందు క్రీ. 1356-57 లో శ్రీమన్మహామండలేశ్వర కాకతీయ గణపతిదేవ మహారాజు పాలించుచున్న కాలమున ఎడ్లూరు శాసనమునుబట్టి నారింగపాటి దేవరాజుగారు శా. శ. ౧౧౭౮ అగు నలనామ సంవత్సర వైశాఖసుదిని తన తండ్రి మాధవదేవరాజునకు శ్రీ వైకుంఠప్రాప్త్యర్థము చేసిన దానము తెలియుచున్నది. ఈ దేవరాజు ఎండ్లూరు ప్రభువులు అని విదమసామ్రాజ్యాధిరాజ – ప్రౌఢరేఖా రేవంత – బళ్లుకోతెంత్రి శరణాగత – వజ్రపంజర – మండలీకరగండ్రోళి జీవనారాయణ బిరుదాంచితులు. వారికడ ఉదయగిరి నగర మంత్రిపదవి నుండెనేమో! నరిహరి కుమారుడు తిమ్మయమంత్రి కుమారుడు మల్లనార్యుడు లేక మల్లయమంత్రిగారు మైనవపాడు (మైనంపాడు) లో ఉదవరకే ప్రతిష్ఠింపబడియున్నంతి (శివుడు)కి నిత్యపూజా నైవేద్య అఖండ దీపారాధనల క్రీ. శ 1441–42 లో భూమిని దానం చేసినవాడు. ఇట్టి శాసనాలన్నియు పల్లెలలో మార్కాపురం తాలూకాలోని త్రిపురాంతకమున కలవట!

మైనంపాడునకు పూర్వపు పేరు మైనవపాడు. సరభూ తర్వాత వారికి ఉదయగిరివారను పేరుపోయి మైనంపాటివారను పేరు వెలసినది. నరిహరి వంశీయులు ఎడ్లూరు ప్రభువులకు మంత్రిత్వ కార్యములు నెరపుచుండిరనుట తెల్లము. అనగా మల్లయమంత్రి తదనంతరము వంశావళిలో నేదో మార్పు కలదు. వారి నామములు తెలియవు. దీనినిబట్టి మైనంపాడున పురాతనముగా వెలసియున్న శివాలయము, ఆ దేవునికే మల్లయమంత్రి 'పురారాతి' అని పేర్కొనెను. తరువాత మల్లయ పేరనే ఆ శివుడు 'మల్లేశ' అను పేర వ్యవహరించినట్లు తోచును. ఇందులకు కారణము మల్లయమంత్రి ఆ దేవు నర్చించి భూదానాదులొనర్చుటయే. అనంతరము అతని వంశీయులలో నొకడు శ్రీ వేణుగోపాలస్వామిని గోల్కొండనుండి

తెచ్చి యందు ప్రతిష్ఠించి యుండును. ఆ ప్రతిష్ఠాపనకర్త ఎవరైన
నిర్ణయింప వీలుకాదు - ఇందుల కొక ఐతిహ్యము కలదు. ప
నాడు, కొండవీడు, గుంటూరు, ఒంగోలు, ఎండ్లూరు మొదలగు
ప్రాంతములు 16 వ శతాబ్దినుండి 17 వ శతాబ్దివరకు గోలకొండ
పాలించుచున్న కుతుబ్ షాహి వంశీయుల పాలనకు లోబడియుండెను.
ఎండ్లూరు ప్రాంతమునకు చెందిన 'మైసనపాడు' అను గ్రామమును
క్రమముగా వ్యవహారమున 'మైసంపాడు' అను పేరొందిన
గోల్కొండ నవాబులలో ఇబ్రహీంకుతుబ్ షా (సుల్తాను ఇబ్రా
హిం మహమ్మద్ కులీ కుతుబ్ షా - అతని అల్లుడు సుల్తాన్ మహమ్మద్
పాలనలో ప్రజాహితైకరీతి విద్యావివేకములు విస్తరించినవి. ఆ ప్రభు
వుల తర్వాత గోల్కొండ రాజ్యము నిజాం ప్రభువుల స్వాధీనమై
కొంత కాలమునకు ఆ ప్రాంతములన్నియు ఈస్టిండియా కంపెనీవారికి
దత్తము చేయబడినవి. ఎండ్లూరు ప్రభువులు గోల్కొండ నవాబు
లకు సామంతులైరి. ఆ ప్రాంతపు గ్రామపెద్దలను గ్రామ కర
ణము, శిస్తు వసూలుచేయు గ్రామ పెద్దకాపు - గ్రామంలోని పెద్ద
పెద్దలు జమాబందీనాడు నవాబులకు నేరుగా నజరానాలతో అప్పగించే
వారట! ఒక యేడు మైసంపాడునుండి కరణం మైసంపాటి వెంక
య్యను, (ఎవరో తెలియదు) పెద్దకాపు, కులపెద్దలు కలిసి తొమ్మండు
గురు జమాబందీకై గోల్కొండకు వెళ్ళిరట! ఒకనాటి రాత్రి మైసం
పాటి వంశీయునికి కలలో వేణుగోపాలదేవు దగుపడి ''అయ్యా! నేను
'మూచుకుంద' నది (మూసీ)లో పడి చాకలి గుడ్డల ఉతుకు రేవులలో
నొక్కబడుచుంటిని - నన్ను నీవు నీ యూరు చేర్చుకొనుము - మేలు
కలుగును''నని నదిలో తానున్నచోటు గుర్తుచెప్పి మాయమయ్యె
నట! మైసంపాటి వంశీయుడు ఉదయమున లేచి తన స్వప్న వృత్తాం
తము తన యనుచరులకు తెల్పగా వారును తమకట్టి కలయే వచ్చిన
దని చెప్పిరి. అతడును ఆశ్చర్యపడి వారితో కలిసి నదికి వెళ్ళి కలలో
స్వామి చెప్పిన గుర్తు తెలిసికొని చూడగా స్వప్నము నిజమాయెను.
చాకలి రేవుకడ నదియొడ్డున సగము భూమిలో పూడుకొనిపోయిన

రాతిపై గడ్డ ఉబుకుచుండుట చూచి రాతిని పరిశీలించి అది స్వామి విగ్రహమని తెలిసికొన్నాడట! ఆ విగ్రహము ఏ పవిత్ర దేవాలయమునుండి ఏ నవాబుల దండగమునకు గురియైపడియుండెనో. చాకలి నవాబు అంతఃపురానికి చెందినవాడని తెలిసి మిన్నకున్న నాటిరాత్రి మైనంపాటి వంశీయుడు నిద్రించుచు స్వామిని తలచుకొ ''స్వామీ! రేపు ముందుగా నా గ్రామం జమాబందీ పూర్తియగు నీవు చెప్పినట్లు చేయగలను.'' అనుకొని నిద్రించెనట! మంలా స్వః మున రేపు డగుపడి ''అట్లే యగును - నీవు నా బరువునుగూర్చి సంకించవకు - చేతిలోని పాత్రమువలె బరువు వుండగలను'' అని మాయమయ్యెనట!

మైనంపాటి వంశీయుడు మరునాటి ఉదయమున తన లెక్కలతో - తన వారితో కొల్వాలు కూటమున నుండగా నవాబు నగ నుండి తొలుత మైనంపాడు అన్న పిలుపు వచ్చిందట! కరణం లెఖలతో తనవారితో నవాబు నెదుట హాజరైనాడట! నవాబు గారి వశీరులచే లెఖలు తనిఖీ చేయించి శిస్తు కట్టించుకొని పంపెను. వారు జమాబందీ త్వరలో ముగియుట స్వామి అనుగ్రహమును సాయంకాలము వరకెట్లో గడిపి, నదికిపోయి చూడగా చాకలి వెళ్లియుండెనట! వారా రాతిని పెర్కించి చూడగా ఏకశిలలో సర్వాయుధముతో ముచ్చటగానున్న వేణుగోపాలుని దివ్యమంగళ విగ్రహమును చూచి మ్రొక్కిరట! దానిని తీసికొని పోవుటెట్లని ఆలోచించి పెద్దకాపు తలపై చుట్టుకొన్న పెద్ద దుప్పటము తీసి క్రిందపరచి విగ్రహమును పెట్టి మూటకట్టి కరణం యెత్తుకొనగా అది పాత్రమంత బరువైయుండెనట! వారు మజిలీలతో ప్రయాణము సాగించి స్వగ్రామం చేరిరట! శుభముహూర్తమున మైనంపాటి వంశీయుడు కరణము చిన్న ఆలయము కట్టించి స్వామినందు ప్రతిష్ఠించెనట! అర్చనాదికములు తానే చేయుచు నిత్యనైవేద్యోత్సవములకై తన భూమిని స్వామికి సమర్పించెనట! ఉత్సవ సర్వవేక్షణకై పెద్ద కాపును - కార్యనిర్వహణకై కులపెద్దలను నియమించెనట! అరడు.

ఆ వేణుగోపాలుని భక్తుడై అనేక కీర్తనలను రచించి సేవించెనట! ఈ కథ ఎల్లున్నను మైనంపాడున వెలసిన వేణుగోపాలుని మైనంపాటి వంశీయుడు ప్రతిష్ఠించెననుట సత్యము. అందులకు —

'దుప్పటజట్టి గుట్టుగ దెచ్చితి-నిప్పుడు నా ముప్పు దీర్చవేల।
మెప్పుగ నీపట్టు జేరితిని-మైనంపాటి బాల! శ్రీ వేణుగోపాల।'

అను సంకీర్తన భాగం మా వానిచోట నిల్చియున్నది. ఇటు వంటి ఆ మైనంపాటి వంశీయుని సంకీర్తన లేమయినవో! నేడు కాన రావు. అతడు దేవాలయ విటాశా రామాది ప్రతిష్ఠాపన కర్తగా పేర్కొనబడి యుండిన వారిలో నొకడనుట ఇందులకు ప్రబల తార్కాణము. నాటినుండి మైనంపాటివారికి శ్రీ వేణుగోపాలుడు ఆరాధ్య దైవమయ్యెను. మైనంపాటివారు స్వామికి ఉత్సవ విగ్రహములు చేయించినారు. ఆ విగ్రహముల పాద పీఠములందు ఆ వృత్తాంతము చెక్కబడియున్నది.

ఎండ్లూరు ప్రభువులైన మందపాటి రామచంద్రరాజు - రామభద్ర రాజులుంగార్ల కొలువులో మైనంపాటి కామరాజు - పాపరాజు - వెంకన్నగార్లు దివాన్జీలుగా వుండేవారు. మందపాటి వంశ ప్రభువులు మైనంపాటివారి సంగీత సాహిత్య ప్రతిభకు మెచ్చి ఎన్నో మాన్యాలిచ్చారు. బూరగ మాన్యం కవిమాన్యం - మొదలగునవి. వారు సంగీత సాహితీ పోషకులై ఎందరినో పోషించిరి.

మైనంపాటివారిలో వైష్ణవ-శైవ-స్మార్త-శాక్తేయ-ఆరాధ్య సాంప్రదాయము లవలంబించిన వారున్నారు. అందులకు వేణుగోపాల స్వామి ఆలయప్రాంగణమునసే నెలకొల్పిన భ్రమరాంబా మల్లేశ - వీరభద్ర - భద్రకాళీ - ఆంజనేయ దేవాలయములే సాక్ష్యములు. మున్యం వీరయ్య పెద్దకాపు దేవాలయ ముఖద్వార గోపురము కల్యాణ మంటపములు కట్టించెను. మైనంపాటివారిలో నొక శాఖ వారికి కామేశ్వరీదేవి ఉపాస్యదైవమనుటకు కామయ్య తండ్రి అయ్యా పామి (అయ్యారప్ప) చెప్పిన పద్యము గమనార్హము.

"పద్యముల్ పాంచాల గానాటమున జెప్ప-మూని తే నియోగి
వానివటనే!
ఘంటాపథమ్ముగా నై వారము ల్సేయ-మూని తే నియోగివానివటనే!
నల్గురు భళియన సభలు లందర యున్న-మూని తే నియోగివానివటనే!
సంగీత సరసో క్తులంగుగా బల్క-మూని తే నియోగివానివటనే!
ఇంపుగా నిన్ను నృత్యమాడింపకున్న-నేను మైనము పాటింటి
వానివటనే!
కరుణతో జూడుమమ్మ! రామవల్లి!-శ్రీ సుగుణవల్లి కామేశ్వరీమ
తల్లి!"

ఇందు 'నృత్యమాడింపకున్న' అనుటచే మైనంపాటివారు నృత్యమం దభినివేశము గలవారనుట స్పష్టము.

నేడు మైనముపాటిలో వేణుగోపాల దేవునకు ఎనిమిది తిరను లుగా మద్దిపాటి వంశీయులైన వైష్ణవాచార్యులవారు, తిక్కన దేవుళ్ళను నై వారర్చకులు సేవించుట, నేడు ప్రభుత్వమే ట్రస్టీల మూలమున శ్రీ పెరుమాళ్లుగారు. శ్రీ మైనంపాటి ప్రసాదరావుగార్ల ఆధ్వర్యమునందు స్వామి ఉత్సవాదులు నిర్వహింపబడుట తెలియ వచ్చును. శ్రీ మైనంపాటి ధర్మరాజులుగారు, తమకు స్వప్నమున స్వామి యిచ్చిన ఆజ్ఞ పురస్కరించుకొని ఇత్తడి సింహవాహనము చేయించి స్వామికి సమర్పించుకొన్నారు.

శ్రీ వేణుగోపాలుని ప్రతిష్ఠాపన కర్తయగు సరసారి వంశము వివిధ శాఖోపశాఖలై విస్తరించినది. ఆ వంశవిభాగములో నా వంశ మూలపురుషు డెవ్వడో నిర్ణయింప వీలుకాదు. నా వంశవృక్షము చూడుడు.—

మైనంపాటి కేశవయ్య

సుబ్రహ్మణ్యయ్య — లక్ష్మీకాంతం (భార్య వెంకమ్మ)

రాఘవయ్య
పురుష సంతానం లేదు
కూతురు సుబ్బలక్ష్మమ్మ
కార్వేటి వేణుగోపాలునిపై
సంకీర్తనలు చేసెను

కేశవయ్య
(భార్య సుందరమ్మ)

సుబ్రహ్మణ్యం (వేంకట సుబ్రహ్మణ్యం
భార్య అన్నపూర్ణమ్మ.
బుడుగుంటపల్లె యాదవేంద్రునిపై
కీర్తనలు వ్రాసెను.

వేంకటసుబ్రహ్మణ్యం
(గ్రంథకర్త)

కేశవయ్య

పైవంపాటి పంహరి (క్రీ. శ. 13వ శతాబ్దము)
(తటాకారామాది ప్రతిష్ఠాపకకర్త)

తిమ్మయ మంత్రి

మల్లనార్య (మల్లయమంత్రి

(ఇతని తర్వాత వంశావళి శాసనములు
బట్టి తెలియదు-తర్వాతి వంశము)

పన్నంరాజు-క్రీ. శ. 18వ శతాబ్ది)

నల్లంరాజు


పన్నంరాజు

రామన్న

పీచన్న

ధర్మపురి

- మారన్న (ఇతని వంశము వివిధ శాఖోపశాఖలైనది)
  - చిట్టెంరాజు
    - మాదన్న
      - కేశవుడు
        - మాదన్న
        - నరసరాజు
          - నరసరాజు
            - ధర్మరాజు
              - పద్మరాజు
              - వెంకటనర్సరాజు
              - అయ్యప్పరాజు
                - కామయ్య
                - గుర్రాజు
                  - రామయ్య
                  - అయ్యాస్వామి (అయ్యారప్ప)
                    - కామయ్య, భార్య జ్ఞానమ్మ (రాఘవయాదవీయ ద్వ్యర్థి కావ్యకర్త)
                      - నరసింహారావు
                      - పురుషోత్తం
                      - రామయ్య
                      - హనుమంతరావు
                      - సుబ్రహ్మణ్యం
                    - రామనయ్య
                    - గుర్రాజు
                  - నర్సయ్య
              - నర్సరాజు
                - ధర్మపురి
                - మద్దిరాయుడు
                - గోపాలరావు (క్షేత్రగణితకర్త)
        - పేరాజు (తటాకారామాది ప్రతిష్ఠాపన కర్త)




నరహరి వంశములో మాదన్న కుమారుడు కేశవులు అతని మూడవ కుమారుడు పేర్రాజు మూడవ సంతు కేశిరాజు—అతని

మూడవ కొడుకు కొండ్రాజు సంతానంలో కేశిరాజు - అనువాడు గాక శ్రీ మైనంపాటి ధర్మరాజుగారు వ్రాయించి భద్రపరచిన మైనంపాటివారి వంశ మహావృక్షములో మరెవ్వరును కేశవనామధేయులు కానరారు. కావున నా వంశ మూలపురుషుడు కేశవయ్య వారిలో చేరినవాడు కాడు. నరహరి వంశీయుల సమకాలీన జ్ఞాతి వర్గములో ఎందరుండిరో! వారిలో నిత డొకడుగా నుండును

మైనంపాడు గ్రామంనుండి తద్వంశీయులలోను వాడైన కేశవయ్య కుటుంబమువారును, మరి రెండు కుటుంబముల వారును కార్వేటి నగరమునకు వెళ్ళినట్లున్నది. అట్లే కొందరు కోనసీమ - ఓరుగల్లు - కొత్తపట్నం - పొదిలి - ఆలకూరుపాడు - ఒంగోలు - దాని చుట్టుపట్టుల గ్రామములు చేరిరి. క్రొత్త పట్నమునకు వలసవెళ్ళిన వారిలోని వాడే మాస్టరు సి. వి. వి. యోగసిద్ధాంతమునకు చెందిన గురుదేవులు శ్రీ మైనంపాటి నరసింహారావుగారు. వారెల్లరు వలస పోవుట నానాటి జీవన విపరీత పరిస్థితులే కారణము. కార్వేటి నగరమునకు వచ్చినవారు మూడు కుటుంబములవారట! వారిలో కేశవయ్య కుటుంబ మొకటి. అతనికి మైనంపాడు గ్రామమున నలుబది ఎకరముల పొలముండెడిది. (పూర్వ్యులమ్మినది పోగా మిగిలిన స్వల్పాంశము నే నమ్ముకొని వచ్చితిని.) కార్వేటి నగరమున నేడు మైనంపాటి వంశీయు లెవ్వరు లేరు. గృహప్రదేశములు మాత్ర మున్నవి. మిగిలిన రెండు కుటుంబముల వారి సంతానము - కాళహస్తి - తిరుపతి - నారాయణవనములం దున్నారు.

క్రీ.శ. 17వ శతాబ్దాంతముననో 18వ శతాబ్దారంభముననో నా వంశ మూలపురుషుడు కేశవయ్య మైనంపాడునుండి కార్వేటి నగరమునకు వచ్చి స్థిరపడెను. అప్పుడు కార్వేటి నగర ప్రభువులు సూర్యవంశ క్షత్రియులు శ్రీ వెల్లంటి కసువరాజును, అతని తమ్ముడు వేంకట పెరుమాళ్ళ రాజులుంగార్లు. కేశవయ్య కుటుంబంవారికి అచ్చట అదివరకే స్థిరపడియున్న వంకాయపాటి వారిలోను సుదూరమున గల అప్పలాయగుంట గ్రామంలోని గర్నెపూడివారిలోను

సంబంధ బాంధవ్యము లేర్పడినవి. వంకాయలపాటి సుబ్రహ్మణ్యయ్య బుసుగుంటపల్లె (రైల్వే కోడూరు – కడప జిల్లా)లో నున్న రాచపూటివారితో సంబంధ బాంధవ్యము కలవాడు.

నా వంశంలోని ముఖ్యుడగు కేశవయ్య మనుమలు రాఘవయ్య కేశవయ్య అనువారు. రాఘవయ్య కార్వేటి నగరమున నివసించి అచ్చటి వేణుగోపాలదేవునిపై సంకీర్తనలు రచించెను. కేశవయ్య వంకాయలపాటి సుబ్రహ్మణ్యయ్య పోలీసు సిపాయిగా బొంబాయి రాష్ట్రమందలి ధార్వాడలో రైల్వే స్టేషనులో నుండెను. అతడు ఉద్యోగ విరమణానంతరము తన [illegible] యున్న బుసుగుంట పల్లెకు వచ్చి స్థిరపడెను. నాటినుండి మా [illegible] వంశము బుసుగుంటపల్లెలో నెలకొనినది. కేశవయ్య గృహస్థ [illegible] వాడు. అతని [illegible] వంకాయలపాటి సుబ్రహ్మణ్యయ్య [illegible] యాదవేంద్రోపాసకుడు. కావున వారు తమ ఇంటియందే శ్రీ యాదవేంద్రస్వామికి మందిరము నిర్మించి ప్రతిష్ఠించిరి. దానికి అగ్రహారముగా భూస్వాములు – ధనికులైన రాచపూటివారి సాయం లభించినది. వారు స్వామి ఉత్సవాదులు మహా వైభవంగా జరిపించేవారు.

వంకాయలపాటి సుబ్రహ్మణ్యయ్య సుబ్బమ్మ దంపతులు సంతానము లేనివారగుటచే మేనల్లుని (నా తండ్రిని) పెంచుకొనిరి. వంకాయలపాటి సుబ్రహ్మణ్యయ్య యాదవేంద్రునిపై పెక్కు కీర్తనలు రచించెను. నా తండ్రియు (సుబ్రహ్మణ్యం) కొన్ని కీర్తనలు వ్రాసినారట! ఇతడు కూర్మదాసుగారి శిష్యుడు. మృదంగ విద్వాంసుడు.

## సంగీత-సాహిత్య విశేషములు

'గీతప్రయోగ మాశ్రిత్య నృత్తమేతత్ ప్రవర్తితామ్
ప్రాయేణ తాండవ విధిః దేవస్తుత్యాశ్రయోద్భవేత్'

అను భరతోక్తి ననుసరించిన మహాత్ము లెందరో త్రైసంగపాటి వారు సంగీత సాహిత్య నాట్యాభినయములందు దక్షిణదేశము కలిగి, వానిని దైవ స్తుత్యాత్మకము లొనర్చిన తీరు తెన్నులు వారి రచ

నలు-చరిత్ర-పరిశీలించిన తెలియనగును. జ్యోతిషం, ఆయుర్వేదం, గణితములలోను, వ్యవహారదక్షత యందును ప్రసిద్ధులు. రామభక్తి, కృష్ణభక్తి మిక్కుటముగా గలవారు. కొందరకు వివాహాపూర్వం వేణుగోపాలస్వామి సన్నిధియందు అభినయము చేయు సంప్రదాయ ముండెననుట యొక విశేషము. అందులకు వారి పద్యమే చేయూత.

> ''పెండ్లి పేరంటములమున్ను నిధిగ కాళ్ళ
> గజ్జెగట్టి సంకీర్తనన్ గాన భావ
> బంధురమ్ముగ వేణుగోపాలు నాట
> పాటలన్ గొల్తు మైనముపాటివారు.''

ఈ సంప్రదాయమును ఎవరు ప్రారంభించిరో, ఎవరు సాగించిరో, ఎవరు పాలించిరో ఊహింపలేము. కాని, అనూచానముగ సంప్రదాయమున్నదనుటకు మైనంపాటి కామయ్యచారి కుమారులు నరసింహారావు, హనుమంతరావుగార్లు సాక్షులు. మైనంపాటివా రెల్లరు ఆ యాచారము విడునక అవలంబించి యున్నచో కూచిపూడి వారివలె వీరి నాట్య సంప్రదాయము. నేటికిని ఆంధ్రదేశమున విల్చి యుండెడిది. మైనంపాటి వారిలలో కొందఱను చిన్ననాటనే ముక్కు-చెవులు నిధిగా కుట్టించనలెనను పద్ధతి యున్నదనుట అందఱకు మంచి నిదర్శనము. సంకీర్తన పద్ధతిలో, హరికథానరళిలో, అభినయ రీతిలో మైనంపాటివారు సహజము, విమాన్నెముగ్గైన సంప్రదాయము స్థాపించిరనుటకు సందేహము లేదు. ఆ సంప్రదాయము నేడు దర్శించుటకు దాని నభ్యసించిన వారెవరైన యుండిరో లేరో! ఉన్నవి వారి రచనలే.___దేముడకొండ - కాకర్ల, మైనంపాటి - కూచిపూడి - మేరటూరు - కప్పట్రాల - కోరుకొండ - వారి సంగీత నాట్య సంప్రదాయము లొక్కొక్కటి ఒక్కొక్క ప్రత్యేక పద్ధతులు కలవి. వానిని విజ్ఞులు పరిశీలింతురు గాక!

ఏరిహారిమండి గోపాలకృష్ణశాస్త్రి వరకు నెందరు సంగీత సాహితీవేత్త లుండిరో, వా రెవరో, రచన లేవో తెలియదు. కాని

జనశ్రుతిలో కొన్ని రచన లితరో చేసినట్లును, కీర్తనలు పాడినట్లును, అవి పురాతనములని పెద్దలు (మైనంపాటి ధర్మరాజు - నూకల సత్య నారాయణగార్లు) చెప్పిరి.

గోపాలశాస్త్రి... ఇతడు రచించిన శ్రీనాగగణితము ఇతని ప్రా... మున నున్నది. మదనగోపాలా రమావల్లభా! అను మకుట నగ... మును వ్రాసెనట! ఇతడు ముద్దుండు కవితా ప్రౌఢిమగలవాడు.

కామయ్య ఇతడు భరతనాట్యాచార్యుడు. ప్రబంధ... పదకర్త-అవధాని-రాఘవ యాదవీయమును ద్వ్యర్థి కావ్యమును - సంకీర్తనలను - సమకాలిక జన్యులు, సరస పదవిలాస గీతములు కృతులు - జావళీలు రచించెను. సాంబలక్ష్మీవిలాసమను ప్రబంధము, గంధసీతారామ నాటకము, లక్ష్మణ పరిణయమను కావ్యము, కుచేలోపాఖ్యానమను హరికథ రచించెను. ఎంద్రాలకు గుడికి తీగల వెంకటలక్ష్మి మున్నగు వారవనితలకు సంగీతాభినయములు నేర్పించె నట! నాట్య బృందముతో దేశ సంచార మొనర్చుచు గద్వాలకేగి ప్రభువును దర్శించెనట! ఆ ప్రభువు యితని సంగీత సాహిత్య నాట్యాభి నయములకు బహుముఖ ప్రజ్ఞాపాటవమునకు మెచ్చి సన్మానించెనట! అచ్చట అవధానము గావించి మెప్పునిందెనట! వనపర్తి, వెంకట గిరి, ఆత్మకూరు సంస్థానములందును, కడప జిల్లాలోని బద్వేలి, ఎల్లంపేట, పుల్లంపేట, చిట్వేలి యందుగల వారవనితలకు సంగీతాభి నయములు నేర్పించుచు నట కొంత కాల ముండెనట! ఇతని అభినయ గీతములు ఆ ప్రాంతమువారు పాడుట తెలియనగుచు ఆ సంశిక్షా మణు లితని గీతములు పాడి అభినయించువారు.

గద్వాల ప్రభువు తన్ను స్త్రీగా వర్ణించి శృంగార భావమును ప్రకటింపు మనగా..

కీర్తన - ఖమాస్ - ఆది

తమాషైనదిరా! చిన్నది-దాని తలంపు నీపైనున్నది
నమామి నీకేనన్నది-సౌఖ్యమైన మల్యాన్నెది ॥త॥

మృషాచేయనలదన్నది బల్-హుషారుగా రమ్మన్నది
రోషమేల నీకన్నది దిల్-ఖుషీ చేతునన్నది
నెఱమోవి తేనె రాపసిగివ-న్నె రా పలుకు కెన్నె రాదిరా
మరాళగమిమోమురా చంద-మామరా కనులు తామరాదో
జలాయించు పంజులా కమ్మగా-జిలాపాక రాజులా
నెలా తనువు వెన్నెల మొగము వెన్నెల తళుకు వన్నెలాదిరా
సమాద్రైన రాణముగలయుగా-నను స్వాభిమానముదిరా
తమాలంబు చిత్తము నిసిసి అమ్మ-తము మదనభ్రాంతముదిర
నరా దంతిగున్న దాయు సికికట-దాగు గొనుపెన్న బాబురా
బిడాయించు గబ్బిదాలు చమలా-బిడాకు తుమ్మెర బిడారురా
సరాకేల నిల్పరా మనసు నా-షరాధియోడ దాపరాదురా
వరద శ్రీ జ్ఞానముపాట్యా-మే-శ్వర వినుత దేవ రాజపూజిత

అని అతుపుగా రాగి అభినయించెనట.

ఒకప్పుడు రాజంపేట (కడప జిల్లా) సమీపమందలి ఎల్ల లోని గణికామణులు నాట్యాభినయము అభ్యసించి చేయు లలో మచ్చునకొకటి —

కీర్తన – కాఫి – జంపె

అది నీకే తగినది-అనికెవో రం-కృష్ణా!
మదన జనక నాతో-మాటలేటికిరా

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

మందులమారిల్లు-మరగితివటరా
సుందరాంగిని గూడి-సుఖయింపవో రా
తమని పెట్టిన మందు-తలకెక్కెనటర
వివిపోసేమని యిల్లు-విడిదాయెనటర

వరద వైనముపాటి-వాస! గోపాల!
పరమపురుష! రామేశ్వర పరిపాల! ॥అ॥

నరసింహారావు — ఇతడు హరికథా కేసరి — హరికథాభీష్మ — బిరుదు వహించినవాడు. సంగీత సాహిత్యాలు తండ్రి కామయ్యద అభ్యసించాడు. గాయత్రీ మంత్రంతోపాటు తారకోపదేశం పొందాడు. పంచముఖాంజనేయం — మేధాదక్షిణామూర్తి, మంత్రానుష్ఠానం చేశాడు. ఆంగ్లవిద్యకై చెన్నపురి కేగి చేసికొని అచ్చట ప్రసిద్ధ విద్వాంసులైన తిరుచ్చూరి సింగరాచార్య సోదరులకడ సంగీతాభ్యాసం చేశాడు. గాత్రం, వయోలిన్‌గా సాధనచేసి వారిచే సమర్థుడనిపించుకొన్నాడు. పట్నం సుబ్రహ్మణ్యయ్యర్ చెంత — భాష్యాంతవైయాకరణుడైన మైసూరు దేవాచార్యులు — పూచి అయ్యంగార్ — టైగర్ వరదాచార్యులు తోపాటు తాను అంతేవాసిగా విశేష సంగీతజ్ఞాన మలవర్చుకున్నాడు. సంగీత కచ్చేరీలు చేసినాడు. హరికథా విధానమందు — గుంటూరు — నెల్లూరు — కృష్ణ — రాయలసీమ మండలాలలో సాధికారంగా హరికథలు చెప్పి పాండిత్యవిహారం చేసిన హరికథా సార్థకనామధేయుడు. ఇతడు శ్రీ ఆదిభట్ల నారాయణదాసు డని కొందర నుట పొరపాటు. (చూ. ప్రపంచ తెలుగు మహా ప్రత్యేక సంచిక) శ్రీ నేతి లక్ష్మీనారాయణ భాగవతారు ప్రత్యక్షంగా చూచి జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రికి చెప్పిన విబట్టి జరిగిన ఉదంత మొరిగించదను.

ఒకప్పుడు నెల్లూరున జరిగిన హరికథా కాలక్షేపాలు హరి పితామహులైన శ్రీ ఆదిభట్ల నారాయణదాసుగారి హరి తో ప్రారంభమైనవి. అసంఖ్యాక జనంతో సభామండలం రిసింది. నారాయణదాసుగారు కథ ప్రారంభింపగనే జనంలో ది లేరింది! అంతట వారు అర గంటలో కథ ముగించారట! రాత నరసింహారావుగారి కథ ప్రారంభమై నాల్గు గంటలు సురంజకంగా సాగిందట! ఆదిభట్ల నారాయణదాసుగారు నర

సింహాద్రావుగారి ఆశుధారా కవిత్వవైభవానికి — సంగీత మాధురికి — అభినయచాతురికి హరికథా సరళిలోని లలితసౌకుమార్య భావ సంపన్నతకు ముగ్ధులై — "నా విధానము ఉద్వేగభరితము — ప్రౌఢ భావ ప్రగుంఫితము — నీ విధానము సలక్షణ సౌకుమార్య ప్రసన్న భావబంధురము" అని మెచ్చి 'హరికథా కేసరి' యని అభినందించెనట!

శతసప్తాహ నిర్వహణ ధురీణులైన శ్రీకృష్ణభక్తులు శ్రీ కూర్మదాసుగారు ఇతని హరికథ లేని సప్తాహమే జరపలేదట! ఇతడన్న అనిన కంత ప్రేమ — 'నగహరి ముద్రయున్న ఇతని గేయాలు పాడువారు నాడు, నేడు, నలుగురు — నర్తకు లున్నారు. శ్రీమద్వాల్మీకి రామాయణము సంపూర్ణముగా నగహరి రామాయణమను పేర హరికథా రూపముగ రచించిన వాగ్గేయకారుడు శశిరేఖా పరిణయము హరికథ — పనామేనకాంగల జావళీలు వ్రాసెను. వీనిలో కొన్ని వైనంపాటి ధర్మరాజు గారు ముద్రింపించిరి

భానుమంతరావు — ఇతడు హరికథా సుధాకర, తరంగగాన సుధానిధి — అను బిరుదు గలవారు — సంగీత సాహిత్యములు తండ్రికడ నభ్యసించి అన్నగారివలెనే దాక్షిణాత్య విద్వాంసులకడ సంగీతము (గాత్రము—వయోలిన్) అభ్యసించినారు. ఆశుధారా కవిత్వవైభవ మీతనికి గలదు. ఉత్తర గోగ్రహణము — లక్షణా పరిణయము, కృష్ణ రాయబారము — ద్రౌపదీ స్వయంవరము మున్నగు హరికథలు — భక్తిశృంగార కీర్తనలు—జావళీలు పెక్కింటిని వ్రాసిరి.

వేంకటనరసింహం — ఇతడు రుక్మిణీకల్యాణం హరికథ—వైనంపాటి పురవరి ఈశా! ముకుటముతో కీర్తనలు వ్రాసెను.

నారాయణ — భక్తితత్త్వసారమను సంకీర్తన గ్రంథము వ్రాసెను.

ధర్మరాజు:— శ్రీహరి సంకీర్తనలు రచించెను.

కార్వేటి ప్రభువుల సంస్థానమందు తిరుమలరాజు కాలంలో ఉండిని కంకిణమిచ్చిన విప్రనారాయణ చరిత్ర కర్త చదలువాడ

మల్లన, (కవిత్రయములో ఎఱ్ఱాప్రెగ్గడ మునిమనుమడు)-కవరాజు-వేంకటపెరుమాళ్ళరాజు కాలమున ఋగ్వేది వేంకటాచల కవియును, (చంపూరామాయణ కర్త) ఋగ్వేది వెంకటనారాయణకవి, ఇష్టదైవము వేణుగోపాలుని పేరను-తన పేరను-శృంగార-దేశీయ-జాతీయములుగా పురుషవాక్యము - స్త్రీవాక్యము - సఖివాక్యములుగా పదములు వ్రాసినారు. వానిలో 'నాఘనమునకు రాజ కార్వేటి కామేంద్రా' అను ప్రశంసయున్నది (జయదేవ గీత గోవింద కావ్యాంధ్రీకరణ కర్త) పెద్ద సారంగపాణి, చిన్న సారంగపాణి, పోలెల్లి వెంకటరాయకవి - (లావణ్య - వేణుగోపాల శతకకర్త) కొనూర వేంకటపెరుమాళ్ళరాజు కాలమున గరుడాద్రి సుబ్రహ్మణ్యకవి, (శత్రుఘ్న విజయ కర్త) వుండిరి.

ఉద్యోగము వల్లను — విద్యావివేకమునను, ప్రభువులతో సమసంపాటివారికి సన్నిహిత సాహచర్య మేర్పడియున్నది. వైవంపాటివారు కృష్ణభక్తులు - ఆ ప్రభువులా విష్ణుభక్తులు. శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఇలవేల్పు - ఇంకను ఋగ్వేది వేంకటాచలకవి తన చంపూరామాయణమున - పేరొన్న అష్టకములలో -

'వేర్వేరన్ శివుడంచు విష్ణువనుచున్ వెల్లింటి కావేరి రా
జోర్వీనాథ కుమారుడౌ గసవరాజాఖ్యాన్నపెద్ధిన్ ధరా
గీర్వాణ ప్రకరంబు తెంచగను భక్తిన్ బ్రతిష్ఠించెగా
కార్వేటీశ! ప్రసన్న వేంకటరమా! కాంతా మనోవల్లభా!

అనుట నిదర్శనము. ఆ ప్రసన్న వేంకటేశ్వరాలయము కార్వేటి నగరమునకు పశ్చిమమున నామమాత్రావశిష్టముగ నున్నది. వేంకటపెరుమాళ్ళరాజుగారు క్రీ. శ. 1719 శార్వరిలో శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయము నిర్మాణము గావించిరి ఇందలి విగ్రహము మనోహరమయినది. స్వామి వెనుక నిల్చిన గోవు స్వామి న్యత్యస్తపాదము నాకుట విశేషము. ఈ వృత్తాంతిం సుస్థాన వంశావళిలో వ్రాసియుంచబడినది. ఈ సందర్భమున శ్రీకృష్ణభక్తులైన

మైనంపాటివారి సమధికోత్సాహము - ప్రోత్సాహము తోడ్పడి యుండునని భావింపవలసియున్నది అతని ఆస్థానకవి పోలిపెద్ది వేంకటరాయకవి మహారాజ సంకల్పమునకు ముఖ్యుడు. క్రీ. శ. 1820 - 1860 లో ప్రభువైన శ్రీ కుమార వేంకటపెరుమాళ్ళరాజుగారి కాలమున (స్కాంధపురాణ - లక్ష్మీమహాల్ నిర్మాణకర్త) మైనంపాటి రాఘునయ్య కార్వేటి వేణుగోపాలునిపై సంకీర్తనలు వ్రాసినట్లు తెలియుచున్నది - చూడుడు:

కీర్తన శంకరాభరణం - ఆది

ప॥ కొలువుదీరెనే వేణుగోపాలుడు
చెలువుమీరయు శృంగార పురుషుడు ॥కొ॥

అ. ప॥ శిరమున శిఖిపింఛము అల్లలాడగ
ఉరమున కౌస్తుభరత్నము తులుకగ ॥కొ॥

చ॥ పరమేష్ఠిసురముని గణములు గొలువగ
మురళినూదుచు జగన్మోహనమున
పికగాన సమాన గోపిక గానములు వెలయ
శుకవాణి సురరాణి సుదతులు నుతిసేయ ॥కొ॥

సురపొన్నతరుమూల వర(నవ)రత్నపీఠమున
పరమాత్ముడై జగతి పాలింప నిలిచిన
ధర్మమైనముపాటి సుకవి రాఘవదాసు కొండు
గారవమున కీర్తింప కార్వేటి దేవుండు నిండు ॥కొ॥

కీర్తన

ప॥ జాలమేల బాలగోపాల-నాతో సంతమేలరా
చాలురా విరాళి దూలిచాలబాలి నొందినానురా ॥జా॥

. . . . . . . . . . . . . . . . . . . . . . .

రారమైనముపాటి శ్రీ రాఘవ కవివరుని బ్రోవరా
కారు వేటివరద! రావదేర వేణుగోపాల! బిరానరా ॥జా॥

కీర్తన పంతువరాళిరాగం – ఆదితాళం

పదనిదా పదపమ అని పాడెనే గోపాల దేవుడు
పాదపామప దపయని నీ మము పల్లవి తగుంగి లను ॥ప॥

.. ........ .. ... . . . . ..

కార్వేటి నగరధాముడై నిలసిన శ్రీహరి ॥ప॥

ఇతని కీర్తనలు కొన్ని త్యాగరాజు కీర్తనలను [illegible]
మైనంపాటి రమణయ్య – ఆయుర్వేదశాస్త్రజ్ఞుడు [illegible] 'సౌభాగ్య
శొంఠి' అను ఔషధము చేయుట మిక్కిలి ప్రసిద్ధి [illegible].

నంకాయలపాటి సుబ్రహ్మణ్యయ్య – ఇతడు [illegible]
సంబంధి. బుదుగుంటపల్లె యాదవేంద్రస్వామిపై [illegible] కీర్తనలు
వ్రాసెను. లక్ష్మణాపరిణయమను నాటకము – [illegible]
ఇతని కృతులు. ఇతని భార్య సుబ్బమ్మ. ఈ [illegible] తిరుపు
యాదవేంద్రుని భక్తులు.

కీర్తన-నాదనామక్రియ రాగం-ఆదితాళం

ప॥ అప్పా! నాదు తప్పులొప్పుకొనుమా కృ
ష్ణప్పా! నీవాడి నన్నేలుకొనుమా ॥ప॥

అ. ప॥ ఉపవాసవ్రతములు సలుపలేను, ఒక్క
దీపారాధనమైన చేయలేను ॥అ॥

చ॥ స్నాన సంధ్యావిధులు జరుపలేను వి
జ్ఞానుల గనుగొని మ్రొక్కలేను
దాసుల గనుగొని వేడలేను, శ్రీని
వాసా! నీ సన్నిధికి నే చేరలేను ॥అ॥

జన్మము లెత్తియెత్తి విసికినాను ఈ
జన్మముతో సరిచేయవలెను
వరయదుపురమున వెలయుకృష్ణా! నే
మరువనెప్పుడు నీనామ భజన ॥అ॥

ఈ కవి బుదుగుంటపల్లెకు వరయదుపురమని పేరుపెట్టెను.

మైసంపాటి సుబ్రహ్మణ్యం! ఇతడును తన మేనమామవలెనే యాదవేంద్రు నుపాసించినవాడు. అతనివలె కీర్తనలు వ్రాయబూని మూడు కీర్తనలు వ్రాసి చాలించెనేమో! అవియు అసమగ్రములు – సమగ్రములైనవి వ్రాసెనేమో తెలియదు. ఏవియు లభింపలేదు.

నా పితృవంశమునలెనే నా మాతృవంశము వాగ్గేయకార వంశము ఆర్వేల నియోగిశాఖకు చెందినవారై కౌశిక గోత్రోద్భవులై క్రీ. శ. 1700 ప్రాంతమున కర్నూలు మండలములోని పత్తికొండనుండి మైసూరు రాష్ట్రమునకు చెందిన కోలారు మండలము నందలి బుదుగుంటసీమలో 'కాచపల్లె' చేరిన బ్రాహ్మణులు. వీరికి 'పత్తికొండ' వారను ఇంటిపేరు స్థిరపడినది. కాచపల్లె – తోట చెరువు – గ్రామాలు మైసూరు ప్రభువులు సర్వకర పరిహారముగా వీరికి బహూకరించిరట!

ఈ వంశీయులలో ముఖ్యుడైన లక్ష్మీనారాయణప్ప సోదరుడు చంద్రకవి చంద్రప్ప) మైసూరు మహారాజు శ్రీ కృష్ణరాజేంద్రుని ఆస్థానమున పండిత పదవియందుండెను. ఇతడు 'కృష్ణభూపాలీయము' అను పేర నన్నయ 'ఆంధ్ర శబ్ద చింతామణిని పద్యరూపమున తెనిగించి తన ప్రభువున కంకిత మిచ్చెను – చూ:

శ్రీగోత్రోర్వర భామినీ హృదయరాజీవార్క– చర్యుండు(?) న
వ్యాగూఢ ద్విజరాజ సంభరణుఁ డుద్యద్దానవాళిల తే
జోగణ్య స్ఫురగాఢ్యుఁడౌ హరిహరాఖ్యాతస్ఫురన్మూర్తిసు
శ్రీగల్గం దయఁజూచుగాత! ధరణిన్ శ్రీకృష్ణభూపాలకన్!

కలయం భర్తృచతుర్ముఖ ప్రవిల సత్కాంతాఖ్యశృంగాటి కా
స్థలి నృత్యంబు ఘటింపుచుంభళిర! భాస్వచ్ఛుభ్ర దేహస్ఫుర
త్కలనం గాంచి సువర్ణరూపయున విఖ్యాతాత్మయౌ వాణి, శ్రీ
కలితుం గృష్ణనృపాలకోక్తి వెనుచుం గౌతూహలస్ఫూర్తితోన్!

తెనుఁగించెను విశదంబున
ఘనతరమైనట్టి 'యాంధ్రకౌముది' విద్వ
జ్జను లెల్లను భళి! భళి! యనఁ
బానరంగాఁ గృష్ణరాజ భూవరు పేరన్.

అని పరిచ్ఛేద ప్రకారమున వచించెను. ఇతడు 'లలితా' ఉపాసకుడు. ఆ దేవిపై అనేక కృతులు రచించెను. చూ:—

కీర్తన – మంగళం – రాగం కాంభోజి తాళం: అట

ప॥ మంగళం లలిత భవానికి జయ
మంగళం మధుకైటభారి రాణికి ॥మం

అ. ప॥ మంగళంబని మానసాంబుజ తుంగకును బహు
భంగ రుచిం సుభాంగకు నిగమాంతరంగికు ॥మం

చ॥ 1. వీణాగాన ప్రవీణామాధుర్య–వాణికి పంకజపాణికి నీల
వేణికి పరిపాలనికి ఈశ్వరికి–పరాత్మికి సన్మానిగ్య్రశ్రేణికి ఆర్త
త్రాణ పరాయణికి మతంగీ–శర్వాణికి శంకరు రాణికి శ
ర్వాణికీ మధుర వేణిక–పరమకల్యాణికి వాణికి ॥మం

2. ఇమ్మహిలో నిరుపమ్మైన భక్తజ–నమ్ములనెల్ల మనమ్మునను–
గ్రహమ్మున వేడుకను సిరు–లిమ్మని వేగినను కరుణాక
సమ్మును ఊలుక రయమ్మున సతి–తమ్ములోలిక లిమ్ముగ గ్రై
కొన్నాని, రమ్మని, అభయమిమ్మని నెమ్మదిని రక్షించు రల్లికి॥మం

3. బాలేందుముఖకిని–లాలక(?)సౌందర్య శీలికి సద్గుణ
శాలికి లీలావినోదికిని వందితామర–బాలమనోల్లాసినికి
శ్రీలం దనరు శశాంక కవిహృద–యాలవాల విశాల సన్మృదు
పాలికి
కాళికి శశిమౌళికి సుజనప్రియాళికిని
చంద్రకవి వరలాలిత బాలావిలాసినికి ॥మం

శబ్దార్థాలంకార సౌభాగ్యమున ప్రౌఢకవితావిలాసమున నొప్పు నీతని కృతుల, ఆకృతులు నిరాకృతములై పోయిన వెన్నో!

ఇతని కుమారుడు అప్పయ్య తన్ను శోధించిన దాయాదులపై మారణ మంత్ర బీజాక్షరయుతముగా సరసప్రబంధము వ్రాసెను. కొలది పద్యముల మాత్రమే లభించును

వీరివంశమున పండితులు – కవులు – పదకర్తలు – జ్యోతిష – వైద్య – మంత్ర – సాంకేతిక శాస్త్రవిజ్ఞాను లున్నారు. బెంగుళూరు సమీపమునగల చన్నపట్టణమున పట్టికొండ పురాణం లక్ష్మీపతి శర్మగారు – వేదాంత పారీణుడు – సంగీత సాహిత్యవేత్త – పౌరాణికుడు – చిత్తూరు మండలమున బేరంగు గ్రొత్తకోటలోని పట్టికొండ శ్రీనివాసరావు – గోపాలరావు – కృష్ణమూర్తి – సుబ్రహ్మణ్యంగారు వీరి వంశీయులే!

## నాట్యాభినయ సంప్రదాయము

భరతనాట్యము రాజనర్తకీ సంప్రదాయానుబద్ధము–అవస్థానుకరణమయిన నృత్తాభినయముల సమ్మేళనము. ఇది వాఙ్మయ పరికరము – అలరింపు జతులు – తిల్లాన–వర్ణము–పదము శ్లోకము–జావళి–ముఖి (పటవముస్వృతి) – అష్టపది – తరంగం – అడవు – తీరిక – కవాసిక – భంగిమ–క్రమంగులు–త్రిభంగి నృగంచలపరిధి మున్నగు మార్గరీతులు కల్గి కథాప్రాధాన్యం లేక భాసించును.

కూచిపూడి వారి సంప్రదాయములో అభినయదర్పణ రీతి ముఖ్యము. రాజనర్తకీ సంప్రదాయంలోని మార్గరీతుల మేళవములో కథాసంవిధానము ప్రాధాన్యము వహించుచు – అడవు – ముద్ర ముక్తాయింపు–భంగిమలో సమసమ–అతిభంగి– అల్పదృగంచల పరిధి కలిగి కేవలము దేశీయ లక్షణాన్వితమై ప్రకాశించును.

మైసంపాటివారు రాజనర్తకీ–కూచిపూడి సంప్రదాయ సమ్మేళనము చేసిరి. రాజనర్తకీ సంప్రదాయములోని లయ సాంద్రత – భంగిమ సాంద్రత తగ్గించి కథా ప్రాధాన్యత కల్పించుకొని ఉభయ తారకముగా తమ సంప్రదాయము స్థాపించుకొన్నారు. ఈ సంప్రదాయం రాయలసీమ – నెల్లూరు – ఒంగోలు ప్రాంతవాసులైన గణికా మణులలో వికాసము నొందియుండినది. నేడిది మృగ్యమైపోయినది.

కాము కణకామణుల పాలుచేయక తమవారిచే నభ్యసింపజేసి యుండిన బాగుండెడిది.

ఈ పద్ధతి హరికథా విధానమునకు మిక్కిలి అనుకూలించినదని చెప్పవచ్చును. మైనంపాటివారి నరసింహారావుగారు చేసే హరికథా కాలక్షేపాలలో కథాసుగతమయిన సమయ సందర్భాల పట్టున నీ సంప్రదాయము తక్కున మెఱయుచుండెడిదని విజ్ఞుల వాక్యము. పోషణ భాగ్యము లేక ఈ సంప్రదాయము క్రమంగా జారిపోయి నశించినదనుటకు విచారించుచున్నాను. దీనికి మైనంపాటి వంశీయుల ఔదాసీన్యమును కారణమే. వీరి సంగీత సాహిత్య విశేషములను గుర్తించిన సంగీత సాహితీవేత్త లరుదు. ఎవ్వరు ప్రభుత్వ దృష్టికి వీరిని చూపలేదు.

మైనంపాటివారి పద సాహితీ విశేషాలు ప్రత్యేకముగా పరిశీలించవలసి యున్నది. కథాసంవిధాన చాతురి, పదప్రయోగ వైచిత్రి, రసాలంకార రీతి, అపూర్వములు!

సంగీత సాహిత్యాలతో నాట్యాభినయములను సంధించి హరికథాప్రయోగమున భగవంతుని సాక్షాత్కరింప జేసికొన్న మహనీయులు మా పెద్దలకు నమస్కారము!

'గాంధర్వం చైవ నాట్యంచ యస్సమ్యగను పశ్యతి
లభతే సద్గతిం పుణ్యాం సమం బ్రహ్మర్షి భిన్నరః'

ఈ కావ్య ప్రథమ ముద్రణకు ఆర్థిక సహాయ మిచ్చినవారు.

సాహితీ పోషకులు. ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమీవారు, బంధుమిత్రులు, మహావదాన్యులు, వదాన్యశేఖరులు, ఎందరో!

ఆదరించి కావ్యమ్ము సముద్ధరించు
సరస సంగీత సాహితీ జ్ఞానమూర్తు
లాయు రారోగ్య భోగ భాగ్యాలతోడ
కృష్ణ భగవాను కృపను వర్ధిల్ల వలయు!

# కృతజ్ఞతాంజలి

ప్రథమ ముద్రణము

ఎందుకో ఈ కావ్యరచనా సంకల్పము కలిగింది. గురువర్యులు విద్వత్కవి భూషణ, శ్రీ వేదం వేంకటకృష్ణశర్మ, పండిత శ్రీ నారు నాగనార్యగార్లు వ్రాయుచున్న నా కావ్యము కొలది విని ఉత్సాహశక్తి నిచ్చిన తేజోమూర్తులు.

నా ప్రార్థన మన్నించి సందియములు దీర్చి అవసరమగు గ్రంథముల నిచ్చి నన్ను చక్కదిద్ది నా అభ్యుదయమును కాంక్షించి మార్గదర్శకులైన పెద్దలు, మిత్రులు శ్రీ నేలనూతల శ్రీ కృష్ణమూర్తి, అవధాని శ్రీ గౌరిపెద్ది రామసుబ్బశర్మ, శ్రీమాన్ ఉదయగిరి శ్రీనివాసాచార్యులు, శ్రీ పింగరాజా సచ్చిదానందం, శ్రీ తాటికొండ వెంకటకృష్ణయ్య, శ్రీ మరుపూరు కోదండరామరెడ్డి, శ్రీ సి. వి. సుబ్బన్న, శతావధాని, శ్రీ జానుమద్ది హనుమచ్ఛాస్త్రి, రాయచోటి జూనియర్ కళాశాలాధ్యక్షులు, శ్రీ డి. రామారావు, రాజంపేట జూనియర్ కళాశాలాధ్యక్షులు, సాహిత్య భూషణ శ్రీ పెనుమరాదు వేంకటశేషయ్యగార్లు.

నాట్యశాస్త్ర సాంకేతిక పదవివరణము నొసగుటకు సంగీత సాహిత్య నాట్యశాస్త్రాది గ్రంథములు తోడ్పడినవి. వాని వివరణము వెల్లడించు గ్రంథ రచయితలు, శ్రీ బత్తులమడక మాధవరాయశర్మ, డాక్టర్ శ్రీ వి. రాఘవన్, శ్రీమాన్ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, నాట్యాచార్య శ్రీ దువ్వూరు జగన్నాథశర్మ, డాక్టర్ శ్రీ పోణంగి శ్రీరామ అప్పారావుగార్లు.

కడపజిల్లా రచయితల సభలో నే నీ కావ్యము పఠింపగా విని సమ్మతించి మరలా నెల్లూరున తమ నివాసమునందు చదివించుకొని ఆనందించి సత్కరించిన సాహిత్యమూర్తులు, దయార్ద్ర హృదయులు,

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అధ్యక్షులు, మహోదయ
మాన్యశ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు.

కావ్యముద్రణకై ధనసహాయ మర్థింపగా మన్నించి పాలిం
వారు, ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమీవారు.

అకాడమీవా రొసగిన ధనసహాయము చాలక చేసే
ముదుచుకొని గ్రంథముద్రణమే విరమింపమన్న నన్ను మీలో
సమర్థినోత్సాహము నిచ్చి ముందు నడిచి సాహితీ పోషకులను జ
మేలొనర్చిన ఆప్తుడు శ్రీ రాచపూటి గోవిందరావు, మిత్రుడు చి
జీవి గునుపూటి ధనపాలుశ్రేష్ఠి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్
యుడు శ్రీ వి. సుబ్బరామయ్య, అధ్యాపకులు, చిరంజీవులు కె సు
రాజు, యం వేంకటరెడ్డి, టి. వి. సుబ్బారావు, ఆర్. వేంకటసు
రాజు, బి. శివరామరెడ్డి, పి. రామకృష్ణారెడ్డి, ఎ గోవిందయ
శ్రీమాన్ పి. వి. కృష్ణమాచార్యులు, బ్రహ్మశ్రీ రాయపెద్ది
మయ్యగార్లు.

అర్థించినదే తడవుగా ఆర్థిక సహాయ మందించినవారు, సాహి
పోషకులు, ఉదార హృదయులైన ఆప్తులు, పెద్దలు. మిత్రులు

పుష్పగిరి మహోత్సవ సమయమున నా ప్రణామములు స్వీ
రించి నా కావ్యపఠనమున ఆనందించి శ్రీ శ్రీ శ్రీ పుష్పగిరి మ
సంస్థాన పీఠాధ్యక్షులు జగద్గురు శ్రీ విద్యానృసింహభారతీ స్వామి
వారు సాలగ్రామ పురస్సరముగా 'మహదాశీస్సులు' అను
హించినవారు.

కావ్యగాన మొనర్చి 'తొలువిరికి' గానించిన సాహిత్యమహా
శ్రీ తుమ్మలపల్లి రామలింగేశ్వరరావుగారు. శుభాకాంక్షలు, ది
దీవనలు ప్రసాదించిన మహాత్ములు, శ్రీ విశ్వనాథ సత్యనారాయ
శ్రీమాన్ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, శ్రీ ఉత్పాలధ్యుల శివశం
స్వామి, శ్రీమాన్ పుట్టపర్తి నారాయణాచార్యులు, శ్రీ నేలనూ
శ్రీ కృష్ణమూర్తి, శ్రీ జి. యస్. రెడ్డి, 'మధురకింకిణి' నారవ

ప్రమోదభరితులైన నాట్యాచార్యులు శ్రీ వేదాంతం సత్యనారాయణశర్మగార్లు.

ఇందు ప్రకటించిన మైనంపాటి శ్రీ వేణుగోపాలస్వామి ఛాయాచిత్రములు తీసి సంపుటిలో శ్రద్ధవహించినవారు మైనంపాటి ప్రసాదరావు, శ్రీమాన్ మద్దిపాటి కేశవాచార్యులవారు. నా ప్రయత్నమును తెల్పినంతనే సంతసించి తమ కృష్ణభక్తి పూర్వకముగా తమ యొద్దనున్న కార్వేటినగర శ్రీ వేణుగోపాలుని ఛాయాచిత్రముల నిచ్చి తోడ్పడినవారు 'కృష్ణప్రియ' సార్థక నామధేయులు శ్రీ వి. ఎ. కె రంగరావుగారు.

మా వంశ చరిత్ర తెలుపుటకై అర్థించినంతనే ఆదరమున వంశావళి, చరిత్ర, సంగీత, సాహిత్య విశేషములు తెల్పి వారి రికార్డు లిచ్చి తోడ్పడిన శతవృద్ధులు, పూజ్యపాదులు శ్రీమాన్ మైనంపాటి ధర్మరాజుగారు, శ్రీ మైనంపాటి హనుమంతరావుగార్లు కార్వేటి నగరమున మా వంశీయుల వృత్తాంతము తెల్పుటకై తోడ్పడిన వారు శ్రీ ఆర్. బి రామకృష్ణం రాజుగార్లు కార్వేటినగర రాజ నిరాడంబ సంచికలోని వ్యాసకర్త శ్రీ పి. విశ్వనాథ అరుణాచలం గారు, శతవృద్ధులు శ్రీ ముకుందపిళ్లై దైవజ్ఞులు

ఈ గ్రంథము సర్వాంగ సుందరముగా ముద్రించి దిద్దితీర్చిన వారు 'క్రాంతి ప్రెస్సు' అధినేతలు శ్రీ ధనికొండ హనుమంతరావు గారు. ముద్రణలో దోషరహితముగా చేసి శ్రమించిన మిత్రులు శ్రీభాగవతుల సూర్యనారాయణశాస్త్రిగారు.

త్రివర్ణాత్మక ముఖచిత్రమును, శ్రీ వేణుగోపాలుని ఛాయా రూపములను సుందరముగా, ఉచితముగా ముద్రించి ఇచ్చిన సాహిత్యాభిమానులు, పోషకులు, ఉదారులు, 'బాలమిత్ర' (పిల్లల మాస పత్రిక) సంపాదకులు శ్రీ బి. వి. రాధాకృష్ణగారు.

ఈ విధముగ ఈ నా కావ్యము లోకమున ప్రకాశింపజేయుటకు ఇంతటి సహాయ సంపత్తినిచ్చి నన్నాదరించిన ఈ సహృదయు లెల్లరకు నా హార్దిక హృదయ కృతజ్ఞతాంజలి.

నేను సంగీత సాహిత్య నాట్య విజ్ఞానమున అల్పజ్ఞుడను. శివ తాండవ పఠనాభిలాషిని. నాకు సంగీతాభిరుచిని కల్గించినవారు మా అన్నగారైన శ్రీ రాచపూటి శ్రీ గోవిందరావుగారు, మా తండ్రిగారు సాహిత్యాభిరుచి కల్గించిన గురుదేవులు శ్రీ లోకన రాఘవయ్యగారు, విద్వత్కవిభూషణ - వేదము వేంకటకృష్ణశర్మగారు, వైద్యవిద్వత్పండిత - సత్కవి వారు నాగనార్యగారు.

పెద్దల పథగమనాభిలాషినై నే చేసిన సాహస మీకృతి. వారు చూపిన త్రోవలో పోవుచు అజ్ఞానవశమున తప్పటడుగులతో తప్పుత్రోవలు త్రొక్కియుండవచ్చును. కొంత స్వేచ్ఛామార్గము ననుసరించి యుండవచ్చును. విజ్ఞాన సంపన్నులైన సుహృదయులు కినియక కనికరింతురుగాక!

ఇయ్యది రసజ్ఞుల సుహృల్లతల సుమములు పుష్పించి వికసించి నల్గడల పరిమళమును ప్రసరింప చేసినచో నే నెంత ధన్యుడనో!

అందుకే ఈ కావ్యము మీ దోయిటబెట్టి దోయిలిబట్టి యున్నాడను.

— మైనంపాటి వేంకటసుబ్రహ్మణ్యం.

ద్వితీయ ముద్రణము

# వినయవచనము

ఈ గ్రంథము తొలి ముద్రణము సహృదయులు రసహృదయము లాకర్షించుటచే ప్రతులన్నియు చెల్లిపోయినవి. నాటి నుండియు మరల గ్రంథమును లోకమున కందీయలేక నా అశక్తతను తెలుపుకొనుచుంటిని. శ్రీ వేంకటేశ్వరస్వామివారి అనుగ్రహమున తిరుమల తిరుపతి దేవస్థానము పాలకవర్గము వారి ఔదార్యమున రచయితల కిచ్చు గ్రంథముద్రణ సహాయనిధినుండి కలిగిన కలిమి తోడ్పాటున నిప్పుడు ద్వితీయముద్రణ భాగ్యమందినది. తిరుమల తిరుపతి దేవస్థానము పాలకవర్గ అధినేతలకు 'సప్తగిరి' పత్రికా సంపాదకులు శ్రీ కె. సుబ్బరావుగారికి కృతజ్ఞ తాభివందనములు.

తొలి ముద్రణమున నా అభ్యర్థన మన్నించి కావ్యము పరించి తమ అమూల్యాభిప్రాయము లొసగిన మహనీయుల ఆశీస్సుల నందు ప్రకటింపలేకపోయితిని. ఇందు వాని నందించుచున్నాను. ప్రముఖ పారిశ్రామిక నేత్తలు, కావ్యమిత్రులు, శ్రీయుతులు పి. ఓబులురెడ్డిగారు, నా యత్నమునకు సంతసించి ఆర్థిక సాయ మందించినారు. వారి కెంతయు కృతజ్ఞతాంజలి.

ఈ మలిముద్రణమున పెద్దలు సూచించిన రీతిని సవరించు కొన్నాను. వారి అమూల్యాభిప్రాయము లిందు పొందుపరచినాను. ఆ మహనీయులకు పత్రికాధిపతులకు నా హార్దిక హృదయాభి వందనములు.

ముద్రణానంతరం, దైవానుగ్రహము, రాజానుగ్రహము పొందిన మా పూర్వులు వసించిన శ్రీ కార్వేటినగరమున నెలకొని యున్న మా దైవము శ్రీ వేణుగోపాల దేవుని పాదసన్నిధిని అంకిత మొనర్ప యత్నించితిని.

ఆ నగరమునగల రాజవంశీయులు, శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయ పాలకమండలి అధ్యక్షులు మాన్యశ్రీ ఆర్. బి. రామరాజుగారు, శ్రీ ఆర్. బి. కేశవులు రాజుగారు, శ్రీ ఆర్. ఎస్. వి. నరసింహరాజు (అడ్వకేటు) ఆచార్య పి. విశ్వనాథ అరుణాచలం (శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం) శ్రీ చంద్రశేఖరము, శ్రీ ముత్తుకృష్ణన్ (ప్రధానోపాధ్యాయులు), శ్రీ రామరాజు (తెలుగు పండిట్), యువజన సమితి అధ్యక్షులు శ్రీ ఆర్. బి. సుదర్శనవర్మ, శ్రీ కె. భాస్కర్ (కార్యదర్శి - ప్రస్తుతం వీరు డిప్యూటీ డైరెక్టర్ సర్వే అండ్ ల్యాండు రికార్డ్సు - కాకినాడలో మన్నారు), శ్రీ పి. పి శ్రీరాములు (అడ్వకేట్), మున్నగువారి కార్యనిర్వాహక సద్గమున- 30-8-1975 తేదీ శ్రీకృష్ణ జయంతినాడు సాయంకాలం 3 గంటలకు రూపుదిద్దుకొన్న కావ్యసమర్పణోత్సవములో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయము ఆంధ్రశాఖాధ్యక్షులు మాన్యశ్రీ ఆచార్య జి. ఎన్. రెడ్డిగారు అధ్యక్షత వహించిన మహాసభయందు అవధాని, బ్రహ్మశ్రీ గారిపెద్ది రామసుబ్బశర్మ (ఉపన్యాసకులు - శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య కళాశాల తిరుపతి), శ్రీ జానుమద్ది హనుమచ్ఛాస్త్రి (ఉపన్యాసకులు ప్రభుత్వ కళాశాల కడప), శ్రీ ఆత్మకూరు నారాయణరావు మున్నగు పెద్దలు కావ్యప్రశంస చేసిరి. శతవృద్ధులు మా తాతగారు హరికథా సుధాకరులు శ్రీ మైసంపాటి హనుమంతరావుగారు (కావలి) వచ్చి ఆశీస్సు లందించుట నా అదృష్టము.

నా కావ్యగానానంతరము అభ్యుదయ నాట్యమండలి అధ్యక్షులు శ్రీ ఆర్. వి. ఎస్. నరసింహరాజుగారు, కార్యదర్శి డా॥ శ్రీ పి. విశ్వనాథ అరుణాచలంగారు, సభాధ్యక్షుల మూలముగా 'లలితకళానిధి' అను బిరుదము ప్రదానంచేసి సన్మానించిరి.

ఈ కార్యక్రమము జయప్రదము గావించుటకు శ్రీ స్వామి వారి అర్చకులు శ్రీమాన్ అర్చకం కృష్ణమాచార్యులుగారు, శ్రీ చిరుకూరి కవి సత్యనారాయణగారు, శ్రీమతి జి. సరస్వతమ్మ, వారి

కుమార్తెలు చిరంజీవులు కుమారి రాణి, శైలజలు, గ్రామపెద్దలు, మిత్రులు ఎందరో నాకు తోడ్పడినారు. వారి కెల్లరకు నా హృదయ పూర్వక కృతజ్ఞతాంజలి సమర్పించుకొనుచున్నాడను.

ఈ ద్వితీయ ముద్రణ చేయుడని అర్థించినదే సమ్మతించి ఆదరించి అద్వితీయముగ ముద్రించి ఇచ్చిన 'శాంతి ప్రెస్సు' అధినేతలు శ్రీ ధనికొండ హనుమంతరావుగారికి అభివందనములు. వారి కుమారులు చిరంజీవి శ్రీధర రావుగారికి హార్దికాశీస్సులు.

నా వినయవచనము మన్నించి రసజ్ఞులు నన్నాదరింతురుగాక!

—మైసంపాటి వేంకట సుబ్రహ్మణ్యం.

## విషయసూచిక


శ్రీ కృష్ణతాండవమున:


| | | |
|---|---|---|
| 1. కల్యాణరంగము | ... | 1 |
| 2. గోబృందనాంది | .. | 15 |
| 3. శ్రీకృష్ణతాండవము | ... | 20 |

గోపికా లాస్యమున:

| | | |
|---|---|---|
| 1. శ్రీ స్తుతి | ... | 108 |
| 2. శ్రీ విలాసము | ... | 110 |
| 3. రంగేళీ | .. | 115 |
| 4. నీరాజనము | ... | 168 |

ఓం

# కల్యాణ రంగము



ఆంగికం భువనం యస్య
నాచికం సర్వవాఙ్మయమ్,
ఆహార్యం చంద్ర తారాది
తం వందే సాత్త్వికం శివమ్!

ఓం

శ్రీ కాళీయ ఫణిమాణిక్యరంజిత శ్రీపదాంబుజాయనమః



కటాక్ష కిరణా చాన్తనమన్మోహాబ్ధయే నమః

అనన్తానన్ద కృష్ణాయ, జగన్మంగళమూర్తయే! *

* 'అద్వైత మకరందము' - లక్ష్మీధరుడు

ఓం

అందము – ఆ
నందము
బృందావనమున –

ఏ మందము!
ఏ మానందము!

ఆ యమునాజలముల!
ఆ యహీరాట్ఫణముల!

తాండవముట![1] – కృష్ణుని
తాండవముట!
లాస్యమ్ముట![2] – గోపిక
లాస్యమ్ముట!

1 నృత్త నృత్యములు రెండును, మధుర - ఉద్ధతములని రెండు విధాలు. రసనృత్యం మధురనృత్తం లాస్యం - ఉద్ధత నృత్త నృత్యాలు తాండవం. ఇందు దేశీ భేదాలు రెండున్నవి.

'అన్యద్భావాశ్రయం నృత్యం నృత్తం తాల లయాశ్రయమ్,
ఆద్యం పదార్థాభినయో మార్గో దేశీ తథాపరమ్॥
మధురోద్ధత భేదేన తద్ద్వయం ద్వివిధం పునః,
లాస్య తాండవ రూపేణ నాటకాద్యుపకారకమ్॥'

— ధనంజయ దశరూపకం.

2. 'లాస్య తాండవ భేదేన ద్వయమేతత్ ద్విధా పునః। సుకుమారం తయో ద్యం భవే దపర ముద్ధతమ్॥ భావః స్త్రీపుంసయో ర్లాసః తదర్థః అత్ర సాధవః। ద్యం మనసిజోల్లాసహేతు మృద్వంగహారవత్। దేవ్యైదేవోపదిష్టత్వాత్ ప్రాయః ప్రయుజ్యతే॥'

— నృత్తరత్నావళి

లాస్యము సుకుమారము. తాండవము ఉద్ధతము. స్త్రీ పురుష పరస్పర మమగు భావమే లాసము. దాని సంబంధి లాస్యము కామోల్లాసకారణమై సహైవ అంగవిక్షేపములతో నుండునది. దేవికి (పార్వతికి) శివు డుపదేశించెగాన స్త్రీలే ప్రయోగింపవలెను ఉద్ధతమైన తాండవం పురుషులే ప్రయోగింపవలెను.

అదిగో — అదిగో!
ముదమున వచ్చిరి
గోపిక లెల్లరు
గోపాలురతో

తాండవమట! — కృష్ణుని
తాండవమట!
లాస్యమ్మట! — గోపిక
లాస్యమ్మట!

కళయై[1] యది చి
త్కళయై[2] వెలసెను
సంధ్యారాగము
హృద్యమ్మది సుర
సేవ్యమ్మది హరి
కావ్యమ్మది యో!

1. 'కళాతు షోడశో భాగః' పదునారు కళలు పూర్ణరూపము. శ్రీవిద్యా విషయమున శివశక్త్యాత్మకమైనది 'అగ్రబిందు పరికల్పితాననా, మధ్యబిందు రచితస్తనద్వయాం। నాదబిందు రశనా గుణాస్పదాం, నౌమి తే పరశివాం పరాం కళాం' అని ఆగమ ధ్యానశ్లోకము. అక్కడ 'కళ' యనగా పరాస్వరూపమే. అయితే షడధ్వములం దొకటియైన కళాధ్వము కలది కాని షడధ్వాతీతమైనది పరాస్వరూపము.

2. జ్ఞాన సంబంధియగు కళ, 'నానందం నవిరానందం నచలం నాచలం స్థిరం। నసన్నాసన్నచై తేషాం మధ్యం జ్ఞానివినో విదుః' - ఆనందమైనది, ఆనందము కానిది, చలనము కానిది, చలనము కలది, స్థిరమైనది, సత్తయినది, అసత్తయినది, అగు వీని నడుమ ప్రకాశించునది. జ్ఞాన మనమ్మున తెలియదగినది - 'న చ యాతి న చాయాతి, నచ నేహ న చేహ చిత్। సైషాచిదమలాకారా నిర్వికల్పా నిరాస్పదా' - పోవునది వచ్చునది కాదు, కోరదగినది కోరదగనిది కాదు, వికల్పము లేనిది, ఆస్పదము కానిది, చిత్తు. దాని సంబంధి యగు కళ చిత్కళ.

— వరాహోపనిషత్తు

## 5

తాండవమట! – కృష్ణుని
తాండవమట!
లాస్యమ్మట! – గోపిక
లాస్యమ్మట

నిల్చెను మురువున
గొల్చెడు భక్తిని
గో బృందమ్ములు
సంభ్రమవశలై
వత్సమ్ములతో
ఉత్సాహమ్మున
అందము నింపుచు
చిందులు త్రొక్కుచు

తాండవమట! – కృష్ణుని
తాండవమట!
లాస్యమ్మట – గోపిక
లాస్యమ్మట!

అంచలవలె వియ
దంచలముల తెలి
మబ్బులు విరిసెను
అబ్బురమందుచు
చకచక వచ్చిరి
పకపక నవ్వుచు
సురకాంతలు ప్రతి
సీరాంతరములు*
జలధరములుగా
ఆలోకింపగ

* తెరలు.

6

తాండవమట! – కృష్ణుని
తాండవమట!
లాస్యమ్మట! – గోపిక
లాస్యమ్మట!

మిలమిల మెరుగుచు
కవికలఁ గూయుచు
పులుఁగుల మూఁకలు
నిలిచెను కొమ్మల
రెక్కలు విచ్చుచు
మక్కువ తెక్కున –
అరవిరి సొగసులు
తీరిచిన – లతా
మణిమందిరముల
రణిత మ్మొసఁగెను –
అళిరాజుల – శ్రీ
పుల పులకరమది!

తాండవమట! – కృష్ణుని
తాండవమట!
లాస్యమ్మట! – గోపిక
లాస్యమ్మట!

కాకలీరవా
లంకారములో
తీయందనములఁ
బాయని గరువపుఁ
దాఁకొను మదపుం
కోకిల కూజిత

మతిమధురము! — స
మ్మతి మధురమ్ము! — ఆ
విచ్చిన సుమములు
హెచ్చిన — ఆ పై
భోగమున — అడ వి
రాగమొ! మతి — అను
రాగమొ! ప్రకృతికి
రాగల శుభమది
యట! సౌభాగ్య
మ్మట! సమానట!

తాండవమట! — కృష్ణుని
తాండవమట!
లాస్యమ్మట! — గోపిక
లాస్యమ్మట!

దిక్కుబంధమ్ముల[1]
రేఖలు సాగిన
చిఱు మెఱుంగులలో
పరువులు దీసిన
సింధూరపు జిగి
ఆ జలధరసతి
పైటకు బంగరు
పేటుగ దీరెను —
ప్రాక్సీమాంతము
రుక్మాస్త్రతమ్మయి[2]
ప్రతీచీ మార్గ
పతతీ వలయము

1. దిక్కులయందు. 2. కాంతులంపోగు.

సప్తవర్ణముల
ఆప్త భావముల
హార చాపము!* - మణి
హారి చాపము!* - అది.

తాండవమట! - కృష్ణుని
తాండవమట!
లాస్యమ్మట! - గోపిక
లాస్యమ్మట!

బృందారక ముని
బృందమ్ముల డెం
దమ్ముల భక్తి భా
వమ్మున ప్రమోర్కుఁగ
మెచ్చుల పచ్చలు
ఇచ్చిరో యనునటు
మెల్లఁగ వీచెను
చల్లని గాలులు -
పొన్నల క్రొన్నన
కన్నెలు నవ్వుల
పువ్వులు దిక్కుల
రువ్వగ నల్లన

3. తిరయ - సాయంసంధ్యారసమున్నులందు ఆకసమున ప్రాకియున్న రాగ రేఖావలయము. 'బ్రహ్మస్వరూప ముదయే మధ్యాహ్నేంతు మహేశ్వరమ్ సాయం ధ్యాయే త్సదావిష్ణుమ్' అను ప్రమాణమున సూర్యునకు ఉదయమున బ్రహ్మతేజము - మధ్యాహ్నమున శివతేజము - సాయంసమయమున విష్ణుతేజము మధ్యాహ్నమున సూర్యకాంతిరేఖలు పూర్వ పశ్చిమములను సంస్పృశించుచు దీరిన రేఖావిలాసము - హారచాపము. 4 సప్తవర్ణ రేఖావలయము ఇది వర్షాగమన సమయమున మేఘ మాలికలందు సూర్యకిరణ సంయోగమున కనిపించును. ఇంద్రధనస్సు.

నుల్లము ఝల్లన
చల్లిన కమ్మని
తావులు గ్రమ్మిన
తావులు గుమ్మన

తాండవమట! – కృష్ణుని
తాండవమట!
లాస్యమ్మట! – గోపిక
లాస్యమ్మట!

అల కైలాసము
అల వైకుంఠము
బృందావన మా
నంద నిలయమని
నచ్చిరి యచ్చర
లచ్చట ముచ్చట
లాడుచుం బాడుచు
చూడఁగ కృష్ణుని
కౌమరుం డిచ్చిన
నెమలి పురిగా గొని
గుణముల్వొగడుచు
గానము ల్దోడుగ
శర్వుఁడు వచ్చెను
సర్వాలంకా
రము గూర్చునా! ముర
రిముకుందునకు

తాండవమట! – కృష్ణుని
తాండవమట!
లాస్యమ్మట! – గోపిక
లాస్యమ్మట!

సనక సనందులు
వెను వెంటను రా
చతురాననుఁడే
చతురాస్యమ్ముల
వేదాల్వాడుచు
మోదము నింపుచు
చిన్ని కృష్ణుని
సన్నుతిఁ జేయఁగ
దిక్పతు లెల్లరు
దిక్పరివృఢులుగ
నవరత్నమ్ములు
నవమాలికలుగ
శృంగారమ్ములు
సింగారింపఁగ
కృష్ణున కిచ్చెను
జిష్ణుఁడు వాఁగడుచు

తాండవమట! – కృష్ణుని
తాండవమట!
లాస్యమ్మట! – గోపిక
లాస్యమ్మట!

కొండెపు సిగముడి
నిండగు పింఛము
ముత్తెపు సరములు
గుత్తెఁపుఁదామెలు
లంగగు మురుగులు
బంగరు ఒంకెలు
ముక్కున ముత్తెము
[illegible]

కొల్పో దండలు
మొల్లో గజ్జెలు
సొగసులు గుల్కఁగ
నగవులు నల్లెడు
గోపకిశోరుని
రూపము ముద్దుగఁ
దిద్దిన దెవ్వరు!
కూర్చిన దెవ్వరు?
శంభుఁడో! మరి స్వ
యంభువుఁడో నట!
ఔనట! ఔనట!
ఔ నట! ఔ నట!

తాండవమట! – కృష్ణుని
తాండవమట!
లాస్యమ్మట! – గోపిక
లాస్యమ్మట!

అమ్మలయమ్మయె
నెమ్మదిఁ గ్రాసే
సిన గోపిక ముద
మున కొట్టిన – ఆ
అడుగులలో – వట
వడకలలో – చిటి
వీణియ మీటుచు
వాణియుఁ బాడఁగ
నాట్యారమ్ముల
నెయ్యమ్ములు విల
సిల్లఁగ లాస్య
మ్ముల్లసఁ జేసెను.

నట ఝుం తక తక
కిట ఝుం తక తక
నక ఝుం కిట తక
తక ఝుం నట తక
గతి శబ్దమ్ములు
తత నూపుర పా
ద ప్రచలిత నృ
త్త ప్రతీకములు!

తాండవమట! – కృష్ణుని
తాండవమట!
లాస్యమ్మట! – గోపిక
లాస్యమ్మట!

ఎక్కడిదో! – ఈ
చక్కని నాదము!
చెవులకు విందుగ
ఎవరిది గానము!
గోవిందుని ముర
ళీ వినోదమది –
విశ్వమోహనము!
విశ్వవిలాస మ
హా! బృందమ్ములు[1]
శోభిల్లఁగఁ గా

1 ప్రయోగమున నట - నర్తక - గాయక - వాదకులు కూడియుందురు. తాళ ప్రకాశమున శారదాతనయుడు 'నటాశ్చ నర్తకాశ్చైవ గాయకా వాదకాదయః, యస్మిన్ ప్రయోగే మిలితా నృత్యత్ తద్బృంద ముచ్యతే॥ తదేవాభ్యంతరం బాహ్యమితి ద్వేధా విభిద్యతే, అభ్యంతరే స్యాత్ స్త్రీ బృందం బాహ్యే స్త్రీ - మర్త్యమిశ్రకమ్' అన్నాడు. నలుగురు ముఖ్యగాయకులు-ఎనిమిదిమంది సమగాయకులు-ఎనిమిదిమంది గాయనులు (స్త్రీలు) నలుగురు తాలధారిణులు-నలుగురు-మార్దంగికులు-నలుగురు వేణు

మానందమ్మున
రా - నాట్యమ్మున
ఉత్సాహమ్మున
వత్సమ్ములు - ఆ
కదుపులఁ గూడుక
మొదవుల వేడుక!

తాండవమట! - కృష్ణుని
తాండవమట!
లాస్యమ్మట! - గోపిక
లాస్యమ్మట!

లీలాకేళిని
కాళీయోరగ
దుర్వహగర్వము
నిర్వాపణమున్
జేసిన బాలున్

గాయకులు గలిగిన బృందము 'ఉత్తమం.' ఇందు సగము 'మధ్యమం.' దా సగము 'లఘువు' అని భరతకోశమున దామోదరుడు. బృందము నందందరు యుండవచ్చునట. 'బృందం నారీమయం సర్వమపి కార్యం విలపినా' అని సేనాపతి. ఇట గోబృందములవియు భావం. నృత్తరత్నావళిలో బృందవిన్యాసం సూచించారు "పాత్రస్యదక్షిణే పార్శ్వే ముఖరీ స్యాన్మతే స్థిత. । క్రమాన్మార్ద త్వన్య తిష్ఠేయుర్వామత స్తతః॥ హుడుక్క ఖంథికా దేశీ పటహో కాహలా వాదకాః కాంస్యతాలినశ్చ యథాక్రమమ్॥ పాత్రమునకు కుడిప్రక్క మొ ముఖరి నిలువదగును. అతని ఎడమప్రక్క మృదంగాల వారుండవలెను వారి క్రమంగా హుడుక్క, ఖంథను, దేశీపటహము, కరట, కాహళము, కంచు తాళ వాయించువా రుండవలెను. ఎడమప్రక్క ప్రతిముఖరి వారి యనువాదకు వలెను. పాత్రము వెనుక, పాటకత్తె లిద్దరు వారికిరువైపుల కళాకుశలులైన వేయువారు వారివెనుక పిల్లనగ్రోవివారు, కంచుతాళములు గల అనుగాయక యుండవలెను. చూ. నృ. ర.8 అధ్యా శ్లో-50, 51, 52

డా సేవింపఁగ
గోపకిశోరుని
గోపీ గోపా
లుర సంతోషము
తో రా - నట్టువ
విన్నాణ మహో!
ఎన్నఁగ నగునే!
ఊహాతీతము!
ఓహో హో హో!
అతిలోకమ్ము! - జ
గత్కల్యాణము!!

తాండవమట! - కృష్ణుని
తాండవమట!
లాస్యమ్మట! - గోపిక
లాస్యమ్మట!

# గోబృందనాంది

ఒంకారాత్మాన మేకం త్రిగుణ విరహితం సత్యమాద్యన్త శూన్యం
జ్ఞానానంద స్వరూపం మునిజన హృదయాంభోజ సాహస్రభానుమ్,
నరంభోద్వృత్త నృత్త ప్రవిచలిత ఫణారంగ రంగత్పదాగ్రం
శ్రీకైవల్యార్థ లుబ్ధా స్సుమధురం మురళీగానలోలం భజామః.

కాళిందీ పులినాంతరేషు విహార ద్గోగోప గోష్ఠి ప్రియం
తద్బృందా కలితోరుమండల దృశా సందీప్త నీలశ్రియమ్,
వంశీగాన హృతాంతరంగ దయితా రూపానురూపాశ్రయం
కృష్ణం తాండవ కేళిలోల మనిశం వందే కృపైకాశ్రయమ్.

కాళీయభోగ మణిమండల మండితాంగం
సూర్యాత్మజా సలిల తుంగ తరంగ వాద్యమ్,
గోపాంగనా లలిత లోచన పద్మశోభం
శ్రీకృష్ణతాండవ మహం ప్రణతోస్మి నిత్యమ్.

యస్మాళి శ్చలితాగ్ర బర్హిణ శిఖా దీవ్యద్విభూషాన్వితం
యద్వక్షః కమలావిలాస నిలయం లీలాస్పదం య ద్వపుః,
యత్పాదాబ్జ మమంద మౌక్తిక రటన్మంజీర భృంగాశ్రితం
య న్నామాంకిత మేవ తత్త్వమిహ తం వందే యశోదాసుతమ్,

వందే ముకుందం భవపాపనాశం
వంశీ వినోదం మృదుగానలోలమ్,
గోపీ విలాసం కమనీయ వేషం
బృందారకాష్టం నట బాలకృష్ణమ్.

విష్ణుం సురారిగణ జిష్ణుం జగద్భర సహిష్ణుం వినోదనిలయం
జిష్ణుం సుఖే విగతతృష్ణ సతాం హృది చరిష్ణుం సుధార్ద్రహృదయమ్
కృష్ణం ప్రియాహృదయ ధిష్ణ్యం ఫణామణి చరిష్ణుం సదైవసదయం
ధృష్ణుం జనోద్ధరణ భూష్ణుం పరాత్పర భవిష్ణుం భజేఽద్యసుధియమ్.

ఫుల్లకుసుమోల్లసిత పల్లవిత హాసరుచి సల్లపన వాక్యమధురం
ఝుల్లక నిశాచరణ మల్లబల శోషణ సముల్లసిత ముష్టిభిదురమ్,
వల్లవసతీహృదయ పల్లవ మశేష సుగుణోల్లసన రూపచతురం
హృల్లసిత భక్తజన వల్లభ మనర్ఘ శుభవల్లవ శిశుం హృది భజే.

మృదుల కనకచేలః సుప్రభాహారజాలః
జలరుహ దళనేత్రః నీలమేఘాభగాత్రః,
అకుటిల దరహాసః గోకులాజస్రవాసః
దిశతు యదుకుమారస్సర్వమభ్యర్థితం వః.

ఆలోల చ్ఛిఖిపింఛమాలి విలసన్నీలాలకోజ్జృంభితః
స్వేదాంభః కణజాల న్నృత్తమౌలికః దివ్యచ్చల త్కుండలః,
నృత్తారంభ చలన్మనోహర వపుశ్శ్రీ కృష్ణదేవో విభుః
కాళీయోరగ భోగరంగ విచల త్పాదాంబుజః పాతు వః

బ్రహ్మాండస్పృష్ట తుంగోచ్చలిత జలకణాఽఽపాదిలోత్తాళనాదైః
కాళీయాభోగ భోగ స్ఫురదురుమణి భా భాసి నిర్వ్యాలాంగైః,
నృత్తోద్భిన్నాంగహారైః కరణగతి సమాయోగ విన్యాసభంగైః
లీలానృత్యానురూపం యదుకుల తిలకం నిత్యమాలోకయామః.

గోపీ కటాక్ష జాలై
రాపీతాత్మీయ రూపసౌభాగ్యమ్,
తాపస జనై రజస్రం
వ్యాపిత నిర్మాత్సరత్వ మాభాసే,

జయ జయ శుభకర! జయ మురళీధర!
జయ జయ మురహర! జయ దామోదర!
జయ జయ శౌరీ జయ కంసారీ!
జయ జయ శ్రీహరి! జయ దైత్యారీ!
జయ జయ లీలా! జయ గోపాలా!
జయ జయ బాలా! జయశ్రీ లోలా!
జయ జయ దేవా! జయ సద్భావా!
జయ జయ మాధవ! జయ శ్రీదేవా!
జయ జయ గోపీ సన్నుత చరణా!
జయ జయ కౌస్తుభ సర్వాభరణా!
జయ పీతాంబర! జయ చక్రధరా!
జయ గుణశాలీ! జయ వనమాలీ!

జమునల జక్కర[1] సడిగొని నగివడ
ధిమి కబ్బమ్ములఁ దీరము సుడివడ
దిక్కుల కొండలను బిక్కటిలంగన్
మిక్కిలి భయమున జక్కన బారన్
వలిజలములఁ బాతాళ వ్రాగుపడ
చలదూర్మ్ములలో జట్టున మునివడ
చదలను గదిసి ప్రచండగతిన్ దిగి
అరటున రాలెడు నా బుత్తుములన
శీకర నికరము సీమాంతమ్ములు
రేకలు దీర్చును రేఁగిన జల్లులు!

1. యమునా నది యందలి ప్రవాహము. జక్కర=ఉరుట, ప్రవాహము, నది.
"కలివేల్పు దూర్కి జక్కర బచ్చిపారక దిట్టగచ్చుఁ జైరులు పండఁ గలవె" లీలాసుందరీపరిణయము. ఆ॥

కాళీయ మహాశాంకోదర మా
ఖిల ఫణామణి జాలోన్మత్తము
భుజబల గర్వోగ్ర భుజగ విహారము
త్రిజగ భయానక దీప్తచ్ఛట ఘట
సంప్రసద్విషాగ్ని చటుల జ్వాలా
విస్తృత ప్రళయానిర్భావ మ్మపు
డాయెనో! యనుచు సురాసురు లెల్లన్
నీయొత్తలమ్మున విచ్చిరి భయమున
దర్వీకర నిజదర్పం బిట్టుల
నుర్వికిఁ దూర్చె మహోపద్రవమింక
శిక్షింపఁగ నీ చక్షుశ్రవునిన్
దక్షుండవయి సారక్షింపఁగ నను
సమయమ్మిది జలశాయీ! వెడలుము
కమల కాన్తా! కదలుము సెమ్మది —

నృత్తారంభోద్ధృత వైఖరిలో
సాత్త్విక భావము[1] సర్వాఙ్మయము[2]

1. ఇతరుల సుఖదుఃఖాది భావాలు చూచి వానిని భావించునపుడు ఆ భావనలో మనస్సుకు కలిగే మిక్కిలి ఆసక్తియే సత్త్వము. 'పరస్య సుఖదుఃఖాది భావైః యద్భావనం భవేత్ తత్రాంతఃకరణాసక్తి రత్యంతాన్ సత్త్వ మిష్యతే' మఱియు ఆ సత్త్వముచే వెరవేర్పఁబడిన భావముల మూలమున కలిగే అభినయం సాత్త్వికమని-ఇది ఎనిమిది విధాలు - స్తంభం-ప్రస్వేదం-రోమాంచం-స్వరభేదం - కంపం-వైవర్ణ్యం-బాష్పోద్గమనం - ప్రళయం - అని. 'సాత్త్విక సత్త్వనిష్పాద్యైర్గాత్రైర్వాతః సదాన్వితః' 2. వాగ్రూపమైన శబ్దస్వరూపమెల్లను.

తానే గానముల్ నినదింపఁగ ఫణి
ఫణ భంజనమునఁ దాణ్డవింపఁగా
సమయమ్మిది జలశాయీ! వెడలుము
కమలాకాన్తా! కదలుము నెమ్మది ——

జయ వంశీ నిస్వనలోలా!
జయ గోపీ సన్నుత లీలా!
జయ జయ తాండవ సాత్త్వికమూర్తీ!
జయ జయ కేళీ సంభ్రమవర్తీ!
జయ పీతాంబర! జయ చక్రధరా!
జయ గుణశాలీ! జయ వనమాలీ!

3. స్వరములను విస్తరింపజేయుట. షడ్జమ - మధ్యమ - గ్రామాదుల వలన నేర్పడిన మూర్ఛనలలోని స్వరవిస్తారము. ఇది షాడవ - ఔడవికమని రెండు.
4. ధ్రువాగానముల విధి - 'ప్రవేశాక్షేప నిష్క్రామ ప్రాసాదిక మదాంతరమ్ గానం పంచవిధం జ్ఞేయం ధ్రువాయో సమన్వితం'' అని అభినవగుప్తుడు. గీతాంగములు వివిధములుగా సువయుక్తములు. ధ్రువాంగములు 18 - ఏకవస్తుకం ధ్రువం - ద్వివస్తుకం గీతి - త్రివస్తుకం మద్రకం - చతుర్వస్తుకం చతుష్పదం - వాక్యాలు, వర్ణములు, అలంకారాలు, యతులు, పాణులు, లయలు, ఇందు అన్యోన్య సంబంధములై స్థిరత్వమొందును కాన నిది ధ్రువం. ఇవి తాళానుగుణ్యములై గాన ప్రయోజ్యములై యుండును. ఉక్తాది ఛందస్త్రయ యుక్తములై రచింపబడును

# శ్రీ కృష్ణ తాండవము

శ్రీ లీలా కేళీ గో
పాలా! కాళీయ గర్వభంజన లోలా
హేలా! తాండవ ఖేలా
శీలా! సుజనాంతరంగ చిన్మయ బాలా!

శ్రీ లీలా బాలుఁడు గో
పాలుఁడు గోపీ మనఃప్రభాసిత కేళీ
లోలుఁడు దేవుఁడు భక్తకృ
పాళుఁడు భావమ్మునన్ బ్రవర్తిలు గాతన్!

గోపులమందలో మధుర గుంఫనముల్ బచరించు వేణు గా
నావశచిత్తులౌచు మహాదంఘ్రి సరోరుహాసీనులందు సం
భావితమూర్తులై వెలుఁగు భాగ్యము గూర్చు పరాత్పరుండు శ్రీ
దేవుఁడు భావవల్లరులఁ దీర్చుత! దివ్య సుగంధ పుష్పముల్!

మండిత కేకి పింఛమును మంజుల హారవిలాస లాస్యమున్
నిండగు వేణుగానము ధ్వనీకృత ధింధిమి వృత్తమొప్ప బ్ర
హ్మాండమును సంచలింపఁగ మహాహి ఫణాగ్రమునన్ మహోద్ధతిన్
దాండవమాడు బాలుని పదమ్ముల మ్రోఁగెద నూపురమ్మునై!

అందెలు గజ్జెలున్ మణిమయాంచిత కంకణ మంజుల ధ్వనుల్
సందడిచేయ మోమునను జందురు వెల్గులు చిందుద్రోళ్క- నా
నంద విలాసకాంతి నయనమ్ముల యందము విందుసేయ నా
నందకుమారు నెమ్మిపురినై నటియించెద ముక్తికోసమై!

1

అమరావళీస్తోత్ర మానంద గానమ్ము
విమల నాంది[1] యుక్త విఖ్యాత యోగమ్ము
సంధ్యాప్రయోగ నిస్పందిత జలధరములు[2]
సంధ్యాంతర క్రియా సంచలిత యవనికలు[3]
దిగ్వీధి శాఖా స్తంభ దివ్య భవనమ్ములో
ఋగ్వేద సంస్తుతీ కృతి[4] విలాసమ్ములో
అర్కేందు తారకోద్యద్ద్యుతి శ్రీలలో
తారోన్న బ్రహ్మాండ ధర్మి[5] నాట్యమ్ములో
దేహి దేహాత్మైక దివ్య తత్త్వమ్ములో
మోహమ్ములన్ వీడి యైహిక ప్రాప్తిలో

నాడినమ్మా! కృష్ణుడు
పాడినమ్మా! విష్ణువు

1. నాట్య-నాటకములందు ప్రారంభమున జరిపెడు మంగళము. ఇందు పదముచేగాని, అర్థముచేగాని, కథాసూచన చేయవలెను. 'ఆశీర్నమస్క్రియావస్తు ర్నిర్దేశో వాపి తన్ముఖమ్' అని నాంది లక్షణం.

2. సంధ్యాకాలమందు చలించుచున్న మేఘములు. 3. రూపకములందు కథా ప్రయోజనముతో సమన్వయించు కథలకు అవాంతర ప్రయోజన సంబంధం గల్పునదియే సంధి. ముఖ-ప్రతిముఖ-గర్భ-విమర్శ-నిష్ఠ అను అయిదు భేదము లందు, ప్రదర్శన దృశ్యములందు తెరలుమారుచుండు తెరచుట. 4. కీర్తన-ప్రబంధము.

5. ఇవి రెండు విధాలు. లోకధర్మి - నాట్యధర్మి. లోకధర్మి. లోకవిషయము, స్వభావగతము. స్థాయీ వ్యభిచార్యాది భావాలలో నుండునది ఇదిశుద్ధము - వికృతము అవి. లోకప్రసిద్ధ వ్యవహారికమై అంగలీలా విశేషాలు లేక స్వాభావాభి నయముతో నానా స్త్రీ పురుషులతో కూడి కేవలం చేష్టలతో సూచింపబడునది. స్వభావ భావోపగతం శుద్ధం తు వికృతం తథా, లోకవార్తా క్రియోపేత మంగలీలా వివర్జితం। స్వభావాభినయోపేతం నానా స్త్రీ పురుషాశ్రయం, యదీదృశం భవే న్నాట్యం లోక ధర్మీతు సా స్మృతా॥ - నాట్యధర్మి: 'అతివాక్యక్రియోపేత మతి



నర్త్యతి భావకం, లీలాంగహారాభినయం నాట్యలక్షణ లక్షితం॥ ఆది కవి కల్పితం .
ప్రకృతి చిత్తవృత్తులతో కూడినది. మనోహరమైన అభినయంకలది. నాట్యలక్షణము
స్వర, అలంకారములు, అస్వష్ఠపురుషులు, జనాంతికాదులు ఉపకరణములు, మూర్తి
మంతంగా ప్రదర్శించుట, ఒక భూమిక నిర్వహించుచు మరొక భూమిక నిర్వహించుట
లలితాంగ విన్యాసము, సముక్తి పద గతిక్రమం, ఆహ్లాదమునొసగే అభినయముల
నుండి, వేదాలనుండి, బ్రహ్మచెప్పిన వానిని ఉపహరించుట-రంగపీఠగతమగు కథా ప్ర
విధానము కలది.

2

సమపాదమును¹ దట్టి చాపగమ్మున² ద్రిప్పి
సమరోద్ధతక్రియా సంధానమునఁ గప్పి
చిఱుగజ్జియలు కాలఁ జంగు చంగున నెగుర
నెఱపింఛ మల్లల్ల నిగిడి యూగుచు నదుర
సమశీర్షమున³ నిక్కి సాచీ దృగాంచలము⁴
నెమకించి భువనమ్ము నిండించి నిట్టలము⁵
అల దేవకీదేవి నెలయు గర్భమునందు
బలిమీఱ జనియించు బాల్య లక్షణమందు

1. ఇది చారీ విధానమునకు జెందినది భూమిచారి - ఆకాశచారి. చారియన వ్యాయామము. భూమిపై పాదచలనము భూమిచారి. పాదము పైకెత్తి చలనాదికము చూపుట ఆకాశచారి అభినయమునందు హస్తము, గతియందు పాదము ప్రవర్తించుటలో నొకరి ప్రయత్నము - ఒకటి అప్రయత్నమునై ఒండొంటితో కలిసియేర్పడునది. ఏకపాద ప్రచారము చారి రెండుపాదముల ప్రచారము కరణము. మూడు కరణముల కూడిక ఖండము. మూడు లేక నాల్గు ఖండముల కూడిక మండలము. నృత్తము-చేష్టితము-శస్త్రప్రయోగము - యుద్ధాదులలో చారీ వ్యాప్తి ముఖ్యం. ఇందు సమపాదమున గోళ్ళు సమముగా వుంచి రెండుపాదాలు దగ్గరగా చేర్చియుంచుట. 'వ్యథాన రచితౌ భూమౌ సంస్థానస్సమయో భవేద్, సమపాదః స విజ్ఞేయః స్వభావాభినయాశ్రయః' - భరత శాస్త్రం

2 పాదం తొలుత ఒక తాలము (జానెడు) ముందుకు చాచి తర్వాత రెండు తాలముల దూరముండునట్లు వెనుకకు చాచుట - అట్లే పురోపాదంతో చేయుట.

3 క్రిందికి వంచక, పైకెత్తక నిశ్చలంగా వుంచిన శిరస్సు - 'నిశ్చలం సమమాఖ్యాత మున్నత్యానతి వర్జితం - నృత్తారంభేజ పాఠే చ గర్వే ప్రణయకోపయోః. స్తమ్భనే విష్క్రియాశ్చ్యేద సమశీర్ష ముదాహృతం' - అభి ద

4. ఉన్నచోటినుండి కదకంటి ఏటకు వంగా చలించు దృష్టి. 'స్వస్థానే తిర్యగాకార మపాఙ్గ చలనక్రియాత్, సాచీదృష్టి రితి జ్ఞేయా నాట్యశాస్త్రకోవిదైః' - ఇంగితే శ్మశ్రు సంస్పర్శే శర లక్ష్యేఽక్షి సూచనాయాం చ ఖలితా నాడ్యే సాచి వీక్షణం' - అభి. ద.

5. అధికము.

అభవాది దేవతల కభయమ్ము చూపింప
అభయహస్తముఁ° బట్టి యఖిలాండమును బెంప

నాడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు

3

అడఁగు పాత్రిళ్ళలో నా యమున దరి దాటి
మడిగి యా మొడిలోన ముచ్చటాడెడు మేటి
వ్రేపల్లె భామలెడ వేడుకల్ చూపునటు
పాఁప పడగలపైని పాదమ్ము లొక్కుఁ డటు
ఫణిరాజు హృదయమ్ము భయమునన్ జలియింప
రణిత నూపురమణీ రమణీయ మలరింప
తక ఝుణక తక ఝుణుత తత్తోంగు తఝ్ఝుణుత
తక ధిమిత తక ధిమిత ధత్తాంగు తఝ్ఝుంత
స్వర సంప్రయోగాత్మక సంయోగ గతి దెలిపి
త్వరితానుగతమునన్ దండపాదము[1] నిలిపి

ఆడెనమ్మా! కృష్ణుడు
పాడెనమ్మా! విష్ణువు.

8. సర్పశీర్ష హస్తమున విది సూచింపవలెను. ఇది ఆ యా స్థానములనుబట్టి వివేచనం కలుగును. 'పతాక తల నిమ్నత్వా త్సర్పశీర్షకరో భవేత్' పతాక హస్తం అరచేయి కొంచెం పల్లంగా వంచవలెను. దీనిని హృదయసమంగా నుంచి భయహస్తము సూచింపవలెను. 'చన్దనే భుజగే మందే ప్రోక్షణే పోషణాదిషు' భి. ద.

1. అంచితపాదము (కాలిమడమ భూమిపై నుంచి పాదం అగ్రతలంగా వేళ్ళు ముడిచిన) రెండవపాదం వెనుకకు జరిపి పాదం కొన భూమికి తగులునట్లుగా గమున క్రిందికి వత వేసిన 'నూపురపాదిక' అను పాదముచే కుంచితపాదముగా

4

జో కమలదళ నేత్ర! జో వృష్ణికుల తిలక!
జో గొల్లగోపికలు జోలపాడుచుం గులుక
అందమగు జోలలో హాయిగాం బవళించి
మందయానలం జూచి మాయనిద్రను బొంచి
మీలితాంతర నేత్ర మాలత్యముగ నార్చి
లాలించి పాలించు లావణ్యమునఁ గూర్చి
వటపత్రశాయియై కుటిల పాదాంగులిన్[1]
గుటకలన్ గ్రుచ్చుకొనుచు నటియించు సొబగులన్
గుట్టితమ్మున వృత్తగోలమ్ము[2] పైకెత్త
ఘట్టితమ్మునఁ బన్నగాధీశు శిరమొత్త
వాడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

5

జగతి కార్యాచరణ సాధనమ్మున వెలయు
జగతి సృష్టికి హిరణ్యగర్భుఁడనఁ దెలియు
సంతోషహారా త్రిలో జనార్దన రూపమ్ము
వింత వింతగఁ దోచు వెడలించు రోషమ్ము
రుద్రస్వరూపమై భద్రమై నిత్యమై
అదృశ్యమ్ముగ సచ్చిదానంద బ్రహ్మమై
దివ్య తేజమ్ములో దీపించు కిరణమై
నవ్య నిర్మల భావ భవ్యగుణ శరణమై

(వంచిన పాదంగా) రెండవపాదం మెడమీదనుంచి ముందునకు ఆరిపి వేగంగా త్రాల్పవలెను

2. వంకరగా వంధబడిన పాదముయొక్క బొటనవ్రేలు.

8. వంచి గుండ్రముగా త్రిప్పబడిన ఒకి-తొడల పైభాగము.

ఫణి ఫణామణి ఘృణీ గణోల్బణ కరమ్మున[1]
క్వణిత కంకణ వ్యాకర్షణాకరణమున[2]
నాడెనమ్మా కృష్ణుడు
పాడెనమ్మా విష్ణువు.

చ

ఒక వనిత మునిమొప్ప నొత్తి కౌఁగిటఁ గ్రుచ్చి
ఒక వధువు క్రీడతో నుత్సంగమునఁ జేర్చి
ఒక యువతి తిలకమున్ చొక్కమునన్ రచియించి
ఒక యబల శిఖకీర్చి యొప్పు పింఛమునుంచి
ఒక బోటి కంటఁ గాటుక సొటుగాఁ బెట్టి
ఒక బోటి చెవుల మాణికపుఁ గోగులు గుట్టి
ఒక లేమ ముత్తెంపు ముక్కఱన్ సవరించి
ఒక భామ కంఠాన యుగళహారములుంచి
పక పక నవ్వులన్ బ్రసరించి హర్షింప
ఆ కేకరాంతరాలోకనమున[3] నర్తింప
నాడెనమ్మా కృష్ణుడు
పాడెనమ్మా విష్ణువు.

1. అరి నృత్తహస్తము - చేతులను పైకెత్తి మూపులపై వ్రేళ్ళ నాడించ వది - లేక అలపద్మహస్తము ఇంటికెదురుగా బట్టినచో నది. వికాలములైన ఫణ లను సూచించును. 'తౌ నేత్రదేశగా పల్లవాఖ్యౌ వివేష్టి కేవలః ఖ్యాతౌ లేచ నేత్రేషు చ నిరూపితః', 2 కంకణ ధ్వనులతో ఆకర్షింపఁబడిన చేష్టతో భావం. కరణమన చేష్ట లేక క్రియ. నృత్తమున హస్తపాద సమాయోగమ వేర్పడు క్రియ కరణములు కూడిన అంగహారములకు మూలము. 3. ఓరచూపు కొంచెము ముడుచుకొనఁబడిన రెప్పలను - కనుకన్నులను, అరగన్నులను మ మాటికి ప్రక్కకేగు కనుగ్రుడ్లుగల చూపు దూరమున చూచుట, అపి ఆస చూచుటం దుపయోగము. 'అకుంచిత పుటాపాంగా సంగతార్థ నిమేషిణీ ముహూర్వ్యావృత్తతారా చ దృష్టి రాకేకరా స్మృతా' — భరత శాస్త్రము.

7

అసువులను పడిఁజాప నదటునన్ జన్నుఁగుడుపు
వసురిపిన్ వెసవెస న్నసుకూడ్చ కెట్టింపు
రోసమునఁ బనుపాలు రుచి తెలిసి తాఁగుడువ
అసురల్ హర్షించి పొరిపొరి యన నిలువ
హస్త విన్యాసము ల్లవఘులింపఁగ వంచి
మస్తకమ్మునఁ జేర్చి మత్తిల్లి[1] గతిసెంచి
వృత్తమున చరణ మావృత్తమ్ముగ వడిఁద్రిప్పి
గుత్తముగ మెయి వంచి యుత్తానముగ నొప్పి
మత్తకరి శిరము సమ్మర్దమునఁ గ్రుమ్మ
హత్తించి రొమ్మొత్తి గహ్వారమ్మున విసముమ్మ
నాడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

8

చిన్నారి బుగ్గలన్ జారిమిపడు చిఱునవ్వు
చెన్నొందు సిరులకున్ సింగారముల పువ్వు
ఒడిలోనఁ బండుకొను నుత్తానపాదుండు
కడివోవు[2] జగములన్ గరుణించు నొడయుండు

1. మూఁడయొన్మిది కరణములలో నొకటి రెండు పాదములను ఘూర్ణితములు గను (తిరుగునట్లు), ఉపసర్పితములను (దగ్గరకు చేర్చుటను) చేయుచూ హస్తముల ర్యాయములుగా ఉద్వేష్టితములు (చూపుడువ్రేలు మొదలు వరుసగా వ్రేళ్ళను రొమ ఫుంచి మరలించి బయటికి చాచి) అపవిద్ధములు (కలిపి, పిమ్మట తొలఁగించి గావింపవలెను. ఇట్లు మరల మరలా చేయుట ఇది మత్తల్లియందుపయోగము 'ఘూర్ణమానస్య పాదస్య యత్రస్యా దుపసర్పణమ్, గుల్ఫస్వస్తిక పర్యంతం తస్మై వాపసరణ తదః। వుద్వేష్టితో వితంతః స్యాద్దేశ పాదోపసర్పణే. అపవేష్టిత మాదర దేవమంగాంతరేణ చ, క్రియైవం బహుశః ప్రోక్తా తన్మత్తల్లి బుధైర్మతే' ఎన్య. ౦

2. అరఁగు – నశించు.

పైటమాటునఁ దల్లి పాల్గ్రోలి క్రీగంట
వాటముగ సర్వమ్ము పాలించు మేటంట
ఊఁగొట్టుచున్ మనము లూఁగించి మేలెంచి
చీ కొట్టి దోషముల్ విస్మయము చూపించి
అక్కునం దఱచేయి మక్కువన్ జలియింప
అక్కజమ్ముగ నిటు లజాండమ్ము నలరింప

నాడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

9

పాలుపారఁగాఁ బంటి బోరగిల్లుచు మొలఁగు
మొలఁగిపొన్నున నడఁగి నలుమూలలన్ మలఁగు
వెలఁగు చెక్కిళ్ళపై గిలిగింత లలరింప
కలకలన్ నవ్వులన్ గలిసి కుప్పలు నింప
ముద్దుగా ముంగాళ్ళ మొససి మోపుచుఁ దాతి
తద్దయున్ బ్రీతితోఁ దప్పటడుగులఁ బారి
వెన్న కడవలు దోఁచి విందు బెట్టుచు దోఁగి
అన్నమిన్నల చెన్ను వాఁచికొను నటు డాఁగి
అంగుగాఁ గోరాడు నాలశేఁగల లీల
నంగు చంగున నెగిరి శైశవోత్సాహముల

నాడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

10

ఆడుచున్ బాడుచున్ అర్భక శ్రేణిలో
వేడుకన్ గూడుచున్ విశ్వమ్ము కరుణలో

లీలలన్ బోషించు కేళీవిలాసమ్ము
హేలా వచశ్శ్రీధు లోలాంగ హాసమ్ము[1]
ప్రకట సురరిపు ఘటిత శకట సంఘట్టితము
వికట తాడిత చాటువిద్ధపద మండలము[2]
విసదారి పైనుండి విసవిసన్ గుబుసమ్ము
వెసనూర్చి యసురునన్ బ్రసరింప నస్రమ్ము
చకిత శంకిత దృష్టి[3] సాలోచనము గొనుచు
ప్రకృతమ్ము సకలమ్ము పసికందు పసిగొనుచు
నాడెనమ్మా! కృష్ణుడు
పాడెనమ్మా! విష్ణువు.

## 11

సతికి నిచ్చుచుఁ బూర్ణ సదయార్ద్ర హృదయమ్ము
అతివ కొసఁగుచు మందహాసామృత రసమ్ము

1. ఇది స్థాయిభావము. పరులచేష్టల ననుకరించుట, కుహకము (చిన్నపిల్లల చక్కిలిగింతలు లేక మోసము) అసందర్భ ప్రలాపము దోషముల నెన్నుట మున్నగు విభావముల వలన హాసము పుట్టును స్మితాదు లిందలి అనుభావములు. హాసమును గూర్చి సాహిత్య దర్పణంలో విశ్వనాథుడు, 'వికృతాకార వాగ్వేష చేష్టాదేర్కుతుకా ద్భవేత్ హాస్యో హాసః స్థాయి భావః' అన్నాడు. 'వాగంగాది వికార దర్శన జన్మా వికాసో హాసః' అని రసగంగాధరమున జగన్నాథుడు. 2 చారీ విధానము. అతాళ గమనము కలది దీనికి వామబంధమని పేరు. దక్షిణపాదమున సూచి, వామ పాదమున అపక్రాంత చారులు చేసి, దక్షిణ పాదమున దండపాద, వామపాదమున సూచీచారులను. దక్షిణ పాదమున భ్రమరక-పార్శ్వక్రాంతచారులను. వామపాదమున అతిక్రాంతచారి చేసి, తర్వాత దక్షిణపాదమున దండపాదము ఊరూద్వృత్తము, వామ పాదమున అలాతచారులను దక్షిణపాదమున పార్శ్వక్రాంత వామపాదమున అతిక్రాంతచారి చేయవలెను 3 ఇది సంచారీ దృష్టి. కనుగ్రుడ్లు చకితములై చూపు కొంచెము చలించి, పిమ్మట స్థిరంగా వుండి కొంత పైకిలేచి తరువాత అడ్డంగా భ్రమించునది, మూతపడు చూపు. ఇది శంకయందుపయోగము 'కించి చ్చలా స్థిరా కించి దుద్గతా తిర్యగాయతా, గూఢా చకిత తారాచ శంకితా దృష్టిరిష్యతే'-అభి. ద.

## 30

నాతి కిచ్చుచు మహానంద మకరందమ్ము
గోతి కొసఁగుచు హెచ్చు కూర్మి మేల్మితనమ్ము
బోటి కిచ్చుచు మన్వపున్ నవ్వు పూఁదల్లు
జోటి కొసఁగుచు వింత బోఁడు కూర్పుల జల్లు
కలికి కిచ్చుచు నెమ్మి గ్రమ్ము కమ్మని ముద్దు
చిలికి నొసఁగుచు మంచి చెలిమి గూర్చెడు సుద్దు
వెలఁది కిచ్చుచు నింపు వేఁకకన్ సయ్యాట
లలన కొసఁగుచు వలపు తెలఁపుఁ దేనియ మాట
లాడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

## 12

నీల నీరద కాంతి నెగడు నెమ్మేనితో
నీలకుంతల ఫాల బాలేందు రేఖతో
ఎసఁగు మృగమద తిలక మింపుగల మోముతో
మసలు సరసిజ కాంతి ప్రసరించు కనులతో
చిఱునవ్వు చిందించు చిన్నారి మోవితో
కోఁటలు పాటలన్ మ్రోఁగు పిల్లన గ్రోవితో
కటితట కింకిణీ కలిత నిక్వణములతో
కటకాముఖ కర[1] కంకణ క్వణనమ్ములతో

1. కపిత్థ హస్తము నందలి చూపుడువ్రేలు నడిమివ్రేలితో, బొటనవ్రేలితో చేర్చపట్టినది. 'కపిత్థ కర్ణిపి చోర్ధ్వం మిశ్రితాంగుష్ఠ మధ్యమా, కటకాముఖ హస్తోఽయంకీర్తితో శరకాదిభిః' అంచుడు వినియోగం. 'ధనుంతాకర్షణే చక్రధారణే వ్యజన గ్రహే' - అభి. ద.



అందందుఁ గ్రందుకొను మందస్వనమ్ముతో
అందమగు నందియల వ్యత్యస్త పదముతో[2]

నాడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

2 ఇది స్వస్తిక పాదభేదం. కుడికాలి పాదము పడగ పై కుంచునట్లుంచి ఎడమకాలి చిటికెన వ్రేలుకొన అడ్డముగా వంచియుంచి నిలుచుట.

## 13

చిలుకల కొలికి వలపు పొలుపు నందెడు వాఁడు
పలుకు పలుకున వలపు కులుకు చిల్కాఁడు వాఁడు
వేడ్కలన్ వెలయించు వేణుగానము వాఁడు
చూడ్కులన్ హృదయమ్ము చూఱలాడెడు వాఁడు
పెరుఁగు చిల్కాఁడు కలికి ప్రేముడిన్ గొనువాఁడు
తరి వేచి తరుణుల సురలు గొల్చెడు వాఁడు
మెండుగా వెన్నలన్ దిండి హైకొను వాఁడు
పండియున్ బ్రహ్మాండ భాండమున్ గనువాఁడు
మిన్ను మాటున దెక్కి మాయ చూపెడు వాఁడు
మిన్నులోఁ బాల్గాగి మన్నించు మావాఁడు.

ఆడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

## 14

కొండమల్లియ పూలు కొప్పునన్ సవరించు
నిండు జవ్వని చెల్వ సిందారి గ్రహియించు
పాల్పితుకు పనిపైఁ బ్రక్కగాఁ బొంచుండి
పాల్పట్టి జాఱుచున్ బడఁతి మోమునఁ జిండి[1]
వేళమున వేడిగాఁ బాల మీఁగడ దెచ్చి
బాల నోటను బెట్టి బాధించి మది మెచ్చి
చిలుకు కవ్వము బట్టి కులుకులాడిని ద్రోసి
అలుకు తేకమె వెన్న నతివ మూతికిఁ బూసి
అధికానురాగమున నాల్మగల్ నిద్రింప
అధినాథుఁడ నటించు నట నడుమఁ బవళింప

నాడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

1. చిందు-చిందు-చిమ్ము

17

అరుదొంచును గొల్లవాడలన్ వెంటాడి
అరుగులలో నడుగిడుచు నంతంత నడయాడి
ఒరులెవ్వరున్ గనక నుట్ల పైపైనుండి
వారకనె నిండారు భాండమ్ములన్ దండి
పాలు మీఁగడ పెరుఁగు పాల్పొందు వెన్నలన్
లోలాత్మక స్ఫూర్తి బాలుఁడై లీలలన్
బోరఁగొట్టుచుఁ బెట్టి నోరఁ గుత్తుచు మెత్తి
జారుగా మైనిండఁ జిమిరి శిరమున మొత్తి
ఒక్కనిని గికురించి ఒక్కరిన్ మొకరించి
ఒక్కనిని గోకరించి ఒక్కరిన్ యుకిలించి
ఆడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

18

ఓ మగువ! నీ కట్టఁ జేమేమొ చేసెఁబో
చీమంత వినిపించ సిగ్గయ్యె మాకిఁబో
ఓ యమ్మ! నీ బిడ్డ మాయింటఁ బాలెల్ల
మాయగాఁ గ్రోలి యీమాయదా రల్లల్ల
ఓ తల్లి! నీ పాప మాతిరుపులన్ వదలి
మాటలన్ బిగఁగట్టి ఖిలిలన్ బడ పొరలి
ఓ యవ్వ! నీ కొమరుఁ డుత్సాహమున వచ్చి
మా యమ్మినిన్ బట్టి మానమాఅడి వ్రచ్చి
ఓ చాన! నీకూన యున్మత్తుఁడై కలికి
మా చెల్వ మెల్లఁ దా దోఁచుకొందని పలికి
ఆడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

19

కోడుకున్నై వగపేలే? పడంతి! నీ మగండున్నై
కొడుకు నిచ్చెద రావె కూడెదన్ నీకున్నై
దధిభాండ మదియేల త్రచ్చెదో నేనుండ
మధురమగు నవనీత మధరమ్ములో నుండ
గతిలేని బ్రతుకులో నతివ! నిన్నేలంగా
పతియేలనో జగత్పతిని నేనుండంగా
కలిగినను భోగ కేలే? కలంగు వారికి నేన
కలికిరో! కళలంటి[1] కలిసి యుండంగ లేన
భయమేలే? అభయమ్ము భామరో! కొనుమంచు
నయమునన్ జేరరాం బ్రియము కూర్పంగ నెంచు
ఆడెనమ్మా! కృష్ణుండు
పాడెనమ్మా! విష్ణువు.

20

అల్లరీ పిల్లండా! గొల్ల భామల యిండ్ల
నల్లాడి వెన్నదిని కల్లరీండై యుండ్ల
నారాట పెట్టుచున్ బోరాట లవియేల?
ఈ ఆటం గట్టిటిన్ బోరాదురా, బాల!

1. స్త్రీలకు కళాస్థానములు పదునైదు. కాలి బొటనవ్రేలు-అరకాలు-మడమ-కాలు-భగము-బొడ్డు-బొమ్మ-చన్ను-చంక-కంఠము-చెక్కిలి-పెదవి-రెప్ప-నుదురు-తల శుక్లపక్షమున తల మొదలు ఈ కళలు దిగుచుండును. కళలు ఆరువది వి వాత్స్యాయనుడు 'కళానాం చతుష్షష్ట్యాత్మాసాంచ సంప్రయోగాంగ ర్యాత్యర్కా సముద్దేశోప చతుష్షష్టి రితి'. ఆలింగనం-చుంబనం-నఖచ్ఛేద్యం-దంతచ్ఛేద్యం-సంవేశనం-సీత్కృతం-పురుషాయితం-ఔపరిష్టం-అనే ఎని ఒక్కొక్కటి ఎనిమిది విధాలై అరవై నాల్గగునవి. పురుషుడు ఆయా తిధులలో స్థానము తెలిసి స్పృశించి చతుష్షష్టి కళాభేదాలతో స్త్రీని మథింపజేయవలెను. సత్సంతాన సౌభాగ్య హేతువు.

అనురక్తి యుల్లమ్ము ననునయమ్మున ముంప
పెనగొన్న మద్దులన్ బెటిలిపడఁ జెకలింప
ఉలూఖల మట్టబెట్టి యుత్సాహమున నీడ్చి
అశోకనాంతరాలోల దృక్కులు గూర్చి
నుతియించు వారలన్ గతుకెంతు వచువింత
అతులితానందమున నర్భకుండై యుంత
నాడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

## 21

సిగపైని చిన్నారి చికిలి యీఁకెలు గట్టి
తొగల తూడులు కొన్ని జుంటిపై బిగఁగట్టి
గళము నందున వెండి కంటియల్ మెఱయంగ
వలకాలఁ దామ్రంపు వలయముల్ మ్రోఁగంగ
దండకడియమ్ములన్ మెండుగాఁ దగిలించి
నిండయిన ప్రియముతో నొండొండ్రు హర్షించి
నిలువెత్తు వేత్రములు నీటుగాఁ గీలించి
చలిది చిక్కము చెత్తు చంకలన్ దగిలించి
ఆలమందలఁ గూడి బాలగోపుల తోడి
లీలపై జతలుండి కోలాటములఁ బాడి
ఆడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

## 22

దలదకర్ణిక చుట్టుఁ జెలువొందు రేకులై
అలరు కూర్చుని కట్ట లలపద్మ హస్తులై[1]

1. దీన్ని అలపల్లవం అంటారు. అన్ని వ్రేళ్ళ విడివిడిగా అరచేతిలోకి వంచవలెను. దీనికి చలించుచున్న పద్మం అభిధానం. 'ఆవర్తితాః కరతలే యస్యాఙ్గం



కడిపెట్టుకొని కుడువఁ గాంక్షించి చల్దులన్
అడిగికొని యూరించి మడిచికొని వ్రేళులన్

సల్లోక్య భవతీహ, పార్శ్వగత విక్షిప్తాగ్ర స భవే దలపల్లవః'-'ఇయఙ్క్రీత్ర్యకః దళదల స్ఫల్లనా కారకా దలపల్లవః' - గతి కలది యగుచు. దళమని భావం. ఇది అర్ధ సిందుట - శూన్యపదవములు - మాటిమాటికి తన్ను గూర్చి చెప్పుకొనుట యందు నయుక్తం.

ఊరుగాయలు నంజె యుబ్బు కుడుములు గ్రుక్కి-
మిరియమ్ము రుచి చూచి మేలమాడుచు మెక్కి-
సజ్జంపుఁ గజ్జరుల్[2] గుజ్జుపాల్ బిరాఁగడల్
రజ్జులాడుచు సొజ్జె[3] మజ్జిగ బుజ్జుటల్
అజ్జ[4]లటు నిటు తట్టి బజ్జిడిన్[5] గడలుగొని
ఆడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

## 23

గోవులున్ వత్సములు గోరాడనందందఁ
గ్రోవులై దీవులై పాలుపారఁ జెంపొంద
గోపాల బాలకుల్ గోబృందముల వెన్క-
నూపలన్[1] దిరుగాడి యుత్సాహమ్మున దనక-
వాసియించి యబ్జజుం డాబాల గోపాల
ముసమంజసమ్ముగా హరియింప నా లీల
విరయించి యన్నన్ని విధములన్ దానౌచు
మురిపింపఁ దెలిసి-యా పరమేష్ఠి నుతియించు
చానందమున దేవ! అబ్జాక్ష! రక్షించు
మను మందహాసాన మన్నించి పాలించు
చాడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

2 ఒకవిధమగు భక్ష్యములు - కజ్జికాయలు 3. బియ్యంవేచి వండిన అన్నం. 4. అడుగు - పాదము 5. ఒకవిధమగు పాదవిన్యాసము. చిందుత్రొక్కుట వంటిది. బహువిచిత్రములో బజ్జిక్కత్రొక్కు-'-పల్నాటి వీరచరిత్ర. తమిళుల 'కిందు' నృత్యమే, ఇది. తెలుగువారు జాతరలు మున్నగు పుత్సాహములలో నిది ప్రదర్శింపుట నేటికిని తెలియవగును.

1. చిన్న చెట్లుగల అడవి - చిట్టడవి - కావ.

## 24

నెచ్చెలీ! రమ్మిటుల నికుంజ కుజములందు
ముచ్చటగ గోతికొమ్మచ్చు లాడఁగ నిందు
నేస్తమా! తెమ్మిటులఁ గుస్తరించిన పూలు
విస్తరించిన మాధవీ మల్లికా లతలు
చెలికాడ! చేపట్టి చేకొనుము విరిచెండ్లు
బలికొట్టి[2] గుంపట్టి[3] బలిమితో బలిగుండ్లు[4]
మిత్రమా! లే తెమ్ము మేలైన కాశితక[5]
సూత్రమ్ము విత మొఱఁగి సొంపు క్రీడింప నిఁక
అప్పుఁడా! కసరమ్ము యందందుఁ దారాడి
ప్రాప్తమ్ము నాలోని గుప్తుని మాటాడి
ఆడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! కృష్ణుడు.

2. ఒకడు పలికిన మాటకు (శబ్దానికి) మారుగా నదేవిధమున వేరొకరు మాటలాడుట (శబ్దం చేయుట) ఇందు పరస్పరము శబ్దస్వరము లందు సామ్య ముండును.

3. ఊపిరిపట్టు శ్వాస నొక్కసారిగా గూర్చుకొనక మెల్లగా గూర్చుకొనుట. 'గుంపట్టు' అంటారు. ఊపిరి బిగపట్టు - శ్వాస నొక్కసారిగా పీల్చి బిగపట్టుట 'దంపట్టు' అంటారు. గుంపట్టు-దంపట్టు-అనే పదాలు మాండలికాలు, జాతీయాలు. ప్రయోగాలు మృగ్యం.

4. ఇది బాలక్రీడ ఊపిరి బిగపట్టి కూయుచు - 'బల్' అని కూయుచు నొక్కచో మందిప కొన్ని గుండ్లను (వస్తువులను) మోసికొనివచ్చి నియమిత స్థానమున వూపిరి విడుచులోపల నన్నింటిని చేర్చవలెను చేర్చలేనివాడు ఓడిపోవును.

5. దీన్నే 'అంగుళీతాడితకం' అన్నాడు వాత్స్యాయనుడు పిల్లలు గుంపుగా చేరి ఒకరిని దొంగగా నియమించి, వానిని కళ్ళు మూసికొమని చెప్తారు కళ్ళుమూసికొన్న వాని ముక్కును ఒక్కొక్కరు వ్రేలితో తాకి నాపేరేమిః కనుక్కోమంటారు. వాడు కనుక్కోవాలి.

25

ఆకర్షక క్రీడ[1] సలిపించు నొక చోట
ఏకపాదిక[2] లాడ నెక్కించు నొక చోట
ముష్టికాద్యూతమ్ము[3] మొనయించు నొక చోట
అష్టబంధక[4] కేళి నాడించు నొక చోట
అంఘ్రిక[5] ప్రకారాంతర మ్మొక చోట
అరఘటుఁడై[6] నారి సాగించు నొక చోట
యుద్ధకేళీక్రమ విబుధుఁడౌ నొక చోట
ఉద్ధతుఁడై సకల మూహించు నొక చోట
అలతో బృందావనాంతమున నొక చోట
నలువొప్పుఁ దా సదానందమున నొక చోట
నా డెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

1. ఇది బాలక్రీడ పిల్లలు రెండు జట్లుగా చీలి వేసికొని ఒకరు రెండ కొనలు రెండుజట్లుగా పట్టుకొని లాగడం. 2. ఇది బాలక్రీడ-ఒంటి కాలితో కుంటడం ఒక వలయంగీసి కొందరు బాలబాలికలందు చేరగా, ఒకరు కుంటుతూ కక్కి-న వారిని తాకడం-మరియు విది దేశ స్థానకములలో నొకటి సమస్థితిలోనున్న ఒక కాలిమోకాలి వెనుకపక్క, రెండోకాలు ముడిచిన మోకాలు వెలపక్క చేరుట. 'సమస్థితస్య పాదస్య జానునో బాహ్యపార్శ్వతః అన్యస్తు బాహ్య పార్శ్వేన సంలగ్నో జాను కుంచితః, స్థానకం యత్ర తత్ ప్రోక్తం తద్వై రేకపాద ముదీరితమ్'-వృ.ర ఎక్కించు=ప్రేరేపించు. 3. ఇది ముష్టిద్యూతమనవచ్చు - ఒకరు కొన్ని రాళ్ళుగాని పుంతలు (గోళీ-) గాని పిడికిలితో పట్టుకొని పైన గుడ్డ కప్పుకొని పిడికిలిలో ఎన్ని? అని ప్రశ్నించడం- ఎదటివారు చెప్పడం. 4 ఇది బాలక్రీడ-ఎనిమిది దిక్కులందు ఎనిమిదిమంది బాలురుగాని బాలికలుగాని వుండి ఒకరు మధ్యలో వుండాలి. దిక్కుల స్థానాల్లో వున్నవారు తమ స్థానాల వదలి మరొకరి స్థానం చేరాలి - అలా వారు వదలిన స్థానాన్ని గమనిస్తూ నడుమనుండువారు తటాలున ఖాళీస్థానం ఆక్రమించుకోవాలి. దానికై వచ్చినవారు చోటులేక నడుమచేరి ఆ విధం చేయాలి దీన్నే కంటాలాట-తిప్పమ్మ తిర్పోః-అని నేడంటారు. 5. ఇది రాగుడుమూతలాట 6. పెక్కు విధాక్రమాలతో కూడ యోధుడు. ధైర్యము గలవాడు.

26

మునిచంద్ర పాదాంక ముద్రికా తీరమ్ము
వనజావలీ భ్రమిత ఝంఝరీ ఝంకృతము
గోపికా కుచకుంభ కుంకుమాంకితవారిఁ
గెంపారు భంగాగ్ర జంబాల కచపాళి
గోపాల సంభవిత పాపాపనోదాంగ
శ్రీపాద సంశ్రయిత సిద్ధసైకతలింగ
గోబృంద పానామృతార్ద్రిత సలిలముల
సంభృతాత్మైకమతి సంచారగతి లీల
బాలా వినోద సంభావితాశ్రయ పులిన
బాలానురాగార్ద్ర భావాతిశయ యమున
నాడినమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

27

అంతర్గతాహీ గరళాగ్ని కీలాకులము
సంతతాక్రందనా చక్రకుల సంకులము
ఉద్భూత ఫూత్కృత సముద్ధూత ధూమాభ్ర
ముద్వేష్టితభ్రాంత ముద్ధృత బలారంభ
మహాపాంత తృణలతాజ్ఝాలాత జ్వలనమ్ము
విపదాశ్రయ గభీర విశ్రుత వ్యాపృతము
విమధరాక్రమిత దుర్విష జీవ జీవమ్ము
దోష దుర్వహ మహా దుఃఖ సంభృత హ్రదము
వీక్షించి విశ్వసంరక్షణ క్రియ నెంచి
వృక్షశాఖారోహ దక్షత ప్రకటించి
ఆడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా విష్ణువు.

28

అలయమున దరి దరిని యాలమందలు గూడ
అలఖలము చేయు నా బాలవృద్ధము గూడ
నందదంపతుల మది కొందలింపఁగఁ జేయ
మందయానల హృదయ మందారములు పూయ
మానిబృందమ్ములు నమస్కార మొనరింప
వనదేవతలు మ్రొక్కి భక్తితోఁ బ్రార్థింప
అమరసంఘమ్ము లాకాశగానములు నింప
విమల పుష్పౌఘమ్ము విస్ఫాది వర్షింప
బ్రహ్మాండ భాండమ్ము భ్రమియించు గతి జూప
బ్రహ్మమ్ము దానయై పరమాత్మ విధిఁ జూప
నాడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

29

శిఖిపింఛ మొకయింత సిగపైని జవ్వాడ
ముఖముపై మూఁగుచును ముంగురులు చెఱలాడ
ముక్కు ముత్తెము ముద్దు ముద్దుగా నటియింప
చెక్కులను జెవిపోఁగు చిఱువెల్గు చిలికింప
గుత్తంపుఁ దామెనలు గుత్తులుగ దిగజార
ము త్తెంపు సరములును ముప్పేటలై చేర
మొలత్రాటి గజ్జియలు ముచ్చటను మ్రోఁగంగ
కాలి యందియలలో ఘుల్ఘులలు వెలయంగ
మేని సొబగులు నీలి మేఘాలు బింబింప
కనకాంబరము లోనఁ గాంతి మాలలు నింప
నాడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

## 30

పరవళ్ళు ద్రొక్కుచును బయనించు యమునలో
ఉరుతరార్భటులతో నుసిగొన్న యలలలో
నింగిపై కసిగొంచు నెగయు తుంపురులలో
బ్రుంగి మునివరు సుడులఁ బొంగారు మరుగులో
ధిర ధిమిత శబ్దమ్ము దిక్కులీనఁగఁ దాఁచి
శిరమ్ము వడివడిగఁ దూఱు కిరటము లూఁచి
పరువువెట్టెడు జలప్రాణులను బాలింప
ఉరగోగ్ర దుర్విషాగ్న్యుద్ధతిని మాయింప
భాసరోచిస్సులు ముఖారవిందము నింప
వెసవెల్లఁ బ్రసరించి దివ్యదీప్తులు ముంప
నాడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

## 31

పట్టివేణువు మూది పలికించి పనికట్టి
పట్టుదట్టీలోనఁ బదిలమ్ముగాఁ బెట్టి
తోసి కట్టిన కొండె చునిసి దూడఁగ మాఁచి
కాసెకట్టు బిగించి ఖండువా నెగఁద్రోచి
నిక్కించి మొగకుత్తి నీల్గి బబ్బలు దట్టి
చక్కఁగా పీల్చించి చాఁచి చేతులు పట్టి
ఎగు భుజమ్ముల నెత్తి యెదురు ఱొమ్మును విప్పి
దిగు పాదముల నూని తిరుగు పట్టుల నొప్పి
ఉప్పరమ్మున కెగయ నూతువుల దట్టించి
కుప్పించి దూకంగఁ గుంచించి తూయివంచి
ఆడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

32

మడుగులో సుడియలలు మాటిమాటికి వెదల
వెడలు బుద్బుదపంక్తి ఫేనమ్ముగాఁ గదల
ధింధిమి ధ్వానులకు నదీగర్భములు బ్రుంగ
బంధురచ్ఛన్న శైవాలమ్ము లుప్పొంగ
పద్మినీ మండములు పరిభ్రమమున మునుఁగ
సద్మభాగమ్ముల్ల[1] ఝుంఝరస్వన మెసఁగ
పాతాళ తలము జంగాల జాలము వోఁగ
భూతలమ్మున మహాభూధరమ్ములు గ్రుంగ
కర పల్లవమ్ములను గ్రమ్మ జలములు చీల్చి
అరకాలు విదలించి యాన రత్నమ్ములు[2] పీల్చి
ఆడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

33

హరినీలముల ఛాతి వలలలోఁ గాన్పింప
నీరములఁ బచ్చరాల్ నెరపినటు తోఁపింప
అలక లల్లనఁ జైకి యూర్ధ్వమ్ములై నిక్క
జలతలమ్మున సముజ్జ్వల నీలరుచు లెక్క
నీలాంబర చ్ఛాయ వెల్లుబుకు జల్లులో
ప్రతిబింబితమ్ములౌ ధర్మరేఖాళిలో
అరవిందముల మాఁగు నళి రుతమ్ములు మీఱ
అతిముతిగ చెగ్గురులు నదలి దిగ్గునఁ బార
బుడు బుడుంగని మున్గి మూర్ధమ్ములోఁ గ్రుమ్మి
కడువడిగ నెమకఁ డాఁ గనుదమ్ములను జిమ్మి
ఆడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

1. పిరుగల ప్రదేశమంతయు 2. పిత మత్స్య.

34

బడబాగ్ని భగభగ ల్భగ్గుమని జృంభింప
కడలెల్ల గడగడ న్గదలి చి యూగింప
పాతాళ జల మహాప్రళయమ్ము గల్పింప
అతి ప్రకంపిత హృదయగతిశోడఁ బరియింప
శేషశాయనము[1] లెల్ల వెల్లితమ్ముగ దొరల
జలచరమ్ములు పంకచక్రమ్ములోఁ బొరల
అవకీర్ణ సలిలోద్ధృతాగ్నులును పెన్నాడ
ఆవేగమున మహావ్యాళమ్ము లల్లాడ
నాగతరుణీమణీ వర్ణహాసము లాడ
బిగియారు కౌఁగిళ్ళఁ బ్రేమపాశము లూడ
నాడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

35

మణిరచిత వల్మీక మందిరాంతరములో
ఫణి ఫణామణిఘృణుల భావాంబరమ్ములో
చిల్వ చెలువల చిలిపి చిఱునవ్వు దొంతరల
చెల్వంపు మనసిగ్గు సిరి వలపులను తెరల
అరుసించు విడజారి యనురాగ మహిమాన
మురిసిపడు ప్రియురాలి మోవి తేనియలాన
గమకించు కాళీయ క్రమముఖములు దూసి
భ్రమ గప్పి పరువిడెడు రాజీవమును[2] గోసి
ఫణిరాజు కటిలోగ్ర బాహువులు వికలింప
రణగుణ ధ్వనిచేయు ప్రళయమ్ము వీక్షింప
నాడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

1. పాము. 2. దేవ.

36

వెడఁగన్నులను గోప విస్ఫులింగము లురిసి
పుడమి పొరలాడఁగా ఫూత్కారములు చేసి
ఊఁగి పడగలు విచ్చి యుద్రేకమును గుప్పి
నాగలోకము చేర్చి సాగు సెగలను గప్పి
భుజగసహస్రము నెత్తి పుచ్ఛమ్ము పైకెత్తి
త్రిజగమ్ములను మొత్తి తీవ్రముగ నిరొత్తి
పరిపంథి నెదిరింపఁ బటు పరాక్రమముతో
పరుగు వెట్టి యదల్పు గరువంపుఁ దనముతో
మొయిచుట్టి యురమొడ్డి మిన్నుగొట్టిన యటుల
రయమున న్దాఁకె నహి క్రోధమున భూరి నటుల
నాడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

37

చికిలిని మునివేసి నిచ్చు బొమ్మును గ్రుచ్చి
ఉడగాలి నదివెంట సుడిగొనుచు బుసలుమ్మ
నధరము కోపాన విషరసము బ్రసరింప
వనేత్రాలలో యూమాగ్ని వెలిలింప
న్నాగు ముడిసిపడి వెన్నడచి యొడిచుట్టి
న్నంటు పడగెత్తి మిట్టించి మెయిచుట్టి
జెట్టినిం బట్టి మగటిమిం జేకూర్చి
నెంచి నట్టునం బ్రాఁకుచును విస్ఫూర్చి
హమ్ము వక్రింప ధీరతను దింద్రించు
ఆరాజు నదలించి యట్టహాసము నించు
చాడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

## 38

బుడబుడల శబ్దములు పుడమిపైఁ గెగ్రాఁగ
లోడితోడికఁ గడలెల్లఁ గడల కడలను దాఁక
చొప్పించి పలకేల గుప్పిటను మొడనొత్తి
కుప్పగా గుదిగ్రుచ్చి ఫాలకమ్మున[1] హత్తి
వాలాగ్రమును బట్టి వలయితమ్ముగఁ ద్రిప్పి
పలుమారు పడగలను వంచి సీరము గుప్పి
చిమ్మెదు విషాగ్నిలోఁ జిటపటలు చెలరేఁగ
క్రమ్మువాగ లబ్బడఁచు కమలగర్భము లూఁగ
కాళిందిలో మహా కాలాహిఁ దాఁబట్టి
గళభాగములు నొవ్వఁ గ్రక్కున దాఁగొట్టి
* ఆడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

## 39

సవ్యపాదము[2] మెట్టి యవలగ్నమునఁ[3] బట్ట
అవ్యథము[4] నిగుడించి యార్భటించుచుఁ జుట్ట
చతురంగ రీతిలోఁ[5] జిక్కియలు పగులంగ
గతుల చలనమ్ములో గండమ్ము లదరంగ
బంధ బంధమ్ములను బ్రాణమ్ము వొక్కంగ
గంధ ద్విరసనమ్ము[6] గరళమ్ము గ్రక్కంగ
వట్టెట్టఁ గదలంగ నాధారమును[7] గ్రుమ్మ
నిట్టూర్పు సెగలెల్ల బిట్టునను జైఁగ్రమ్మ

1. వృత్తియందు 2. కుడిపాదము. 'ఎడమ' అనియూ 3. నడుమువందు ము 5. ఇది మల్ల బంధములలో నొకటి - కుస్తీపట్టు. ఉర్దూ భాషలో 'షత్' అంటారు 6. పాము 7. గుదస్థానం (పృష్ఠభాగం).

48

విక్రమ క్రమమున౯ విక్రీడితమ్ముగా॰
చక్రమ్మువలెఁ దిరిగి సాఁగి చక్కెంపఁగా॰
నాడినమ్మా! కృష్ణుఁడు
పాడినమ్మా! విష్ణువు.

40

బుసబుసలు రుసరుసల బుద్బుదమ్ములు వెడల
మిసమిసలు విసవిసను మెఱుఁగు లీనుచుఁ గదల
బలములను జలమునను సాగించు సమరాన
బలశాయి పడగట్టు నలనాగబంధాన
చిక్కి చిక్కని యటులఁ జెలఁగి దేహమునుండి
చొక్కుచు౯ బరమాత్మ చొప్పు నమరఁగనుండి
మాయావరణమున౯ మడఁగు పిండము భాతి
నాయమున మధ్యమున నడఁగు బిందువు రీతి
పదియుండి గతినెఱిఁగి పట్టు గుట్టులు డొల్ల
గుడుసువడి[10] సర్పమ్ము గుండె గుల్లగ డుల్ల
నాడినమ్మా! కృష్ణుఁడు
పాడినమ్మా! విష్ణువు.

41

గంధగజమది లతాబంధమ్ము ద్రెంచినటు
సంధిబంధము లూడ బంధమ్ము ద్రుంచెనటు
కాలోరగమ్ము నా కంఠముగఁ దాఁ జుట్టి
వాలమ్ము చేపట్టి వాడితలమున నెట్టి
మొగిచి మూతిము ముంచి మూర్ధమ్ము మొగ్గించి
ఎగసి దుందుడుకుగా నెదసాచ్చి లగ్గించి

49

పది పడగలను బట్టి పాదమ్ము పైఁబెట్టి
పదిలమ్ముగాఁ దట్టి పట్టు విరుపుల మట్టి[1]
జిహ్వాగ్రములు బట్టి చీల్చి వాగెలుదీర్ప
జిహ్మగా వళు[2] లడలి జీవమ్ములను జార్ప
నాడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

42

రవణ[3] భూ భవనమ్ము రంగస్థలము గాగ
నవ మేఘమాలికలు యవనికావళి గాగ
ద్యుమణీందుమండల ద్యుతులు దివియలు గాగ
విమలాబ్ధి ఘోషమ్ము వివిధ వాద్యము గాగ
తెళఁకు పవనమ్ము మృదువేణుస్వనము గాగ
తళుకుఁ జుక్కలు వింత తారహారము గాగ
ఆ ప్రకృతి యాకృతుల్ ఆహార్యములు[4] గాగ
ఆ ప్రాణి సంఘమ్ము లాప్రేక్షకులు గాగ
విశ్వమ్ములోఁ దాను విశ్వరూపము గాగ
విశ్వమ్ము తనలోన విశ్వాత్మయును గాగ
నాడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

43

కాళీయ ఫణి ఫణాగ్ర మణిమండపములో
జలతరంగ మృదంగ శబ్దాంగ గతులలో

1. త్రొక్కి 2. పాముల గుంపులు 3 అందమైన 4. భూషణాది:
గ.

చంచత్పుటత్తాళ సంగతా సారితము[1]
ప్రాంచ న్నదీతట ప్రత్యంగ వాద్యమ్ము
సంకజావాసిత భ్రమర ఝుంకారమ్ము
సంకుల విపంచికా స్వర సమారోహమ్ము
వారిపీడన గళిత వాయు సంచారమ్ము
సారించు సుషిర[2] నిస్వన రస ప్రసరమ్ము

1. చంచత్పుట-చాచపుట-షట్పితాపుత్రక-సంపర్కేష్టాక-ఉద్ఘట్ట-మనే ఐదు తాళభేదాలలో ఏది తొలిది ఇది తాళక్రియసల్ల (పాతము) మూడు విధాలు. సన్ని పాత. శమ్యా, తాళమనే క్రియలు సన్నిపాతాది యనబడును శమ్యా-తాళ-శమ్య సన్నిపాతలనే క్రియలు శమ్యాది యనబడును సన్నిపాతాది చంచత్పుట తాళము నాట్యమునందు, శమ్యాది చంచత్పుట తాళం ఆసారితములందు, తాళాది చంచత్పుట తాళం పాణికాదులందు ప్రయుక్తము. చంచత్పుటము చతురశ్రజాతికి-చాచాపుటము త్ర్యశ్రజాతికి చెందినది. చంచత్పుటమునకు మొదట రెండు గురువులు, మూడవది లఘువు, నాల్గవది ప్లుతము. చంచత్పుట తాళముయొక్క సంయోగములచే వ్యాపింప జేయబడిన ఆసారితములు కలది అని వాక్యార్థం. ఆసారితమునందు-ముఖ-ప్రతిముఖ దేహ-సంహరణ-అనే నాలుగు అంగాలు కలవు 2 పిల్లనగ్రోవి. 3. భావకము ప్రయోగించుటకు ముందే ప్రయుక్తమగునది. నాందీత్యాదులు వీణ, మృదంగాది-వాద్యాలతో ప్రసంగాదులతో, ప్రత్యాహార, అవతరణ, ఆరంభ, ఆశ్రావణ, వక్త్రపాణి, పరిఘట్టన, సంఘోటన, మార్గాసారితములనే విధాలతో వీనిని తెరలోపల వాద్యయుక్తముగా నాచరింపవలెను. 4 అంగములు శరీర సంబంధములైనవి, నాదసంబంధమైనవి రెండు-శరీర సంబంధమైనవి (1) అంగ (శిర, హస్త, కటి, ఉర, పార్శ్వములు) (2) ఉపాంగ (నేత్ర, భ్రూ, నాసిక, అధర, కపోల, చిబుకములు. (3) ప్రత్యంగ (స్కంధ, బాహు, పృష్ఠ, ఉదర, ఊరు, జంఘలు)-నాద సంబంధివి-(1) అర్పణ (నాదముయొక్క వృద్ధి) (2) విసర్గ (నాదముయొక్క తగ్గింపు) (3) విచ్ఛేద (నాదముయొక్క అల్పస్థితి) (4) అనుబంధ (నాదము యొక్క లీనస్థితి) (5) దీపన (నాదముయొక్క ఆరోహణ) (6) ప్రశమన (నాదము యొక్క అవరోహణ)

## 51

పూర్వరంగము* నం దపూర్వమ్ముగా నొప్ప
సర్వమౌ సంగములం* బ్రత్యాహార మొప్ప*

పాడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

## 44

రంగాభిముఖ కుతప రంగమ్ము[5] రచియించి
సాంగవాద్యోద్ధృతము సాగించి యుపక్రమించి
సంపూర్ణ సంచార షాడవము[7] సారించి
సంవాద్య మూర్ఛనల[8] షడ్జమము[9] నలరించి

5. కుతప విన్యాసము వాదకులు తమ వాద్యములను తెచ్చి ప్రయోగించుట. దీనిని యంతర్యవనికాంగము అంటారు. ప్రత్యాహారమును పూర్వరంగము నందే ఆచరింపవలెను. వర్ణ్యమున మల్హారము. ఉత్సాహతరమైన శరీర. నాదసంబంధము అగు వానితో పూర్వరంగమున కార్యకలాపము చేయఁబడినదని భావము.

6. కుతప విన్యాసము - రంగస్థలమున కెదురుగా (ప్రాఙ్ముఖముగ) మార్దంగిక పాణవిక - దార్దురిక - గాయక - గాయికా - వాంశిక - వైణికులు తమ తమ వాద్యాలతో నుండి వానిని శాస్త్రవిధిని ప్రయోగించుట. 7. స్వరమూర్ఛనం యందలి సంచార స్థితిలో షాడవమున సప్తస్వరములలో నొక స్వరము లోపించి ఆరుస్వరాలే యుండుట ఔడవితంలో రెండు స్వరాలే లోపించియుండుట. వీని విశ్లేషణ ప్రస్తరించుకోవలెను. 8 వరుసగా సప్తస్వరాలను ఆరోహణ అవరోహణములతో షడ్జ మధ్యమ గ్రామములందు పలికించుట. 9 సప్తస్వరాలలో తొలిది. 'స' స్వరం - నాసిక - కంఠము - ఉరస్సు - తాలువు - జిహ్వ - దంతము - అను ఆరు స్థానముల నుండి పుట్టినది కాన షడ్జమము. 'నాసా కంఠ మురస్తాలు జిహ్వా దంతాంశ్చ సంస్పృశం షడ్జ సంజాయతే యస్మాత్తస్మాత్షడ్జ ఇతి స్మృతః' - ఋషభమునుండి ఆరు స్వరాలు దీనివల్లనే పుట్టును.

తాన[1] మానము లెల్ల స్థానమ్ములం దుంచి
మానముగా దాళము[2] లయా[3]నుబద్ధము నెంచి
జాత్యంశ[4] గతి[5] గూర్చి స్వరకల్పనల్ బంచి
ప్రత్యంశమ్ముగ[6] రసాభ్యంచితము[6] సవరించి
వర్ణా[7]లంకార[8] భావాశ్రయము నెంచి
కర్ణపేయమ్ముగా గానమ్ము గావించి
ఆడెనమ్మా! కృష్ణుండు
పాడెనమ్మా! విష్ణువు.

## 45

తక తకిట త త్తకిట తకతకిట త త్తకిట
తక ఝురిత ఝుంతకిట తకఝుంత ఝుంతకిట
తద్ధిమిత ధింధింత తద్ధిమిత ధింధింత
తద్ధింత ధిమిధిమిత తద్ధిత్త తాంధింత

1. విస్తరింపు, లేక మూర్ఛనల విస్తరింపచేయుట, షాడవ ఔడవిత ఫేరాలతో ఏది యేర్పడును. 2. తాళము — రెండు హస్తములకు సశబ్ద క్రియయు, నిశ్శబ్ద క్రియయు గలిగి దశ ప్రాణాలతో గూడుకొని నడిచెడి కాలము. 'హస్తద్వయస్య సంయోగే వియోగే చాపి వర్తతే, వ్యాప్తి మాన్యో దశప్రాణైస్సకాలస్తాల సంజ్ఞకః' - కాలము, క్రియ, మానము, అను మూడును తాళమునకు మూలము. 3. లయ — తాళము నడుపు నడిచెడి కాలమే. ఇది ద్రుత-మధ్య-విలంబిత-అని మూడు విధాల 'తాళాంతరీయుప క్రియః కాలోఽసౌలయ నామకః, ద్రుత మధ్య విలంబాశ్చ భవేత్త్రివిధాలయాః'. 4. అనుగాయామతేర్ధర్మం కారణం జాతిరుచ్యతే'- అనుగతబుద్ధికి కారణమైన ధర్మమే జాతి-స్వరములలో మధ్యమ పంచమ-షడ్జమధ్య అని భేదాలు. షడ్జమధ్యమాశ్రయి జాతులు పదునెన్మిది శుద్ధ వికృతములతో ఏవి పరస్పరోత్పన్నములు - ముఖ్యంగా జాతులకు పది లక్షణాలు. అంశమనగా రాగము ఏ స్వరముచే తెలియజేయబడునో, దేనిచే ప్రవర్తింపజేయబడునో, అది జీవస్వరం. 5. జాతులు పది. 'గ్రహాంశౌ తార మంద్రౌ చ న్యాసాపన్యాస ఏవచ అల్పత్వం చ బహుత్వం చ షాడ వౌడవితే తథా.' ఇవి అంశ వికల్పనమున పదునారు. అవి షాడ్జారులు. 6. ఏ రసములలో (శృంగారాది) ఏ అంశాలలో వాద్యమగుటంతో దిం మండవలెనో తెలిసి ఆ రసాలలో నా స్వరములు ప్రబలంగా నుండునట్లు జాతులను గానం చేయవలెను. 7. ఆరోహి, అవరోహి - స్థాయి - సంచారి అనే భేదాలతో నున్న స్వరాలు 8. వర్ణములతో అలంకారము లేర్పడును. ఇవి ముప్పదినాలుగు.

ఝుంతరి ధిగిధిత్తాం ఝుంఝుఝి కిరికిటతాం
ధీంతరి తద్ధిత్తోం ధోంతత తదిగిణతాం
ణం తతత తం తతత నం ణణణ కిటతకిట
ధ్రాం తకక కం తకక ధ్రాం టటట తరికిటకిట
కుతపవిన్యాసాన[1] గొనుగోలు[2] నందిచ్చి
తత మృదంగ ధ్వాన జతులెల్ల[3] గుంఫించి
ఆడెనమ్మా! కృష్ణుడు
పాడెనమ్మా! విష్ణువు.

1. కుతపవిన్యాసము 44 వ పదము అథోపీఠిక చూడుము.

2. కొనుగోలు - కొనిగోలు - అన నాట్యమున నటులు కొలిపించు కొలుట. సంగీతమున స్వరావళి మొదలుగాగల ప్రథమాభ్యాస పద్ధతులను, పిదపముఖను పాఠము చేయనివారల కెల్ల సర్వజ్ఞానము కలుగదో - అట్లే జతులకైన శబ్దములను, ఆ శబ్దములచే నేర్పడు అలంకారములను, శబ్ద - ప్రాస - యతి - పూర్వ - పర్యం- అంతములందలి ముగింపులు, ఎత్తుగడ - తీర్మానము - మున్నగు లక్షణాలతోగూడిన జతులను బారముచేసి మధ్యకాల, త్రికాలములలో కొలిపించి సాధకము చేయని వారికి విన్యాసము కొలిపింపు శక్తి, స్ఫుటోచ్చారణ కలుగదు. కొలిపింపునకు ధాతువులుగ నుండు శబ్దలక్షణాలు మున్నదియైనదు ఇవి ప్రాచీనములు.

తాళ శబ్దేన తారాస్తు వంత్రతంతతి సర్వకా।
తాలతో దై ధ రి ధు చే త ధి ధూ ధే యు ఝ న జే,
క గి గూ గే రి రూ రా రే లి లూ లే లా మ యా యు
హా హ్వనుస్వారయుక్తం త ధరత శ్రుతి లక్షణం॥

3. జతులనగా మృదంగ వాద్యమున స్వరవిన్యాసమునకు హేతువులైనవి. కొనుగోలున వివరించిన శబ్ద ధాతువులను, దీర్ఘములు, ఆదేశాక్షరములు, ఒగినట్లు ఒత్తులు కూర్చినతో జతి ప్రాణశబ్దాలగును జతులనూ గూర్చునపుడు పూర్వశబ్దము ననుసరించియూ, ఉత్తర కల్పనము ననుసరించియు, సరళ శబ్దము తొందాంటితో కలుపవలెను.

ఉదా - తక్కిట - కిటతక, దిక్కిట - కిటతక, తొంకిట - కిటతక, నంకిట - కిటతక.

ఇట్లే జతులు ప్రవర్తింపకొనవలెను. ఇవి తాళానుగుణ్యములై అనంతము లగును.

## 46

గొల్లకొమ్మల కామవల్లరులు పుష్పింప
అల్ల గంధర్వాంగ నోల్లాస ముదయింప
కిన్నరసతి హృదయ కిన్నెరలు గిలిగింప
మిన్నాగుకన్నె లటు మిట్టి పడగలు విప్ప
కింపురుష కాంతలుం గీర్తనలఁ గీర్తింప
సొంపునఁ గుహ్యకుల వెలదు లింపొదవింప
ఆంగికాభినయమ్ము[1] నచ్చరల్ బచరింప
అంగు మీరంగ సిద్ధాంగనల్ చరియింప
యక్షాంగనా గాన మానంద మొలకింప
రాక్షసస్త్రీ వక్ష పక్షమ్ము లదరింప
నాడెనమ్మా! కృష్ణుండు
పాడెనమ్మా! విష్ణువు.

## 47

ఆకారమై త్రిగుణ సాకారమై కన, ని
రాకారమై నిలిచి శ్రీకారమై వినని

1 నాట్యానికి సంబంధించిన అభినయం నాల్గు విధాలు. 'చతుర్విధశ్చైవ వే న్నాట్యస్యాభినయో ద్విజాః। అనేక భేద బాహుల్యం నాట్యే హ్యస్మిన్ ప్రతిష్ఠి తః॥' అవి - ఆంగికము - వాచికము - ఆహార్యము - సాత్వికము.

'త్రివిధ స్త్వాంగికో జ్ఞేయః శారీరో ముఖజ స్తథా,
చేష్టాకృతశ్చైవ శాఖాంగోపాంగ సంయుతః॥
శిరో హస్త కటీ వక్షః పార్శ్వ పాద సమన్వితః,
అంగ ప్రత్యంగ సంయుక్తః షడంగో నాట్యసంగ్రహః॥'

'ఆంగికం' అన అంగముల సంబంధమైనదగు అభినయం. ఇందు దేహమంతా స్తవే - తల, చేతులు కండ్లు, కంఠము, పార్శ్వము, కాళ్ళు, ముఖ్యాంగాలు. కి మోచేయి ప్రత్యంగము, వ్రేళ్ళు ఉపాంగాలు. కంటికి కనుబొమ ప్రత్యం ము. రెప్పలు గ్రుడ్లు ఉపాంగాలు. ఇట్లే తక్కినవి.

ఝుంకారమై కదలి ఘాంకారమై[1] వెలయు
టంకారమై[2] వెడలి ఢంకారమై[3] తెలియ
హుంకారమై కలధ ఫీంకారమై * యుళుల
ఝుంకారమై కేకి క్రేంకారమై సిరుల
ప్రాకారమై కలికి హ్రీంకారమై చెలంగు
గాకారమై[4] లలిత క్లీంకారమై[5] వెలుంగు
అంకారమై[6] రసా లంకారమై పలికి
శంకారమై[7] నిత్య మోంకారమై కులికి
ఆడెనమ్మా! కృష్ణుడు
పాడెనమ్మా! విష్ణువు.

1. 'ఘాం' అను శబ్దము ఒక విధమగు శంఖధ్వని శంఖాలు సముద్రంలో ఉండును. వానితో సముద్రం పూరించినట్లు ఘానం

2. వింటినారి ధ్వని.

3. ఢమరు శబ్దము - 'ఢం క్లీబే ఢామరే దుర్గే పటే ఢమరుకేఒపిచ' - నానార్థ రత్నమాల. *వీణ కంఠమునుండి వెడలు ధ్వని విశేషము - అనేకపస్వరము.

4. గో రూపము. 'గా ప్రియాం రజసి శయ్యా ధేను నాసా కృపామయ' నానార్థ రత్నమాల

5. దేవీమంత్ర బీజాక్షరము. శక్తి మంత్రములకు - బీజ-శక్తి-కీలకాదులైన శక్తి ప్రణవాక్షరములు. ఓం - ఐం - హ్రీం - శ్రీం - క్లీం - సౌః - ఇది బాలా త్రిపురసుందరీ మంత్రమున-'అస్యశ్రీ బాలా త్రిపురసుందరీ మహామంత్రస్య-ఈశ్వర ఋషిః - అనుష్టుప్ ఛందః - శ్రీ బాలా త్రిపురసుందరీ దేవతా ఐం బీజం - సౌః శక్తిః - క్లీం కీలకం అని

'ఐంకారాసన గర్భితానల శిఖాం సౌః క్లీం కళా బిభ్రతీం
సౌవర్ణాంబర ధారిణీం వరసుధా ధౌతాంతరంగోజ్జ్వలాం,
వందే పుస్తక పాశ సాంకుశ జప స్రగ్భాసురోద్యత్కరామ్
తాం బాలాం త్రిపురాం భజే త్రినయనాం షట్చక్ర సంచారిణీం॥'

6. శృంగారము (అంకరించు - శృంగారించు) మరియు పరబ్రహ్మ స్వరూపం. 'అం స్యాత్ పరమం బ్రహ్మ అః స్యాదేవ మహేశ్వరః' - హారావళి.

7. శుభము గూర్చునది. 'శం సుఖం శంకరః శ్రేయః శర్మ సీమ్ని నిగద్యతే' - హారావళి.

48

చిఱుమోవిపై వెలయు చిట్టి పిల్లనగ్రోవి
చిఱుచేతులన్ మలయు చిట్టివ్రేళుల యూవి[1]
ఆవిలో[2] సరిగమల యల్లికలు మొల్లఁగా
మూపుకొని గమకములు[3] ప్రోవుకొని చల్లఁగా
అల్లనన్ దానములు[4] వెల్లవీ యుల్లముల
ఉల్లాసములఁ దల్లి పల్లవించెడు రుచుల
క్రేళ్ళుటకి గోకులము క్రీడించి వీక్షింప
త్రుళ్ళి ఝల్లున గుండె తెల్లడిలి కుంచింప
బొక్కులాడటు[5] నక్కి బిక్కుబిక్కనఁ గదల
ఇక్కడిచి మృగశీర్ష[6] మిరుగేల నిడి వెడల
ఆడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

49

శుద్ధమాధ్యమ జన్య శుద్ధస్వరమ్ము[7] లో[8]

1. ఊఁగు - చలింపు
2. ఊర్పు - శ్వాసము.
3. స్వర విన్యాసము.
4. 44 వ పదము అథోపీఠిక చూడుము.
5. సర్పము.
6. అసంయుత హస్తము. సర్పశీర్ష హస్తంలోని ఉంగరపువేలు, నడిమివ్రేలు, చూపుడువ్రేలు - ముడిచి చిటికెనవ్రేలు బొటనవ్రేలు చాచిపట్టవలెను - 'అధో ముఖానాం సర్వాసాం అంగుళీనాం సమాగమః కనిష్ఠ అంగుష్ఠకౌ పూర్వౌ స భవే న్మృగశీర్షకః' ఇది రెండుచేతుల నెదురుగా మోమునకు ప్రక్కగా (పిల్లనగ్రోవి పట్టినట్లు) కృష్ణావతార సూచకము.
7. శుద్ధ మధ్యమ జన్యమై శుద్ధస్వరములు గల రాగము హనుమత్తోడి. ఇది ఎనిమిదవ మేళకర్త. ఇందు శుద్ధ ఋషభము - సాధారణ గాంధారము, శుద్ధమధ్య

## 57

శుద్ధ సీమంతినీ[1] ముగ్ధ హృదయమ్ములో
సంధాన చాతురిని వ్యుత్పత్తి నాలోకించి
గాంధార ధారలోఁ గైశికిని దేలఁగించి
సారిగమ-పదనిసా-సానిదప-మగరిసా
సారిగమ-పాదసా-సాదపా-మగరిసా
రాగాంగ ప్రక్రియల నంగుళీ న్యాసమ్ము
నాగేంద్ర విభ్రమోద్వేగ నాదోద్ధృతము
సంశయాత్మక మహా సంక్షోభ మొనరింప
వంశ్యాశ్రిత శ్రుతిక[2] భావాభిరుచి చెంప
నాడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

## 50

ఆ నటనమును జూచి, ఆ హరుఁడు హర్షింప
ఆ నృత్యమును గాంచి, ఆ గిరిజ లజ్జింప

ము - పంచమము - శుద్ధధైవతము - కైశికీ నిషాదము స్వరస్థానములు. రాగాం
ము, సప్తస్వర సంపూర్ణ గమక వరిక, రక్తిరాగము. దీనికి శుద్ధ కర్ణాటకమనియు
నామాంతరము. అపరాహ్ణమున పాడదగినది.

1. ఇది హనుమత్తోడి జన్యమగు రాగము. ఇందు కైశికీ నిషాదము లేదు. రి గ మ ప ద స - స ద ప మ గ రి స, ఆరోహణ అవరోహణ స్వరములు.

2. వేణువునందు శ్రుతి సంధ్యాభేదముచే నేర్పడునది. ఇది మూడు విధాలు ద్వికము - త్రికము - చతుష్కము. ఇవే క్రమంగా అర్ధాంగుళి - కంపమానాంగుళి వ్యక్తము క్తాంగుళి - అవి. వ్యక్తము క్తాంగుళి స్వరము చతుశ్శ్రుతికము-కంపమానాంగుళి త్రిశ్శ్రుతికము. అర్ధాంగుళి ముక్తస్వరము ద్విశ్శ్రుతికము. ఈ స్వరాలు మధ్యమ గ్రామంలో నెక్కువ. వ్యక్తము క్తాంగుళిచే షడ్జ-మధ్యమ-పంచమస్వరాలు పుట్టును. కంపమానాంగుళిచే ధైవత - ఋషభ - స్వరాలు వచ్చును. సర్వసాధారణమైన కాకలి అంతర స్వరాలు కూడ కంపమానాంగుళి వలన నేర్పడును. నిషాద గాంధారలు-షడ్జ మధ్యమలు శ్రుతిక లక్షణములనుబట్టి మారుచుండును. ఈ స్వరాలు సన్నగ్రోవి పరిమాణాదులనుబట్టి నిర్ణయమగును.

ఆ హాయ ద్రిలకించి, ఆ యజుండు ప్రార్థింప
ఆ హాస రుచి దెలిసి, ఆ వాణి వికసింప
ఆ భావమర్మ దలంచి, ఆ వజ్రి నుతియింప
ఆ భాగ్యము న్నెంచి, ఆ శచియు భజియింప
ఆ వికాసము గాంచి, ఆ మునులు పూజింప
ఆ విలాసము నెంచి, అప్సరల్ నటియింప
ఆ గోపికా గోపు లానందమును జెంప
ఆ గోకులమ్ము ననురాగమునఁ లాలింప
నాడెనమ్మా! కృష్ణుండు
పాడెనమ్మా! విష్ణువు.

59

ఆ చలిత చంద్రక[1] మ్మా చంద్ర శకలమ్ము
ఆ చారుశిఖి పాటలాంచిత కపర్దమ్ము
అ న్నొసటి తిలకమ్ము చెన్నొందు ముక్కున్ను
అ న్నీలమణిహార మహిహారముల నెన్ను
ఆ పసిమి పచ్చడ మ్మా దేవ్యనికపుఁ దోలు
ఆ పసిడి మొలత్రాడు పిన్నాప మొలనూలు
అ మ్మురళి నిస్వన మ్మా ఢమర శబ్దమ్ము
అమ్మేఘు రుచిరమ్ము సమ్మోహనా ఘనవేళమ్ము
ఆ హరియె హరుఁడగుచు నాహరుడె హరియాచు
ఆ హరీంద్రుని గర్వ మాహరించెద ననుచు.
నాడెనమ్మా! కృష్ణుండు
పాడెనమ్మా! విష్ణువు.

1. నెమలిపురి.

## 52

సప్తరూపమ్ములో స్వరసంచయాంగమ్ము
గుప్తయుగు తాళానుగుణ లయబ్రహ్మమ్ము
సాపమరి – గరిసనీ – పనిసాస – నిసరిసని
సాపమస – నిసరినిస – పమరిగా – గ రిస నీ
ప ని స రి గ – రి రి గ రి రి – సనిపనిస – రీ ని సా
సనీపధ – నిపమరిగ – సారి నీ – ప ని ని సా[1]
సంధాన వర్ణనాశ్రయాలంకృతమ్మై
బంధుర స్వరములన్ బంచమము వర్జ్యమై
శ్రీరాగ రంజిత శ్రీవిలాసముతోడ
శ్రీరంజని[2] గోప సీమంతినులు బాడ
ఆడెనమ్మా! కృష్ణుడు
పాడెనమ్మా విష్ణువు.

## 53

విరియు మొగ్గలవోలె వెలయించు సొబగులను
సురియు తీవెలవోలె సాగయించు విసుగులను

1 ఇది శ్రీరాగ స్వరమేళనము సరిమ పనిస - సనిపదని పమ రిగరిస - ఆరోహణావరోహణ స్వరములు. 22 వ మేళకర్త ఖరహరప్రియ రాగ జన్యము. ఆరోహణమున గాంధార దైవతములు వర్జ్యములు. చతుశ్రుతి ఋషభము. శుద్ధ మధ్యమము - పంచమము. కైశికీనిషాదము - ఆరోహణమున స్వరస్థానాలు. కైశికీ నిషాదము - పంచమము - చతుశ్రుతిధైవతము - కైశికినిషాదము - పంచమము - శుద్ధ మధ్యమము - సాధారణగాంధారము - చతుశ్రుతిఋషభము - వరుసగా అవరోహణ స్వరస్థానాలు. షాడవ - వక్రసంపూర్ణ జనరాగం. సమస్త మంగళ ప్రదమైనరాగము. ఎల్లపుడు పాడదగినది 2. శ్రీరంజనీరాగము ఇది ఖరహరప్రియ జన్యము - 22 వ మేళకర్త - చతుశ్రుతి ఋషభము - సాధారణగాంధారము - శుద్ధమధ్యమము - చతుశ్రుతిధైవతము - కైశికీనిషాదము - ఆరోహణావరోహణ స్వరస్థానములు - సరిగమ

నాగుఁబాముల పగిది నాఁగి పడగలు విప్పి
లేఁగి విసురునఁ జుట్టి వ్రోఁగుగా మెయిగప్పి
చిటికొమ్మపై గువ్వ చేరి కూర్చుండినటు
పొటుకు పొటుకున ముక్కు పుటకరించినయట్లు
విదళించి గజముపై పెడలు సింహము మాడ్కి
దొమిరిగి వడిమీరఁగా నుప్పరించుచు³ రెక్క
హరిణశాబకరీతి నందలదుఁ గ్రేళ్ళురికి
జిఱికొట్టి కొండఁద్రిప్పి చిలిపికన్నులఁ జిలికి
ఆడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

54

ఉస్పందితమ్మున⁴ నూన్నఁగించి పాదమ్ము
ప్రస్పందితధ్వనుల్ ప్రకటింప నూపురము

రవిస - సనిదమగరిస - ఇందు పంచమములేదు. షాడవ వక్ర రాగము. చతుశ్రుతి ఋషభము - చతుశ్రుతి ధైవతములు రాగచ్ఛాయా స్వరములు. ఎల్లపుడు పాడఁగల రాగము శ్రీరాగచ్ఛాయలో శ్రీరంజనీరాగం పాడిరని భావం. 3. ఇది మల్లె మొగ్గ క్రియ. ఉప్పరించు - ఎగుర్కు - దుముకు.

4. దీన్ని ఉత్స్పందిత అంటారు. బాసీరాని. రేచకమునందువలె (అనఁగా అంగములలో నేయొకదానినేని ఉన్నచోటునుండి గుండ్రముగా త్రిప్పుటగాని, వంచుటగాని, పైకెత్తుటగాని, స్వేచ్ఛగా చలింపజేయుట) రెండు పాదాలు క్రమంగా ప్రక్కకు చూపవలెను.

5. ఇది వైష్ణవ స్థానకము. ఒక చేయి రేచితంగా మరొకటి అలపల్లవంగా నుండును. తల లోలితముగ (అన్ని వైపులకు తల నాడించుట) విశ్రాంతి చూపవలెను. 'వైష్ణవస్థానకం హస్తౌ రేచితోఽన్యోఽలపల్లవః, వక్షఃస్థౌ లోలితం, విశ్రాంతిః, పార్శ్వయోః క్రమాత్। యత్ర కుర్వీత తత్ శస్త్రైః లోలితం కేపాదితః' - నృ.ర.

లోలితమ్ముగ నిల్పు లీల రేచిత కటిని[6]
చాలితమున హస్త చతురశ్రమున్[7] పుటిని
ప్రసృతమ్ము[8] బచరించి పరసఖ మొప్పగిమిఁ
విస్తృతమ్ము[9] చూపించి విభవమ్ము బొల్పార
దివ్య తేజమ్ము నల్దిక్కులన్ ప్రసరింప
భవ్యసంప్రాప్తమ్ము భద్రమై యలరింప
మిటకరించుచు సర్వ మటమునన్ మ్రోగుంగ
అటుసాఁగి యిటులాఁగి పటము గ్రక్కదలంగ
నాడెనమ్మా[1] కృష్ణుఁడు
పాడెనమ్మా[1] విష్ణువు.

55

నల్ల మబ్బులు నింగి నల్లుకొన్న విధాన
చల్ల గాలులు రేఁగి సాఁగి వీచు విధాన
హరివిల్లు రంగులన్ హావళించెడు విధాన
మరువిల్లు పూపులన్ మెరులుగొల్పు విధాన
జాబిల్లి వెన్నెలల్ సల్లుచల్లు విధాన
జాబిలీరా[10] ల్గరిగి జారుకొన్న విధాన
తెలిదమ్మి యరవిచ్చి యలరించెడు విధాన
తొలిసంజలోఁజుక్క తొంగిచూచు విధాన

6. నడుము నన్నపై వలకు గుండ్రముగా త్రిప్పుట. 'సర్వతోభ్రమణాద్వాపి విజ్ఞేయా రేచితా కటీ' –

7. ఇది చతురశ్ర అంగము. 'కటీ నాభి చరౌ హస్తౌ వక్షశ్చైవ సమున్నతం వైష్ణవస్థాన మిత్యంగం చతురశ్ర ముదాహృతం' – వైష్ణవస్థానమున నిలిచియున్న నృత్య హస్తములు క్రమంగాగాని, ఒకేసారిగాని, కటి, నాభి, చరములుగా వక్షము సమున్నతంగా నుంచవలెను.

8. కొంచెము వంచిన హస్తము (చేయి–చేర)

9. విస్తారము – విరివి (విచ్చియాపిన చేయి)

10. జాబిలిజాయి – జాబిలీజాయి – జాబిల్లిజాయి = చంద్రకాంతము.

కొండకొమ్మున బ్రొద్దు కొలువుదీరు విధాన
గండరించిన చిల్వ గుండెలూదు విధాన
నాడెనమ్మా! కృష్ణుడు
పాడెనమ్మా! విష్ణువు.

56

పార్శ్వాభిముఖముగా[1] బరికించి శిరమూంచి
పార్శ్వజానువు[2] గాగ పాదచార మొనర్చి
చంద్రార్ధహస్తమ్ము[3] సంచలిత రేచకము[4]
సాంద్రాలకా రుచిర సాలంకృత ముఖమ్ము

1. ప్రక్కకు యెదురుగా చూచి - 'పార్శ్వాభిముఖ మన్వర్థం పార్శ్వస్థాలోకనే.'

2. ఇది కరణము. ఇందు ఒక పాదము సమంగానుండి రెండవ పాదము తొడ ప్రక్కగా నుండవలెను. ముష్టిహస్తము రొమ్ముమీద నుండవలెను. (కటియందు అర్ధచంద్రహస్త ముండవలెనని అభినవగుప్తుడు.) ఇది యుద్ధ నియుద్ధములలో ప్రయుక్తము. 'యస్మిన్ సమస్థిత స్యాంఘ్రి రూరు పృష్ఠే వ్యవస్థితః, అన్యోంఘ్రి ర్వక్షసి న్యస్తో ముష్టిః స్యాదపరః కరః॥ అర్ధచంద్ర కటీ సంస్థ పార్శ్వజాను తదీరితమ్, యుద్ధే నియుద్ధే వినియోగోఽస్య కీర్తితః' - ఒక కాలికొనను ఇంకొక కాలితొడలో ప్రక్కలో నిలుపుట - అని పాఠాంతరము భరతుండును చెప్పెను. చూ:— నృత్తరత్నావళి.

3. దీన్ని అర్ధచంద్ర హస్తమంటారు. పతాక హస్తమందు అంగుష్ఠము చాచబడవలెను. 'అర్ధచంద్రకరస్సోఽయం పతాకేఽఙ్గుష్ఠ సారణాత్' ఇది తన్ను తాను చెప్పుకొనుటలో ప్రయోగి - 'భుక్పాత్రే చోర్ధ్వపే కట్యాం చిన్తాయా మాత్మవాచకే' అభి. ద.

4. రేచకములు నాల్గు. పాద - కటి - కర - కంఠములు - చారీ కరణాదుల యందు ఇతరములందు, అంగములలో ఏ ఒకదానిని స్వస్థానమునుండి కదల్చుట, లేక గుండ్రముగా త్రిప్పుట, పైకెత్తుట, స్వేచ్ఛగా చలింపజేయుట రేచకము (రేచితము) పాదాల కిందు మొత్తముగా గదల్పవలెను. వ్రేళ్ళమీద మెడమునుండి పిర్రి కదల్పిన రేచకము కాదు. పాదమంతటిని యెత్తి కదల్పవలెను. తక్కిన అట్లే —

## 63

ప్రకటాంతరః కళాభావముల్ వెలయంగ
చకితదృష్టి[5] పథమ్ము సర్వమ్ము నెమకంగ
మణిహార మాకంపమానమై దిగజార
క్వణిత కంకణ రత్నకాంతిచ్ఛటల్ మీర
పీతాంబరం బల్లఁ బిరిగొనుచు మూఁగాడ
వాతాళికిఁ[6] జీవవల్లరుల్ చెగియాడ

నాడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

## 57

కైశికీ వర్జ్యమ్ము నాశుద్ధదైవతము
వశమైన రీతిలో భావశబలత బలను
అనుపూర్విగ వెలయు నా నిషాదాంత్యమ్ము
వేణు ప్రకల్పనావిష్కృత సర్వమయము
ఎన్నగ జతుశ్రుతిని ఋషభమ్ము పున్నాగ[7]
సన్నుతము - గారిగా - సగరిగా - గమమగా
గరిసనీ - గరిగాగ - గమపాప - ధనిధాప
గరిగాగ - మామగా[8] - గమకమ్ములో నిలుప

5. భయముతో గూడిన చూపు - చలింపబడిన చూపు.

6. పాము.

7. ఇది పున్నాగవరాళి అను రాగము. 8వ మేళకర్త - హనుమత్తోడి జన్యము. నిషాదాంత్య రాగము. మంద్రస్థాయియందు దీర్ఘ గాంధార మధ్యమములును, కైశికి నిషాద సంకలిత శుద్ధదైవతములు - రాగచ్ఛాయాస్వరములు. ఎల్లపుడు పాడదగినది. 8. ఇవి పున్నాగవరాళి రాగమున రాగరంజకములైన ప్రయోగములో కొన్ని స్వరాలు.

చిఱుపెదవిలో నవ్వులొలసి జారును కొన్ని
ఎఱుపు బుగ్గల వెల్గు ఉరల బారును కొన్ని
తెలిదమ్మి హారమ్ము లలరి నాడును కొన్ని
మొలనూలి ముత్తెములు మురిసి వ్రేలును కొన్ని
జిలుఁగు కన్నులలోనఁ జిన్కు కిల్ మెఱయఁగా
ఘలుఘల్లుమన గాళ్ళ గజ్జియ మ్రోయఁగా
ఆడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు

౬౦

ఆకులో నాకులై యడఁగి యుండిన యట్లు
రేకులో రేకులై రేఁగి నిల్చిన యట్లు
పూవులోఁ బూవులై పూచి విచ్చిన యట్లు
తావిలోఁ దావులై దరిసి మూఁగిన యట్లు
కొమ్మలోఁ గొమ్మలై కొనలి పెరిగిన యట్లు
రెమ్మలో రెమ్మలై రెక్క సల్పిన యట్లు
వెలుఁగులో వెలుఁగులై విరియఁ బారిన యట్లు
పలుకులోఁ బలుకులై పరిఢవిల్లిన యట్లు
రూపులో రూపులై రూపునూపిన యట్లు
పాపలోఁ బాపలై పాప మూఁచ్చిన యట్లు
ఆడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు

౬౧

ఆ మూపు లేవైపు; ఆ వైపు హస్తమై[1]
ఆ చూరి[2] మేవైపు; ఆ వైపు పాదమై

1. ఎచ్చట హస్తము చూపబడునో అచ్చట దృష్టి - దృష్టియున్నచోట మనస్సు - మనస్సున్నచోటభావం - భావమున్నచోట రసం ప్రదర్శింపబడును. - "యతో హస్త స్తతో దృష్టి ర్యతో దృష్టి స్తతో మనః, యతో మనః స్తతో భావో యతో భావ స్తతో రసః' - 2. తొడ-వడుము పాదము - పిక్క (జంఘ) వావి

ఆ నృత్త మ్మే వైపో; ఆ వైపు నృత్యమై
ఆ వేణు వే వైపో; ఆ వైపు నాదమై
ఆ నృత్త మ్మే వైపో; ఆ వైపు నటనమై
ఆ కరణ మే వైపో; ఆ వైపు భావమై
ఆ చలన మే వైపో; ఆ వైపు లలితమై
ఆ చిబుక మే వైపో; ఆ వైపు హాసమై
ఆ పింఛ మే వైపో; ఆ వైపు గ్రీవమై
ఆ పలుకు లే వైపో; ఆ వైపు గానమై
ఆడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు

**62**

సమముగా నంగముల సమకూర్చి ధృతినించి
సమశీర్షమున్ నిక్కి సమపాద మొనరించి

కర్మలయొక్క (కదలికలయొక్క) కూడికతో గూడినచేష్ట. దీనికే వ్యాయామమని పేరు. ఏకపాద ప్రచారం చారి.

3. మృదంగ జతుల విన్యాసము - ఆవృతము. తాళప్రారంభమాత్ర కాలము నుండి అంత్యమాత్ర కాలమునకుగల కాలమును ఆవృతమందురు. [అధితాళం ఎనిమిది అక్షరములు (మాత్రలు) ఒకసారి పూర్తియగుట ఆవృతము.]

4. చేష్ట.

5. రెండుపాదముల ప్రచారం 'కరణం' - మూడు పాదముల ప్రచారం 'ఖండం' - మూడు లేక నాల్గు ఖండముల కూడిక 'మండలం'.

6. గ్రీవము (మెడ) యొక్క కర్మలన్నీ (చేష్టలన్నీ) శిరః కర్మానుగాములు - 'గ్రీవా కర్మాణి సర్వాణి శిరః కర్మానుగాని హి, శిరసః కరణా కర్మగ్రీవాయాః సంప్రవర్తతే' కావున నిట శిరముపై పింఛము ఏవైపునకు వ్రాలునో కంఠమా వైపునకు వ్రాలును -

7. క్రిందికి వంచక మీది కెత్తక నిశ్చలముగానున్న శిరస్సు - 'నిశ్చలం సమమాఖ్యాత మున్నతాస్య నతిన్థితమ్' - నృత్తారంభము - గర్వము - కోపాదులందు



గజదంత మొనరించి కర్తరీముఖ మొప్ప
విజయమ్ము చేకొనుచు వేదాలు గ్రహియింప

వినియోగం. 'నృత్తారంభే జపాదే చ గర్వే ప్రణయకోపయోః స్తంభనే నిష్క్రియా త్యేవ సమశీర్ష ముదాహృతమ్' ఇ. సంయుతహస్తము. సర్పశీర్ష హస్తములు రెంటిని పరస్పరము రెట్టలపై (బాహాద్వయమధ్యమున) నుంచవలెను. స్తంభము గ్రహించుట - భారమువహించుట - రాతిని పెల్లగించుటయందు వినియోగం 'బాహు మధ్య గతౌ సర్పశీర్షౌ స్వస్తికతామితౌ, యది స్యాద్గజదంతోఽయం పరమార్థాంతరి దేవతా' - 'స్తంభగ్రహే శిలోత్పాటే భారగ్రాహే వియుజ్యతే' ఇ. అసంయుత హస్తము. అర్ధపతాకమందలి చిటికెనవ్రేలు చూపుడు వ్రేలు పైటికి చాచిన కర్తరీ ముఖము. 'అస్యైవ చాఽపి హస్తస్య తర్జనీచ కనిష్ఠికా, బహిః ప్రసారితే త్యేవా


కరపృష్ఠమున[1] పతాకద్వయి[2] న్మ్రగు రీతి
సరిగాగ చిటిక్రేలు చలియింప మత్స్యగతి
పిరిపిగా నడిమిరార లిచ్చి క్రిందున త్రిప్పి
కరములకు నొకమాన శకట హస్తమున్[3] నిల్పి
మత్స్యరాహి ఫణాగ్ర మకుట ప్రభాసనమై
ఉత్సాహమున వెలయ మత్స్యావతారమై[4]

ఆడెనమ్మా! కృష్ణుడు
పాడెనమ్మా! విష్ణువు

## 63

మందరాచల చలిత మాంహోర్మికా కలిత
బంధ భుజగావృత నిబంధ విభ్రమోద్ధృత

త్స కరః కర్తరీముఖః' బొంగలింపుట - చాపు - భేదించుట మున్నగువానిలో విని యోగం - 'అంగుళే నయనాన్తే చ పతనే భేదభావనే' - 1. చేతుల వెనుకభాగమునందు (మణికట్టువందు) 2 పతాకహస్తములు రెండు చేర్చుట - అన్ని వ్రేళ్ళను చేర్చి చాచి బొటనవ్రేలు పంచిపట్టుట - ఇది సముద్రమును సూచించును. 'తత్ర త్రేతి వచనే సింధౌతు సుస్థితి క్రమే' - రెండు ఒకదానిపై నొకటిచేర్చి చిటిక్రేళ్ళు చలింపజేసిన మత్స్యమును సూచించును. 3. రెండు భ్రమరహస్తాలు (నడిమివ్రేలు బొటనవ్రేలు తాకునట్లు పట్టి చూపుడు వ్రేలువంచి మిగత వ్రేళ్ళు చాచినవి) 'మధ్యమాంగుష్ఠ సంస్పర్శే తర్జనీ వక్రితా యది, శేషా ప్రసారితా యత్ర భ్రమరాదిద హస్తకః' - బొటనవ్రేలిని నడిమివ్రేలిని చాచిన శకటహస్తము - ఇది రాక్షసులు మున్నగువానిని సూచించును. 'భ్రమరో మధ్యమాంగుష్ఠ ప్రసారా చ్ఛకటో భవేత్, రాక్షసాదినయే చాఽయం నియుక్తోఽస్వరతాడిభిః' - 4. మత్స్యహస్తముచూపి రెండు త్రిపతాకములు రుజ శిరములకు సమంగా పట్టిన మత్స్యావతారం - 'మత్స్య హస్తం దర్శయిత్వా తత స్కంధసమౌ కరౌ, త్రిపతాకా యది ధృతౌ యుజ్యతే మత్స్య జన్మని.' అభి. ద.



ఉన్మత్తకా కరణ[1] యోగ సంజనితమ్ము
ఉన్నధన క్షీరాబ్ధి నుత్స్యందిచారమ్ము[2]
వక్రహస్తమ్ములో[3] సారించు సంగుళుల్

అంచితపాదము (వంచినపాదము మడమలందు నేలపై నుంచి పాదతలము త్తి అన్ని వ్రేళ్ళుచాచి నడుచునది.) రేచిత హస్తము (ప్రదర్శించి అవిద్ధ స్తికముగానున్న పాదాలు విడదీసి) కుంచితపాదము (మడమ పైకెత్తి ధ్యభాగము ముడుచునది) ముందుకు చాచి అంచిత పాదముగా రెండవ ఒక్క మడమమీద మంచినది - ఈ కరణము సౌభాగ్యగర్వమున ప్రయో
2. ఇది భౌమిచారి. చూ.- 54వ పదము అధోపీఠిక. 3. సంయుత
- అర్ధచంద్రహస్తమును అడ్డంగా రెండుఅరచేతులను చేర్చి పట్టవలెను.

ప్రక్రమత్రిపతాక[1] భావాంతర ద్యుతుల్
అమృతోదయ ప్రకట సార్ధ చంద్రకరమ్ము[2]
ఆ మృష్ట హాలాహలాఽస్వదిత హావమ్ము
అరాళ కరాంచిత[3] మాత్మానంద కలితమ్మై
క్రూరాహి ఫణముపై కూర్మావతారమై[4]
ఆడెనమ్మా! కృష్ణుండు
పాడెనమ్మా! విష్ణువు.

64

కుంచిత క్రమపాద[5] కుంచితోద్వృత్తమ్ము[6]
సంచలిత సౌష్ఠవా[7] శ్రయ దివ్యహారమ్ము

వక్రము విరిగినట్లు సూచించుట 'యత్రార్ధ చంద్రో తిర్యక్ప్రసార్య తలసంస్థితో వక్రహస్త స్సవిజ్ఞేయ శ్చంద్రార్థే వినియుజ్యతే'. - 1. పతాకహస్తమందలి ఉంగరపు వ్రేలు వంచిపట్టవలెను. ఇది అగ్నిజ్వాల సూచితము - సముద్రమున హాలాహలోద్భవ సూచితము. 'వహ్నిజ్వాలా విజృంభణే' - అని వినియోగము. 2. పతాకహస్తమున బొటనవ్రేలు చాచిపట్టవలెను. ఇది పుట్టుకను తెలుపును.' ధుక్పాత్రే చోద్భవే కల్యాణం, చిన్తాయా మాత్మవాచకే' ఇందు అమృతోదయసూచనము. 3. పతాకమున చూపుడు వ్రేలు వంచవలెను. 'పతాకే తర్జనీ వక్ర వామ్నా సోఽయ మరాళకః' ఇది విషము. అమృతము మున్నగునవి త్రాగుటయందు చూపబడును. 'విషామృతాది పానేషు ప్రచండపవనేపి చ'. 4. కూర్మహస్తాన్ని చూపి (చక్రహస్తము మొనవ్రేళ్ల వంచి, చిటికెనవ్రేలు బొటనవ్రేలు చాచి పట్టినది) మూపులకు సమంగా త్రిపతాక హస్తాల పట్టవలెను. ఇది కూర్మావతారము సూచించును. 'కూర్మహస్తం దర్శయిత్వా తల స్కంధసమాశ్రితౌ, త్రిపతాకౌ యది ధృతౌ యుజ్యతే కూర్మకన్నవి, ధృతా కూర్మావతారస్య హస్త ఇత్యుచ్యతే బుధైః' - అభి. ద.

5. విశేషపాదకర్మ సూచిపాదం కుడికాలి బొటనవ్రేలిపై నిల్చి మడమ పైకెత్తి ఎడమపాదం స్వభావసిద్ధంగా వుంచుట - ఇది నృత్తమున నూపుర కరణము నందు ప్రయోగము. మరియు మడమ పైకెత్తి వ్రేళ్ళు వంచి పాదమధ్యమును వంగునట్లు ముడుచుట - ఉదాత్తమైన వడకయందు, పర్తితోద్వర్తితములందు (క్రిందు మీదుల చేయుట) అతిక్రాంతచారి యందు ప్రయోగము. 6. వంచి పైకెత్తుట. 7. కటీ - కర్ణము లోకే రేఖలోను, మోచేతులు, మూపులు - ఒకే రేఖలో నుండగా



పీడిత త్వ్రాతిలా విష్ణుక్రాంతారంభమ్ము
మూఢ బాహుస గర్వ మూడించు యత్నమ్ము
మృగశీర్ష హస్తమ్ము మొుగడించి మొయి విప్ప

ఉరము సమున్నతమై యుండుట. నాట్య నృత్తములు రెండూ సౌష్ఠవమునందే ప్రతిష్ఠింపబడును. నాట్య నృత్త శోధ అంగసౌష్ఠవము మీదనే ఆధారపడి యున్నది. స్థానము (నిలిచెడి పద్ధతి) చారులు (పాదముల కదలికలు) నృత్తహస్తములు - ఇవి మాతృకలు. వీని కలయికచేత కరణము ఏర్పడును. 'కటీకర్ణ సమా యత్ర కూర్పరాంస శిర స్తథా, సమున్నత మురశ్చైవ సౌష్ఠవం నామ తత్ప్రవేత్' -

8. మృగశీర్ష హస్తమునందలి చిటికెనవ్రేలు చాచవలెను. 'అస్మిన్ కనిష్ఠకాంగుష్ఠే ప్రసృతే మృగశీర్షకః' ఇది తెలుపునన్నే సూచనము. (ఇందు శ్వేతవరాహమని

72

తగురీతి కటిపార్శ్వతలముపై[1] కరమొప్ప
భ్రూక్షేప మొసరంగా మూర్ధ భాగోన్నతము
విక్షేపమున శిరము వెలయ నుద్వాహితము[2]
శృంగాగ్రచరదృష్టి పొంగార వృత్తమై
భంగిమలు ప్రకటించి వరహావ తారమై[3]

ఆడెనమ్మా! కృష్ణుండు
పాడెనమ్మా! విష్ణువు.

65

పార్శ్వజాను క్రమము[4] పదగతి ప్రకటనము
పార్శ్వాభిముఖ విధి ప్రచలితోర్ధ్వ శిరమ్ము[5]
రోష కంపిత గండ[6] రోచిచ్ఛటాంతమ్ము

భావము) 'ఋషిణాశా శుత్రవర్తే మృగశీర్షకరః స్మృతః' - మఱియా నిది యొక దానిపై నొకటిచేర్చి చిటికెన బొటనవ్రేళ్ళు కూర్చబట్టిన వరాహమును సూచించును. 'మృగశీర్షే తర్జన్యకర ప్రేషిస్సృష్టౌతో యది. కనిష్ఠాం గుష్ఠయో ర్యోగా ద్వరాహాకర ఈరితః ఏతస్య వినియోగస్తు వరాహార్థేతు యుజ్యతే' - 1. పిరుదులపై. 2. కొంచెము పైకెత్తబడిన తల. 'సకృదూర్ధ్వం శిరో నీత ముద్వాహిత శిరో మతం' దీనికైనా నేను తగుదును అను గర్వమున ప్రయోగము 'శక్తో౽హ మస్మికార్యేష్వి త్యభిమానే ప్రయుజ్యతే' - 3. వారాహ హస్తము చూపి పిరుదులందు హస్తముఖుంచిన వరాహావ తారము. 'దర్శయిత్వా వరాహంతు కటి పార్శ్వ సహాకరౌ, ధృత్వా వరాహ దేవస్య హస్త ఇత్యభిధీయతే - అభి.ద.

4. ఒక పాదం సమంగా వుంచి రెండవపాదం తొడ ప్రక్కకు చేర్చవలెను. ముష్టిహస్తము తొమ్ము మీద పట్టవలెను. కటిపై అర్ధచంద్రకరముండవలెనని కొందరు. యుద్ధ, నియుద్ధ, విస్మయముల నిది యుపయోగము. 5. ప్రక్కకు ఎదురుగ - నియమానుసారం చలింపజేయుచు పైకెత్తిన తల - ఒక ప్రక్కకు త్రిప్పబడిన శిరస్సు ప్రక్కకు చూచుట యందుపయోగము. 'పార్శ్వాభిముఖ మన్వర్థం పార్శ్వవస్థాప్యావలోకనే' - 6. కంపిత గండము - గండక్రియలారింటిలో నొకటి -



ఈషదుజ్వల తారకేక్షణా చలనమ్ము[7]
ఉచ్చలిత ముఖకేసరాచ్ఛాది తోగ్రమ్ము
హృచ్ఛేద గర్జాస్య హేతి ప్రహాసమ్ము

ఈషత్ - ఫుల్ల - మూర్ఛ - కంపిత - కుంచిత - సమములు. చెక్కిళ్ళు పదరునట్లు చేయుట రోషహర్షములందు ప్రయుక్తము. 7. చలనము - ఇది తారాకర్మకు సంబంధించినది. తారకలు (కనుగ్రుడ్లు, ముక్కోణంగా (త్ర్యస్రముగా) త్రిప్పుట - వీర రౌద్రరసముల నుపయోగము. కోపముతోనున్న సింహము చూపు.

సింహాముఖ లక్షణాశ్రిత వామహస్తమ్ము[1]
సంహితత్రిపతాక సంజ్ఞార్పిత కరమ్ము[2]
అహ్లాదమున దివిజులంజలిడ భక్తిమై
ప్రహ్లాదుఁ బ్రోచిన నృసింహావతారమై[3]

ఆడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

66

భవితవ్య నృత్యాంగ వైష్ణవ స్థానమ్ము[4]
భువన రంగాంతరిత భుజంగత్రాసితము[5]

1. పదిమిశ్రవేలు, ఉంగరపువ్రేలు, ఈ రెంటికొనలు బొటనవ్రేలితో చేర్చి తక్కిన వ్రేళ్ళను చాచిపట్టిన సింహాముఖహస్తం. ఇది ఎడమచేత పట్టవలెను. 'మధ్యమానామికాగ్రాభ్యా మంగుష్ఠో మిశ్రితో యది, శేషా ప్రసారితా యత్ర స సింహముఖ ఉచ్యతే' 2. కుడిచేత త్రిపతాకహస్తము పట్టవలెను. వీనిచే నృసింహావతారము సూచింపబడును. 3. ఎడమచేత సింహాముఖహస్తము. కుడిచేత త్రిపతాకహస్తం సూచించిన నృసింహావతారము. 'వామే సింహాముఖం ధృత్వా దక్షిణే త్రిపతాకకః, నరసింహావతారస్య హస్త ఇత్యభిధీయతే' - అభి.ద.

4. గతి ప్రచారములకు ముందువెనుకల నిలబడెడు విధములే స్థానములు. వైష్ణవ-సమపాద-వైశాఖ-మండల-ఆలీఢ-ప్రత్యాలీఢ-అనేవి. వైష్ణవమున రెండు పాదాలవడుమ దూరం రెండున్నర తాళములు (జానలు) వుండవలెను. ఒక పాదం పైకెత్తి రెండోపాదం ప్రక్కగా త్ర్యశ్రము (ఏటవాలుగా) నుంచి, కాలి పిక్కలు అంచితముగా (మడమలు నేలపైనుంచి పాదతలము పైకెత్తి వ్రేళ్ళు దాచి వరదుట) అంగము సౌష్ఠవముగా వుంచవలెను. విష్ణువు అధిదైవతము, సహజాలాపములు - ఉదాత్తములైన అంగప్రదర్శనతో నుండును. శృంగార - వీర - అద్భుత బీభత్స రసప్రాధాన్యం. 5. కుంచితపాదము పైకెత్తి రెండవపాదము ఊరువును మూలము వరకు పైకెత్తి త్రిప్పవలెను. (త్ర్యశ్రము) మోకాలివి వరుమును అట్లే త్రిప్పవలెను. ఎడమచేత కటకాముఖహస్తము (చూపుడువ్రేలు వదిమివ్రేలు బొటనవ్రేలితో



సవ్యకరె ధృతముష్టిః పాపేక్షపాలితము"
దివ్యతేజః స్ఫూర్తి త్రైవిక్రమూర్తితము

చేర్చుట) గొదుసు పట్టినట్లు భావం సూచించి మరొకచేత దోలా హస్తం గాని, పతాకము గాని పట్టుట. ఈ నృత్తమనాదియట। ఆది కరణమును, ఆకాశచారియు — (పాదోపాంత భుజగ భయ భావితగతి సూచించును) 6. ఎడమ కుడి చేతులతో ముష్టి హస్తం పట్టుట – 'మధ్యోపరి కృతాంగుష్ఠో ముష్టి ర్మష్యాకృతికరః' నాల్గు వ్రేళ్ళు అరచేతిలోకి వంచి బొటనవ్రేలు పైప చేర్చుట . దీని సుస్థిరత్వాన్ని సూచించును. 'స్థిరే కచగ్రహణే దార్ఢ్యేనస్త్వాదీనాం చ ధారణే'

శిరోత్క్షేపక్రియా[1] శిఖర హస్తాంకమ్ము[2]
తరళ నేత్రాంతర త్రస్తదృగ్వలయమ్ము[3]
పాద ఘట్టిత శిరః పాదపీఠతలమ్ము
బాధితాఖిల దనుజ పాతాళకుహరమ్ము
బలిగర్వ నిర్వాణ భావోద్ధృత స్థితిన్
శ్రీలెల్ల గ్రహియించి శ్రీ వామనాకృతిన్[4]
ఆడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

67

ఆలీఢ పదగతియు[5] నా ధూర్త మూర్ధమ్ము[6]
సంలగ్న వీరదృగ్జాల[7] నయనాంతమ్ము

1. శిరము ప్రక్కగా మీదికెత్తుట. ఇది ఉత్క్షిప్త శిరము. 'పార్శ్వోర్ధ్వభాగ చలిత ముత్క్షిప్తం నామ శీర్షకం' ఇది అంగీకారమున ప్రయోగం. అంగీకార ప్రయోక్తవ్య ముత్క్షిప్తం నామ శీర్షకం' 2. ముష్టి హస్తమున బొటనవ్రేలు దాచి పట్టవలెను 'చేన్ముష్టి రున్నతాంగుష్ఠ స్స ఏవ శిఖరః కరః' ఇది దానమును గ్రహించుట సూచింపను. 'దానస్వీకృతి వచనే దానే వలాంశక పరిగ్రహే' _ 3. చలించు కన్నులందు వికాసంతో కదులు గ్రుడ్లు కలిగి మీది కెత్తబడిన రెప్పలు గల చూపు 'అంతరీక్షిత పిత్తా పూర్వం పశ్చా ద్వికసితారకా, త్రస్తా త్రాసే మదే దృష్టి స్సమోత్క్షిప్త పుట ద్వయా భయము _ మదములందు ప్రయుక్తం _ 4 మీదు క్రిందుగా ఎడమ కుడి చేతులతో రెండు ముష్టిహస్తములు పట్టిన వామనావతారము. 'ఊర్ధ్వాధో ధృత ముష్టిభ్యాం యది స్థితిః, స వామనావతారస్య హస్త ఇత్యభిధీయతే' _ అభి.ద. 5. ఇది స్థానము. మండల స్థానములందలి (రెండు పాదాలు నాల్గు జానల దూరమున నుండి పాదముల నెత్తి త్రిప్పుడు ప్రక్కగా నుంచి కటి, జానుభాగము సమంగా నుంచుట) కుడిపాదము _ ఎడమపాదము అయిదు జానల దూరమున నుండి నిల్చుట. వీర రౌద్రములను, రోషా మర్షకృత్యములందును - పల్లల సంపేటము. శత్రు దండయాత్ర శస్త్రప్రయోగములందుపయుక్తము. 6. కొంచెము అడ్డముగా విక్కించిన శిరస్సు 'ఆధూతంతు సకృత్తిర్యగూర్ధ్వనీత శిరోమతం, ఇది సమద్ధతపను గర్వమున నుపయోగం. 'శకో ఉస్మీ త్యభిమానేచ ప్రయోగ స్తస్య చోదితః' _ 7. ఇది రసదృష్టులలో నొకటి, తేజస్సు కలిగి విప్పారినది, ఉగ్రము, శాంతము కానిది.



ఉత్తుంగ సౌష్ఠవ సముజ్జృంభి తాంగమ్ము
మత్తిల్లి కరణాగ్రతాలోత్తంస భానమ్ము
రాణ్మ్రాణ్ గళ భక్త రంజిత శిరాగ్రమ్ము
రాణ్మకుట మాణిక్య రాజిత పదాగ్రమ్ము

గంభీరముగా నుండునది. సమమునై వల్లగుడ్లు కలిది యగు చూపు ఫీఠదృష్టి. 8. ఇది కరణము. రెండు పాదాలు ఘూర్ణితములు (తిరుగునట్లు) చేసి వానివి ఉపసర్పితములు (దగ్గర చేర్చి) చేయుచు హస్తములు ఉద్వేష్టితముగా (నడుము చోటున నుండునట్లు పైకెత్తి కలిపి) అపవిద్ధముగ (విడదీసి మరల మరల) చేయవలెను. ఇది మత్తవ్యాళావమును సూచించును.

క్షైశికన్యాయైక[1] కంఠ నిర్దళితమ్ము
అశాంతి దీప్తిత భయంకర కుఠారమ్ము
ఒకట నర్ధపతాక[2] మొకట కటిపార్శ్వమై[3]
ప్రకటిత శ్రీ పరశురామావతారమై[4]
ఆడెనమ్మా! కృష్ణుండు
పాడెనమ్మా! విష్ణువు.

68

సమపాద[5] పద్మాంత సంచరిత భృంగమ్ము
విమలాత్మ దర్శనావిష్కృత బ్రహ్మమ్ము
కరుణార్ద్ర రసభావ కలిత సౌభాగ్యమ్ము
అరివీర హృచ్ఛేద నాకృష్ణ కార్ముకము
సంచిత భ్రూక్షేప[6] సంచిత సమీక్షణము

1. న్యాయాలు నాలుగు. శస్త్రప్రయోగమునందుపయోగపడు. శత్రు శిరచ్ఛేదనమున భారత న్యాయము - పాదచ్ఛేదనమున సాత్వతన్యాయము. పక్షచ్ఛేదనమున వార్షగణ్యన్యాయము. శిరచ్ఛేదనమున కైశికన్యాయము, ప్రయోక్తము న్యాయపదము తెలుపబడిన అంగహారములతో రంగస్థలమున యుద్ధములు ప్రవర్తితములగుచున్నవి ఈ న్యాయముల శస్త్రము త్రిప్పుచ గాని, మూపునందుగాని ఎత్తి కొట్టవలెను. భారత న్యాయగతి ప్రచారము (ఎడమచేత డాలు కుడిచేత కత్తి పట్టుకొనుట) రీతిని కత్తి త్రిప్పి శిరమునందే కొట్టవలెను. ఈ శస్త్రప్రయోగము సంజ్ఞామాత్రముగా అభినయ పూర్వకముగా ప్రయోగింపవలెను 2. త్రిపతాక హస్తమున చిటికెనవ్రేలు వంచిన అర్ధపతాకము 'త్రిపతాకేఽవివ్రాతే ద్వ్యత్రికార్థ పతాకకః'. 3. నడుమునందుంచిన చేయి. 4 ఎడమచేయి నడుమునందుంచి కుడిచేత అర్ధపతాకం పట్టిన పరశు రామహస్తం. 'వామం కటితటే న్యస్య దక్షిణేఽర్ధపతాకః, ధృతః పరశురామస్య హస్త ఇత్యభిధీయతే', అభి.ద

5. సౌష్టవాది. గోళ్ళు సమానంగా ఉండునట్లు రెండు పాదాలు దగ్గరచేర్చి నిలుచుట. ఇది సమపాదస్థానము కూడా. రెండు పాదాలు సన్నిహితంగా వుండి, స్వభావసౌష్టవములతో గూడియుండుట. 6. కనుబొమలు రెండూ ఒక్కసారిగాని, పర్యాయముగాగాని. లలితముగా వంచుట. ఇది మొట్టాయిత - కుట్టమిత - విలాస - కిలికించితములందు, శృంగారచేష్టలందు వినియోగము. 'ఏకహస్తా ద్వితీయానా,



ప్రాంచత్సమ గ్రీవ మంచిత సలక్షణము
విశకలిత పతాకమ్ము శకట కరాగ్రమ్ము

కుంచితాంచితవామ హస్తా, మొల్గాయితే, ఘట్టమితే, విలాసే కలికంచితే' - 7. స్వరావిక ముగా నుండు మెడ - ధ్యాన - స్వరాన జపముల వినియోగం. 'నమాస్వారావిక ధ్యాన స్వరాన జన కర్మను' - 8. విశకలిత మన తారుమారైన దవి ఖానం. పతాక హస్తములు రెండు చేతులా తారుమారుగ పట్టవలెను. వెంటనే శకటహస్తము సూచింపవలెను. ఇది రాక్షసులను జయించుట సూచన. 9. రెండు భ్రమర హస్త

వికంకట¹ రావణా విశర ఘాతాంకమ్ము²
ఒక్కట కపిత్థమ్ము³ నొక్కటఁ శిఖరమై⁴
రక్కొనఁ⁵ శరములఁ రామావతారమై⁶

ఆడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు,

69

అంచితాంచితపాద⁷ సంచారమండలము
సంచారభావాంగ సంచిత శ్రీకరము⁸
భ్రూచతుర⁹ విశేష పూర్వకము తారకము

ములు బొటనవ్రేలిని నడిమి వ్రేలిని చాచిన కకట హస్తమగును. రాక్షసులు మున్నగు వారల అభినయమున నుపయోగము. 'భ్రమరే మధ్యమాంగుష్ఠ ప్రసారా ద్వికటో భవేత్, రాక్షసాదివధే చాఽయం నియుక్తో భరతాదిభిః' - 1. వికంకట... గొప్ప విస్తృతిగల. 2. విశరఘాతాంకము - వధించుటకు చిహ్నమైనది. 3. శిఖరహస్తము నందలి బొటనవ్రేలిని ముడిచి దానిపై చూపుడువ్రేలు నంచినది. 'అంగుష్ఠమూర్ధ్ని శిఖరేవక్రితా యది తర్జనీ కపిత్థాఖ్య కరస్సోఽయం రత్నరూపణ ముచ్యతే' కొంగు మొదలగునవి పట్టుకొనుటలో వినియోగము. 'చేలాంచలాది గ్రహణే' ఇరట వింటిని పట్టుకొనుట సూచించును. 4. ముష్టిహస్తమునందలి బొటనవ్రేలు చాచుట 'చేన్ముష్టి రున్నతాంగుష్ఠ స్స ఏవ శిఖరః కరః' ఇది శక్తి - బాణము, తోమరాది ఆయుధాలు పట్టుటకు సూచనము. 'శక్తి తోమరయో ర్మోక్షే' - 5. వర్తిల్లా. 6. కుడిచేత కపిత్థ హస్తము. ఎడమచేత శిఖరహస్తము క్రింపు మీదుగ పట్టిన రామావతారము. 'కపిత్థం దక్షిణే హస్తే వామే తు శిఖరః కరః, అథలోత్తర భాగే తు రామచంద్రకర స్మృతః' - అభి ద.

7. మడమలను నేలపై నుంచి పాదతలముల పైకెత్తి వ్రేళ్ళచాచి నడచుట.

8. సంచారి లేక వ్యభిచారి (నిర్వేదాదులు) భావాలతో కూడినదై యొప్పిద మును శుభస్కరమునైనది.

9. రెండు కనుబొమల కూడికతో కొంచెము మెల్లగా చలింపచేయునది.



సాచీకృతేక్షణా సంయోగ మీలితము
కంసాది దానవాఖర్వ గర్వోజ్ఝితము

చతురశ్రము. ఇది ముఖము స్పృశించుట హృదయానందమున వినియోగము. 'ద్వితీయ సహితా ప్రోక్తా స్ఫురితా మద మంథరా, చతురా ముఖసంస్పర్శే హృదయానందే చ సంభ్రమే'

4. స్వస్థానమునుండి కడకంటవరకు అడ్డముగా చలించునది సాచీదృష్టి. 'స్వస్థానే తిర్యగాకార మపాంగ చలనక్రమాత్, సాచీదృష్టి రితి జ్ఞేయా నాట్యశాస్త్ర

సంసార జీమూత సంఘ ప్రభంజనము
లలితభుజ శిరస్సమలంకృత కోకర్ణ నాము
కలిత వంశ్యాభిముఖ చలిత మృగశీర్ష కము॰
సుందరానంద గోబృందాయమానమై
బృందావన విహార కృష్ణావతారమై
ఆడెనమ్మా! కృష్ణుండు
పాడెనమ్మా! విష్ణువు.

## 70

పద్మాసనస్థిత ప్రజ్ఞానస్వరూపమ్ము
పద్మబాంధవ దివ్య భాస్వమాన ముఖమ్ము

కోవిదైః' - అభిప్రాయం - మీనం దువ్వట మున్నగువానిలో వినియోగం 'ఇంగితే శ్రుసంస్పర్శే' -

5. దీన్ని నిమీలితమందురు. సగము తెరువబడిన కన్నులు గలది. వరపశ్చాత్యములందు వినియోగం. 'దృష్టే ధర్మ విజాసేవ మీలితా దృష్టి రీరితా, పారవశ్యాది భావేషు ప్రయో క్తవ్యా విమీలితా' -

6. సర్పశీర్షహ స్తం (పతాకము యొక్క అరచెయ్యి కొంచెము పల్లముగ వంచినది.) లోని చిటికెనవ్రేలు బొటనవ్రేలు చాచవలెను. అన్మిణా కనిష్ఠికాంగుష్ఠే ప్రసృతే మృగశీర్షకః' - రెండు చేతుల మృగశీర్షహ స్తముల నెదురెదురుగా మోము కదబట్టినచో పిల్లనగ్రోవి నూదుటను సూచింపును.

7. రెండు మృగశీర్షహ స్తములు భుజ శిరస్సుల సమీపమున వెదురెదురుగ బట్టిన కృష్ణాకారహ స్తము. 'మృగశీర్షే తు హస్తాభ్యా మన్యోన్యాభిముఖ కృతే, అంసోపకంఠే కృష్ణస్య హ స్త ఇత్యభిధీయతే' -

1. ఎడమ తొడమీద కుడిపాదము కుడి తొడమీద నెడమపాదము చేర్చి శరీరము చక్కగా నిక్కించి కూర్చుండుట. ఈ ఆసనముపల్ల శ్వాసగతి మెల్లనై కుంభక సిద్ధికలుగును. శరీరమున ర క్తప్రసారము చక్కగా సాగి సమ స్త వ్యాధులు నశింతుమ. 'వ్యాధి వినాశకాక యమినాం పద్మాసనం ప్రోచ్యతే' - యోగ ప్రకాశికలో - 'ఊర్వోపరి సుసంస్థాప్య ఉభే పాదతలే ఒభే, ఋజుకాయః సమాసీన ఇతి పద్మాసనం భవేత్', - అని. 2. నిశ్చలమైన త త్త్వజ్ఞానం కలవాడని భావం. భగవద్గీతలో 'స్థితప్రజ్ఞస్య కాభాషా సమాధిస్థస్య కేశవః స్థితధీః కిం ప్రభాషేత కిమాసీత



ధ్యానావలోకన నయనయుగ విలాసమ్ము
ఆనంద తుందిలాయత్త హృదయాబ్జమ్ము

వ్రజేత కిం?" అని అర్జునుని ప్రశ్న. ఇందుకు భగవానుడు. కోరికలు వదలి తనలో ఆనందము పొందువాడు- క్లేశము, సుఖాపేక్ష, విషయానురాగం, భయం, కోపం, లేని మశీలుడు - శుభాశుభములందు వికారములేనివాడు, ద్వంద్వసహిష్ణుడు, జితేంద్రియుడు, విషయవాసనలు లేనివాడు. మనశ్శోభకారణములైన ఇంద్రియములను నంయమనమున లోగొని మనసు పరమాత్మయందు నైశ్చల్యముచేయువాడు స్థితప్రజ్ఞుడనెను. చూ: గీత 2 అధ్యాయం 3 సర్వచింతలనువదలి ఏకాగ్రులమైన (ఏకాగ్రయమైన)దృష్టిచే ఆత్మదర్శనముచేయుచున్న కన్నుల విలాసమని భావం ధ్యానలక్షణం - 'సర్వ చింతాం పరిత్యజ్య సావధానేన చేతసా, నాద ఏవానుసంధేయో యోగసామ్రాజ్య మిచ్ఛతా' యోగసామ్రాజ్యమునుగోరి - సర్వచింతలనువదలి మనసు ఏకముగా నిలిపి నాదమును మాత్రమే అనుసంధానించుకొని తనలోతాను చూచుచు ఆనందము పొందుట. 4. ఆనందములో తూగిన మనస్సు. ఆనందమున బ్రహ్మానందము. విషయ

హితవాక్య భావనాఽహింసోపదేశమ్ము
సతత ధర్మాచరణ సత్క్రియావసరమ్ము
సంఘాభిహిత మహిత సంశ్రేయోద్ధారమ్ము
సంఘర్షితమఖాంగ సాక్షేప శీలమ్ము
ఆ బోధితరుమూల మా భవిష్యార్థమై
బుభుత్సువుగాగ దా బుద్ధావతారమై"
ఆడెనమ్మా! కృష్ణుండు
పాడెనమ్మా! విష్ణువు.

**71**

విశ్వసంరక్షణావిష్కృత మహోద్యమము
అశ్వాధిరూఢ వీరాధి వీరాంచితము
పాప సంభృత కాల పాశాభివేష్టితము
వ్యాపనోదగ్ర భుజ బలాన్విత మహిమమ్ము

సాధన సంబంధముచే లౌకికానంద మేర్పడును. మానుష, మనుష్య - దేవగంధర్వ - చిరలోకపిత్ర - అజానజదేవ - కర్మదేవ - ఇంద్ర - బృహస్పతి - ప్రజాపత్య హిరణ్యగర్భ ఆనందములని తారతమ్యమునొంది బ్రహ్మానందమగుచున్నది. ఇది బ్రహ్మవేత్తకే అనుభవ సిద్ధము 6. సమముఖము-నిమీలిత నేత్రము-పద్మాసనము వేసుకుని యందు కరములను సంపుటీకరించియుండు అభినయమున బుద్ధావతారము సూచింపవలెను. మరియు కుడిచేత సందంశహస్తము. (అరాలహస్తమునందలి చూపుడువ్రేలు బొటనవ్రేలు ఒకదానినొకటి తాకునట్లు పట్టి అరచేయి పల్లంగా నుంచవలెను.) ఇది యోగశాస్త్రాదులందు-ఉపదేశమునందు వినియోగము. ఎడమచేతను పతాకము ప్రయోగించవలెను. బుద్ధావతారమును, దశావతారములను చెప్పిన అభినయ దర్పణకారుడు సూచింపలేదు. తరువాతివారును సూచింపలేదు. దర్భా కవిగిరి విచిత్రరాయవతంసుడు రచించిన అభినయదర్పణంలో గ్రహముల అభినయ లక్షణం సూచిస్తూ 'బుధ' - (బుధ) అభినయం చెప్పాడు. అది ఈ భావానికి సరిపడదు.

ఇతడు చెప్పిన మాటయారునది యభినయాల్లో దశావతారములు లేకపోవుట విచారకరము. రామ, నృసింహ, వామన అభినయ లక్షణములున్నవి.



ధర్మాభిహిత సముద్ధరణావకాశమ్ము
మర్మ విచ్ఛేదనా మతి సనుత భావమ్ము
కరవాల భీకరాకార మహోత్పాతమ్ము
అరివీర కంఠార్చితాంఘ్రి సరసీజమ్ము
నలకేల పతాకము[1] మెలుగ ద్రిపతాకమై[2]

1. అన్ని వ్రేళ్ళను చాచి బొటనవ్రేలిని వంచి పట్టవలెను. ఇది అశ్వ, ఖండన, వాయు, శయన, గమన, ప్రతాప, ప్రసాదాదులందు వినియోగము. 'తురగే ఖండనే వాయౌ శయనే గమనోదితే ప్రతాపే చ' అభి. ద.

2. పతాకహస్తమున ఉంగరపువ్రేలు వంచుట - ఇది ఆయుధము వెత్తుట

కలియుగా భావిగత కల్క్యావతారమై*

ఆడెనమ్మా! కృష్ణుడు
పాడెనమ్మా! విష్ణువు.

**72**

ఆ రాత్రిక శిరమ్ము[1] నలరించి యొకసారి
వీర దృగ్విలసితము[2] వెలయించి యొకసారి
పరివర్తిత గ్రీవ[3] భంగమ్ము నొకసారి
పరివృత్తిత ప్రాణ[4] కరచలన మొకసారి
రేచిత భ్రూ[5] భంగ రచనమ్ము నొకసారి

యందు వినియోగము.

* కుడిచేత పతాకహస్తము - ఎడమచేత త్రిపతాకహస్తము పట్టినచో కల్క్యవతారము. 'పతాకో దక్షిణే వామే త్రిపతాక కరో ధృతః, హస్తః కల్క్యవతారస్య ఇతి నాట్యవిదో విదుః' అభి. - ద.

1. మూపులందు కొంచెం వాలించి త్రిప్పబడు శిరస్సు. 'సంధేతు కించి దాకృష్య భ్రాంత మారాత్రికం మతం'. ఆశ్చర్యం, ఇతరుల అభిప్రాయమెరుగుటలో వినియోగము. 'విస్మయే దృశ్యతే తచ్చ పరాభిప్రాయ వేదనే' 2. వీరదృష్టి - ప్రకాశవంతమై, విస్ఫారితమై కోపము శాంతము కానిదై, గంభీరమైనదై సమతార కల గలది. 3. ఎడమ కుడివైపులకు అర్ధచంద్రాకారంగా కదలింపబడు మెడ. 'సవ్యాపసవ్యగ్రీవా యుక్తార్ధచంద్రవత్, పాతు నాట్యకళాభిజ్ఞై ర్విజ్ఞేయా పరివర్తితా' శృంగార నటనమున స్త్రీ చెక్కిళ్ళు ముద్దుకొనుటలో వినియోగము' 'శృంగారనటనే కాంతా కపోల పరిచుంబనే' 4. నాట్యము చేయునపుడు ప్రక్కల నుండి ముందువైపునకు చేతులను త్రిప్పుట. ఇది హస్తప్రాణముల పంద్రెండులో నొకటి. పరివృత్తిత ప్రాణము. 'పార్శ్వం చ పురోభాగే యో హస్తో నటనే కృతః, పరివృత్త సమాఖ్యాతో నామ్నా హస్త విశారదైః' 5. అందంగా, ఇంపుగా, ఒక కనుబొమ వంచుట. ఇది రహస్యము వినుట, మంచిదనుట, స్థావ విశేషములందు వినియోగము. 'లావణ్య మధురాక్షిప్తా యద్యేకా రేచితా మతా,

రేచిత కర[6] విలాస సూచన మొక్కసారి
త్రిక చలిత కటి[7] తట ప్రకంపన మొకసారి
ప్రకటితోరూద్వృత్త[8] వికటిత మొక్కసారి
క్షిప్త జంఘుక్రమాక్షిప్తమ్ము[9] నొకసారి
లిప్తారుణ ప్రభాఽలీఢ పదమొ[10]కసారి

ఆడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

## 73

సరగునన్ వృత్తమున జ్వాలప్రభల్ రేఁగ
నెలఁతెరుల ముడిలోన నెలవంక వదినూఁగ
సుత్రి చంద్రాగ్నులా నేత్రముల వసియింప
చిత్ర కుండల కాంతి పత్రి కమ్మల[1] నింప
చతుర్భుజ సమన్విత గతి జగతి గడియింప
ధృతఢమర శబ్దమ్ము దివ్యాగ్నిఁ జలియింప
స్థితిచిహ్నహస్తమ్ము చెలఁగు డోలకరమ్ము
స్థితిపదాంకమ్ముఽ ధస్థితాసుర సంగతము

రహస్య శ్రవణే పాదు కంఠే పదవీక్షణే' 6. ఇది నృత్తహస్తము. రేచితహస్తము. ద్రుతభ్రమణముగల రెండు హంస పక్షముల అరచేతులు వెలకలగానున్నచో నది. ఇది చేతుల రెంటను ప్రయోగింపవచ్చు. 7. త్రిక చలితకటి — తొడ ఎముకలు రెండు. వెన్నెముకయు కలియుచోటు త్రికము. దీనితోటి చలించు నడుము, అని. 8. మీదికి త్రిప్పబడిన తొడలు. 9. పిక్కలను విసరుచు నడచుట 'క్షిప్తజంఘ' అది వ్యాయామ తాండవముల ప్రయుక్తము ఆక్షిప్తమున వేగంగా సాధించుట. 10. అడుగులు చాచి నిలుచుట - చూ:- 87 వ పదము ఆరోపితక. ఇది స్థానము.

1. చెవులయందు కమ్మలుగా ధరించిన బిల్వదళములు.

తతకుంచితోత్పాద గతి దయాప్రసరమ్ము
నతి సంచలిత కటిన్ నటరాజ భంగిమము²
లాడెనమ్మా! కృష్ణుండు
పాడెనమ్మా! విష్ణువు.

74

భుజగాంచితక[1] రీతి పోషణింపంగ నిల్చి
భుజములన్ శిర మొగ్గి భ్రూక్షేపమునం బొల్చి

2. ఇందు నటరాజ తాండవ స్వరూపార్థము. చుట్టునున్న జ్వాల ప్రభా మండలము (వృత్తము) సర్వనాదాత్మక ఓంకారమునకు - జటాజూటమున గంగ సంవత్సవృద్ధికి - చంద్రరేఖ అనుగ్రహానికి, కాలమున కధిపతిగ సూచనము. త్రినేత్రములు సూర్యచంద్రాగ్నులకు, త్రికాలములకు చిహ్నములు. మూడవనేత్రం జ్ఞానచిహ్నం - కుడిచెవియందు మకరకుండలము, ఎడమ చెవియందు తాటంకము ఉండుట, పురుష - స్త్రీ అభిరజధారణవలన అర్ధనారీశ్వర సూచనము - సర్ప ధారణమున సర్పము కుండలినీశక్తి చిహ్నము - జందెము పవిత్రతకు, సర్వకర్మాధి పత్యమునకు గురుతు - నాల్గుచేతులలో పై కుడిచేతిలో ఢమరుకము సృష్టికి, శబ్ద వ్యాపకమునకు చిహ్నము. క్రింది కుడిచేయి అభయ హస్తమును. స్థితి చిహ్నము - పై యెడమచేయి అగ్నితో కూడినది. సంహార చిహ్నము - క్రింది యెడమచేయి డోలాహస్తము, అనుగ్రహసూచకము - రెండు పాదాలలో కుడిపాదము స్థిత పాదము, జయ సూచకము - దానిక్రింద రాక్షసుడు రోగ, జరా, మృత్యు, అజ్ఞాన చిహ్నము. వీనిని అణచుట - అణచుటకు చిహ్నము. ఎడమపాదము. కుంచిత పదము. అనుగ్రహానికి, మోక్షానికి గుర్తు - గజచర్మము, పిక్కలమీకి గజ్జెలు వీర చిహ్నములు - ఈ పరమేశ్వర తాండవరూపము పంచక్రియాశక్తికి (సృష్టి. స్థితి, సంహార, తిరోధాన, అనుగ్రహములకు వీనికర్తలైన అధిదేవతలు - బ్రహ్మ, విష్ణు, రుద్ర, మహేశ్వర, సదాశివులు) చిహ్నము నటరాజ చిత్రము చూడుము.

1. ఇది కరణము - పాదముంచో భుజంగ త్రాసరారిని, (కుంచితపాదము - అన మడచి పైకెత్తి (వ్రేళ్ళు పాదమధ్యమున నుండుట) రెండవ పాదముయొక్క యూరు మూలమువరకు పైకెత్తి కటి. జానువులను. త్ర్యశ్ర ఊరువును వివర్తితము చేయుట - ఇది భుజగభయ సూచితము. కుడిచేత రేచితహస్తము (పైకెత్తబడిన

వలన తారక[2] కాంతి వర్తింప నల్లదల
చలితాధరమ్మునఁ జిలిపి నవ్వులు వెడల
వలకేల కర్తరీ[3] జెలుఁగు కన్నుల జార్చి
వలికేలి నుదరమున నలపల్లవముఁ[4] గూర్చి
లలితకటి వివృత్త[5] మ్మలరఁగాఁ బ్రకటించి
తల సంచరిత పాద[6] చలనమ్ము గావించి
భావానుభావముల నవరసాలంక్రియల
దేవతల్ భక్తిఁ బ్రార్థింపఁగా సన్నుతుల
నాడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

## 75

నెమ్మిపురి విప్పినటు నెత్తమ్మి విరిసినటు
క్రమ్ముమబ్బులయట్టు గ్రొమ్మించు మెఱుపులటు

చేయి) ఎడమచేత 'అతనృత్యహస్తము' (రెండు పతాక హస్తములను పార్శ్వ భాగములందు అడ్డంగా చాచుట) చూపవలెను.

2 కనుగ్రుడ్లు ముక్కోణంగాఁ త్రిప్పుట. 3. కర్తరీముఖము - అర్ధపతాకములో చిటికెనవ్రేలు, చూపుడువ్రేలు వెలుపలికి చాపవలెను. 'అస్యైవచాపిహస్తే తర్జనీ చ కనిష్ఠికా, బహిః ప్రసారితే ద్వేచేత్స భవేః కర్తరీముఖః' అది కడకన్ను దొంగలించుట మున్నగువానిలో ప్రయోగము. 'లుంఠనే నయనాంతే చ'.

4. ఇది నృత్తహస్తము. హస్తములు చలించుచున్న వ్రేళ్ళు కలిగియుండు

5. వివృత్తకటి - నడుము పరాఙ్ముఖముగ నుండి అభిముఖముగ మరలవలెను. లేక కటియొక్కపైపునుండి మఱొక పైపునకు త్రిప్పవలెను.

6. దీన్ని అగ్రతల సంచర మంటారు. మడమ పైకెత్తి వ్రేళ్ళ నేల చాచి కాలి బొటనవ్రేలితో ముందుకుపోవుట - ఇది ప్రేరణ, పొడుచుట, విలువ పీడించుట, నేలపై కొట్టుట, తియుగుట. విక్షేపాదులందు వినియోగం, 'స్యాదగ్రసంచారీ నవిక్షేపే వికుట్టనే,....' నృ. ర.

## 90

ప్రాఁకు రివియలట్టు లాకు లల్లాడినటు
చోఁదు చిలుగాలులటు తేకు బూడిదడినటు
తేఁటి తేనానినటు గూఁటు గువ్వదిఁగినటు
మాఁటులోను తేటియటు పోటులోను సింగమటు
సెలయేరు జారినటు చలువరా ల్గరగినటు
కలువపూల్గుల్కినటు కలికి నలపొలసినటు
జలుఁగు రమ్నులలోనఁ జెక్కిలోల్ తెలియఁగా
ఘలుఘల్లునని గాళ్ళ గజ్జియలు మ్రోయఁగా

నాదనమూర్తి! కృష్ణుఁడు
పాదనమూర్తి! విష్ణువు.

## 76

చెలువ కనుపాపలోఁ గులుకు తళ్కులు వెల్ల
కలికి చెల్వాన నుబ్బి గబ్బి గుబ్బలు పుల్క-
సొలఁతి వదనమ్ములో వలపు నవ్వులు పర్వ
నెలఁతె హృదయమ్ములోఁ దలఁపు పువ్వులు నిల్వ
చెలఁది ము త్తేఁపు దండ జలత రాంతోలు సింగ
చెలి సోరు నుఁగారు చెలిమి కలిమిని దండ
సతిమణి మొలనూలు జారి తోరపులను సాగ
లతివ నూపుర రుతుల్ అడుగులను తారాడ
వేమరులఁ దసరాస లీలాకృతులు గొల్ల
భామలు భావింప రామున్నై నల్లల్ల

నాదనమూర్తి! కృష్ణుఁడు
నాదనమూర్తి! విష్ణువు.

## 77

కారు మబ్బుల మెఱపు కన్నియలు నవ్వఁగా
మేరు భూధర శిఖర హారమ్ము నొవ్వఁగా
వెల్లుతో రేవెల్లు వెలసి క్రీడింపఁగా
ఘల్లలలుగజ్జియలు కలిసి వెలయింపఁగా
కూనిరాగము దీసి కోయిలల్ పాడఁగా
ఊని పురివిప్పుచు మయూరి నటియింపఁగా[1]
రెక్క లల్లన నిక్కి రెక్కలాడింపఁగా
పక్కి జంటలు చొక్కి మక్కువన్ గూడఁగా
గోపికా మధురిమలు కోరికలు పెంపఁగా
గోపికావళి హృదయ గోపనము సేయఁగా

నాడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

## 78

నింగిపై తెగ్రబాఁక నిక్కి నిగ్గులు గురియ
వంగి పాదము దాఁకి పత్రములు[2] వడి విరియ
సరసర న్నొండొండు సాపేక్షముగ నిలువ
బిరబిరా జలిపిగా జరిగి చిక్కఁగ బరవ
అబుగుదమ్ముల వెలుఁగు లలరు సెక్కలఁగొల్వ
మడఁగి మణిమణి యేమొ మాటాడినటు నిల్వ

1. ఆడనెమలి నటించెననుటకు _ 'విద్యుద్రాంభః కేశి సింకంఠాంగనా తాండవాడంబర దర్శనంబు' _ అని హరవిలాసంలో, శ్రీనాథుడు. 6 ఆ. 38 ప.

2. గజ్జె కిరుపై పులనుండు చెంపలు.

మూఁగ సైగలవెన్నొ ముద్దుగా మొరయంగ
వేగమ్ములో నాట్యవిన్యాస[3] ముప్పొంగ
నీలిసూత్రమ్ములో నెఱి నూరు గజ్జియలు[4]
వ్రేలి చిఱుకాలిపైఁ బెడలింప ఘల్లులలు
ఆడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

79

సిగలోన విరియించు శృంగారపున్ బూవు
మొగములో మొలతెంచు ముద్దు హాస్యపుఁ ద్రోవు
కనులలోఁ గనుపించు కరుణార్ద్రభావమ్ము
అనుభావ మలరించు నావీర తేజమ్ము
ఉద్రేకితస్ఫూర్తి రౌద్రాంకమై వెలయు
భద్రస్వరూపమ్ము భయదాంకమై తెలియు
విషమ జీవితమెల్ల బీభత్సముగ తేఁగ
విషయేంద్రియాసక్తి వీడ నద్భుతముగా

3. నాట్యవిన్యాసక్రమము: నాట్యకారుడు కంఠముతే గానము, హస్తాభినయముచే గానముయొక్క యర్థమును, కన్నులచే నందలి భావాలను, కాళ్ళతో తాళాన్ని, నడుపవలెను. 'కంఠే నాలంబయే ద్గీతం హస్తేనార్థం ప్రవర్శయేత్, చక్షుర్భ్యాం దర్శయే ద్భావం, పాదాభ్యాం తాళ మాచరేత్'. అని. 4. గజ్జెలు, కంచుగావి, రాగిగావి, వెండిగావి యుండవలెను. మంచి శబ్దము వీయవనెను. అందముగా నుండవలె. చిన్నవిగా నుండవలె నక్షత్రాధిదేవతలు గల ఆ గజ్జెల నల్లదారంలో గ్రుచ్చి గట్టి గజ్జెకు ముడివేయవలెను. నాట్యకారుని కాళ్ళకు ఒక్కొక్కదానికి ఇన్నూరుగాని, నూరుగాని గజ్జెలుండవలె. 'కింకిణ్యః కాంస్యరచితాః తామ్రేణ రజతేన వా, స్వసురాశ్చ సురూపాశ్చసూక్ష్మా నక్షత్రదేవతాః। బద్ధయే న్నీలసూత్రేణ గ్రంథిభిశ్చ సమన్వితం, శతద్వయం, శతం వాపి పాదయో ర్నాట్యకర్మణి, శతం వా దక్షిణేపాదే ద్విశతం వామపాదకే'. ఈ పదమునందు పాద చలనమువలన నేర్పడు కింకిణీవిన్యాసము సూచింపబడినది.

సర్వరస గర్భితా శాంత రూపము వెలయ
సర్వేశుఁడై జగతి సంరక్షణము సేయ
నా దనమ్మా! కృష్ణుఁడు
పాదనమ్మా! విష్ణువు

౮౦

పుడమిలో నింగి దోబూచు లాడెడు చోట
కడలితో భూదేవి కలిసి యుండెడు చోట
పిల్లతెమ్మెర యుల్ల మల్లుకొనియెడు చోట
చల్లఁగా వెన్నెలలు జల్లులూరెడు చోట
పూవులోఁ దావులుప్పొంగి పారెడు చోట
గోవులున్ వత్సముల గోము సూపెడు చోట
కన్నులన్ నును వెల్గు చెన్నొంది పడుచోట
చిన్నిపాపఁడు ముద్దు చిలుకనవ్వు లిడుచోట
పదబంధముల దివ్యభావ మందెడు చోట
సుదతి కావ్యావళిలో సొంపు నిండెడు చోట
నా దనమ్మా! కృష్ణుఁడు
పాదనమ్మా! విష్ణువు

౮౧

సంజకెంజాయలున్ జగతి నిండెడువేళ
పుంజుగొని వెల్గులున్ బుడమిఁ బ్రాకెడు వేళ
తారకలు తళతళలఁ దాగాడు నవ్వేళ
వారిధరములు సలిలధార గురిసెడువేళ
కలువకన్నెలు నిక్కి వలపు లొలసెడువేళ
కలికి కన్నులఁ జిక్కి తలఁపు దెల్పెడువేళ

చిన్నారి చిఱునవ్వు చేర్చి కూర్చెడు వేళ
కన్నె మనసున కోర్కె చిన్నెలుంచెడు వేళ
బిగియారు కౌఁగిళ్ళ బిగువు చూపెడు వేళ
మగువ మమతలఁ జిక్కి మరులు గొల్పెడు వేళ
నాడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

82

మలి ముసుఁగుసన్ మోమె వోలమాస గొనంగ[1]
సెలాలకల మిసిమి నెన్నొసట మసలంగ
తలికి చూపులలోనఁ గాటుకలు బింబింప
మొలక ముక్కున నత్తు ముచ్చటలు బచరింప
చిలిపి నవ్వుల పూలు చిన్న పెదవులఁ బూయ
తళుకు చెక్కిళ్ళపై బెళఁకు కమ్మలు రాయ
గబ్బిగుబ్బలు చెలిమి నబ్బుకొన విరిదండ
నొబ్బునన్ సిగ్గొలయఁ గోరుచున్ దూరియుండ
పల్లవీకాంతలటు వందనము గావింప
సల్లలిత కటాక్షసారమ్ము ప్రసరింప
నాడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

83

నొసిరాధరమాన గోవర్ధ మెఱుఁగఁగా
గోపికా కుచకుంభ కుంకుమలు గూర్పఁగా

1. ఓలమాసగొను: తిరోహితమగు - మఱుగుపడు. 'అని విచారించుచుండె నయ్యనవినాథు డంతకయమున్న నలుపిగా నతని నెఱిఁగి, యెదుర గద్దియ దిగ్గి పృథ్వీశశనయ యవనికాంతరమున నోలమాసగొనియె' - నైషధం - శ్రీనాథుడు.

ఉపగూహనమ్ముల నున్నతాత లూఁగింప
ఉపచర్యలన్ దన్వి మూరార్చి యలరింప
గోపికాముఖకుముద హాసాంశువులు వెలయ
గోపాల భృంగ ప్రగుంఫిత రజస్సుగదు
నోటితో నూఁదగాఁ దోటి బోటులుగాంచి
కుటిలభ్రువుల్ గదలఁ గోపమ్ము వెలయించి
వ్యపదేశ్య నీవంచుఁ బరిభవమ్మునఁ బాదల
ఉపదేశములఁ దన్ను నుత్సహించిన యటుల

నాడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

84

బృందావనమ్ములో సుందరీమణిఁ జేరి
పొందుగా గొనఁగోరి యందముగఁ గస్తూరి
అడుగులో నడుగిడుచు నట్టట్టుఁ దారాడి
ముడుఁగు మొగ్గలు గిల్లి మోముపై పడఁదాడి
ఈలవేయుచు వ్రేల నిటనుండి రమ్మనుచు
గోలచేయకు మనుచుఁ గోపమ్ము విడుమనుచు
సైగలన్ సొగసుగా సవరించి మురిపించి
మూఁగు ముంగురులెత్తి ముద్దుగా ముద్దిచ్చి
చిత్తరిన్ దత్తరమ్ముత్తిఁగా నెత్తుకొని
గుత్తంపుఁ బూపొదల గుట్టుగా హత్తుకొని

ఆడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

85

''ఓ పిల్ల! ఏమిటే? ఓర చూపా వైపు
ఏ పడుచువాఁడుండె? నేమింత నీ వైపు?

నీ వీపు సెలగోల నిగ్రటించి పట్టింతు
నీ వేల మేల!'' న్న నా విభున్ దూఱెత్తు
''చో మామ! అటుచూడు నీ మూపుపై నుండు
పూమాళ్ళ గొంగడిన్ బురుగొక్కటి ప్రేలాడు
బుద్ధిపాడాయె'' నన బొలంతి; — మగఁడు బెగడున
దద్దరిలి గొంగడిన్ దవ్విపైఁ ద్రోసినన్
ముసుఁగువడి దానిలో మునిఁగి యది మాలంబడ
'వశాసుక త్తైవె!' యంచు ముసుఁగులో ముద్దులిడ

నా జేనమ్మా! కృష్ణుఁడు
పాడేనమ్మా విష్ణువు.

86

ఒంటిసై దువ్వలువ నూడ్చి నూనియు రాచి
అంటుకొని నీరాడ నొంటిగా వది చూచి
అవ్వలువ కాఁజేసి యటు దాఁగికొని యుండ
నవ్వులాటలఁ దేల్పఁ బువ్వుబోఁడులు గూడ
నత్తన్వి నునుసిగ్గు బిత్తరమ్ము త్తిఁగా
గుత్తుకొని కూర్చుండి కోరికన్ దెలుపఁగా
ఆ చీర విసరిపడి యందఱున్ ముసురుకొన
దాఁచుకొని యుంచువడి[1] తబ్బిబ్బు గ్రబ్బుకొన
నీలిమబ్బున వెలుఁగు నిల్చు వితమున నెదుట
లోలాక్షికిన్ దాను బాలుఁడై నిలిచి యట

నా జేనమ్మా! కృష్ణుఁడు
పాడేనమ్మా! విష్ణువు.

1. కట్టుగావడుట.

87

కుంభ స్తని! నీకుఁ గోపమ్ము దేలనే?
కుంభగత నవనీత సంభృతాత్మ్ముండనే!
కమలాక్షి! నీకింత కలికితన మేలనే?
కమల కోమల కాంతి క్రమనీశుండనే!
సుందరీ! నీకింత సొగసు పొగ రేలనే?
సౌందర్య హృదయారవింద మందిరుండనే!
మత్తకాశిని! నీకుఁ దత్తర మ్మేలనే?
సత్తుచిత్తుల నవ్యచిత్తమ్ములోననే
శైవల్య సౌభాగ్య కారణం బెన్న నే
దేవుఁడని; దివ్యసందేశమ్ము నన్ దాని

ఆడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

88

మోట్టాయిత[1] మొక్క ముద్దుగు మ్మొనరింప
కుట్టమితమును[2] నొక్క కోమలియుఁ బ్రకటింప
ప్రాగల్భ్యమున[3] నొక్క భామినియుఁ గోపింప
ముగుద భావము[4] నొక్క ముద్దరా ల్వెలయింప

1. ప్రియుని కథ వినుట మున్నగు సమయముల నతనియందు మనస్సుంచి, తెలి గోకిలానుటయను స్త్రీ శృంగార చేష్ట. 2. కొప్పు చన్నులు. మోవి, మున్నగువవి గ్రహించి పీడించుచున్నపుడు ఆనందము పొందుచున్నను. కోపమున తల, చేతులు విదలించుట యను స్త్రీ శృంగారచేష్ట. 3 నిర్భయముగా వ్యవహరించుట యను స్త్రీ శృంగారచేష్ట. 4. నవయౌవన - తనకు బాగుగా తెలిసిన దానినే తన ప్రియుని కథ

కౌతూహల మెప్పొగ్గ కామినీమణి చెంప
కిలకించితి నొక నాటి యింపులు నింప
కేళీ వినోద మొక కిసలయాధర చూప
హేలా విలాస మొక లీలావతియుఁ దెలుప
దాక్షిణ్య భావములఁ దరుణులన్ బ్రేమింప
పతినాండ్రై తాను ధర్మమ్ము పాలింప
ఆడెనమ్మా! కృష్ణుఁడు
ఆడెనమ్మా! విష్ణువు.

87

అలుకతో నలిగి యటు లోలయు మొగమును ద్రిప్పి
పలుకకుండిన – "ముద్దు పలుకుల న్నను దప్పి
సారసింపఁ గురులెల్ల సరిచేసి ముడివేతు
విరులు నీ సిగలోనఁ దురిమి నిన్ మురిపింతు
తళుకుఁ జెక్కిళ్ళపై జిలుఁగు మకరిక లుంతు
పలుకు పెదవుల లత్తుకల నొత్తి మెప్పింతు
గుత్తంపు గుబ్బలను గుంకుమలు గుప్పింతు
జొత్తుకొని హత్తుకొను జోడు కోకల నిత్తు
అడుగులను పారాణి యద్ది యొద్దిక గూర్తు
అడలఁ బెట్టకు" మంచు నడుగుకొని తా నెత్తు

తెలియనట్లు ప్రశ్నించుట - యను స్త్రీ శృంగారచేష్ట. 5. అందమగు వస్తువును చూచుటయందు కలుగు మిక్కిలి కోరిక యను స్త్రీ శృంగారచేష్ట. 6. రూప, యౌవన, లాలిత్య, భోగాదులవల్ల అవయవములకు సొంపునగల్గు ప్రకాశము - అను స్త్రీ శృంగారచేష్ట. 7. ప్రియునితోడి విహరించు క్రీడ - అను స్త్రీ శృంగారచేష్ట. 8. భ్రూ నేత్రాది వికారాలచే సంభోగేచ్ఛ తెల్పు వికారభావము విడువక యుండుట యను స్త్రీ శృంగారచేష్ట. 9. అనేక స్త్రీలయందు సమానమైన ప్రేమ గలవాడు - దక్షిణ నాయకుడు. 'తుల్యోఽనేకత్ర దక్షిణః' - ప్రతాపరుద్రీయమ్.



లాడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

౧౮

బిబ్బోకవతి యొకతె గొబ్బునన్ గడవగొని
ప్రబ్బుకొను నూహలన్ బయనించు వలపుగొని
మడువులో నడుగిడగ నొడిసెఁ బావడ సీరు
ముడిఁగెఁ గుచ్చెళ్ళలోఁ దడితడిగ జలతారు

బుడుబుడుంగని మునుంగు బుంగపైఁ దా వంగ
మిడిసిపడు పయ్యెంట నొడిసిపట్టిన "సంగ
డీఁడెవ్వఁ డిటు? నీట నెట్లుండెనో?" యని చూడ
"వీఁడె నల్లని వాఁడు – తోడైన నీ వాఁడె——"
ననఁగ నక్కునఁ జేరి యనురాగ గరిమమున
మునిపెదవి స్ఫురితక[1] మ్మొనరింపఁ దమకమున
నాడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

91

తోడి సతులంగంగఁ దోస్తోసఁ దన్ గలయ
వేడుకొని పొమ్మనుచు వెలఁది వలపున నలయ
హాసమునన్ వారు పరిహాసమ్ములన్ నొంప
నటుఁగూడి పోకున్న నది గాంచి కికురింప
రోషామణీ వేష మొయ్యార మొలుకఁ బరి
తోష మింపారఁ దాఁ దొయ్యలుల దరిచేరి
రోష గుంఫిత కఠిన భాషలన్ బలుకుచున్
మృష భావములఁ దన్ని మేలమ్ము లాడుచున్

1. 'లలాటాలక కపోల నయన వక్షః స్తన ఓష్ఠాంతర్ముఖేషు చుంబనం' అని ప్రేమి ముద్దుపెట్టుకొనేచోట్లు నొసలు - ముంగురులు - బుగ్గలు - కళ్ళు - వక్షము - స్తనాలు - పెదవులు - నాలుక - ముఖ్యమైనవని సూచించారు. - కొందరు 'ఊరు సంధి బాహు నాభిమూలేషు లాటానాం'....అని తొడలు, గజ్జలు, భగము, మున్నగునవి ముద్దుపెట్టుకొనేచోట్లన్నారు. కాని, అవి శిష్టులు చేయదగినవికావు. - ఇట ప్రియుడు తన ప్రియురాలి వదనంలో (పెదవులలో) తన క్రింది పెదవి ప్రవేశింప జేసినపుడు, దాన్ని ప్రియురాలు సిగ్గుతో అందుతూ గ్రహించి క్రింది పెదవి కదిలించాలి - పై పెదవి కదలింపక యుండాలి. దాన్నికూడా కదిలిస్తే - గ్రహించినట్లే - అదే స్ఫురితకం.

హుషారుగ నడిరేయి నొయ్యారిఁ గలిసికొని
ముసచూపి రమ్మనుచు మెల్లఁగాఁ బాడువుకొని
ఆడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు

92

ఝుళఝుళత్కటక సంచలిత చరణమ్ములన్
ఘుళఘుళత్కంకణ క్వణ కలిత కరములన్
ఝర్ఝరీ విన్యాస శబ్దగత విధములన్
ఘూర్జరీ రాగ[1] ప్రగుంఫిత స్వరములన్
చంచల పింఛాగ్ర సంజనిత కాంతులన్
ప్రాంచన్మణీహార మండితాంగమ్ములన్
సస్మితాంకిత మధుర సంభాషణమ్ములన్
విస్మితాలోకనావిష్కృత క్రమములన్
లీలావిలాసానుశీలనాత్మక కేళి
బాలా మనోభావ లోలాత్ముఁడై వాళి
నాడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

93

అతులితానందమున నా తల్లి యొడిలోన
నాతురత వెలయఁగా నదఁగి పయ్యెటలోన
గుటుకు గుటుకని పాలు గుడుచుచున్ జన్నులన్
బుటికితముగ నొత్తుచున్ బొల్పారఁ జేతులన్

1. శుద్ధమధ్యమజన్యరాగములలో మాయామాళవగౌళ రాగజన్యము 15 వ మేళకర్త. 'సరిగమపదనిస - సధనిపమగరిస' అనేవి ఆరోహణ అవరోహణ స్వరాలు. శుద్ధఋషభము - సాధారణగాంధారము - శుద్ధమధ్యమము - ప - శుద్ధ దైవతము - కాకలినిషాదములు స్వరస్థానములు.

క్రేఁగంటి చూపింత క్రేవలన్ బ్రసరింప
మాగన్నుసన్ నిద్ర మాయలన్ మాయింప
పాంచజన్యము నెత్తి పట్టి పూరించినటు
సంచలిత దేహమున సంభ్రమము గూర్ప నటు
భావిగత సంభావ్య భావమ్ములో నిలుప
కేవలుండై తాను గీతార్థముల్ దెలుప

ఆడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

## 94

హరుసమున నాహరుఁడు హరికి నంజలి[1] గూర్ప
పరమేశ్వరునకు హరి భక్తితోఁ గైమోడ్ప
పరతత్త్వమద్వైత భావమ్ము హృది నింప
భరతముని యాత్మలో బ్రహ్మమ్ము వీక్షింప
సంగీత సాహిత్య సర్వస్వ మర్పింప
అంగాంగ భంగి నాట్యాంగముల్ సవరింప
విశ్వసంశ్లేషైక విజ్ఞాన మలరింప
విశ్వాత్ముఁడై నిలిచి విసజారి మాదినొంప

1. అంజలి:— రెండు పతాకహస్తముల నరచేతుల జేర్చినది. ఇది దేవతల మ్రొక్కునపుడు తలపై దూర్పవలెను. గురువులకు మ్రొక్కునపుడు ముఖమునకు చేర్పవలెను. నమామలకు బ్రాహ్మణులకు మ్రొక్కునపుడు రొమ్మునకు చేర్పవలెను. కోపమున - పరిహాసమున నీ నియమంలేదు 'పతాకతలయో ర్యోగా దంజలి కర కీర్తితః' - 'దేవతా గురు విప్రాణాం నమస్కారేఽవ్యనుక్రమాత్, కార్య శ్శిరో ముఖోరస్సు వినియోగోఽంజలిః కరః' - అభి. ద. పతాకతలయో శ్లేషాదంజలిః ప్రథితో క్రమాత్, భూదేవ గురు దేవానాం వక్షోవక్త్ర శిరః స్థితః క్రోధే చ పరిహాసే చ శాస్త్వయం నియమః మతః' - నృత్త రత్నావళి.

పదఘట్టనన్ నృత్యభంగిమలు వెలయింప
సదయాంతరంగమున సర్వమ్ము భావింప
నాడెనమ్మా! కృష్ణుడు
పాడెనమ్మా! విష్ణువు.

95

అక్షరమ్ములు కూర్చి యందమ్ము సవరించి
లక్షణము లక్ష్యించి లాలిత్యమును పెంచి
శబ్దార్థములు[1] నించి వ్యాకృతులు[2] నిబంధించి
వాక్యమ్ము నిర్మించి వార్త్తికమ్ముల[3] నెంచి
చిత్ర[4] బంధము[5] లుంచి శిల్ప[6] కల్పన[7] పెంచి
పాత్రౌచితిన్ మించి పరమార్థమును గాంచి
నవరసమ్ముల ముంచి నవభావములు పంచి
కవనమ్ము సాగించి కావ్యమ్ము గ్రథియించి
నియమమ్ము నియమించి నీతిమార్గము నెంచి
శ్రేయమ్ముగోరు కవిశేఖరుని మదిదోచి
ఆడెనమ్మా! కృష్ణుడు
పాడెనమ్మా! విష్ణువు.

1. శాస్త్రాదులచే సాధింపబడిన యర్థములు. 2. వ్యాకరణాదులు. 3. ఉక్త - అనుక్త - దురుక్తములను తెలిపే విధానము. శాళమార్గమందలిది. దక్షిణము, వార్త్తికము. చిత్రము. చిత్రతరము, చిత్రతమము - అనే మార్గప్రాణములు. 'ఉక్తానుక్త దురుక్తానాం చిన్తా ప్రవర్తతే - తం గ్రన్థం వార్త్తికం ప్రాహుర్వార్త్తికజ్ఞా మనీషిణః', అని - వార్త్తిక మనగా వృత్తివివరణం వృత్తివ్యాఖ్యానం అని భావం' వ్యాకరణ శాస్త్రప్రవృత్తి వృత్తి - వార్త్తికకారుని వాక్యకారుడనే వ్యాకరణ శాస్త్రజ్ఞుల వాక్యము. 4. చిత్రకవిత్వము. ఇందు వృత్తగర్భితములు, పద్మ, చత్ర, నాగ, బంధాదులు యమక భేదగోపనములు గల కవిత్వము. 6 బంధకవిత్వము-పద్మ, చత్ర నాగ, బంధాదులుగల పద్యరచన. 8. సాహితీ ప్రక్రియల దీరిన సౌందర్య విలాసము - ఇందు అంశము, అర్థము, రసము, ప్రాధాన్యమై, రమణీయమై ఆత్మానుభూతిని కలిగించు శోభ. 7. కథాసంవిధానము - కథా నిర్మాణములోని చాతుర్యము

౯౦

భుజంగాంచిత కరణ[8] పూర్వక స్థిర పాద
భుజంగత్రాసచారో[9] జ్జ్వలోన్నత పాద[10]
మలరంగ నూపురమ్ముల ఘల్లు ఘల్లనగను
లల లతాహ స్తమ్ములన్[11] గంకణాస్వనము
లలిత లలితమ్ముగాఁ జలియింప పింఛమ్ము
లలిత దృష్ట్యా[12] లసితాలోల ముఖకమలమ్ము
ఉద్వాహితముగఁ గటి[13] నుంకించి యుండ మెత్తి
ఉద్వృత్త కాంగహారో[14]ద్ధతిన్ హస్తకార్తి
పాలింప కేళీవిలోలాత్మక స్ఫూర్తి
లీలఁ బడగల నిల్చి బాలతాండవ మూర్తి

ఆడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

8. పరిహారమున భుజంగ త్రాసితచారి యొనర్చు, కుడిచేయి రేచితము, ఎడమచేయి లతాహ స్తము నుంచవలెను. చూ:-74వ పదము అధో పీఠిక. 9. మడిచిన పాదము దాని ప్రక్కగా మోకాలుండునట్లు ఎత్తి త్ర్యశ్రముగానే తొడ మొదలి ప్రదేశము వరకు త్రిప్పవలెను. 10. ఉజ్జ్వలోన్నతపాదము. ఉజ్జ్వలము = ప్రకాశించు - అంద ముగాఁ పైకెత్తబడిన పాదము. 11. పతాక హస్తములతో రెండు చేతులను భుజ ములకు సమంగా ప్రక్కలకు చాచియుంచవలెను. 12. కనుబొమల కదలికచే మరుగజేయఁబడిన కడకన్నులు. మధురము - చిరునవ్వుతోడి మన్మథవికారో పేతమగు విలాసదృష్టి. 13. పిరుదులను పార్శ్వమున కటితోపాటు మెల్లగా పైకిలాగి యుంచినచో (ఉన్నతం చేసినచో) నది స్త్రీ లీలాగతులయందు ప్రయుక్తము. 14 తొలుత నూపురపాదం చేసి తర్వాత రెండు చేతులు పార్శ్వ ములు ప్రేలాడగా నాపై విక్షిప్త కరణము, ఉద్వృత్తము రెండు ఒక ప్రక్కచేసి నూచి ప్రయోగించి త్రికము త్రిప్పి లతా, వృశ్చిక, కటిచ్ఛిన్నకరణములు ప్రయో గింపవలెను.

97

కనిపింపంగా సృష్టి 'కలిక'[1] తాండవమందు
ఒనరింపంగా స్థైర్య 'ముమా'[2] తాండవమందు
చరియింప రక్షణము 'సంధ్య'[3] తాండవమందు
హరియింప జగము 'సంహార'[4] తాండవమందు
నిజతిరోభావమ్ము 'విజయ'[5] తాండవమందు
ఓజస్సై మోక్షమా 'యూర్ధ్వ'[6] తాండవమందు
అందమ్ము సకల 'మానంద'[7] తాండవమందు
నందనందన 'మహానంద' తాండవమందు
అండపిండాండమ్ము మండలాకారమై
భాండవాకృతిని బ్రహ్మాండ భాండమ్మునై
ఆడెనమ్మా! కృష్ణుడు
పాడెనమ్మా! విష్ణువు.

98

దివ్యతారంగమని దేవతారంగమని
నవ్యతారంగమని నాట్యతారంగమని
భక్తితారంగమని రక్తితారంగమని
యుక్తితారంగమని ముక్తితారంగమని

1. శివతాండవము - సప్తవిధములవి శైవాగమాలు. కలికతాండవం సృష్టికి
2. ఉమాతాండవం లేక గౌరీతాండవం స్థిరత్వమునకు.
3. సంధ్యాతాండవం పరిరక్షణమునకు.
4. సంహారతాండవం ప్రపంచలయమునకు.
5. విజయతాండవం లేక త్రిపురతాండవం తిరోభావమునకు.
6. ఊర్ధ్వతాండవం అనుగ్రహానికి, మోక్షానికి.
7. ఆనందతాండవం పై పంచక్రియలకు సమాహార రూపం. ఇందు పవ
స్పందోత్సవమే ఫలం. అదే మహానందం. బ్రహ్మానందం.

స్వరములు స్వనముల
పరువిడ నురుగుల

త త్తరి ఝుంతరి
ఝు త్తరి ధంతరి
తకఝుం తద్ధిమి
నకఝుం ధిద్ధిమి
ధాకిట తకఝుం
తాకిట తఝుఝుం
తాం-తిధిగిణతోం
ధాం-గిధగిణతోం

జతి బను నడిగొన
గతులను నడిగొన
ఎత్తుగ నిరసలు

హొత్తగ జలములు
మద్దెల మ్రోతల
నద్దిన హద్దుల

భంగాభంగ త
రంగచయాంగము
రంగోత్తుంగ త
రంగిత రంగము

పాలవెల్లిపై
శ్రీలవల్లివై
ప్రభవ మొందెనట!
అభినయించెనట!
— సిరికన్నె!—అ
— సిరికన్నె!

అభవాది దేవతలు ఆనందమునఁ గొలువ
అభినయోత్కర్షి తాయాస మటు విడువ
సమపాదమున నిల్చి సమశీర్ష మొకయింత
నమతమ్ముఁ గావించి సమహస్తముల్ జతన్
గీలించి నెన్నొసటఁ గీర్తించి కఱకంఠు;
చాలించి తాండవము – 'స్వస్తి' యని శ్రీకంఠుఁ
డాబాలగోపాలు నాశీస్సులన్ ముంప
'సౌభాగ్యమ' స్తనుచు సర్వమ్ము రక్షింప

నాడెనమ్మా! కృష్ణుఁడు
పాడెనమ్మా! విష్ణువు.

# గోపికాలాస్యము

## శ్రీస్తుతి

శ్రీ కల్యాణ కలాకేళీం
చిద్బిందుం సుందరాకృతిమ్,
సర్వవాఙ్మయ తత్త్వజ్ఞాం
భజేఽహం సాత్త్విక ప్రియామ్.

ఆద్యంత రహితాం దేవీం
లాస్యవిద్యా విలాసినీమ్,
రాగతాళ సమారంభాం
నిత్యం భక్త్యా స్మరామ్యహమ్.

ప్రవిమల వచశ్శ్రీ మాధుర్యా మనోభవ జన్మభూః
మృదుపదయుగన్యాసావృత్త్యా గతిక్రమ వర్తనా,
శ్రుతిలయ సమారోహా గ్రస్త స్వరాంతర చారిణీ
విలసతు జయారంభోపాస్యా రసార్ద్రా హరిప్రియా.

దివ్య స్మితాంచితాం నవ్యభావాత్మికాం
చలచ్చలద్భ్రూలతాం భవ్యలీలాలకామ్,
మందహాసాన్వితాం సుందరీం రాధికాం
మానసే భావయే గోపికాభిఖ్యకామ్.

నటస్త్రీ తద్ధిత్థాం తధుణిత మృదంగావృత గతైః
క్వణస్త్రీ కింకిణ్యాశ్రిత మృదుచలన్నూపురపదైః,

లసన్తీ భావార్ద్రైః రణితవలయై రున్నతకరైః
వహన్తీ శ్రీదేవీహృది మధుహారం పాతు భువనమ్.

భ్రూక్షేప రేచిత మనోహర పక్ష్మనేత్రాం
ఉత్తుంగ కర్కశ సుచార్చిత కుంకుమార్ద్రామ్,
ఆరూఢ కంకణ రణద్రసపూర్ణ హస్తాం
తాం కింకిణీ క్వణిత రమ్యపదాం స్మరామి.

గోపాలానందమయీ
జగదాత్మమయీ నవరసశబ్దమయీ,
దివ్యజ్ఞానార్థమయీ
సదయా జననీ నివసతు మమహృదయే.

రక్తిన్ లాస్యకళావిలాసమహిమల్ రంజిల్ల బృందావనీ
భోక్తృత్వమ్ము వహించి శ్రీహరి మనః పుష్పాంతరశ్రీప్రభా
సక్తాంతర్య నటద్విశేషములు బ్రస్తావించు చిన్మూర్తిలో
భక్తిన్ దత్కరుణాకటాక్షములకై భావింతు భావమ్మునై!

# శ్రీ విలాసము

అమృతోదయమ్మట! మహానంద భరితమట!
సమృద్ధమ్ముగా జగత్సర్వమ్ము పర్వమట!
ఆ పాలవెల్లిలో నవతరించెను కన్నె
శ్రీపతికిఁ జెలిమిన్న చెన్నొందె!-

—సిరికన్నె!

కడలి తరగలలోన కలికి కమలములోన
పొడము రేకులలోన వెకలు తావులలోన
కలుములను వెదచల్లి కలువలను వగలెన్నె
జిలుఁగు వెలుఁగుల వెల్లి! చిన్నారి!-

—సిరికన్నె!

హెచ్చుగా అచ్చరలు మచ్చకంటులు గొల్వ
ఉచ్చైశ్రవాదులు మహోత్సవమ్మున నిల్వ
నెలరాజుతోఁ బుట్టి నిలిపె వెన్నెల చిన్నె
అల రత్నరాసులన్ వెలసినది!-

—సిరికన్నె!

చిలపలని చిటియలలు చెరలాడ తమ్మివిరి
తొలివిరుపు నునుసిగ్గు తొలకించు వలపుసిరి
అనుభావమును గాంచి తనకుగాఁ బూనెన్నె
మనసులో ముసురుకొను మరులునన్-

—సిరికన్నె!

తొగల జిలుఁగులు మీఱు సొగసు కన్నులలోన
నిగనిగలు నిగుడంగ నెఱచూపు లలముకొన
కొండమోసెడి మేటి కోరి గైకొను కన్నె
నిండుప్రేముడి మీఱ నిలిచె సతి!-

—సిరికన్నె!

కరకంకణస్వన త్తరంగములుప్పొంగ
వరదేహ రోచిః ప్రభావమ్ము సాగంగ
కమనానతారు (శ్రీ) కమలాక్షు నల్లనన్
ప్రేముడులు తొడరుగొన వీక్షించె-

—సిరికన్నె!

లలితేక్షణా కలిత లాలిత్యభావమ్ము
మాలికాంతర లోచనాలక్ష్యహృదయమ్ము
పిచ్చలింపఁ నచ్చుపు మచ్చికల్ హెచ్చుకొని
విచ్చుకొన నిచ్చుకొనె వెన్నునకు-

—సిరికన్నె!

మందహాసమ్ములోఁ గ్రందుకొను నందమ్ము
సుందరాలంకృతీ శోభలో చందమ్ము
పద్మమందిర భాగ భవ్యసంపద నసము
పద్మాక్షసౌఖ్యస ప్రాభవము-

—సిరికన్నె!

వక్షోరుహాధ్యక్ష దక్షతన్ బ్రకటించి
లాక్షారుణప్రభా రాగమ్ము లలరించి
అక్షధరు వక్షమ్ము నధివసింపఁగ నున్న
లక్షణాపూర్ణ యా లక్ష్మియన-

—సిరికన్నె!

మాణిక్యమకుటాగ్ర మండిత శిరోజమ్ము
వేణీ ప్రకంపనాపీడిత నితంబమ్ము
రత్నమేఖలబంధరణిత కింకిణిమధ్య
నూత్ననూపుర పాద నృత్తమున-

సిరికన్నె!

భృంగముల ఝుంకృతుల సంగీతములలోన
రంగ త్తరంగముల రమ్యవాద్యములోన
క్షీరసాగరపుత్రి శ్రీలక్ష్మి శుభగాత్రి
క్షీరసాగరశయను కీర్తించె-

—సిరికన్న!

అమరాసురుల నడుమ నా మోహినీ రూప
మమృతమందిచ్చుచు నలరించు నందమ్ము
తనకింత మనుసిగ్గు తలఁపునం దలముకొన
వనజాక్షు హృదిలోన వర్తించె-

—సిరికన్న

అల్లల్ల నల్లమ్మ నల్లుకొను వలపునన్
మెల్ల మెల్లన హరికి సల్లలిత దృక్కులన్
ఉల్లాసముదయింప నుత్సాహమును గొన్న
ఫుల్లాంబుజాతాక్షి పుణ్యవతి-

—సిరికన్న!

పద్మకర్ణికపీఠిఁ బద్మాసనస్థయై
పద్మనాభుని హృదయపద్మమై నిలయమై
భవ్యభాగ్యోన్నతి ప్రాప్తికిన్ మూలమై
దివ్యతావ్యాకృతిన్ దీపించె-

—సిరికన్న!

హరిసమాదరణమున ననురాగ మొదలింప
సురలు హర్షింప నాగిరీశుండు దీవింప
శ్రీవత్స వక్షమున శ్రీమతిగఁ జెన్నొందె
నవనిధుల్ దన్గొలువ నలినాక్షి-

—సిరికన్న!

పరదేవతామూర్తి నరతేజిత స్ఫూర్తి
కరుణార్ద్ర భావోక్తి కల్యాణ గుణవర్తి
విశ్వసంశ్రేయమున్ వెలయించి పాలింప
విశ్వేశ్వరీదేవి వినుతిగాను——

——సిరికన్నా!

బ్రహ్మానాథుని[1] పడతి
బ్రహ్మాండమున ప్రకృతి
పరమేశ్వరియు నేఁగ
పరవశమ్మున నూఁగ
కదలింప పాదమ్ము
విదలింప హస్తమ్ము
కంపింప మస్తమ్ము
ఝంపింప వక్షమ్ము
వడిదిరుగ కక్షమ్ము
తడఁబడఁగ పక్షమ్ము
సుడివడఁగ వెన్నడుము
విడివడఁగ పెన్నురుము
కురులు ముడివడి వ్రేల
విరులు తోఁడివడిరాల
సరులు సరసరఁజార
జరితపావడ జార
చిలిపికన్నులు కులుక
వలపు వెన్నెల చిలుక
తాటంక రుచిపర్వ

గాటంపు దమి నిల్వ
కంకణ క్వణనమ్ము
కింకిణీ నిక్వణము
హస్తవిన్యాసమ్ము
మస్తకోత్క్షిప్తమ్ము
పాదప్రచారమ్ము
నాదప్రసారమ్ము
నాట్యభంగిమలల్ల
పాఠ్యగీతములల్ల
సరిసరి సస్సరి
గరిగరి గగ్గరి
గమగప మమ్మగ
పమధని పప్పగ
ధనిధని ధన్నిస
సనిపని నిద్ధస
సరిసరి నిస్సరి
రిసనిసరిస్సరి

1. విష్ణువు.

స్వరములు స్వనముల
పరువిడ నురుగుల

హొత్తగ జలములు
మద్దెల మ్రోతల
నద్దిన హద్దుల

తత్తరి ఝుంతరి
ఝుత్తరి ధంతరి
తకఝుం తద్ధిమి
నకఝుం ధిద్ధిమి
ధాకిట తకఝుం
తాకిట తఝుఝుం
తాం-తిధిగిణతోం
ధాం-గిధగిణతోం

భంగాభంగత
రంగచయాంగము
రంగోత్తుంగత
రంగిత రంగము

పాలవెల్లిపై
శ్రీలవల్లిమై
ప్రభవ మొందెనట!

జతిబను నడిగొన
అభినయించెనట!
గతులను నడిగొన
— సిరికన్నె!—అ
ఎత్తుగ నిరిగలు
— సిరికన్నె!

# రంగేళి

## 1

ఆయతమ్ముగ[1] నిల్చి అట్టమై[2] సవరించి
ఆయతేషుగ లలిత[3] నియమమ్ము నిగుడించి
అలరిప్పు[4] నలరింప హస్తయుగ్మము గూర్చి
అలయంగ తోలలో[5] సంగములు చేకూర్చి
ఆ ముద్దుగోపాలు నానందమున మ్రొక్కి
ప్రేమానురాగములు చిచ్చులింపంగఁ జొక్కి


1. ఇవి స్త్రీల స్థానము. ఆయతము - అనహిత్థము - అశ్వక్రాంతము - అను నవి. ఇవిగాక మఱి మైదున్నవని భరతశాస్త్రము గతాగతము - వలితము - మోటితము - వినివర్తితము - ప్రోన్నతములు. ఆయతమన కుడిపాదం సమంగా వుంచి దానెడు నెండుగా చీలమండ యుండునట్లు ఎడమపాదం ఏటవాలుగా మీదికెత్తుకొని యుండవలెను. ఎద మెత్తుగ నుంచవలెను. ఉన్నతమైన పిరుదుమీద అర్ధచంద్రముగా కుడిచేయి, లతాహస్తముగ ఎడమచేయి నుంచవలెను. ఇది చక్కగా చూచుట - ప్రథమ రంగ ప్రవేశము - పుష్పాంజలి మున్నగువానియం దుపయోగము. 'యత్ర పాద స్సమ స్సవ్యః వామస్త్ర్యస్రోన్నతో భవేత్ గుల్ఫ పార్ష్ణ్యోః స్థితో మధ్యే తాలే నోరః సమున్నతం॥ ప్రపన్న మూలరాగః స్యాత్ విన్యంస్తే పాణి రున్నతే అర్ధచంద్రో, లతాహస్తో వామః కన్మర మాయతం॥ ప్రవేశే రంగమధ్యస్య పుష్పాంజలి విమోచనే. గాంభీర్యప్రభవే మానే దర్శనాదావిదం భవేత్॥' నృత్తరత్నావళి.

2. అర్ధిమై - అనీ యందురు. మెడ కదలించుట - దీనికి 'సుందరీ' అని పేరు.

3. మధురంగా కరకన్నులు ఇంచుక ముడిచి కనుబొమలు కదలించుచు నవ్వుచు, మన్మథ వికారంతో కూడిన దృష్టి. 'భ్రూక్షేప కుంచితాపాంగా స్మితే నానంగసంభవా. వికాసేనాఽన్వితా దృష్టిః లలితా లలితాదిషు.'

4. అలారిప్పు - అలారి - అనేది. భరత సంగ్రహంలో 'అలారి' అనే నృత్త భేదముంది. దీన్ని పుష్పాంజలి యందురు.

5. చిఱుగాలికి కదలు తామరరేకుమీది నీటి బిందువువలె మృదువుగా అంగములు చలింపజేయుట.



ఆడినది గోపికా! - మధురముగ
పాడినది రాధికా!

## 2

### బాహ్యాంతరప్రాణ[1] భావాంగ సంచయము

1. మృదంగము - తాళము - పిల్లనగ్రోవి - పాట - శ్రుతి - వీణ - గజ్జెలు - మంచి గాయకుడు. ఇవి పాత్ర బహిఃప్రాణములు. 'మృదంగశ్చ మహాశౌచ వేణుర్గీతి స్తథ శ్రుతిః, ఏకవీణా కింకిణీ చ గాయకశ్చ సువిశ్రుతః, ఇత్యేవ మన్యయశ్చైవ పాత్ర ప్రాణా బహిః స్మృతాః' ఆక - పది - నిజకథ - సహత్వం -

బాహ్యాంగ[2] లక్షణ ప్రయోగానుసరణము
గతి సమారో[3]హమై యతులితానందమై
సతీమణి హృదయమై సంప్రదాయార్థమై
నృత్త సమయోత్సవా[4] యత్త రంగమ్మునన్
నృత్తభేద[5] సమావృత్త సంచారమ్మునం

డాడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

చపలత్వం - చూపు - శ్రమము లేమి - బుద్ధి - శ్రద్ధ - మంచిమాట - పాట - ఈ పది అంతఃప్రాణాలు - 'జవ స్థిరత్వ రేఖా చ భ్రమరీ దృష్టి రశ్రమః, మేధా శ్రద్ధావచో గీతి స్త్రీణాం ప్రాణా దశ స్మృతాః.'

2. ఆంగికాభినయం మూడు విధాలు. అంగాభినయము - ప్రత్యంగాభినయం - ఉపాంగాభినయం, అంగములు — తల, చేతులు, చంకలు, పార్శ్వములు, నడుము, పాదములు. ప్రత్యంగాలు — మూపులు, భుజాలు, వీపు, కడుపు, తొడలు, పిక్కలు, ఉపాంగాలు — చూపులు, రెప్పలు, నల్లగ్రుడ్లు, చెక్కిళ్ళు, ముక్కు, దౌడలు. అధరం, దంతాలు, నాలుక, గడ్డం, మొగము, శిరస్సు.

3. పాత్రమును వెన్నంటి జీవించువారి జట్టు సముదాయము. పరంపరనుండి యది సంప్రదాయమైనది. ఇవి యైదు విధాలు - వీనిలో విద్యావంతులు ఎనుబది నాల్గురున్న జట్టు ఉత్తమోత్తమం. అరవై నల్గురున్న జట్టు ఉత్తమం. మృదంగాది వాద్యములు మోయించువారు, గాయకులు ఇందుందురు.

4. యజ్ఞము - పెండ్లి - పట్టాభిషేకము - నగర ప్రవేశం - గృహ ప్రవేశం - జలక్రీడ - ప్రియసంగమము - వ్రతము - మహాదానం - పుత్రజననం - యాత్ర - పండుగ - పరీక్షణ - ఉత్సవం - విజయానందం - ప్రతిష్ఠ - ఇష్టార్థ సిద్ధి - దేవపూజ - ఇవి నృత్త సమయాలు.

5. పేరణి - ప్రేక్షణము - హల్లీసకం - రాసకము - సూడ - చర్చరి - ఘటిసణి - బహురూప - శివప్రియ - చిందు - కందుక - భాండిక - కోల్లాటి - మున్నగునవి నృత్తభేదాలు. ఇవి మార్గ - దేశిభేదాలతో ప్రయోగములుగ నున్నవి.

3

దేశీయమగు స్థానదేశములు[1] నిలువఁగా
దేశిపాదక్రమము[2] ధీరలన్ వెలయఁగా
దేశీయచారి[3] మహాశయమ్మొనరఁగా
దేశీయలాస్యాంగ[4] దీప్తుల న్నిలువఁగా
దేశీయ లాస్యములే[5] దీర్చి నటియింపఁగా
దేశీయ లక్షణా దేశమ్ము దెలుపఁగా
నాటినది గోపికా!—మధురముగా
పాడినది రాధికా!

4

విజయోత్సవానంద విశ్వసౌభాగ్యమై
సుజనప్రియానుభవ విజయ ప్రపూర్ణమై
చతుర్విధ యోగమ్ము[6] సంధించు సమయమ్ము
చతురతల[7] ప్రకటించు సంతోష నిలయమ్ము
మహోన్నత కళాత్మక మార్గ[8] దేశీయులు[8]

1. 'భవంతి దరజీవాః ప్రాయేణాభినవ ప్రియాః అతస్తత్ప్రీతయేఽన్యాపి యద్యదుత్పాద్యతే నవమ్. నృత్తం తత్ స్మృతం దేశీ తద్దేశానుసారతః' అని జాయసేనాపతి తన నృత్తరత్నావళిలో చెప్పినాడు. అనగా రాజులకు క్రొంగొత్త విషయాలపై ప్రీతి గనుక, వారి ప్రీతికై క్రొత్తక్రొత్తగా ఏ నృత్తం కల్పింపబడునో అది ఆయా దేశముల ననుసరించునది దేశి. వివిధ వలపిన పద్ధతులే స్థానములు. దేశీ పద్ధతిలో స్థానములు ఇరవైమూడు.

2. దేశీ పాద విన్యాస పద్ధతులు పదునారు. నిర్వాయుల.

3. ధారియున పాదచలనము. దేశీ పద్ధతిలో ఇవి మూడు విధాలు. (1) భౌమి (2) ఆకాశి (3) సంకీర్ణ. ఒకేసారి భూమిపై, పైన పాదచలనంచేసి చూపవలసినవి నాల్గు.

4. మార్గ పద్ధతిలో లాస్యాంగములు పది మాత్రమే. దేశీ పద్ధతిలో నలుబది యారు. లాస్యాంగమన సుకుమారమైన అభినయం లాస్యం. ఇది తౌలిక కరణ అంగ

సహితముగ లాస్యాంగ[10] సహజప్రభావములు
ఆపినది గోపికా! — మధురముగ
పాడినది రాధికా!

5

బృందావనిన్ వాద్యబృందమ్ము గొలువంగ[11]
బృందావన సారంగన్[12] దాన రాగాంగ

హారాలతో స్త్రీ లలితంగా ప్రదర్శించునదే లాస్యం. తరువాత పదార్థాభినయాత్మకమై యుండును. ఈ రెంటియందు లాస్యము ఏకహార్యమగును. ఇందు పెక్కు పాత్రలు చేరవచ్చు. అటయిన నిది పిండీబంధమగును.

5. స్త్రీ పురుషుల పరస్పర భావ విశేషమే లాసము. దానికి దగు అర్థము కలది లాస్యము. కామోల్లాసహేతువై మృదువైన అంగ విక్షేపములతోఁ గూడినది. ఇది స్త్రీలే ప్రయోగింపవలెను.

6. నాల్గువిధాలైన అభినయం నాట్యయోగమని పెద్దలందురు. ఆంగికం - వాచికం - ఆహార్యం - సాత్త్వికం - 'ఆంగికో వాచికాహార్యౌ సాత్త్వికశ్చేత్యసౌ పునః, చతుర్ధా కలితో యత్ర తద్ధి నాట్య ప్రతిష్ఠితం' వృ.ర.

7. చతుర్విధాభినయంలో చాతుర్యం ప్రదర్శించుట.

8. భావము నాశ్రయించినది పదార్థముల నభినయించునదగు స్వరూపము గలది - నృత్యము. కాన ఇది శాస్త్రీయమై లక్షణానుగతమైనది. నాట్యవేదమునుండి వెడలినది, మహర్షులు కనుగొనినది, సజ్జనులు ప్రచారము చేసినది. కావున నృత్యం, నృత్తం, నాట్యము, - 'మార్గము' అను భేదమయ్యెను.

9. నాట్యమునకు అభినయంలో ఎప్పుడే ఆ పాలను తప్పిపుచ్చకానేది, ఆయా దేశ ప్రజల అభీష్టానుసారముగా నేర్పడినది - 'దేశి'

10. చూ:— గోపికాలాస్యం 3వ పదము అధోపీఠిక.

11. నాట్యమునకు ముందుగా వాద్యములు ప్రయోగించుట చూ:—కృష్ణ తాండవం 15వ పదము అధోపీఠిక.

12. ఇది ఖరహరప్రియ జన్యరాగము-'సరిమ పనిస-సనిప మగరిస' అనేవి స్వరాలు ఆరోహణలో చతుశ్శ్రుతిఋషభం, శుద్ధమధ్యమం, చతుశ్శ్రుతిధైవతం, కైశికి నిషాదం - అవరోహణంలో సాధారణ గాంధారము ఎక్కువగా వచ్చును.

సంప్రదాయము నించి సాగించి స్వచ్ఛతన్
గుంఫితగమకముల[13] న్నాలపించి కచ్ఛపిన్[14]
మేళవించిన వాణి మేలమాడఁగ మెచ్చి
హాళిమై కృష్ణునకు సంబళిన్ చేకూర్చి
ఆడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

## 6

కుటిల కుంతల ఫాల ఘటిత సీమంతమ్ము
ఘటిత రత్నప్రభాచటుల తరలాంచితమ్ము
కేతకీ రేఖాగ్ర కేశబంధ విధమ్ము
వితత పుష్పవిలాస విన్యాస గంధమ్ము
చలిత స్ఫిగంతర[1] స్వర్ణ గుచ్ఛాగ్రమ్ము[2]
వలిత వేణీక్రమము వర్తింపఁగాఁ జెమ్ము[3]

13. రాగాలాపమునందు తుమ్మెద ఝంకారమువలె స్వర గమక మొనర్చుట లేక మూర్ఛన మొనర్చుట.

14. సరస్వతీదేవి వీణ.

1. చలింపఁబడు యొత్తయిన పిరుదుల భాగము. 'స్ఫిగౌ కటి ప్రోథా' అని నిఘంటువు. 2. బంగరు కుచ్చుల కొవలు.

3. జడను తెరపయి విసిరివేయుట - కూచిపూడి నృత్యంలో భామ కలాప మనేది ఒక నృత్య కళాఖండం. అందు 'జడపట్టు' (జడాకలాపం) విధానం ముఖ్యం. నాయక (భామ) రంగస్థల ప్రవేశానికి ముందు ఈ జడపట్టు విధానం ప్రదర్శించవలెను. జడను తెరపై విసిరివేయవలెను. తనకు (నటునికి) సకల శాస్త్ర పాండిత్యమున్నదని, సభలో విద్వాంసులున్నచో తన్ను పరీక్షింపవచ్చునని సవాలు చేయుట. విద్వాంసులు పరీక్షించిన మీదట పాత్రధారి ఓడిపోయినచో ఆ జడ కత్తిరించి వేయవలెను.



ఆడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

**7**

బ్రహ్మాండ భాండమున బ్రహ్మమడఁగిన లీల
బ్రహ్మాది దేవతలు పరమాఁ గనుగొను లీల

క్రాంతదర్శన[1] భావకాంతి కిరణము లీల
చింతనామృతపాన చిత్తాంతరము లీల
గోపగోష్ఠీ హృదయ గోప్యమ్ము గను లీల
శ్రీపతీ హృదయమునఁ జెలువొందు సిరిలీల

నాడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

౮

అలకలన్ బులకించి యాణిముత్తెములూరి
నిలిచెనన్ జెన్నునన్ నెన్నుదిటిపై జారి
తిలకమ్ము తిన్నఁగాఁ దీర్చి రక్తిమ గూరి
పొలుపుగా ముక్కెరన్ బొందుగైకొని మీరి
వలుదపాలిండ్లపై ఘట్టుమని ప్రిదిలిపడ
నులివడుచుఁ జెమ్మటలు నూఁగారుపై నాడ

నాడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

౯

చెంగావి పావడన్ జెన్నొందు కటిబిగువు
రంగారు కుచ్చెళ్ళహంగు పొంగుల హొరువు
బంగారుపేటులన్ బసిస్పృతిమ్మగు వెలుఁగు
చెంగుచెంగున నడక లంగుగా నిడు సడుగు

1. ఇంద్రియాతీత విషయ పరిజ్ఞానమును సూక్ష్మపరిశీలనము చేయుట.

గిలుకుమెట్టెల రవళి చలికించి కులికించి
విలంబిత గతి[1] మీర వేడుకల్ బచరించి

ఆడినది గోపికా — మధురముగ
పాడినది రాధికా!

## 10

దర్పసరణమ్మునన్[2] దర్పమ్ము చూపించి
కూర్పరమ్ములు[3] ముడిచి కుంచితమ్ముగ[4] నుంచి
బాహుప్రకారమ్ము ప్రకటింప దశకమ్ము[5]
బాహువుల్ విదలించి పక్షవంచిత విధము[6]

1. నర్తనము (గతి - నడక) ద్రుతము - మధ్యము - విలంబితము అని మూడు విధాలు. ఇవి ఒకదానిలో నొకటి కలిసి సంకీర్ణములగును. తాళముల (తావళ) దీర్ఘము, అల్పము, అను కాలములన్నింట నీ మూడు విధాలుండును. 'నర్తనే గతి యస్త్రిస్రో ద్రుత మధ్య విలంబితాః॥ దీర్ఘాల్ప తాల కాలేషు సంభవ న్త్యపిలేన్వపి' నృ. ర. ఒక జానెడు (తాళము) దూరమునకు రెండు జానల కొలసారి అడుగువేయుట విలంబితము.

2. అది ప్రైష్టప స్థానము. (ఒక పాదం సమంగా వుంచి రెండవ పాదం కొంచెం ముడిచి అడ్డంగా ముందుకు సాగుటు) అంగుంటి ఒక పాదము ప్రక్కకు త్రిప్పి ఆపైపున అడ్డముగా వక్రిమానలె దేహము త్రిప్పి ముగింపున పతాక పాటము ప్రత్యక్షముగా నున్నచోట పర్యుట.

3. మోచేతులు - మోకాళ్ళు.

4. సమ - అగ్రతల సంచార - కుంచిత - ఉద్ఘట్టిత - అంచిత - అను పాద లక్షణము లందలివి. కుంచితమున - మడమ మీదికెత్తి వ్రేళ్ళను నడిమి భాగమును, వంచించునది. ఈ పాద లక్షణాలను కొందరు పదిభేదాలుగా సూచింతాను.

5. పది విధాలైన బాహు ప్రకారాలు. ఊర్ధ్వగత - పృష్ఠగత - తిర్యగ్గత - స్వస్తిక - మండల - అనవిద్ధ - అంచిత - ఆవిద్ధ - కుంచిత - అధోముఖ మనేవి.

6. రెండు త్రిపతాక హస్తములు ముందుగా నడుము మీదికి ఎగదట్టినది. 'వినసాగ్రే కటి శీర్షే త్రిపతాక కరౌ యది - పక్షవంచిత నామాసౌ అనయో ర్దేవత

హస్తముల భావోదయమ్ము వారి తెలిసి పలపింప
ప్రస్తావనోచితము వర్తనలు’ వివరింప
నాడినది గోపికా! — మధురముగ
పాడినది రాధికా!

## 11

దశావస్థాక్రమము[1] దర్శనీయమ్ము భా
నశబలతో మహానుమ్ము వర్ణనీయమ్ము భా

యోర్జున' - ఇందుకు వినియోగము 'ఊర్ధ్వోరభినయే భేదే వినియోగో వియుజ్యతే' అభి. ర. కాపీ. దీవినే నృత్తరత్నావళికారుడు మరో విధంగా సూచించాడు. 'త్రిపతాకా కటీ మూర్ధ్ని దత్తాగ్రో పక్షవంచితో' అనగా ఒక త్రిపతాకం కటిని, ఇంకొకటి శిరమును కొనంతో తాకిన పక్షవంచిత హస్తాదు.

7. మృదంగాది వాద్యములు ప్రయోగింపుటలోని హస్తలక్షణములలోనిది. కర్తరి - సమహస్తం - హస్తపాటీత్రయం - వర్తన దండహస్తం అనేవి. వర్తనలో మొదట కుడిచేతను, పిమ్మట ఎడమచేతను నాల్గు ప్రపాతములు చేయుట (ప్రహారములు ఇందుకు సంగీత రత్నాకరంలో - 7వ అధ్యాయం 'బహూనాం కరణానాం సమస్తవ్యస్త యోజనాత్ క్రమాద్ధృతాది వైచిత్ర్యాద్వస్తేఽత్ర సహస్రశః' ॥848॥ - 'వర్తనాశ్చతురో హస్తాః కోణాకర సంభృతా తే తేషా మనతిక్రమ్య భూరి భంగి ధృతో ధుః ॥849॥ - 'తేద్వస్తే యది లక్ష్యైకై శ్చాలకాః కీర్తితా స్తదా' - వర్తనలు ఇరువదినాల్గు - పతాక, అరాళ, శుకతుండ - అలపద్మ - కటకా ముఖ - మకర - ఊర్ధ్వ - అవిద్ధ - రేచిత - విరంబి - కేశబంధ - పాల వర్తనిక - (ప్రవర్తిత) కక్షవర్తనిక - ఉరోపవర్తిక - భుజగవర్తిక పద్మ, దండ, పల్లిక, అర్ధమండల, ఘాత (భాత) వర్తిక - లలిత - వలితగాత్ర ప్రతివర్తనా - అనేవి - మరియు అంగరచన (మేకప్) MAKE-UP: పురుషుడు స్త్రీ రూపము - స్త్రీ పురుషరూపము వేయుటలో (పాత్రధారణ చేయుటతో తన రూపమును మరుగుపరచుకొనుటను 'ప్రవర్తన'మని - అనగా స్వవేషపరివర్తితమైన రూపము, నానా వర్ణసంయోగ నంప్రశ్రయవిధి ఇంతు కలదు.

1. ఇవి నాయిక శృంగారావస్థలు, చక్షుప్రీతి - చింత సంస్మృతి - గుణ కీర్తన - అరతి - తాపము - లజ్జాత్యాగము - గమనము - మూర్ఛ - ధన్యత -

2. రసవదలంకారములలో నొకటి - భావశాంతి (భావమడగుట) భావోదయం (భావం పుట్టుట) భావసంధి (భావమడుగుట పుట్టుటలో ద్వైవిధ్యము) భావ

సిల్ల ద్వంద్వాభినయము లుల్లమ్ము లలరింప
గొల్లభామలు గూడి గోమునన్ గ్రీడింప
గనుసన్నలన్ దెలియు కాంక్షోద్గమము ముంప
ననురాగపరవశమునఁ దభిమాన మునయింప

నాడినది గోపికా! — మధురముగ
పాడినది రాధికా!

## 12

అక్కు నెక్కింపఁగా నిక్కుఁ జన్గవకట్టు
ప్రక్కగా మైవంపు వదలఁ బరికిణీ పట్టు
న్యస్తపదగతులఁ యం దాయందియల సద్దు
హస్తవిన్యాసాన నలరు గాజుల సద్దు

జాలత (భావశాంతి - భావోదయం - భావసంధి మూడును విందు బహుళగా ఉంటును.)

3. తేలికగా శిరో నేత్ర పాద హస్తములచే చేయు అభినయములు (1) అవాంఛ్యము (పాటపాడువపుడు తగిన విరముల నభినయించుట) (2) భావికము (తల - కండ్లు వీనిచే వివిధ భావములు సూచించుచు పాడుచు నభినయించుట) (3) అముభావికము. (పాటపాడు, తాను పాడుచు తల, కండ్లు చేతులు, పాదములతో నభినయించుట) ఈ మూడును ద్వంద్వాభినయములు. చూ:— భరతసార సంగ్రహము.

4. పాదములు పెట్టుట యందలి విధానములు, 'తత్ర చాతురశ్ర్యమూలం స్యాత్ తెంగస్య జీవితం' అని అభినవ భారతి. పాశ్చాత్యనృత్యములందు ప్రారంభ స్థానాలు ఆరు. (Fundamental Positions - Duncan System) చూ:— 'Dance, A National Art' by Eleanor Elder. ఈ గ్రంథంలోని తొలి అయిదు పద్ధతులను పాదములుంచుట ఎట్లో E. Scott వర్ణించారు.

1వ పద్ధతి:— రెండు పాదముల మడమలను చేర్చి సమంగా వుంచుట (Heels together)

లేఁగౌను యసియాడ లేనగవు పారాడ
బాగైన కటిసూత్ర పతకములు దారాడ
నాడినది గోపికా!— మధురముగ
పాడినది రాధికా!

## 13

భ్రమణా వేగమ్ములోఁ బట్టుపావడ యెగసి
భ్రమితోరు నును వెల్గు పసిడి మిసిమిని వెలసి
అర్ధోరుకమ్ములో నడఁగడఁగి ప్రకటింప
అగ్రస్ఖలిత పాద మాక్షిప్తముగ" నిలుప

2వ పద్ధతి:— కుడికాలి పాదం ప్రక్కకు వుంచుట (Move right foot to the side.)

3వ పద్ధతి.— కుడికాలి పాదం ప్రక్కకు త్రిప్పి మడమ ఎడమకాలి పాద మధ్యమున చేర్చుట Bring right heel to the hollow of the left foot.)

4వ పద్ధతి:— కుడికాలి పాదం ముందునకు చాచి వుంచుట (Advance right foot.)

5వ పద్ధతి:— కుడికాలి మడమను ఎడమకాలి పాదము బొటనవ్రేలి ముందుంచుట. (Bring right heel to left Toe). అట్లే ఎడమకాలి పాదమును.

5. నేర్పు.

1. కౌశలను సగము కప్పుచున్న వస్త్రము - చల్లాడము. 'పరస్త్రీణా మర్ధోరుకం - ఊరోర్వర్ధాన్ ప్రావకం అంశుకం చండాతక మిత్యుచ్యతే.

2. ఒక పాదమును అడ్డుగా జార్చి చలింపజేయుట. ఇది రేఖ పాద భేదము. 'అర్ధస్ఖలితకా తిర్యగేకాంఘ్రేః స్ఖలనం స్మృతా' - వృ.ర.

తతఝణుత తఝ్ఝణుత తాళమాన మృదంగ
తతవాద్యముల్[8] మ్రోయ ద్రుతగతులు వెలయంగ
నాడినది గోపికా!——మధురముగ
పాడినది రాధికా!

## 14

మూఁగు ముంగురులలో ముద్దుపాపటబొట్టు
ఆఁగి యుల్లన నూఁగి యద్దు కుంకుమబొట్టు
గుండు చెవిపోఁగులో కొండగోఁగుల పూవు
దండుకొనఁ జెక్కిళ్ళ నిండు తళ్కుల ప్రోవు
ఆణిముత్తెపుఁజెల్మి సడ్డభాసయుఁ దెలుప
మునిపెదవి యనువృనన్ ముచ్చటల్ బచరింప
నాడినది గోపికా!——మధురముగ
పాడినది రాధికా!

## 15

సోగకన్నుల నార్ప సోఁకు రెప్పల గాలి
నూఁగు కనుసన్నలన్ దోఁగి ప్రేయసుఁ జెలి
యూడఁగ;[1] ముఖాముఖ స్ననురాగ ముదయింప
చూడఁగాఁ బ్రియురాలి సొగసులన్ బసనింప
కౌఁగిళ్ళ బిగియార నొఁగిమారు భావముల
దోఁగాడి మురిపెమ్ము లొల్కరించిన లీల
నాడినది గోపికా!——మధురముగ
పాడినది రాధికా!

8. వీణాది వాద్యములు.
1. ఏలియూడు=ఇచ్చకములాడు - ప్రియముగా మాటాడు.

16

వర్ధమానస్థాన పదగమన² మలరంగ
అర్ధశశిగమ్ముగ³ పటు జార్చి నిలువంగ
గిలుకు మెట్టెల రవళి గులికె పాదాంగుళుల్
కలికి కులుకులతోన మెలఁకువల విల్లులున్
వ్రజప్రజసమూహమున⁴ నర్తించి వలపింప
వ్రజవనిత ఉల్లాస భావములఁ దిలకింప
నాడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

17

నీలివన్నియవాని నలినాక్షముఖవాని
వాలుఁగన్నులు చూపి డోలమానఁగ¹ నూని
ముఖంబునఁ జిబుకమ్ము ముద్దుగొని చిఱునవ్వు
వదనంబును బసరింప మరులుగొను హరిహర్ష్య
పలకించి తిలకించి శిల్పుఁగా నక్కసన్
సాలప్పుఁ బాలుపులఁ దలఁపు లలవముగొన మక్కువన్
ఆడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

18

ముద్దుమోమున నిగ్గుటద్దమ్ము చూపినటు
దిద్దుచున్ కస్తూరి తిలకమ్ము దీర్చినటు

2. దేశిస్థానము. అడుగులు అర్ధముగ మడమలతో మడమ చేరువల్ల చేసినచో నది వర్ధమానము. 'పార్ష్ణిభ్యాం సంగతౌ పార్ష్ణి పాదౌ తిర్యఙ్ముఖే యదా, విధీయంతే తదా వర్ధమానాఖ్యం పరికీర్తితం'

3. చూ:—గోపికాలాస్యం 18వ పదము అధోపీఠిక.

4. ఆలమందల సమూహముల నడుమ.

1. డోలము + ఆనఁగ = దేహము తాకునట్లు.

కాటుకనే గోసగోరం కన్నులన్ దాల్చినటు
వాటముగ ముక్కుగనే బొట్టు పెట్టిన యట్టు
చెలంగు చెన్నులుమీరఁ జెవిపోగు గుట్టినటు
అలరు ముంగురు లల్లనదిబి నిల్చిన యట్టు

లాడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

## 19

నై వేయక మ్ముక్కటి కంఠానఁ దాల్చినటు
పూవనెల్లు కంచుకము నంసమునఁ దొడిగినటు
చముఁగవను కనగించి చనుకట్టు గట్టినటు
నునుపట్టు పయ్యంట మాలుకొల్పినయట్టు
పసిడి పావడ కటిన్ బడిలముగఁ గూర్చినటు
పసుపుపారాణిఁ దాఁ బాదాలఁబూసినటు

లాడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

## 20

పాలుజడ కవరించి పూలు గ్రుచ్చినయట్టు
మేలైన గంధమ్ము మెయిఁ బూసి మురిసినటు
కరములను బంగారు గాజులను దొడిగినటు
వరనూపురమ్ములను బదములన్ దాల్చినటు
రత్నమేఖల కటిన్ బ్రకటించి చేర్చినటు
నూత్నభావమ్ములన్ నునుసిగ్గు గూరినటు

లాడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

## 21

కొనవ్రేల లత్తుకన్ గొలంది కైకొనినంత
మునిపెదవులన్ బూయ ముద్దుగా నిడినంత
అరాగబిందువున నందమగు నీలిమను
హైహాస్యముగఁ[1] దోప వైలక్ష్యమున[2] మోము
మోమోడి త్రిప్పఁగా బుగ్గపైనది చిక్క
ఆ ముద్దు గోపాలు నటగాంచి తాంబూల


నాడినది గోపికా—మధురముగ
పాడినది రాధికా!

## 22

నెన్నొసలపై నెన్న తిన్నఁగాఁ గాఁ జేయ
చిన్నికృష్ణుండు వంగి చిటికెలోఁ దాడాయ
'అమ్మ! చిక్కితి' వంచు నడుగులో నడుగిడుచు
కన్నుసన్ బని వెన్క నిక్కి గుబ్బలఁ గ్రుచ్చి
'వంకకో, యీ ముద్ద తొందరేలర?' యంచు
ఎవచ్చి పొదువుకొని 'విద్ధకమ్మిది'[3] యంచు

ఆడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

1. విహాసత్వముగ.
2. విస్మయంతో గూడిన భావమున.
3. ఆలింగనమంటు ఆలింగనసౌఖ్యం పొందక కౌఁగలించుకోవాలనే కోరి కతో మన్సు స్త్రీ పురుషు ఒకరినొకరు తమ ప్రేమ సూచించుకోనేందుకు ఉప యోగించే కౌఁగలింతలు నాలుగు: స్పృష్టకం - విద్ధకం - ఉద్ఘృష్టం - పీడితకం - అని. ఇందులో ప్రతిపుటు వివరించినవి, తూర్పుంతరగాని: యున్నప్పుడు స్త్రీ అతని దగ్గరున్న వస్తువును అందుకొనే దానిలాగా సమీపించి వానిని తన స్తన్ములతో



## 23

మురిపెమున మొల్లలన్ ముసుముసఁగా ముసిలోన
దరియు గోపకిశోరు తర్జింప రోషమున

గ్రమ్మటి - అప్పుడు పురుషుఁడు స్త్రీ కౌగలించుకొనుట. 'ప్రయోజ్యం నాయకా స్థిత ముపవిష్టం వా విజనే కించి ద్గృహ్ణతి పయోధరేణ విధ్యే న్నాయకోఽపి తా మవపీడ్య గృహ్ణీయాదితి విద్ధకం'—అని వాత్స్యాయనుడు.

వెంటాడి వెన్నుఁడా వేనలిని రొదుపునన్
దండుకొని గుప్పిటన్ నిండుకౌఁగిలిలోన
అధరపానము చేయ యత్నింపఁ దా మెచ్చి
మధురముగ నిమిరెర మ్మ[1]లరించి ముద్దిచ్చి

ఆడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

## 24

లాలాటికావిధము[2] లలిమీరఁ గౌఁగలిన్
బాల పల్లవహస్త పాటలాంచితరుచిన్
చెక్కిళ్ళనొక్కి వీక్షింపఁ గన్నాపలో
మక్కువన్ దనమోము మారుగా నందులో
చిన్నికృష్ణుని గాంచి చిఱునవ్వులున్ గురియ
వెన్నుఁడున్ సతిన్; సతి కన్నులన్ గని వెలయ

నాడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

1. స్త్రీ పురుషుని మీద నమ్మకం లేక సిగ్గుపడుచుండగా పురుషుడు తన్ను ముద్దు పెట్టుకొనుమని బలవంతం చేసినచో, స్త్రీ పురుషుని ముఖంమీద తనముఖాన్ని యుంచి సిగ్గుతో నూరకుండుట. ఇక్కడ ముఖ మన పెదవులు. 'బలాత్కారేణ నియుక్తా ముఖం ముఖే మాధత్తేనతు విచేష్టిత మితి నిమితకం' - అని వాత్స్యాయనుడు.

2. ఇది. స్త్రీ పురుషులు ముఖంలో ముఖము, కండ్లలో కండ్లు నొసటితో నొసలు తగులునట్లుగా నుంచి కౌఁగిలించుకొనే విధం. 'ముఖేముఖ మా సజ్యాక్షిణీ అక్ష్ణోర్లలాటేన లలాట మాహన్యాత్సా లాలాటికా' - అని వాత్స్యాయనుడు.

## 25

చౌసీతి బంధములఁ[1] జరియించి రేయెల్ల
గోసర్గమున[2] లేచి గోటితో[3] కురులెల్ల
సరిచేసి ముకురమునఁ జన్గవన్ సవరించి
అరచందమామవలె నంటునొక్కులుగాంచి
గోపాలు రూప మపురూపమ్ముగాఁ దలఁచి
శ్రీపాదరేణువును శిర్సు నక్కున వలచి[4]
ఆడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

1. స్త్రీ పురుష సంయోగమునందు ఎనుబదినాల్గు రతి బంధములు. ఇంతను మువి మఱికొందరు. గ్రామ్య బంధాలు. 2. ప్రాతఃకాలం 3. చన్గవపై నుండిన ంద్రునివలె నున్న నఖక్షతాలను చూచి వానివల్ల కృష్ణుని రూపాన్ని తలచు అతని పాదములను ప్రేమతో మనస్సున నుంచినదని, మఱియు నఖక్షతాలకు ద రేణువను కర్పూరము నద్దుకొన్నదనియు భావం. నఖక్షతాలు రూపవత్, నవ స్తులని రెండు విధాలు. ఏదైనా ఒక వస్తువు ఆకారాన్ని అనుకరిస్తూ ˈగించే నఖక్షతాలు రూపవత్తులు. ఏ వస్తువు ఆకారాన్ని అనుకరించక ేవి అరూపవత్తులు. రూపవత్తులు - అచ్ఛురితకం - అర్ధచంద్రాకారం - లాకారం - రేఖాకారం - వ్యాఘ్రనఖం - మయూరపదకం - శశప్లుతకం - పత్రకం - అవి ఎనిమిది. స్త్రీ పురుషుల అనురాగాన్ని వృద్ధిచేయడంలో క్షతాలు, నఖక్షతాల ఉపయోగం. 'శరాచ్ఛురితక మర్ధచంద్రో మండలం వ్యాఘ్రనఖం మయూరపదకం శశప్లుతిక ముత్పలపత్రక మితి రూపవత్సు ం' - 'వావ్యత్పలుకరం కించి దనూన నిపర్ధనం నఖదంత సముత్థానాం ం గతయో యుద' - కంఠానికి ప్రక్క భాగాల్లో స్తనాలకు వెనుక భాగంలో ంద్రాకారంగా నఖక్షతాలు చేయుట అర్ధచంద్రకం. 'గ్రీవాయాం స్తన పృష్ఠే నఖ పద విశేషోఽర్ధ చంద్రకః' - అని వాత్స్యాయనుడు. - నఖక్షతాలు స్త్రీ నుభవానికి చిహ్నాలు. వానిని చూచుకొన్నప్పుడు స్త్రీ తాను పురుషునివల్ల న రతి అనుభూతి జ్ఞాపకం చేసికొని ఆనాటి తన ఆనందానికి కారకుడైన వి స్మరిస్తుంది. వానిపై అనురాగం వృద్ధిచేసికొంటుంది.

## 26

హైదీవ కందలికల మధ్యమే కసరాక
మీఁదు మీఁదుగ నెగురు మేఖలయు వడిబోక
ఆ కంపితమ్ములో వలసతయుఁ బైపోఁక
పేఁకగా 'శాంతరస'[1] వీక్షణమ్ములు ప్రాఁక
ప్రావృత పదాంకములు[2] భంగిమలు ప్రకటింప
ప్రావృషా సమయ కంపాలత స్మరపించి

ఆడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

## 27

తెలిపట్టు వలిపమ్ము మిలమిలల కప్పులో
మలసి నూఁగెడు బొండుమల్లియల కొప్పులో
అక్కలిన్ మూఁపుపై నంటి యంటకఁ దారి
నిక్కు చన్గవపైని నిల్చి నిల్వక జారి
పొంగారు నూఁగారు కంగారుఁ గైకొంట
సంగ్రైస నడుముపై నాడఁగాఁ బయ్యంట

ఆడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

1. ఇది నవర్యష్టలలో నొకటి సంతోషంబేతను, ప్రసన్నతచేతను పుట్టినది. కామావస్థకు లోబడినది. కనుబొమలాడించుచుఁ గ్రేగంట చూచుచున్నది. 'హర్షోత్పన్నా ప్రసాదోత్థా కామం కామదశావతా. శృంగారేఽవిషమా శాంతా ద్రూక్షేపాంగసంగతా'

2. ఇది దేశిపాదము. లీలతో అంగలతను త్రిప్పి పాదమును ఉద్వృత్తము (పైకెత్తి) చేయవలెను. ఇది మన్మథునకు క్రీడోద్యానము. చూ: నృ.ర. 'లీలాయాంగలతా యత్ర వలితా వరణం భవేత్. ఉద్వృత్తం ప్రావృతం తత్ స్యాత్ పుష్పేషోః కేళికాననమ్'.

## 28

అహి శీర్ష హస్తమ్ము[1] లట్టిట్టుఁ బట్ట
సహిమీర శిరముపై వాలుచూపులు ముట్ట
నాగసర్పితకరణా[2] వేగమ్ము గమకించి
ఊఁగి పెడమొగముగా నూరుపాదములుంచి
విధుతమున[3] దేహమ్ము విదలించి ద్విసరగతి[4]
పదుగులోఁ బడగెత్తి పాములాడిన రీతి
నాడినది గోపికా!__మధురముగ
పాడినది రాధికా!

1. సర్పశీర్షహస్తము పతాకహస్తము యొక్క అరచెయ్యి కొంచెం పల్లంగా వంచిపట్టవలెను. ఇది గంధము - పాము - మెల్లగానను మున్నగువానిలో నుపయోగము. 'పతాక తల నిమ్నత్వాత్ సర్పశీర్షకరోభవేత్' - 'చన్దనే భుజగే, మందే, ప్రోక్షణే. పోషణాదిషు.'

2. రేచితములై హంసపక్షములను హస్తములు (సర్పశీర్షమందలి చిటికెన వేలు చాచిపట్టినది) క్రమముగా తిరుగగా, పాదములు స్వస్తికములై (హంసపక్షములు పార్శ్వములకు చేర్చి ఇతర చేతిపై మణికట్టుల చేర్చినది) వివివతి పరివాహితమై యుండుట - ఇది తరుణసరములందు వినియోగము.

3 వేగంగా శరీరము చలింపజేయుట.

4. అన్ని దిక్కులందు చేయఁగిన గతులు మూడు. ఏకసర - ద్విసర - త్రిసర - అనేవి తాళంతో సరిగా సహజంగా అడుగుపాగుట ఏకసరగతి - ఒక పాదము ఒకసారి పెట్టి దానిదగ్గర నేలరాయును, మరొక పాదము పెట్టుచూ మొదటి పాదము ముందుకు సాగుచు మార్పుమార్పు చేయుట ద్విసరగతి - మొదటిది యడుగు మూడుసార్లు రెండవది రెండుసార్లు మొదటిదానికి నడచుట త్రిసరగతి. 'స తాలా సహజా పాద సృతి రేకసరా మతా। సత్వరాదగ్రం వినిక్షిప్య నిక్షిపేత్ చరణంపరమ్। ఉత్సృష్ట ఏకచే తస్య న్యస్య స్వాగ్రం పురస్సరమ్ యస్యాం వర్యాయతో వేరైః ద్విసరేయ ముదీరితా॥ అస్యామేవ యదా పూర్వః త్రివారం చరణ స్సరేత్ ద్వివారం పూర్వవచ్చాన్యః త్రిసరేతి తదా మతా॥' నృ.ర.

## 29

సరిగ శిర మొకసారి పరివాహితమ్ముగా[1]
నీలయు కనుగవ తత్తి విస్మితము[2] చూపంగా
చంచల భ్రూలతా సాంగత్యమున భావ
సంచారిములు[3] వడిగ సాగించుకొని తావ[4]
మల్లుకొనఁ జల్లవిత నల్లమ్ము లలితమై
ఉల్లసిత గోపాల కాసంద నిలయమై
ఆడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

## 30

ఉట్టిఁ బెట్టిన పెరుఁగు చట్టి దింపుచు, గడ్డి
మెట్టుపైఁ బెట్టి యట్టట్టె కవ్వమునొడ్డి
చిట్టిబుట్టినఁ జల్కుఁ జిందు మీఁగడతరక
లిట్టియలపైఁ బడఁగ నిట్టించు గోపాలిక[5]

1. ఒక ప్రక్కనుండి వేరొక ప్రక్కకు మార్చిమార్చి తలనాడించుట - అభావన - ఔత్సుక్యం - రోషం - సంతోషం - లీల - అందు వినియోగం 'పార్శ్వాత్ పార్శ్వం శిరో నీతం పర్యాయేణ పరివాహితం విచార విస్మయామర్ష హర్ష లీలాదిషు స్మృతం॥'

2. స్థాయి దృష్టి: విస్మయమైన. మీద తిరుగు నల్లగ్రుడ్డుతో రెప్పల రెండునూ విచ్చుకొనట్లుంచి సమముగా వికసించిన దృష్టి - ఇది విస్మయమున వినియోగము 'విపులోద్వృత్త తారాంత హృష్ట్యోరయ పుటాంచితా, సమా వికసితా దృష్టిః విస్మితా విస్మయే స్మృతా'

3. నిర్వేదము మున్నగు సంచారీ భావాలు ఏవినే వ్యభిచారీ భావాలనీ వ్యవహారము. స్థాయీ భావాదులందు మునిగితేలుచునుండునవై సంచరించు భావాలు.

4. భా నేత్రాది వికారములచే సంభోగేచ్ఛను తెలుపుచూ కొంచెం వికారము చూపెను. భావము తోచెను.

5. పార్శ్వములందు.

6. క్రీగంటిచూపులు వ్యాపింపగా.

వెన్క దాఁగిన వెన్ను నున్కఁ గన్గొనుచుండి
పుల్కి దాఁ బట్టుకొని ముద్దు లిచ్చుచు గొండ్లి'
యాడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

31

కదలు కదలికలోనఁ గంచుకము ముడివీడ
కొదమ గుబ్బలు పొదలి కొదరి యటునిటు చూడ
గొబ్బునన్ గప్పుకొనఁ గుంకుమార్ద్రి రజమ్ము
అబ్బురమ్మున దోఁగి యక్కునొక్కిన నెమ్ము
పుల్కలన్ బొటదించి పురుడింప విరిదండ
తెల్కులన్నలరింపఁ దమిగూరి నటులుండ
నాడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

7. కుండలాకార నృత్యము. పూర్వము కళ్యాణ కటకంలో ఉత్సవాదులలో శ్రీ బిల్లణాలి స్త్రీ వేషం వేసికొని ఆడిపాడెడిరట; అది చూచి సోమేశ్వరుడను రాజు దానిని చిత్రగోండలీనృత్యమన్నాడట; ఇది చారిత్ర విశేషం. ఇంతకుముందే ప్రాచీనంగా ఈ నృత్యం 'కుండలి' అనే దేవతా స్త్రీకి పార్వతి సంగీతం. కోమలమైన నృత్యం నేర్పినదట; అందున యీ నృత్యం 'కుండలి' అని ప్రాచీనులు పేర్కొనిరి. నృత్తరత్నావళిలో 7వ అధ్యాయమున 'కుండలీ నామ నృత్యాంగం సుకేశిం దివ్యయోషితాం; సంగీతం కోమలం నృత్తం శిక్షయామాస పార్వతీ, తన్నృత్తం కుండలీ మాహుః తత్సంబంధాత్ పురాతనాః' అని వుంది. ఏమైన నిది దేశీయము - ప్రాచీనము. పరమారభోజ నృపతివంశము వాడగు జగద్దేవుడు వేములవాడ ప్రాంతపాలకుడనీ అతని తండ్రి ఉదయాదిత్యుడనీ అతని తండ్రి గోండల క్షోణీపాలకుడనీ కొలనిపాక శాసన మొకటి తెలుపుచున్నది. 'నయ వినయ విలాసో శౌర్య లక్ష్మీనివాసః, కుల విభవ విలాసో గోండలక్షోణిపాలః' అనుట గోండల దేశము మన తెలుగుదేశమున గల ప్రాంతము కావచ్చును. ఆ దేశమున నీ నృత్యము విరివిగా ఆనాదరణ మొందుటచే దీనికి గోండలీ (గొండ్లి) నృత్యమై యుండవచ్చు ననుట చారిత్రక సత్యము.

## 32

సింగారపున్ సిరులు బంగారు రంగులన్
భంగిమలు పొల్పారఁ బ్రకటించు హంగులన్[1]
స్థాయిలక్షణ[2] గతులు సాత్త్విక స్థితులలో[3]
సంయోగమై వెలయు సంచారి[4] విధులలో
నాయకన్ స్వీయయై,[5] యన్య,[6] సామాన్యయై[7]
నాయికాలంకార[8] నటనానుభావయై[9]
ఆడినది గోపికా! —— మధురముగ
పాడినది రాధికా!

1. అలంకరించిన అలంకారము - పద్ధతి - ముస్తాబు.

2. దేనిని విరుద్ధములుగాని, అవిరుద్ధములుగాని మఱుపుటకు సమర్థనీయములు గావో వానిని ఆస్వాదించుటకు మూలమైన ఆ భావమే స్థాయి. ఇందెన్ని సంచారీ భావాలు కలసినా నది యట్లే యుండును. ఇవి ఎనిమిది - రతి, హాస, శోక, క్రోధ, ఉత్సాహ, భయ, జుగుప్స, విస్మయములు. ఇవి సత్త్వమువల్ల బుట్టిన వికారములుగాన సాత్త్వికములు.

3. ఇతరుల సుఖదుఃఖాదులను భావించి యట్లనే యగు స్వభావము - సాత్త్వికము - స్తంభ, ప్రళయ, అశ్రు, స్వేద, వైస్వర్య, రోమాంచ, కంప వైవర్ణ్యములని చెప్పిరి.

4. సాత్త్వికభావాలను రసోత్పత్తికి సహాయంగా చేసే భావాలు. సంచారీ భావాలు ముప్పదిమూడు. అవి నిర్వేదాదులు.

5. స్వీయ - అన్య - సామాన్య అను నాయికా భేదాలలో విది తొలిది. వినయము, ఋజుత్వము, మున్నగు సద్గుణాలు గృహకృత్యములందాసక్తి - పతివ్రత - అయిన స్త్రీ.

6. నాయికలలో రెండవది కన్య.

7. నాయికలలో మూడవది వేశ్య. - ఈ నాయిక ధీరయు, కళానిపుణ.

8. పదునెనిమిది భావ - హావములతో గూడినవి. వీనిని శృంగార చేష్టలందురు.

9. తన తన కార్యములచేత పుట్టిన భావము బయటికి తెలియజేయుచు లోకంలో కార్యరూపం పొందేది. అది కావ్యనాటక నాట్యాలలో అనుభావమందురు.

### 33

తెమ్మెరపైఁ దారాడు తుమ్మెదల్ దులకింప
నెమ్మిపై పువులపై నెత్తికురుల్ చలియింప
ఎగయు కనుసోగలో సాఁగియు చూపులు గులుక
మొగియు చిఱుపెదవులన్ మూఁగు నవ్వులు పలుక
లత్తుకల్ హత్తుకొన నత్తి చేతులఁజంట
జొత్తిల్ల గుత్తముగ గుత్తిచామనగుంట[1]
లాడినది గోపికా! —— మధురముగ
పాడినది రాధికా!

### 34

నిలిమబ్బులపైని నెలకొన్న హరివిల్లు
మాలలుగ దిగజారి మై వెల్గులకు నిల్లు
నిగ్గులన్ విగుడింప నిక్కు కంఠము నూచి
జగ్గైన సిగనూచి జల్లు కన్నులు పీచి
కేకి పింఛము విప్పి క్రీడింప నిలచినటు
పై కప్పు వసనమ్ముపై విచ్చి వెలసి; యిటు
లాడినది గోపికా! —— మధురముగ
పాడినది రాధికా!

1. ఇది బాలక్రీడ. రెండు కొయ్య పలకలందు నాలుగుగాని, ఆరుగాని, ఎనిమిదిగాని, పంౘెండుగాని, గుంతలుండునట్లు చేసి - వానిలో సరిగా నొక్కొక్క గుంతలో నాల్గుగాని, ఆరుగాని, ఎనిమిదిగాని, పంౘెండుగాని, గవ్వలు లేక మతేది వేసి 'వామనం' అని గుంతపై తట్టి ఆ గుంతలోని గవ్వలను తీసికొని ఒక్కొక్కటి చొప్పున నన్ని గుంతలలో వేయుచు, గవ్వలు అయిపోయినచో ఆ గుంతలో నుండి మరలా గవ్వలను తీసికొని అట్లే వేయుచు నాడవలెను. అన్ని గుంతలలోని గవ్వలు ఒక గుంతలోనికి వచ్చేట్లు చేసి 'వామనం' చెప్పాలి. ఈ ఆట నాలుగైదు భేదాలుగా వుంది ఆయా ప్రాంతాల్లో.

## 35

జిలిబిలి చీరఁ[1] గుచ్చెళ్ళు జిలిబిలివోవ[2]
జిలిబిలిగ[3] గజ్జియలు చిందులాడుచు నిలువ
అందియల్ గడియములు హత్తుకొని పురుడింప
అందమగు లత్తుకల్ అడుగులన్ జిందింప
ఝుల్లిగతి ధ్వనుల ఝుల్లుమన నుల్లమ్ము
అల్లల్లఁ గుంకుమల్ చల్లి హల్లీసకము[4]
లాడినది గోపికా! —— మధురముగ
పాడినది రాధికా!

## 36

ఆ చూపులో బెళుకు లా సొంపులో మెఱుపు
లా చెక్కులోఁ దళుకు లా పెదవిలో నెఱుపు
లా భంగిలో నిలుపు లా చేతిలో మెలుపు
లా భాషలోఁ గులుకు లా గజ్జెలో కొలుపు[5]
లా యడుగులో మలుపు లా నడకలో నొడుపు
లా యచ్చరల్ మెచ్చ నోయారమున[6] నడపు[7]

1. చిన్నచిన్న ముళ్ళుగల నన్నని పట్టుచీర.
2. ప్రకాశింపగా.
3. చక్కగా, మనోహరంగా.
4. స్త్రీలు ఒకరునొకరు చేతులు పట్టుకొని మండలాకారంగా తిరు చేయు నృత్యము. ఇది ప్రాచీనమగు నృత్యం. పదునెన్మిది నాటికలలో నొకటి
5. మృదంగాది వాద్యములు ప్రమోయించుట చూ: - కృష్ణతాండవం పదము అధోపీఠిక.
6. ఇది దేశీయ లాస్యాంగము - లౌలిత నృత్యావయవాలు తాళంతోకూడి— ఉత్తరోత్తరంగ సర్వాంగ సుందరమైన నడకతో చాతుర్యవతియగు నర్తకి ఆటలో పెరుగుచుండుట లేక అభివృద్ధినొందుట 'నృత్యస్యావయవాః పూర్వ ప్రక్రాంతాస్తాం యు కిలః గత్యాసర్వాంగశోభిన్యా స్థైర్య న్నుత్తరోత్తరమ్ః నర్తక్యాశ్చతురా యశ్చేత్ ఓయారః కీర్తిత స్తదా' —నృ.ర.
7. అడవులు—ఇది అచ్చమగు దేశీయ నాట్యభేదం. లేపాక్షి వేంకటనారాయణకవి—'నాట్యప్రదీపము' అనే గ్రంథంలో వివరించాడు. ఇవి ముప్పది రెండు.

లాడినది గోపికా! — మధురముగ
పాడినది రాధికా!

37

క్రొందీవె లొండొండుఁ గూర్మి నల్లిన రీతి
క్రొందావి పూవులన్ గొసరి పై కొను రీతి
చికిలిపిట్టలు రెండు పేర్మిఁ గూడిన రీతి
చికిలి ముత్తెపుఁ జేకు చెలఁగి మలఁగిన రీతి
కొదమతుమ్మెద జంట యదరి బెదరిన రీతి
అదటునన్ నవ్వమ్ము కదలియాడిన రీతి

నాడినది గోపికా! — మధురముగ
పాడినది రాధికా!

38

'చల్లమ్మ! చల్లమ్మ! చల్లో!' అనుచు మున్ను
చల్లమ్మఁబోవఁగా - వెళ్ళవలదని వెన్నుఁ
డడ్డపడి చిలిపిగా నాఁచికొని చల్లలున్
గడ్డపెన్న పాల్మీఁగడల్ కొల్లలన్
గొట్టి చేపట్టఁగా - గుట్టుగా వత్తునని
ముట్టి ముద్దెట్టి ఆ మురిపెమున నెత్తుకొని

ఆడినది గోపికా! — మధురముగ
పాడినది రాధికా!

39

అలకలన్ జెమ్మటలు వలయమ్మై దొంగిమీర
లలిత మృగమద తిలక మలకనై జిగియార

వీనిలో కొన్ని మార్గపద్ధతులకు సామ్యమున్నది - జంపదవ - శబ్దా జగ్గడవ - జగ్గుతారదవ - మున్నగునవి.

కరకంకణ ద్యుతుల్ వరముద్రికల[1] నాడ
సరిసెణల్ సరిసరిగ నురముపై జంపాడ
జరత గాగర చెఱఁగు జారి మోఁగాళ్ళపై
సరసరన్ సవరింప సాఁగి మునివ్రేళ్ళపై
నాడినది గోపికా — మధురముగ
పాడినది రాధికా!

## 40

అదె నిహాంచిత శిర[2] మ్మదె విస్మితాలోక[3]
మదియె యుత్క్షేపభ్రూ[4]వదె మందనాసిక[5]
మ్మదె సముద్గమ నోష్ఠ[6]మదె ఫుల్లకపోల[7]

1. హస్తవిన్యాసము - (పతాకాది హస్తములు ప్రదర్శించుట) 'ముద్ర' యన్నది మంత్రశాస్త్ర విషయమున ప్రసిద్ధము. హస్తములు, ముద్రలు నాట్యమునే ప్రసిద్ధములు.

2. కొంచెము మెడ ప్రక్కకు వ్రాల్చి, భుజములను మీదికెత్తిన శిరస్సు - ఇది స్త్రీల గర్వం - బిబ్బోకం - లలితములందు ప్రయోగము. 'గ్రీవాంచితా సమాకిప్తా యత్రాంసా తన్నిహాంచితం - తదేతత్ - స్త్రీణాం గర్వబిబ్బోక లలితాదిషు'.

3. నిర్మలమైన మీద తిరుగు కనుగ్రుడ్లతో రెండు రెప్పలు విస్ఫార కంగా చూచుట.

4. జతగా గాని - ఒక్కొక్కటిగా గాని - కనుబొమలు పైకెత్తుట - 'కార్యామగత ముస్త్యైవ భ్రువోః కర్మనిబోధత, ఉత్క్షేపః పాతనం చైవ భ్రుకుటీ చతురం తథా'.

5. నిశ్చలంగా వున్న ముకుపుటములు 'మందము' అందురు. ఇష్టార్థము తెలియజేయునపుడు అత్రమున విసుకు - చింత - శోకము లందుపయోగం. 'మందాతు నిభృతాస్మృతా', నిర్వేదౌత్సుక్య చింతాసు మందాం శోకే చ యోజయేత్'.

6. క్రింది పెదవి పైదానితోడ పైకి లేచుట - ఊదుట, కనికరించుట, ముద్దు గొనుట, బుజ్జగించుట మున్నగువానిలో నుపయోగము 'ఉత్తరేణ సహోష్ఠస్య సముద్గ మనిదీయతే, పూత్కారా నుకంపాయాం చుంబనే లాలనేపి చ'.

7. విస్ఫారిన చెక్కిళ్ళు-ఇది హర్షమునందు వచ్చును. 'ఫుల్లోవికసితే హాసే.'

మ్మదె సివృత్తగ్రీవ*మాడె ప్రసన్నరాగ*
మ్మని శివుం డగజాత కర్ధాంతరస్ఫూర్తి
వినిపింప ముఖభావ విభవమ్మునన్ దీప్తి
నాడినది గోపికా——మధురముగ
పాడినది రాధికా!

## 41

సోలపద్మమ్ములన్[1] సొగసుందనమ్మిచ్చి
కీలకమ్మున[2] నిందు వలపు పలుకులు గూర్చి
చతురశ్రమును[3] బట్టి జక్కిణిన్[4] బ్రకటించి

8. ప్రక్కకు త్రిప్పబడిన మెడ మరల తనచోటికి తెచ్చుట - ఎదురువచ్చుటలో నుపయోగము. 'స్వస్థానం పునరాసీత నివృత్తాఽభిముఖాదిషు'.

9. స్వాభావిక - ప్రసన్నరక్త - శ్యామ మను ముఖరాగములలో నొకటి - శృంగారము, హాస్యములందు ప్రసన్నముఖరాగ ముపయోగింపవలెను. ముఖరాగమున ముగమునవ్వె 'ప్రసన్నస్తు శృంగారాద్భుత హాస్యయోః' అని - ముఖరాగం లేక ఏ అభినయం ప్రకాశింపదు. అంగికాభినయాపి కిది ప్రాణం. 'ముఖరాగంవినాఽభ్యాం భజతేఽభినయోనహి. అంగికాభినయస్యాస్య ముఖరాగో హి జీవితం' —నృ.సి.

1 చిటికెనవ్రేలు మొదలగు వ్రేళ్ళు సందులు గలవిగా త్రిప్పిపట్టబడిన మొదల నది సోలపద్మమను హస్తము. ఇది వికసించిన పద్మం - పూలుపత్తి - కిరీటం - శ్లాఘించుట - రూపము - చక్కదనము - నర్తనము మున్నగువానిలో వినియోగము 'షల్లపద్మే చ మంజర్యాంకిరీటేప ర్తతేపి చ, శ్లాఘాయాం రూప సౌందర్యేన ర్తనే....' అభి ద.

2. సంయుతహస్తం మృగశీర్ష హస్తముల చిటికెనవ్రేళ్ళు సంధి చేర్చి పట్టినచొద కీలకహస్తము. ఇది స్నేహం, ప్రియవచనములందు వినియోగం. 'కనిష్ఠే కుంచితేశ్లిష్టే మృగశీర్షేతు కీలకః, స్నేహే చ నర్మాలాపే చ వినియోగోఽస్య సమ్మతః.'

3 సంయుతహస్తం - బొమ్మున కెదురుగా కటకాముఖహస్తము (కపిత్థ హస్తంలోని చూపుడువ్రేలు నడిమివ్రేలితో బొటనవ్రేలు పట్టినది) పట్టినయెడల చతురశ్రం. ఇది పెనుగు చిల్కుట - 'జక్కిణి' అను ఆట ఆడుట మున్నగువానిలో ప్రయోగము. 'చతురశ్ర స్మృతో వక్షః పురోగా కటకాముఖా' - 'వియోగో దధి మన్థానే జక్కిణీ నటనేఽపి చ' - అభి. ద.

4. ఒక విధమగు ఆట. పురుషులు స్త్రీలు కలిసి లేక ప్రత్యేకంగా నాట

లత[6] నెంచి సహజంపు లావణ్యమందించి
సంయుతా౽.[6] సంయుతా[7] శ్రయ హస్తభంగిమల
నా యూమయు నధరమున నంగుళిడి సిగ్గిల్ల

ఆడినది గోపికా.....మధురముగ
పాడినది రాధికా!

## 42

పార్ష్ణి విద్ధము[1]నందొం బదిలముగ నిలునంగ
పార్ష్ణి పార్శ్వమ్ము[2] లన్ బదగతులు వెలయంగ

పప్పు. అందు కోవు ఉపయోగింపబడును. (కోవులన కోలాటము వేయుట కుపయోగింపు కర్రలు) - కోవులు వేయుచు చేయు నాట్యము 'ఆక్కిణి'. ఆక్కలిను జాతి వారు చేయు నాట్యము కావచ్చును.

5. రెండుపతాక హస్తములు దోలాకారముగ బట్టినది - స్వభావ వచనమున వినియోగము. 'పతాకౌ దోలికాకారౌ౦తాఖ్యః' - స్వభావనలవారంభే'.

6. రెండు చేతులు కూర్చిన హస్తములు,

7. విడిగానున్న హస్తములు.

1. ఇది దేశిస్థానము. కొంచెము ప్రక్కమోగమైన ఒక కాలి మడమతో ఇంకొక కాలి అంగుష్ఠము చేర్చియుండుట 'కించిత్ పార్శ్వముఖ స్యాంఘ్రేః పార్ష్ణి మన్యన్య యోజయేత్, అంగుష్ఠేన యదా ప్రోక్తం పార్ష్ణివిద్ధాభిధం తదా'.

2. పార్ష్ణిగము - పార్శ్వగము - మడమ వెనుకకు నడచుట - ఇది గజ్జెల నాదించుట యందుపయోగము - ప్రక్కవాటుగా విరుచుటగాని, నడచినగాని, పార్శ్వగము - ఇది మల్లారీయుట, నృత్తమున కూర్చునవు ననేక విధములుగ నడరుచుండును. 'పృష్ఠతః పార్ష్ణినా గచ్ఛన్ పార్ష్ణిగః కింకిణీవిధౌ। తిష్ఠన్ పార్శ్వేన గచ్ఛన్ వా పార్శ్వగః కంటకోద్ధృతౌ, అనసే చ భవేన్నృత్తే నమ్ర్పరో బహుభంగిభిః' నృ.ర.

స్వైరవాంఛిత రీతిఁ[3] బరువడిన్ వివరించి
సారెకున్ లోహడిన్[4] సాపేక్షములరించి
అమరంగ సలగముల[5] నందాలు చిందించి
భ్రమరీల[6] పాటవము పాటముల[7] సంధించి
ఆడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

3. ఇది ఉత్ప్లుతి కరణము. నేలమీద నుండు ఒక కాలి తొడమీద రెండవ కాలిని మోపి అంచితముచేయుట (వంకరగా నుంచుట) 'పాదం యూవిస్థితస్యాంఘ్రే ఊరు పృష్ఠే ద్వితీయకః। విశేష్యాంచిత మూరద్వ్యాత్ యత్ర తద్స్వైరవాంఛితం'-నృ.ర.

4. ఇది ఉత్ప్లుతికరణము. లోహడి యన సమపాదమందు నిల్చి మీది కెగసి, త్రికము (నడుము) అడ్డంగా త్రిప్పి వెనుక మొగమై పడుట. 'ఉత్ప్లుత్య సమపాదస్థః తిర్యగావర్తిత త్రికః। పరాఙ్ముఖ పతే ద్యత్ర లోహడీ సా ప్రకీర్తితా'॥ నృ.ర.

5. ఇది ఉత్ప్లుతికరణము. క్రింది మొగమై మీదికెగసి, విడిపడిన అంగములతో ముందు వక్కల నేలపై పడుట - ఉత్కటాసనముచేయుట 'ఉత్ప్లుత్యా వాఙ్ముఖో వ్యోమ్ని విప్రకీర్ణాంగ్రే పతన్ భువిః ఉత్కటాసన నమారద్వ్యాత్ యత్రే సలగంమతం' నృ.ర.

6. అంతర - బహిర - ఛత్ర - తిరిప - ఉరా - అలగ - ఉచిత - విద్యుత్ - చక్ర - శర - హస్త - కుంచిత - అంగ - అనునవి. భ్రమరీలు. చారీ విధానములకు వీనికి సంబంధమున్నది.

7. పాటము లిరువది యొనిమిది - తాడితపాటము లెనిమిది. ఉద్వృత్త పాటములారు. తక్కినవి సాధారణములు. దేశి వృత్తములో నివి మణిపూసలు - ఎడతెగని కాలితట్టులచే వాద్యముల పాటాక్షరములను 'తకిట' మున్నగువానిని స్పష్టముగా ఉచ్చరించు దానివలె రేఖా సౌష్ఠవము గల పూర్వాంగము కదలింపక నట్టుకత్తె నర్తించుట - పాదపాటవము. ఇట్లే తక్కినవి. 'పాటాక్షరాణి వాద్యానాం పాద పాదైర్నిరంతరైః స్ఫుట ముచ్చారయంతీవ పూర్వకాయ మచంచలం। రేఖా సౌష్ఠవ సంపన్నం దధానా యత్ర వర్తకీ। నకనం కురుతే శోయం పాదం పాటః ప్రకీర్తితః' - భరతకోశము. ఇది దేశీయ లాస్యాంగములో నున్నది.

## 43

చతురముగ[1] బొమలెత్తి సోగచూపులు సోఁక
ధుతగతిని[2] శిరమూఁచి వితాడిత పుట[3]మ్మొక
వైపు యేపుగాఁ గనుపాప లల్లల్లనఁ
రూపములఁ బ్రాపులై ప్రోదిగా నిల్చినన్
అపురూప సౌందర్య మబ్జరేఖావళికి
విపులముగ సరితూఁగ వెలయు వెల్గులు చిలికి
ఆడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

## 44

చిన్నికృష్ణుని మురళి చిలికించు పాట, లో
గొన్న స్వరములన్ దమిఁగూర్చు భావాలలో
పల్కుపల్కునఁ గుల్కు బెళ్కుల న్నొల్కింప
బెల్కు చూపులు గొల్ల చేడియలు పుల్కింప
ముచ్చటన్ మునుసిగ్గు ముచ్చటల హెచ్చరిక
లిచ్చి గుట్టుగాఁ దా వచ్చి తీర్చుకోరిక
నాడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

1. రెండు కనుబొమల కొనలతో కొంచెం మెల్లగా చలింప చేయబడెనేవి చతురభ్రువు. ఇది ముఖము తాకుట మనస్సంశ్లేషములో వినియోగము. 'ద్వితీయ సహితాస్త్రోకా స్ఫురితా మందమందరా చతురాముక సంస్పర్శే హృదానందే చ సంభ్రమే.'

2. ఎడమ కుడిప్రక్కలకు కదలించుట - ప్రక్కలు చూచుట - ఆశ్చర్యం మున్నగువానిలో ప్రయుక్తం 'వామదక్షిణ భాగేషు చలితం తద్ధుతం శిరః' - పార్శ్వదేశావలోకనే జనాశ్వాసే విస్మయే చ' -

3. రెప్పలార్చుట - 'ప్రోత్తి మాహంతు వితాడితమ్'

## 45

డాలుమ్ము[1] నొకసారి డిల్లాయి[2] నొకసారి
కోలాట[3] మొకసారి కొల్లాట[4] మొకసారి
పేరణియు[5] నొకసారి ప్రేక్షణా[6] మ్మొకసారి

1. దేశీయ లాస్యాంగము. చిఱుగాలిచే కదలు తామరాకులోని నీటిబొట్టు వలె విభ్రమముతో నంగములు చలింపజేయుట 'మందానిల చలత్పద్మదలాంతజల బిందువత్। విభ్రుతాంగస్య వంచారో నృత్యేఽహో ఢాలి ఉచ్యతే.

2. భావార్ద్రమైన హృదయము కలిగి హేలచే మందమై సౌష్ఠవము నిండి, అంగవిముల సరళి మధురంగా మండుట - 'భావార్ద్రహృదయం హేలమందరా మందసౌష్ఠవమ్' శ్లథం మధుర మంగం చేత్ డిల్లాయి కథితా తథా' -

3. దీన్ని దండలాస్యమందురు. ఇందు ఎనిమిదిమంది మొదలు అరువది నాల్గురు వరకు స్త్రీ, పురుషులుందురు. రెండు చేతుల రెండు కోలలు (కోవులు) పట్టి వాని నొకదానినొకటి కలుపుతు నటించవలెను. 'స శబ్దం పంచబిందాని కుర్వీరన్ దండ మేళనమ్ -

4. దాతాలు - తప్పెటలు - తాళాలు - మద్దెళ్ళు - తేగంటలు - వాయించు చుండఁగా అంచితము మున్నగు కరణములతో భ్రమరీల చేయుచు - లయము గొప్ప పనులు చేయుచు నాడుట.

5. సమహస్తమను వాద్యము వాయింపబడిన తర్వాత రిగవణిపదం — పై పారం అను యతులతో శుష్కవాద్యం నడపవలెను. అపై ఉపశమనమైన యతితో ప్రేరణి ప్రవేశించి నటించవలెను. ఇది సాధారణంగా పురుషుడు చేయవలసిన నృత్యం - ఛాందోపరి నృత్యమని వివుటుకారులు. దేశపద్ధతిలో నిది స్త్రీ ప్రయుక్తం. సమహస్తముతో వాద్యముల మేళగింపు, యతిప్రహరణం - వాద్యం - పాట - పుష్పాంజలి - ఘుంకారం - రిగవణి - తుందుకం - చమత్కారం - ఆపై గీతాంగవాద్యం - ఉచ్ఛరితమైన యతి - అష్ట ప్రహరణం - దీన్ని 'పుటిల' మని కొందరు. పుష్పాంజలి అన్నాడు. - నృ. ర.

6. కొంత భాగమువేని యాలాపంతో కూడిన ఝుంకారము. దానిపై పదము రూపకం. ఈ రెంటినడుమ ఓతము తప్పక యుండదగును. తరువాత కవిత - అవచ్ఛేదము - మలపము - ప్రహరణం ఇవి ప్రేక్షణంలోని ప్రబంధాలు, వీని పాటాక్షరాలతో సమంగా ఉత్ప్లుతకరణములతో భ్రమరీలతో ఉద్ధతమైన వాని మండలాలలో వర్తించుట - ఇది మిక్కిలి చమత్కారము కలిగించును.

చారణ[7] మొక్కసారి చర్చరి[8] నొక్కసారి
రాసక మ్మొకసారి రసభావ[10] మొకసారి
భాసిలన్ బాలగోపాలుసన్ మదిగోరి
ఆడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

46

మన్ను బొక్కితివంచు మాయదారి నటంచు
వెన్న మెక్కితివంచు వేడుకలు గాదంచు
అల్లరీ డీసంచు నది మేలు గాదంచు
కల్లరీ డీవంచు పల్లగాదని యంచు
ఊర్ధ్వమ్ముగా శిరము నొత్తి యా వెన్ను నటు
ఊర్ధ్వానన తర్జని[11] నుంచి బెదరించి నటు

7. ఇది సౌరాష్ట్ర దేశీయులు ఈ నృత్యము నెక్కువగా చేయుదురట: ప్రాచీనము. అనేకవిధములగు అనుష్ఠానలు. మధురమైన పాటలు పాడుచూ రసోచిత రాగాలాపనలతో దేశ కాకువులతో పాడుచూ—థీ—ధా—థూ శబ్దాలు చేయుచూ—చేతుల దట్టుచు, భ్రమరములతో పాదవిన్యాసములతో లలితంగా ఉద్ధతంగా వర్తించుట—ఇందు స్త్రీ కట్టు చీరకొంగు ముసుగు వేసుకొనవలెను.

8. రాసకమందే నాయికలు వర్ణతాళములతో గూడిన వాద్యాలతో మధురంగా ఆయా ఋతువులకు దగిన రాగాలతో పాడుచూ ప్రవేశించి శృంగార వీరములలో నాయకుని గుణాలు కీర్తించుచూ ఋతువర్ణలతో మండలంగా వసంతోత్సవమున వర్తించుట—

9. పిండి యున్నగు బంధములతో కట్టుబాట్లను ఆశ్రయించి నాయికలు పదునాలుగురు గాని, పండ్రెండుగురు గాని, ఎనిమిదిమందిగాని చేసే నృత్యం.

10. నవరసాలను భావాలతో ప్రదర్శించు నటనము. ఇందు అభినయమే ప్రాధాన్యము వహించును.

11. బెదిరించుట—ఒక సంజ్ఞను దెలుపుట ముక్కు పట్టుకొనుటలో నుప యోగము. 'ఊర్ధ్వస్యోత్తరస్థై తర్జన్య యష్టిమోః గ్రహాదిషు' తర్జని (కటకా ముఖ



లాడినది గోపికా! — మధురముగ
పాడినది రాధికా!

హస్తంలో చూపుడువేలు) ఏడు విధాలుగా సూచింపవచ్చు. ఊర్ధ్వావనమ—
నతము—లోలము—కంపితం — భ్రుంటితం — ఉద్వాహితం — చలం — అని
'పూర్ధ్వానవా నతా లోలా కంపితా భ్రుంటితా తథా, ఉద్వాహితా చలేత్యస్మిన్.
తర్జనీ సప్తధా మతాః పూర్ధ్వానవా భవే దూర్ధ్వ క్రియతేఽరోముఖీనతా, లోలా

47

సర్వాభినయ¹ మహా సామర్థ్యమున్ గనన్
సర్వాంగములు బుల్కఁ శర్వాణి సిగ్గునన్
స్వామి యక్కునఁ జొక్కి సామేను లోఁగలయ
భామామణుల్ వింత భావమ్ములన్ వెలయ
పల్కు చిల్కలకొలికి ప్రాఁబల్కులన్ గలయ
పల్కు చెలిమగనికిన్ ఫక్కు మని నవ్వులయ
నాడినది గోపికా! — మధురముగ
పాడినది రాధికా!

48

లాంగూల² ముందుఁ బొల్పార నామనివేళ
అంగుగా మృగశీర్ష³ మలర వేసవివేళ

పార్శ్వాంతరం యాతా కంపితా స్పందితా స్మృతాః॥ జృంభితాఽళిపుతా కించిత్ కుంచయిత్వా ప్రహరితా' ఉద్వాహితా ప్రజంత్యూర్ధ్వం గచ్ఛంతి కామత శ్చలాః॥ వృ. ర.

1. అభినయములు నూటయిరువది యవి 'అభినయ దర్పణము' అను తెలుగు పద్యగ్రంథమున దర్భా కవిగిరి విచిత్రరాయ పతంనుడు పేర్కొనెను. ఇవి ఈశ్వరాభినయము మొదలు కల్యాణాభినయము వఱకు కలవు చూ:- ఈశ్వరాభి నయమునకు - ఉదా: 'ఎడమపదంబు నెత్తి మొక మించుక ముందర సాచి వెంటవేఁ ఎడమ కరంబు సాచి ధర వింపుగ సవ్యపదమ్ము చక్కఁగాఁ బుడమిని విర్చి పవక్త్ర కరమున్ మదురందు వరాళకంబుగాఁ బిడ నది యీశ్వరాభినయ మిందు విభావసుఁ శైలనందనా!' ఇట్లే తక్కినవి. ఇందు శివుడు పార్వతికి చెప్పినట్లున్నది - అముద్రితము. ఈ కవి త్యాగయ్యకు సమకాలికుడు.

2. పద్మకోశ హస్తమునందలి ఉంగరపు వ్రేలు వంచి పట్టవలెను. 'పద్మకోశోఽనామికా చే న్నమ్రా లాఙ్గూలకో భవేత్.'

3. సర్పశీర్ష హస్తమందలి చిటికెనవ్రేలు బొటనవ్రేలు చాచవలెను. 'అస్మిన్ కనిష్ఠాంగుష్ఠే ప్రసృతే మృగశీర్షకః'

పటల సందంశమ్ముగ[4] వర్షాగమన వేళ
సరిగ శుకతుండమ్ముగ[5] సాగ వెన్నెలవేళ
హంసమ్ముగ[6] హర్షమ్మునందుఁ జల్లని వేళ
సంసక్త పదమ్ముగ[7] జాఱు శిశిరము వేళ

ఆడినది గోపికా! — మధురముగ
పాడినది రాధికా!

## 49

అల నిగ్గుటద్దానఁ జెలువంపు బింబమటు
చెలి చెక్కుటద్దానఁ జెలి మోము చందమటు
కనిపింప వెన్నుఁడా కలికి చెక్కిలి ముద్దు
గొని యెదుట సఖికట్లు కోర్కె దీర్పఁగ ముద్దు
గోపాలుఁ జూచి తాఁ గ్రుంగి నిర్వేదమున
'పో పొమ్ము నన్ను నీ పొందేల'నుచుఁ గోపమున

ఆడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

4. పద్మకోశహస్తమందలి వ్రేళ్ళు మాటిమాటికి చేర్చి విడిచిపెట్టుచుండ వలెను. 'పునః పునః పద్మకోశే సంశ్లిష్టా ప్రసృతా యది, సందంశాభిధహస్తోయం కీర్తితో భరతాగమే'

5. అరాళహస్తమునందలి ఉంగరపువ్రేలు వంచవలెను. 'అస్మిన్ననామికా వక్రా శుకతుండ కరో భవేత్.'

6. హంసాస్యము నడిమివ్రేలు మొదలు మూడువ్రేళ్ళను ఎడముగా చాచి బొటనవ్రేలు చూపుడు వ్రేలితో చేర్పవలెను 'మధ్యమాద్యాస్త్రయోఽఙ్గుళ్యః ప్రసృతా విరళా యది. తర్జన్యంగుష్ఠ సంయోగే హంసాస్యకర ఈరితః.'

7. ఐదువ్రేళ్ళను ఎడముచాచి, కొంచెమువంచి అరచేయి పల్లముగా పట్టిన పద్మకోశము. 'అంగుళ్యో విరళాః కించిత్ కుంచితాగ్రా స్తలం నిమ్నగాః పద్మకోశాభిధో హస్త న్నిరూపణ ముచ్యతే'—

ఈ యారు హస్తములు వరుసగా షడృతువుల నభినయించుటయందు విని



## 50

వృశ్చికపు బుచ్ఛి కాకృతిం దీర్చి పాదమ్ము
కుచ్చించి వెనుక వీక్షించుచున్ దిలకమ్ము
అంగుష్ఠ నఖరేఖ యంటన్ లలాటికిన్[1]
బంగారు వానడటు దిగజార జఘువాన

యోగము. చూ: మాతృభూతయ్య రచించిన 'అభినయదర్పణము' – ఇది తెలుగుపద్య గ్రంథము.

1. వృశ్చిక కరణమందలి (వీపునువంచి పాదము వృశ్చికపుచ్ఛమువలె దీర్చి కరిహస్తమును క్రమంగా ప్రయోగించునది) పాదము వెనుక మొగమై సాగినపుడు దాని యంగుష్ఠముతో నుదుట తిలకము రాచుట — లలాట తిలకము. 'అన్వర్థనామ యత్పృష్ఠం వృశ్చికం చరణం యథా[1] తదంగుష్ఠేన కుర్వీత యత్ర ఫాలే విశేషకమ్ లలాటతిలకం విద్యాత్ విద్యాధరగణావిధమ్' — నృ. ర.

అంగైన కుచ్చెళ్ళు పొంగువారెడు సరళి
చెంగునన్ గజ్జియలు సల్పు ఘల్లుల రవళి
నాడినది గోపికా! — మధురముగ
పాడినది రాధికా!

## 51

సరిగపధ పాస్సరిగ సరిగరిగ సాస్సధప
గరిగసరి పాప్పధప గగరిగరి ధాప్పధప
ధపధసా స రి గ రి గ ప గ రి స గ రి స రి
సపధసా సదపగరి గసగరిస సధసగరి[1]
హరిగీతికా సరళి మురళిలో మోహన[2]
స్వరములన్ బలికింప జగన్మోహనమ్మున
ఆడినది గోపికా! — మధురముగ
పాడినది రాధికా!

## 52

తకధిమిత తకిటతక తకఝుణాత తద్ధిమిత
తక ఝుణాత తద్ధిమిత తకిటతక తకధిమిత
తద్ధిమిత ఝుంఝుణాణ ధిద్ధిమిత ధిమ్మిగాం
ణద్ధికిట ధింధిమిత నద్ధిన్న తోంగిణాం
తైతక్క తక్కతోం దిత్తక్క తగ్గిణాం
ద్రుతగతులం[3] దాళములం బాతరల్[4] దందనా[5]

1. మోహనరాగ స్వరావళి.
2. మోహనరాగము. హరికాంభోజీరాగ జన్యము 28 వ మేళకర్త.
3. చూడుము: గోపికాలాస్యం 8 వ పదం ఆరో పీఠిక.
4. వర్తించుట - సంతోషంతో గంతులు వేయుటవలె నర్తించు విధానము.
5. అపుడపుడు తన్నకారము (తానకర్ణము) చేయుచు రాగ మాలపించి దాని కనుగుణ్యముగ పాడుట.

లాడినది గోపికా! — మధురముగ
పాడినది రాధికా!

## 53

అల్ల వల్లనిసామి యటులనే వత్తునని
కల్లలాడెనటంచు కిలికించితమ్ము గొని
రాకకై కనుగొంచు రాగాతిశయమునం
దేఁకటన్ బడి పొరలి యొక్కతే శయనమున
మెల్లనన్ గాల్గజ్జె ఘల్లనఁగ నల్లమున
ఝల్లనన్ బల్లవించఁగఁ దాఁ దపనమునఁ[6]

నాడినది గోపికా! — మధురముగ
పాడినది రాధికా!

## 54

కమ్మనా తేనియల్ కెమ్మోవి గిన్నియన్
నెమ్మదిగ నందిత్తు నమ్మలిన్ ముచ్చటన్
ముద్దుగా నునుబుగ్గ నొద్దికన్ గ్రద్దుకొన
సద్దులేక యె గూర్తు నద్దుకొని ముద్దుగొన
సొగసుఁగులుక్కల పసన్ వగలు పూపెడు మేని
బిగువు కౌఁగిలినిత్తుఁ బగయేల స్వామియని

ఆడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

6. తపనము: ప్రియురాలికి తన ప్రేమ భంగముకాగా మన్మథావేగమువఁ గలుగు చేష్టితము.

55

తమము నిండినవేళ తలఁపు కై పెక్కురా
తమక మెక్కినవేళ తాళలేకుంటిరా
చలువ వెన్నెలవేళ కలువనై యుంటిరా
వలపు చిల్కినవేళ గిలిగింత లోలసెరా
ఏవేళ రావేల? ఎదురొత్తు[1] లిత్తువని
ఆవేళ నీవేళ నదియేల? స్వామి యని
అడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

56

పూలు పూచెడువేళ పూతావి మత్తురా
గాలి వీచెడువేళ కలియ మనసాయెరా
మబ్బులాడెడువేళ గుబ్బలుబ్బినవిరా
ఎబ్బంగి నివ్వేళ నిబ్బరము నోర్తురా
ఏవేళ రావేల? ఎదురొత్తు లిత్తువని
ఆవేళ నీవేళ? నదియేల? స్వామి యని

1. స్త్రీ పురుషుల కామకేళిఁ దేలువేళ నొకరి నొకరు కౌఁగలింతలు మున్నగునవి యాచరించుట. స్త్రీ తన రొమ్మున పురుషుని రొమ్ము నదిమినచో పురుషుఁడట్లే తన రొమ్మున స్త్రీ రొమ్ము నదుముట. ఇట్లే రతిబంధక్రియ లాచరించునపుడు పురుషు డొనర్చినట్లు స్త్రీయును, స్త్రీ యొనర్చినట్లు పురుషుఁడును చేయుట - సురతక్రియల నిరువు రొక్కసారే చేయుటయని కొందరి యభిప్రాయం. ఆంధ్రసాహిత్యంలో ఈ 'ఎదురొత్తులు' పదప్రయోగ ప్రకాశం ఒక రాధికా సాంత్వన రచయిత్రి 'ముద్దుపళని'దే. - చూ: - 'సామి పైకొని రతి సల్పవో', యను దీపునింపుక 'యెదురొత్తు' లీయవమ్మ. రా. సా. 1. అ. - 'అది చిత్తరి తత్తరలిక హత్తుకొని, తనకు తనక్కుమమ చిలుక తేటపలుకు హాయార్థంబునం దమి చిలుక 'నెదురొత్తు' లిచ్చుచు పాటలేని మేటి గోటి పోటులం జొత్తిల్ల కొత్త నెత్తురుల మత్తిల్లి లిత్తరపు గుత్తంపు చనుగుత్తు లొత్తి. - రా. సా. 4. అ.

ఆడినది గోపికా!___మధురముగ
పాడినది రాధికా!

57

కనులందు భావములు కథలు చెప్పెడు వేళ
వీనులందున మురళి విందుగూర్చెడు వేళ
మనమనసులో మరులు మనసొన్న[1] నిసివేళ
మన మేను లొకటిగా పెనసి కలిసిన వేళ
ఏ వేళ రావేల? ఎదురొత్తు లిత్తునని
ఆవేళ నీవేళ నదియేల! స్వామి యని
ఆడినది గోపికా!___మధురముగ
పాడినది రాధికా!

58

లలితమ్ముగా బాహువుల నూపి మెలివడంగ
కలిత కంకణ ఝుళంఝుళారవ మెసంగంగ
సిగపురులు పుటవీడ నగసి శ్రీకృష్ణుఁగ
నగలోలయు మెడచుట్టి కౌఁగలింపంగ వడిఁ
''లలన! ఇదియేల?'' యన ''నే 'లతావేష్టిత
మ్మ'[2] లరింతు''నని యధరపానమ్ము చేసి తా
నాడినది గోపికా!___మధురముగ
పాడినది రాధికా!

1. మనసొను: సంభోగమునందు కోరిక కలిగియుండుట.

2. లతావేష్టితము: ఇది స్త్రీ పురుషుల కామకేళియందలి ఆలింగన విధా
ములలో నొకటి. మన్మథావేశమున నాయిక తన యెదురుగ నిలచియున్నపు రుషు
నొడలు తన కాళ్ళచేత చుట్టుకొని చెట్టు నల్లుకొను తీగెవలె విడువక కౌఁగలిం
చుకొని కంఠధ్వని చేయుచు నతని క్రిందికి వంచి ముద్దుగొనుట. చూ: యజ్ఞయామాత



59

సయ్యాటలన్ బెఁటులు చల్లు గోరజమంత
వయ్యారి రాధి కా వదనమ్ముపై సుంత

ప్రణీత కొక్కోక కళాశాస్త్రం - ఆశ్వాసం 1. "ఎదురుగనున్న నాయకు ప్రియేశ్వరు దగ్గరి యీడు యోగ్యమున్‌: నరములఁ జొట్టి స్పృశమున గ్రాఁకెరిఁ తీగెయుఁ బోలె గొఁగిటన్‌। నదలక చిక్కనొక్కి తలవంచి గళధ్వను బల్లసిల్లఁగా: నదరము గ్రోలుచున్నయది యారి లతా విధి వేష్టింతంబగున్."
(ఇది వైశ్యదత్తుని సంస్కృత కొక్కోకమునకు తెనుఁగు.)

సోకిన మ్రాన్పడుచున్ సోగకన్నులు నార్చి
పీకమైం గోపికలఁ దాఁకి గౌరవమూర్చి
గోరజము తొలఁగించి కోర్కె తీర్చితి విందు
''రార! నాసామి! రా-రావేల?''[1] యని వాడు
లాడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

60

ఆశ్లేష[2] మనువదన[3] మర్ధచంద్రము[4] లిచ్చి
విశ్లేషమే లేని ప్రీతి[5], కామము తెచ్చి

'ప్రియ మనుకృతవల్లీ విభ్రమా వేష్టయంతీ
ద్రుమ మివ సరళాంగీ మంద సీత్కార దీర్ఘమ్,
వదన ముదితవేలాక్రంద మాచుంబనార్థం
నమయతి వివృతాంగీ యల్లతావేష్టితమ్॥'

1. హాలుని గాథాసప్తశతిగాధ I - 89. ప్రాకృతం 'ముహ మారుఏణ తం కణ్హ గోరఅం రాహిఆఏ అవణేంతో। ఏతాణ వల్లవీణం అణ్ణాణ వి గోరఅం హరసి॥' - సంస్కృతం: 'ముఖమారుతేన త్వం కృష్ణ గోరజో రాధికాయాః అపనయన్। ఏతాసామ్ వల్లవీనాం అన్యాసా మపి గౌరవం హరసి॥ (గౌరవం — గోరజము - గౌరవము)

2. కౌఁగిలి 3. ముద్దుగొను విధాలలో నొకటి - 'అనువదనచుంబనం' రతి చేయునపుడు పురుషుడు స్త్రీ పెదవులు రెండూ తన పెదవులతో గ్రహించి సంపుటంగా కూర్పగా స్త్రీయూ వక్షేపి చుంబించుచు విరువురు నాలుకలతో జగడ మాడుట - చుంబనం చేసేటప్పుడు దాని చప్పుడు చేయవలెను. రెండు పెదవులు చేర్చి చుంబించడంవల్ల 'సంపుటక చుంబనం' అవుతుంది. దానిలో భేదమే ఇది. అంతర్ముఖచుంబనమనీ - జిహ్వాయుద్ధానికి సంబంధించినదనీ వాత్స్యాయనుడన్నారు. ఇందు పొడవుగా చాచికాని, పొట్టిగా చాచికాని, ఒకళ్ళ నాలుకలు ఒకళ్ళు రాపిడి చేయవలెను. 'తస్మి న్నితరోపి జిహ్వయాఽస్యాదశనాని ఘట్టయే త్తాలు జిహ్వా చేతి జిహ్వాయుద్ధం' - 4. ఇది నఖక్షతాలలో భేదం - గో.లా. 25 పదం అడ్డో పేక చూడుము. 5. ఇది నాల్గు విధాలు - అభ్యాసక ప్రీతి - అభిమానిక ప్రీతి—

సంభోగ చాతురీ సంతోష ముప్పొంగ
వైభవమ్మున సరస భావమ్ము గూర్పంగ
అష్టవిధములు నేర్పి యనురాగమును నింపి
తుష్టిమై నెరవ్రాలు నిష్టసఖు హరిఁ దన్పి
ఆడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

61

వ్యాకోశమై కేశపాశమ్ము పడలేదు
వ్యాకీర్ణమై హారయష్టికుచముల లేదు
చకితమై మేఖలయు జఘనాన దిగలేదు
ప్రకటమై నీవియును ఘట్టుమని విడలేదు
ఒకసారికే యిటుల నొగరింతు వేమిరతి![7]
ఇంక చాలు స్వామి! యని యిచ్చుతీరక నరతి[8]

సంప్రత్యయః - ప్రీతి విషయా ప్రీతి - అని కామతంత్రజ్ఞుల వచనం. 6. స్త్రీ పురుషుల అష్టవిధ సంభోగమునకు శృంగారాది రసభావ ఫలమునందుటయే కార్యం - అదే భావప్రాప్తి ఇందు స్త్రీ పురుషులకు కలిగే తృప్తిరూపం. రేతస్సు విసర్జనేగాని స్త్రీ పురుషులకు భావప్రాప్తి కలుగదు. దానివల్ల లభించే సుఖసంతానమే ఫలం. "సహ్యా సత్యాం భావప్రాప్తౌ గర్భసంభవః" - 'ఇతి బాభ్రవీయాః' - అని వాత్స్యాయనీయం. ఈ ఫలాన్ని కోరే స్త్రీ పురుషులకు కామశాస్త్రం క్రమాన్ని సూచించింది. స్త్రీ పురుషులు తొలుత ఆలింగనం - చుంబనం - నఖక్షతం - కామ వికారం - సంభోగం - ప్రీతి - రసభావనలు క్రమంగా ఆచరించి ఆనందం పొంది భావప్రాప్తి ఫలాన్ని పొందగలరు. 'ఆశ్లేష చుంబన నఖక్షత కామబోధః శీఘ్రత్వ మైథున మనన్త సుఖప్రబోధమ్। ప్రీతిస్తతోఽపి రసభావనమేవ కార్యం, సేవం వితాంత చతురా స్సురతం రమంతే' - భరతుడు. దీనిని అష్టవిధ సురతమనీ, అష్ట విధసంభోగమనీ అందురు. కొందరు 'దంతక్షత నఖక్షత కేశగ్రహణాదు లష్టవిధ సురతమన్నారు. 7. స్త్రీ పురుషులు సంభోగవిషయమున కోరిక గలిగియుండుట 'తత్ర సంభోగవిషయ ఇచ్ఛావిశేషో రతిః' - ప్రతాపరుద్రీయం. 8. ప్రియునియెడ

పాడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

## 62

శాస్త్రయుక్[1] జెమ్మటలు గ్రమ్మి జొబ్బిల లేదు
కస్తూరీ కుంకుమలు కరిగి జారఁగ లేదు
ముంగురుల్ సవరించి ముద్దాడఁగా లేదు
అంగ్సైన నఖలేఖ[2] లంటింపఁగా లేదు
ఒకసారికే యిటుల నొగరింతు వేమిరతి?
ఇంక చాలు స్వామి! యని యిచ్చతీరక సరతి
పాడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

## 63

రంగారు నూగారు హొంగు నూడఁగ లేదు
పొంగారు గుబ్బలన్ బొంకమ్ము చెడ లేదు
పెదవులన్ బలుకాట్లు[3] పెట్టి కుట్టఁగ లేదు
ఎదహొత్తి గుత్తముగ విదలింపఁగా లేదు

వ్యతిరేక విషయమై కలుగు వైరాగ్యము. 'అన్యత్రా ప్రీతి రతిః' - ప్రియ వ్యతిరిక్త విషయ వైరాగ్య మరతిః' - ప్రతాపరుద్రీయం.

1. కొంచెమైనను.

2. నఖక్షతాలు. చూ: గోపికాలాస్యంలో 26 వ పదం అధో పీఠిక.

3. దంతక్షతాలు - ఇవి ఎనిమిది విధాలు - గూఢకము, ఉచ్ఛూనకం, బిందువు, బిందుమాల, ప్రవాలమణి, మణిమాల, ఖండాభ్రకం, వరాహ చర్వితకం - 'గూఢక ముచ్ఛూనకం బిందు ర్బిందుమాలా ప్రవాలమణి ర్మణిమాలా ఖండాభ్రకం వరాహ చర్వితక మితి దశనచ్ఛేదన వికల్పాః' - అని వాత్స్యాయనుడు. స్త్రీ పురుషులు నఖక్షతాలతో కలిగే అనురాగానికంటే దంతక్షతాలతో నెక్కువ అనురాగం కల్గుతుంది. 'ఉత్తరోత్త మంతర్సుఖం నయనమితి ముక్త్వా తుంబనమితి దదవ

ఒకసారికే యిటుల నొగరింతు వేమిరలి!
ఇంక చాలు స్వామి! యని యిచ్చతీరక నరతి
నాడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

64

కళలంటి స్థానముల[1] గిలిగింత లిడ లేదు
గళరుతమ్ములం[2] వెడలి కళలు జార్పంగ లేదు

స్థానాలు' - పై పెదవి, నాలుక, నేత్రాలు, నరలి చుంబనానికి చెప్పిన నవ స్థానాలు దంతక్షతాల కుపయోగపడుతాయి. అంటే ముంగురులు, నుదురు, అధరం, కండ్లు, కంఠం, చెక్కిళ్ళు, వక్షస్థలం, చన్నులు, గజ్జలు, చంకలు - కొందరు 'భగము' పదకొండవదిగా చెప్పినారు, కాని. అది కూడదు. చూ: వాత్స్యాయనీయం - 'ఊరు సంధి బాహు నాభిము లేషు లాటానాం' - అనుటచే నవి శిష్టప్రయోగ యోగ్యంకాదు.

1. కళాస్థానములు పదునైదు. చూ: కృష్ణకాండకం 18వ. పదం ఆదో పీఠిక.

2. సంభోగసమయమున స్త్రీ పరవశయై కంఠమునుండి ధ్వని వెడలించుట - సీత్కృతము. ఇది అనేక విధాలు ముఖ్యంగా ఏడింటి. 'హింకార - స్తనిత - కూజిత - రుదిత - సూత్కృత - దూత్కృత - ఫూత్కృతాని' - 'అంబార్థాః శబ్దాః వారణార్థా, మోక్షణార్థాశ్చ - అలమర్థాస్తేతే చార్థయోగాత్' పారావత - పరభృత హారీత, శుక - మధుకర, దాత్యూహ - హంస, కారండవ - లావక విరుతాని సీత్కృత భూయిష్ఠాని. వికల్పశః ప్రయుంజీత' - అని వాత్స్యాయనీయం అంటే హింకారం, స్తనితం, కూజితం, రుదితం, సూత్కృతం, దూత్కృతం - ఫూత్కృతం (నోరుమూసి కంఠంతో, ముక్కుతో హీ హీ అనడం - హుం హుం అనడం మొదలైనవి) అమ్మమ్మ - అసు అసు, చిదు చిదు, వాలు వాలు, అబ్బబ్బా చబ్బా చబ్బా - అనే శబ్దాలు - పావురం, కోకిల, శుకము, చిలుక, తుమ్మెద గిజ్జంగిపిట్ట, హంస, కారండవపక్షి, గోరువంక, మున్నగువాని పలుకులవలె ధ్వని చేయుట - ఇవన్నీ ప్రణయకలహంలో స్త్రీ పారవశ్యంతో చేసేవి.

నిద్దంపుఁజెక్కిళ్ళ నద్ది నొక్కఁగ* లేదు
వద్దు వద్దనుచుండ గ్రుద్దులాడఁగ లేదు
ఒకసారికే యిటుల నోగరింతు వేమిరతి?
ఇఁకచాలు స్వామి! యని యిచ్చతీరక సరలి
నాడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

65

ఆహార్యరాగమున[2] నతివ నలరింపఁగా
మోహమ్ము పైకొనఁగ ముగ్ధయై[1] మున్నుగా

*బుగ్గలపై చుంబనం, నఖక్షతాలు, దంతక్షతాలు. చేయుట - చాచినవే ప్రేళ్ళతో కొట్టుట (చపేటము) ప్రహణనము. కామమనునది స్త్రీ పురుషులకు పేర్పదే పోట్లాట ఒకరినొకరు నొక్కుంటూ, రక్కుంటూ, కొట్టుకొంటూ, చిరస్కరింపుకొంటూ, ఎక్కిరించుకొంటూ సంభోగిస్తారు. ఇదే సురతం - ఇది అనురాగం మీద ఆధారపడింది. ప్రేమను వృద్ధిచేసేవి ఈ ప్రహణనాలు (చిరుదెబ్బలు) వీనికి భుజాలు, శిరస్సు, స్తనమధ్యం, వీపు, కటి, ప్రక్కలు, స్థానాలు. ఇవి నాల్గు విధాలు. అపహస్తకం - ప్రసృతకం - ముష్టి - సమతలకం - అనేవి. 'శస్య రాగవశాత్ ప్రహణనమంగం, స్కంధే, శిరః, స్తనాంతరం, పృష్ఠం, జఘనం, పార్శ్వమితి స్థానాని' - 'తచ్చతుర్విధం అపహస్తకం - ప్రసృతకం - ముష్టి - సమతలకమితి' - వాత్స్యాయనీయం.

1. ఇది రతవిశేషము. ఇవి ఏడు. రాగవత్తు - ఆహార్యరాగము - కృత్రిమరాగము - వ్యవహితరాగము - పోటారతము - ఖలరతము - అనియంత్రితరతము - 'రాగవ దాహార్యరాగం కృత్రిమరాగం వ్యవహితరాగం పోటారతం ఖలరతం అయంత్రితరత మితి రతవిశేషాః' ఆహార్యరాగమన - అంతకుపూర్వం కంటి చూపుల తోనే ప్రేమించుకొంటూ మనస్సులు చక్కగా కలియక అనురాగం కలిగి కలుగక పుండే ప్రేమికులు చూపులతోనే పొందేరతం. మధ్యస్థ రాగయోగారబ్ధం యదను రజ్యతే తదాహార్యరాగం' - వాత్స్యాయనుడు.

2. నవయౌవనవతియు, మదనవికారయు, రతిప్రతిభాలయు, మృదు మానసతియు, అధిక లజ్జావతియు నగు స్త్రీ.

మూఢమాలిక[3] చేత ముచ్చటలు తెలిసికొని
గాఢానురాగమై గూఢముగఁ గోర్కెగొని
అభిసారికావృత్తి[4] హరిఁగూడి తనిదీర
నభివృద్ధిగా బంధనాభ్యాసము ల్మీర
నాడినది గోపికా! — మధురముగ
పాడినది రాధికా!

66

ప్రకృతిలో వర్ణముల్ బరవశమ్ముసఁగూడ
వికృతిలోఁ బ్రతిపదము విశదమ్ముగాఁ బాడ
ఆంగికాభినయమ్ము[5] లాహార్య యుక్తమ్ము[6]
అంగనాలలితమ్ము[7] నానంద బ్రహ్మమ్ము

3. నాయిక తనకై తాను ప్రియుని పొందుటకు దౌత్యము నడుపుకోలేదు. ముగ్ధరాలుగా గల నాటి నాయకుని భార్యనుచేరి నమ్మించి, ఆమె నాయకుడెల్ల ఆమెను సురత క్రియాకుశల దేమ్చునో తెలిసికొని నాయకుని వశపరచుకొనే విధం నేర్చుకొంటుంది ఆ నాయకుని భార్య సంకోచం లేకుండా తన నాథుని చేష్టలన్నీ ఈ నాయికకు వివరిస్తుంది. వారి పొందు ననుకూలం పడుతుంది. కాన ఆ నాయకుని భార్యనే మూఢదూతి అంటారు. ఇది పురుషుని విషయంలో నాయకుడు తన భార్యనే అందుకు నియోగిస్తే ఆమె 'భార్యాదూతి.'

4 ఏ స్త్రీ మదన వశంవదయై కాంతుని తనకడకు రప్పించుకొనునో, లేక తానే కాంతుని కడకు పోవునో ఆ స్త్రీ - అభిసారిక - చూడుము:- రసార్ణవమున. "మదనానల సంతప్తా యాఽభిసారయతి ప్రియం। జ్యోత్స్నీ తమస్వినీ యాన యోగ్యాంబర విభూషణా స్వయం వాభిసరేద్యాతు సా భవే దభిసారికా."

5. అంగ - ప్రత్యంగ ఉపాంగములని మూడు. యా:- గోపికాలాస్యం 2 వ పదము అపోహితిక.

6. నైపథ్యాన్ని రంగస్థలానికి కావలసిన సంభారాన్ని - సమకూర్చడం. ఇది పుస్తము - అలంకారము - అంగరచన - సజీవము - అని నాల్గు విధాలు. 'నైపథ్య విధానం స్యాదాహార్యః చతుర్విధః, పుస్తరూపాంగరచనా సజీవా పరికల్పితః'-

7. స్త్రీలతోకూడి యొప్పినదైనది.

సాత్త్వికాంతర దివ్యతత్త్వమని[1] భరతముని
చిత్తమ్ములోఁ దలఁచు చిన్మూర్తి దలఁచుకొని
ఆడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

67

సుందరీమణులెల్ల బృందావనమ్మునన్
అందందు దాఁగికొని యదునందనందనున్
గికురించి పట్టుకొనఁ గిమ్మనక యుండఁగా
నాకరొకరికిన్ తెలియరాకుండ మెల్లఁగా
వారిజాక్షుఁ డొక మొగి బాలికన్నులు మూయ
వారిజాక్షుల హృదయ పారిజాతము పూయ
నాడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

68

నీ రూపులో నేను నా రూపులో నీవె
సారూప్యమున్ గూర్చ సాక్షాత్కరింపవే
నీమనసులో నేను నా మనసులో నీవె
సామరస్యము గూర్చ సాక్షాత్కరింపవే
పరము నీవైనచో పరమాత్మ నేనౌచు
పరమార్థమును గోరి ప్రార్థింతు మొకచాచు
నాడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

1. ఇతరుల సుఖదుఃఖాది భావములు చూచి వానిని భావించునపుడు ఆ భావనలో మనస్సునకు కలిగే మిక్కిలి యాసక్తి సత్యము. తత్సంబంధమైన యభినయం సాత్త్వికము. అందలి దివ్యభావ స్ఫురణమే దివ్యతత్త్వము.



69

*పుంఖాను పుంఖముగఁ బుంజుకొను విషయమ్ము
లాఘాతమై హృదయ మడఁగింప నిత్యమ్ము

* 'పుంఖానుపుంఖ విషయేక్షణ తత్పరోఽపి
బ్రహ్మావలోకన ధియం నజహాతి యోగీ,
సంగీత — తాళ — లయ వాద్యవశంగతాఽపి
మౌళిస్థ కుంభ పరిరక్షణ ధీర్నటీవ —'

బ్రహ్మావలోకన ప్రాభవుఁడు యోగి యటు
బ్రహ్మాసన స్థితప్రజ్ఞుఁడై నిలిచినటు
తాళలయ వాద్యగీతానుగత యయ్యె సతి
మాళిస్థ కుంభ సంరక్షణోద్యోగమతి
నాడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

70

సంగీత సాహిత్య సమగతులు సవరించి
రంగుచిత్రాకృతుల రమణీయ మలరించి
నాట్యశిల్పములందు నాణ్యమ్ము వెలయించి
మధ్యాది తాళాంగమానమ్ము[1] లాలించి
భావరంగమ్మునన్ వర్తించు కవిహృదిన్
పావనముగావించి నవకళాస్త్రస్ఫూర్తి
నాడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

71

ఆలాస్యమూర్తిలో నావిర్భవంబైన
శ్రీలీలలన్ దివ్య చిద్రూపమైయున్న

1. తాళము: కలా (ఐదు మాత్రల కాలము) కాలప్రమాణముంచే నేర్పడునది. ఇది రెండు విధాలు - చతురశ్రము - త్రిస్రము - ఈ రెంటి కలయికచే మిశ్రమమగును. మఱియు - ఖండ, సంకీర్ణ, రూపక, ఝంపె, త్రిపుట, అట, ఏక, అని ఏడు విధాలు. ఒక్కొక్క జాతిలో వేరు విధాలుగా నైదు జాతులలోను, ఈ యేడు తాళాలు ముప్పదైదు భేదాలగును. ఈ తాళముల వలన లయ పుట్టును. అనగా వాద్య సామ్యమునలయ పుట్టును కావున వాద్య సామ్యము లయ యగును. 'ధ్రువో మఠ్య రూపకశ్చఝంపా త్రిపుట ఏవచ, అటతాళైకతాళశ్చ సప్తతాళా ప్రకీర్తితాః' - సంగీత రత్నాకరము.

సర్వేశ్వరివిగాంచి సన్నుతుల నొనరింప
సర్వమంగళతోడ శర్వుండు తలవంప
చిన్నికృష్ణుడు చూచి చిఱునవ్వు చిందించి
మన్నింపఁ గన్నులన్ వెన్నునిన్ బ్రార్థించి
ఆడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

## 72

తారంగమని గోప తరుణీమణులు పాడ
తారంగమని బాలతండములు తడవాడ
తారంగమని దేవతాంగనలు నటియింప
తారంగమని మునుల్ తత్త్వముల్ వచియింప
తారంగమని గోవు లీరుబారుచుఁ బెంప
తారంగమని కృష్ణ తాండవము పఠియింప
నాడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

## 73

బృందారకులు గోపబృందములు మెచ్చుచున్
గ్రందుకొని తను బాసఁ గ్రక్కునన్ లాస్యమున్
చాలించి కై మోడ్చి సంతసమ్మొప్పంగ
బాలకృష్ణుని పాదపద్మముల వ్రాలంగ
కల్యాణియున్ వాణి, కల్యాణముగ జగ
త్కల్యాణమస్తు! శ్రీ కల్యాణమస్తనఁగ
నాడినది గోపికా!—మధురముగ
పాడినది రాధికా!

# నీరాజనము

శ్రీయాదవేంద్రాయ
చిన్మయాకారాయ
మాయా వినాశాయ
మాధుర్య వచనాయ
వేణుకవలోలాయ
విశ్వాత్మరూపాయ
ప్రాణప్రదీపాయ
భక్తమందారాయ
ఓం నమః కృష్ణాయ
ఓం నమో దేవాయ
ఓం నమ శ్శర్వాయ
ఓం నమ శ్శ్రీశాయ
—ఓం నమోనమః

శ్రియై దివ్యమూర్త్యై
శివారాధ్య ధాత్ర్యై
దయాపూర్ణ మత్యై
త్రయీరూపదాత్ర్యై
చిదానందదాయై
శ్రితాభీష్టదాయై
సదాసత్యవాన్యై
జగన్మంగళాయై
ఓం నమో రమాయై
ఓం నమ శ్శివాయై
ఓం నమః ప్రభాయై
ఓం నమ శ్శుభాయై
—ఓం నమోనమః

—: శ్రీః :—

**Sree Krishnathandavamu - Gopikalasyamu**

Mynampati Venkata Subrahmanyam

Rs. 25/-

---



| | |
|---|---|
| జననం: | శ్రీ రుధిరోద్గారి శ్రావణ బహుళ ద్వితీయా బుధ వారం (28-8-1923) |
| తల్లిదండ్రులు: | అన్నపూర్ణమ్మ, సుబ్రహ్మణ్యము. |
| నివాసం: | బురుగుంటపల్లె (రైల్వే కోడూరు - కడపజిల్లా) |
| ఉద్యోగం: | ప్రధానాంధ్రాధ్యాపకుడు (రిటైర్డ్) |
| అభిమాన విషయం: | లలిత కళారాధనం - ఆధ్యాత్మిక చింతనం - సాహితీ సమాలోచన |

—: రచనావళి :—

ముద్రితం: త్రిలింగ భారతి (పద్యం) మైసూరు విశ్వవిద్యాలయం వారిచే 1985 నుండి 1987 వరకు పాఠ్యాంశ గ్రంథముగా నిర్ణయించబడినది) శ్రీకృష్ణతాండవం - గోపికాలాస్యం (నాట్యం ప్రధానమైన గేయకృతి) శ్రీకృష్ణార్పణం (శతకం) శ్రీపాదరేణువు (శతకం) శ్రీమాతాన్న పూర్ణేశ్వరీ! (శతకం) (శ్రీశ్రీకంచి కామకోటి పీఠాధిపతులు శ్రీశ్రీజగద్గురు చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి శ్రీపాదములకు అంకితము)

అముద్రితం హృదయవీణ - జాహ్నవీప్రసాదం - మాద్రి - రారాజహృదయం -

కావ్యం: జేబున్నీసా - రక్తాంజలి - నాయకురాలి నిర్వేదం - కర్ణహృదయం

నవ్యం: నన్నయభట్టు (చరిత్రాత్మక నవల) అల్లరిపిల్ల (వరూధినీ-చరిత్రాత్మక నవల) సుగాలిరాముడు (మల్లరాజ చరిత్రాత్మక నవల)

శతకం: శాంకరీ ప్రియా! - విశ్వనాథ ప్రభో! లంబోదరా! బాలసుబ్రహ్మణ్యా!

నాటకం - నాటిక: విజయశ్రీ (శివాజీ నాటకం) తాళిబొట్టు - పల్లెసీమ - రచ్చబండ - సూరని రూపాయ - భజగోవిందం (హాస్యనాటిక) - పోతన (రేడియో నాటిక)

గద్యం: అరణ్యరోదనం

బాలసాహితి: శ్రీమద్రామాయణ కథామాల - అకులు చెప్పిన అరవైనాలుగు కథలు - కమ్మని తామరపూల కథలు - నవసిద్ధుల కథలు - శిలాసుందరి కథలు - తెనాలి రామకృష్ణ (సాహితీ వినోద కల్పనా కథావళి)

వ్యాసావళి: మాధురీ మహిమ' - తాళ్ళపాక కవీంద్ర 'లలిత కళా తోరణం'